సమావేశము - VIII
మూడవ విడత సమాగమం
వాల్యూం - I
నెం. 3

వెల : రూ. 137-50
13 సెప్టెంబర్, 2022
మంగళవారము.

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ. నెం.

1.	సభా కార్యక్రమము (సభ్యులు శ్రీ ఈటల రాజేందర్‌గారి సస్పెన్షన్)	...	01
2.	ప్రభుత్వ తీర్మానాలు	...	04
3.	సభా సమక్షంలో ఉంచే పత్రాలు	...	11
4.	ప్రభుత్వ బిల్లులు :	...	11
	(a) **2022,** తెలంగాణ వస్తువుల మరియు సేవల పన్ను (సవరణ) బిల్లు (**2022** సం.పు ఎల్.ఎ.బిల్లు నెం. **5**)		
	(b) **2022,** అజామాబాద్ పారిశ్రామిక ప్రాంతం (కౌలుల సమాప్తి మరియు క్రమబద్ధము చేయు) (సవరణ) బిల్లు (**2022** సం.పు ఎల్.ఎ.బిల్లు నెం.**6**)		
	(c) **2022,** తెలంగాణ పురపాలక శాసనముల (సవరణ) బిల్లు (**2022** సం.పు ఎల్.ఎ.బిల్లు నెం. **7**)		
	(d) **2022,** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ (పదవీ విరమణ వయస్సును క్రమబద్ధము చేయు) (సవరణ) బిల్లు (**2022** సం.పు ఎల్.ఎ.బిల్లు నెం. **8**)		
	(e) **2022,** తెలంగాణ అటవీ శాస్త్ర విశ్వవిద్యాలయ బిల్లు (**2022** సం.పు. ఎల్.ఎ. బిల్లు నె.ం **9**)		
	(f) **2022,** తెలంగాణ విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బోర్డు బిల్లు (**2022** సం.పు ఎల్.ఎ.బిల్లు నెం. **10**)		

(తరువాయి 3వ కవరులో)

పేజీ. నెం.

(g) **2022,** తెలంగాణ మోటారు వాహనములపై పన్ను విధింపు (సవరణ) బిల్లు

(**2022** సం.పు ఎల్.ఎ. బిల్లు నెం. **11**)

(h) **2022,** తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు.

5. లఘు చర్చలు : ... **40**

(i) "ఎఫ్ఆర్‌బిఎమ్ చట్టం అమలులో కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరి – రాష్ట్ర ప్రగతిపై ప్రభావం" పై లఘు చర్చ.

(ii) "తెలంగాణ రాష్ట్రంలో ఎ.పి. పునర్వ్యవస్థీకరణ చట్టం క్రింద ఇచ్చిన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం" పై లఘు చర్చ.

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎస్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఎనిమిదవ సమావేశపు మూడవ విడత సమాగమం – మూడవ రోజు)

మంగళవారం, సెప్టెంబర్ 13, 2022

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

సభా కార్యక్రమము

MR. SPEAKER :- Please resume your seats.

శ్రీ దాస్యం వినయ్‌భాస్కర్ :- అధ్యక్షా, గడచిన ఆరవ తారీఖు నాడు సభ బయట గౌరవ బిజేపీ శాసనసభ్యులు పెద్దలు ఈటల రాజేందర్‌గారు ఛైర్‌ను ఉద్దేశించి చాలా అమర్యాదగా ఒక మర మనిషి అని చెప్పి చాలా అహంకారంతో మాట్లాడారు. సభకు వారు వెంటనే క్షమాపణ చెప్పాలి. వారు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి. అదేవిధంగా ఈ సభకు, సభ్యులకు అమర్యాద జరిగిందని అనేకమంది శాసన సభ్యులు నాతో మాట్లాడడం జరిగింది. అదే రోజు శాసనసభ వ్యవహారాల శాఖమంత్రివర్యులు ప్రశాంత్‌రెడ్డిగారు కూడా దాన్ని ఖండించారు. వారు కూడా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు. గౌరవ శాసనసభ్యులు రాజేందర్‌గారు ఛైర్‌ను ఉద్దేశించి మర మనిషి అన్నారు, మర మనిషి అంటే రోబోనా? నేను సమైక్య రాష్ట్రంలో శాసనసభ్యునిగా ఉన్నాను. ఛైర్‌ను ఉద్దేశించి మాత్రం ఎప్పుడూ ఎవ్వరూ ఈ విధంగా మాట్లాడలేదు. రాజేందర్ గారు ఆ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని ఛైర్‌కి క్షమాపణ చెప్పాలని ఈ సభ ద్వారా, మీ ద్వారా మేము వారికి విజ్ఞప్తి చేస్తున్నాము, డిమాండ్ చేస్తున్నాము. చాలా మంది సభ్యులు నిన్నటి నుంచి ఆవేదన చెందుతున్నారు.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, నేను కూడా ఈ సభలో శాసనసభ్యునిగా 19 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నాను. ఇంతవరకు ఏ స్పీకర్‌గారు కానీ, ఏ ప్రభుత్వం కానీ ....

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- అధ్యక్షా, ఇక్కడ సింపుల్‌గా ఒకటే మాట చెబుతాను. వారు చాలా అమర్యాదకరంగా, అనుచితంగా తీవ్రమైన వ్యాఖ్యలు తమరి మీద చేశారు. ఛైర్ మీద చేశారు. వారి ఉద్దేశం మొదటి నుంచి అలాగే కనిపిస్తున్నది. గత సమావేశాలలో గవర్నర్ ప్రసంగం మీద వ్యాఖ్యలు చేస్తే చర్యలు ఉంటాయని తెలిసి ఉండి గవర్నర్ ప్రసంగంపై వ్యాఖ్యలు చేసి అంటే సభలో చర్చ చేయడం కంటే ఎక్కువగా బయట రచ్చ చేయడానికి వారు మొగ్గు చూపుతున్నారు. గత సమావేశాలలో కూడా ఉద్దేశపూర్వకంగా సస్పెండ్

చేయించుకున్నారు. బయట రచ్చ చేశారు. ఇక్కడ చర్చలో పాల్గొనలేదు. ఇప్పుడు కూడా తెలిసి ఉండే కావాలని చేస్తున్నారు. వారు చాలా సీనియర్ శాసనసభ్యులు, వారికి అన్నీ తెలుసు. తెలిసి ఉండి తమరి మీద చాలా అమర్యాదకరంగా మాటలు అన్నారు. అంటే దీని ఉద్దేశమేమిటంటే.. మొదలే వాళ్లు pre-empt గా ప్రిపేర్ అవుతున్నారు. అంటే సభలో ఉండి చర్చ చేయడం కంటే సస్పెండ్ చేయించుకుని బయటకు వెళ్లి రచ్చ చేయాలనే ఉద్దేశంతో వారు ఉన్నారని మాకు అనిపిస్తున్నది. దయచేసి వారు సభలో ఉండాలని మేము కోరుకుంటున్నాము. వారు అన్నీ సబ్జెక్ట్‌ల మీద చర్చ చేయాలని మేము కోరుకుంటున్నాము. దయచేసి సింపుల్‌గా ఒక్కక్షణం ఛైర్‌ను అన్న మాటను నేను ఉపసంహరించుకొని క్షమాపణ అడుగుతున్నానని ఒక్క మాట చెప్పి వారు పూర్తిగా చర్చలో పాల్గొనాలని నేను కోరుకుంటున్నాను. ఇంతకంటే ఎక్కువగా అది ఇది అని ప్రిఫిక్స్‌లు, సఫిక్స్‌లు వద్దు, సూటిగా తమరికి క్షమాపణలు చెప్పి చర్చలో పాల్గొనమనండి. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు ఈటల రాజేందర్‌గారు mood of the House కూడా చూశారు. మీరు సీనియర్ శాసనసభ్యులు, సభాగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నది. మీ పైన కూడా ఉన్నది. కాబట్టి mood of the Houseని గుర్తుపెట్టుకొని స్పందించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, మీరు ఈ సభకు బాసు.

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, వాళ్లు మాట్లాడవచ్చు కానీ నేను మాట్లాడవద్దా? సభ్యుడిగా నాకు సభలో మాట్లాడే అవకాశం ఉందా ? లేదా? ఇదెక్కడి కథ? నాకు మాట్లాడే అవకాశం ఉండదా? నాకు ఈ సభలో మాట్లాడటానికి హక్కులేదా?

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, వారు సభ్యుడిగా సభలోనే ఉండాలని మేము మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. వారు అన్ని విషయాలు మాట్లాడాలనే మేము కోరుకుంటున్నాము. చర్చలో పాల్గొనాలనే కోరుకుంటున్నాము. అందుకే ఛైర్ మీద అమర్యాదకరంగా మాట్లాడినందుకు సింపుల్‌గా ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పి వారు సభలో ఉండచ్చు, మాట్లాడవచ్చు, చర్చ చేయవచ్చు. వారు అంత కంటే ఎక్కువగా పొడిగిస్తే మాత్రం mood of the House చూశారు కాబట్టి తదుపరి చర్యలకు మేము వెళ్లాల్సి వస్తుంది.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, బెదిరిస్తారా? ఏమి బెదిరింపులు ఇవి? ఏమి బెదిరిస్తారు మీరు? ఏమి చేస్తారు మీరు?

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, మేము వారిని సభా గౌరవాన్ని కాపాడమని చేతులు జోడించి కోరుతున్నాము. వారిని మేము బెదిరించడం లేదు. వారు సింపుల్‌గా ఛైర్‌ను అన్న మాటను ఉపసంహరించుకుని క్షమాపణ చెబుతున్నానని ఒక్క మాట అని వారు నిరభ్యంతరంగా సభలో అన్ని చర్చల్లో పాల్గొనాలని మేము కోరుకుంటున్నాము. ఇది వారికి చివరి అవకాశం. ఇంతకంటే మేము ఏమి చెప్పలేము.

మిస్టర్ స్పీకర్:- రాజేందర్‌గారూ, సభ మూడ్ అర్థం చేసుకుని మీరు ఒక్క మాట చెబితే......

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, మీకు చెప్పడం నాకు మర్యాద. ఒక్కటి గుర్తుపెట్టుకోండి. నేను ఛైర్‌ను అవమానించే ప్రయత్నం కానీ, స్పీకర్.........

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- రాజేందర్‌గారూ, సభ మూడ్ ప్రకారంగా జరిగిన సంఘటనపైన తమ స్పందన ఉంటే బాగుంటుంది. మీరు సబ్జెక్ట్‌పైన చర్చ తరువాత చేయండికానీ సభ యొక్క మూడ్‌ను అర్థం చేసుకుని వ్యవహరించండి.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, ఈ సభ మమ్మల్ని ఉంచుకునే మూడ్‌లో ఉన్నారా? వెళ్లగొట్టే మూడ్‌లో ఉన్నారా? మా హక్కులను కాపాడుతారా? లేదా? మీరు చెప్పాలి.

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, మేము వారిని పదేపదే సభలో ఉండాలనే కోరుకుంటున్నాము. వారు సభలో అన్ని చర్చల్లో పాల్గొనాలనే మేము కోరుకుంటున్నాము. ఇప్పటికి నాలుగుసార్లు చెప్పాము. నాలుగుసార్లు తమరు కూడా మైకు ఇచ్చారు. మరి వారు కావాలనే బయటకు వెళ్లి రచ్చ చేయాలన్న మూడ్‌లో ఉన్నట్లు ఉన్నారు. సభలో ఉండి చర్చ చేయండని వారికి మేము రిక్వెస్ట్ చేస్తున్నాము. అయినా సరే వారు బయటకు వెళ్లి రచ్చ చేయాలనే మూడ్‌లో ఉన్నారు. ఇప్పటికైనా లాస్ట్ ఒక్కసారి మళ్లీ తమరు అడగండి. తమరు ఒకసారి సభ మూడ్‌ను బట్టి ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పమని దయచేసి అడగండి.

మిస్టర్ స్పీకర్ :- నేను గౌరవ సభ్యులు రాజేందర్‌గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సభ యొక్క మూడ్‌ను అర్థం చేసుకుని దయచేసి సహకరించండి. మీ పట్ల అందరికి గౌరవం ఉంది. నన్ను మీరు .. నాకు తండ్రి లాంటివారని సంబోధించారు. నేను మిమ్మల్ని కొడుకులాగా భావించి తమరికి చెబుతున్నాను. దయచేసి సభ యొక్క మూడ్‌ను అర్థం చేసుకుని తమరు స్పందించి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ముందు mood of the Houseని దృష్టిలో పెట్టుకుని తమరు సహకరించాలి.

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, నాకు గౌరవం ఉందో లేదో మీరెలా (అధికార పార్టీ సభ్యులనుద్దేశించి)ఎలా డిసైడ్ చేస్తారు? స్పీకర్‌గారు నాకు తండ్రి లాంటి వ్యక్తి, స్పీకర్‌గారి కొడుకు అంత వయస్సు నాకు లేదు.....

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

10.10 ఉ. **మిస్టర్ స్పీకర్ :-** ఈటల రాజేందర్ గారూ, మీరు mood of the House అర్థం చేసుకొని సహకరించండి. తరువాత అన్ని సబ్జెక్ట్‌ల పైన చర్చలన్నింటిలో పాల్గొనండి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- సార్, తండ్రిలాంటి వారిని వారు మరమనిషి అని అన్నారు. దానికి వారు ఇంకా సారీ చెప్పడం లేదు. అందరూ కూడా రిక్వెస్ట్ చేస్తున్నారు. తమరు కూడా అడిగారు. అయినా వారు సారీ చెప్పడం లేదు. With your permission, Speaker Sir, I beg to move

"That under Sub-Rule 2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, the Member Sri Etela Rajender be suspended from the services of the House for the remaining period of the 3rd meeting of the 8th Session."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Member Sri Etela Rajender be suspended from the services of the House for the remaining period of the 3rd meeting of 8th Session.

(PAUSE)

The motion was adopted and the Member was suspended from the services of the House for the remaining period of the 3rd meeting of 8th Session.

I request the Member suspended to leave the House.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- సార్, గౌరవ సభ్యులు ఈటల రాజేందర్ గారిని నేను శాసనసభ వ్యవహారాల మంత్రిగా ఐదు సార్లు రిక్వెస్ట్ చేశాను. తమరు నాలుగు సార్లు అవకాశమిచ్చారు. తమరి అనుభవం రీత్యా కావచ్చు, తమరి వయసు రీత్యా కావచ్చు అలాగే సభలో ఛైర్ గౌరవాన్ని కాపాడే విషయం కావచ్చు ఏ రకంగా చూసుకున్నా ఆరోజు వారు బయట మిమ్మల్ని మరమనిషిఅన్న మాటకు అందరికీ చాలా బాధేసింది. ఇక్కడ ఉన్న సభ్యులందరికీ మనసు గాయపడింది. బయట ప్రజలు కూడా ఏందీ, ఈటల్ రాజేందర్ గారు ఇట్లా మాట్లాడుతున్నారు, ఇట్లా మాట్లాడవలసింది కాదు కదా, ఛైర్‌ని ఉద్దేశించి ఆ మాటలు మాట్లాడుతరా అని అన్నారు. ఆరోజే నేను వారిని ఓపెన్‌గా అడిగాను. మీరు ఇట్లా మాట్లాడటం కరెక్ట్ కాదు, మీరు స్పీకర్ గారికి క్షమాపణ చెప్పండి అని ప్రెస్‌లో

ఓపెన్‌గా 6వ తేదీన నేను వారికి అప్పీల్ చేశాను. అయినా సరే, దాని తర్వాత కూడా అవును, మర మనిషిఅని అన్నాను నేను అని ఒకరు, మరమనిషి పదం అనేది ఏమైన నిషేధిత పదమా అని మరొకరు, దాంట్లో టెక్నికల్‌గా ఏదేదో తీస్తున్నారు. మా ఉద్దేశ్యం ఏమిటంటే, సభ్యులం ఎవరైనా ఒకోసారి ఇక్కడుంటాం, ఒకోసారి అక్కడుంటాం. ఎవరికైనా ఆ ఛైర్ మీద కూర్చునే అవకాశం రావచ్చు. అల్టిమేట్‌గా ఛైర్ యొక్క గౌరవం కాపాడాలి ప్రతి సభ్యుడు అనేదే మా స్పిరిట్ అధ్యక్షా. ఛైర్ గౌరవమే సభ గౌరవం సార్. ఆ స్పిరిట్‌తో వారికి నేను 6వ తేదీన చెప్పాను. ఇవ్వాళ 13వ తేదీ. 7 రోజుల క్రితం నేను చెప్పినా గాని మళ్లీ నెక్స్ట్ డే వారు ప్రెస్‌మీట్‌కు వెళ్లి మళ్లీ రీక్రియేట్ చేసి, అవును, నేను మరమనిషిఅని అన్నా, అంటే తప్పేంటి అని మాట్లాడిండు. మళ్లీ హౌస్‌లోకి వచ్చిన తర్వాత అందరూ సభ్యులు బాధపడి, నాకు రిక్వెస్ట్ చేసి, మా చీఫ్ విప్ గారికి రిక్వెస్ట్ చేసి, లేదు వారిని సారీ చెప్పమని అడుగుదాం అని మా చీఫ్ విప్ గారు డిమాండ్ చేశారు. నేను కూడా సారీ చెప్పమని ఈటల రాజేందర్ గారిని ఐదు సార్లు రిక్వెస్ట్ చేశాను. మీరు దయచేసి సభలో ఉండాలని, చర్చలో పాల్గొనాలనేదే మా ఉద్దేశ్యం, సభ బయటకు పంపించాలనేది మా ఉద్దేశ్యం కాదు, మీరే సభ బయటకు పోయి రచ్చ చేయాలని అనుకుంటున్నారు. సభలో చర్చ చేయాలని మీకు లేదు. పోయినసారి కూడా బడ్జెట్ ప్రసంగం సమయంలో మీరేమి మాట్లావద్దని అంటే, ఆ బడ్జెట్ సమావేశాల్లో కూడా వారు ఆ విధంగా చేసి, సస్పెండయ్యారు. కావాలనే ఆరోజు 6వ తేదీ నాడు ఆ మాట అని, కావాలనే సస్పెండ్ చేయించుకోవాలనే ఉద్దేశ్యంతోనే వారు ఉన్నారు. అయినా సరే, బాగోదు మేము ఒక సభ్యుడిని ఎందుకు సస్పెండ్ చేయాలని, సారీ చెప్పమని నేను ఐదు సార్లు రిక్వెస్ట్ చేశాను, అయినా వారి మనసు మారడం లేదు. ఒక్క సారీ చెప్పడానికి వారికి మనసు ఒప్పుకోవడం లేదు. వారికంటే తండ్రిలాంటి వయసు మీది. ఈ సభలో మీరు సీనియర్ సభ్యులు. మీరు కూడా నాలుగు సార్లు రిక్వెస్ట్ చేశారు. అయినా వారు చెప్పలేదు. ఇక విధిలేని పరిస్థితుల్లో సభ గౌరవాన్ని, ఛైర్ యొక్క గౌరవాన్ని కాపాడేందుకు, రేపొద్దున ఇటువంటి సంఘటనలు మళ్లీ మళ్లీ జరుగకుండా చూసే బాధ్యత శాసనసభ వ్యవహారాల మంత్రిగా, మా చీఫ్ విప్ మీద ఉంటుంది కాబట్టి సస్పెన్షన్ మేము కోరినాం, సార్, అందుకు తమరు అనుమతించారు. మళ్లీ వారు బయటకి వెళ్లి రచ్చ చేయాలని చూస్తున్నారు, ఇప్పుడు రచ్చ చేస్తుంటారు. ప్రజలు అర్థం చేసుకోవాలని ఈ సభ ద్వారా నేను మనవి చేస్తున్నాను.

ప్రభుత్వ తీర్మానాలు

MR. SPEAKER :- I request the Minister for Municipal Administration and Urban Development to move the resolution.

SRI KALVAKUNTLA TARAKA RAMA RAO:- Speaker Sir with your permission I beg to move the following Government Resolutions.

గౌరవ అధ్యక్షా, ఈరోజు ఈ తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం కలగడం నా అదృష్టంగా భావిస్తూ, గౌరవనీయులు, రాజ్యాంగ నిర్మాత, దార్శనికుడు, సామాజిక విప్లవకారుడు, ఆర్థిక నిపుణుడు, రాజకీయ తత్త్వవేత్త, పీడిత ప్రజల ప్రియ బాంధవుడు డాక్టర్ బాబా సాహెబ్ భారతరత్న భీమ్‌రావ్ అంబేద్కర్ గారి గొప్పతనాన్ని గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం, దానితోపాటు ఈ శాసనసభ నుండి భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలనే తీర్మానాన్ని కూడా ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారి నిర్ణయం మేరకు ప్రవేశపెట్టబోతున్నాం. సామాజిక న్యాయం, ప్రజాస్వామిక ఔన్నత్యం జాతీయ సమైక్యతకు సమున్నత ప్రతీక డా. బాబాసాహెబ్ అంబేద్కర్. దేశానికే దిశానిర్దేశం చేసి దారి చూపిన దార్శనికుడు అంబేద్కర్. ప్రపంచమే గర్వించతగ్గ మేధావి, అందరివాడు, అసలు సిసలైన ప్రజాస్వామికవాది, అన్ని రకాల ఆధిపత్యాలను నిరసించిన వాడు, అన్ని రకాల ఆధిపత్యాలకు వ్యతిరేకంగా పోరాడినవాడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్.

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర సమితి అనే పార్టీ 2001లో ఆవిర్భవించిన నాడు గౌరవ ముఖ్యమంత్రి గారు అంబేద్కర్ గారు ప్రవచించిన సిద్ధాంతాన్ని, సూత్రీకరణ ఏదైతే ఉన్నదో 'బోధించు, సమీకరించు, పోరాడు' అనే అంబేద్కర్ తత్త్వాన్ని

సంపూర్ణంగా ఆకళింపు చేసుకొని, సంపూర్ణంగా అంబేద్కర్ తత్త్వాన్ని ఆచరణలో చూపింది టిఆర్ఎస్ పార్టీ, మా నాయకుడు కేసీఆర్ గారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను అడుగడుగున బోధిస్తూ, లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, ఎక్కడా తెలంగాణ ప్రాంతానికి, తెలంగాణ ప్రజల హక్కులకు విఘాతం కలిగినా పోరాడుతూ, 14 ఏళ్లపాటు అంబేద్కర్ గారు చూపిన బాటలో, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగానే, ఆర్టికల్-3 ఆధారంగానే రాష్ట్రాన్ని సాధించింది టిఆర్ఎస్ పార్టీ. ప్రజల మద్దతుతో రాష్ట్రాన్ని తీసుకువచ్చింది గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. సంకుచితమైన వైఖరులను సవాలు చేస్తూ, ప్రతికూల శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతూ జీవితాంతం తన జీవితాన్నే ఆచరణగా చూపిన మహానుభావుడు అంబేద్కర్ గారు.

ఈరోజుల్లో విదేశీ విద్యను అభ్యసించడం చాల కామన్ అధ్యక్షా. చాలా మంది పిల్లలు విదేశాల్లో చదువుతున్నారు. కాని విదేశీయానం అంటేనే గగన కుసుమం అనే ఆరోజుల్లో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో, అమెరికాలోని కొలంబియా యూనివర్శిటీలో ఉన్నత విద్యను అభ్యసించి ఆనాటి సమకాలీన రాజకీయ నాయకుల్లో ఎవరికీ లేని పాండిత్యాన్ని, ప్రావీణ్యాన్ని ఆనాడే అందుకున్నవాడు, మహానుభావుడు డా. బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్. భారతీయ సమాజాన్ని బహుశా అంబేద్కర్ గారు అర్థం చేసుకున్నంత లోతుగా, భారతీయతను అంబేద్కర్ గారు జీర్ణించుకున్నంత గొప్పగా బహుశ సమకాలీన రాజకీయ నాయకుల్లో, స్వతంత్ర భారతదేశంలో ఎవరూ కూడా అర్థం చేసుకోలేదని చెప్పుకోవచ్చు. ఆయనంత సమగ్రంగా సమాజాన్ని అర్థం చేసుకున్న వాళ్లు బహుశా ఎవరూ లేరు. ఈ మాట ఎందుకు అంటున్నానంటే, 1919లో భారతదేశానికి స్వాతంత్ర్యం రాక దాదాపు 30 సంవత్సరాలకు ముందే ఆనాడు పరిపాలన సంస్కరణలో భాగంగా అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం మౌంట్‌ఫర్డ్ అనే కమిటీని నియమించింది. ఆ మౌంట్‌ఫర్డ్ కమిటీ వాళ్లు భారతదేశంలోని మేధావుల్లో కొంతమందిని ఎంపిక చేసుకొని, వారి నుంచి కొన్ని సలహాలు, సూచనలు స్వీకరించే ప్రయత్నం చేస్తే, ఆనాడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని కూడా వారు సంప్రదించారు. సంప్రదించినప్పుడు ఆయన మౌంట్‌ఫర్డ్ కమిటీకి చెప్పిన మాట.. ఆ ఒక్క మాటలోనే ఆయన తత్త్వం, ఆయన లోతు, ఆయన సునిశిత పరిశీలన, సమాజం పట్ల ఆయనకు ఉన్న అవగాహన ఆ ఒక్క మాటలో చెప్పవచ్చు. ఆయన అన్న ఒకే ఒక్క మాట.. మీరు చట్టాలు చేస్తామంటున్నారు, సంస్కరణలు తెస్తామంటున్నారు, సంతోషం. కాని చట్టాలు చేసే ముందు, సంస్కరణలు తెచ్చే ముందు భారత సమాజాన్ని అర్థం చేసుకోండి అని చెప్పిన గొప్ప నాయకుడు, మహానుబావుడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్. ఆలోచన, అనుభవం, అక్షరం, అధ్యయనం అన్నింటికి మించి ఆచరణ.

10.20 ఉ. అధ్యక్షా, ఈరోజు భారతదేశం ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యమని మనం గొప్పగా చెప్పుకుంటాము. ఆనాడు అంబేద్కర్‌గారు రాజ్యాంగం రాసినప్పుడు గానీ, ఆయన Constituent Assembly debatesలో గాని, ఆయన చేసిన ప్రసంగాలను గమనిస్తే మనకు అర్థమయ్యేది ఒక్కటే, అంబేద్కర్‌గారి యొక్క మూల సిద్ధాంతం ప్రజాస్వామ్యం. ఆయన లక్ష్యం సమానత్వం. ఆయన ఎంచుకున్న మార్గం ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్యంపై వారికున్న అమోఘమైన అవగాహనకి ఒక చిన్న నిదర్శనం. 'ప్రజాస్వామ్యం- విద్య' అనే పుస్తకంలో వారు రాసిన మాట ఏమంటే, ప్రజాస్వామ్యం కేవలం పరిపాలనకు సంబంధించిన వ్యవహారం కాదు. ప్రజల జీవనానికి సంబంధించింది. ప్రజాస్వామ్యమంటేనే పరస్పర సహకారంతో కూడిన ఒక జీవన విధానం అని గొప్పగా నిర్వచించిన వ్యక్తి డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు. ఈ సమాజంలో ఉండే అసమానతలు తొలగిపోవాలనే ఉద్దేశంతో ఆయన రాసిన రాజ్యాంగానికి ఆయన ఎంచుకున్న ఒక శీర్షిక Liberty, Equality and Fraternity-స్వేచ్ఛా, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం విలసిల్లాలి, వాటి పునాదులుగా భారతదేశం వర్ధిల్లాలి, దినదిన ప్రవర్ధమానం కావాలని కోరుకున్న గొప్ప నాయకుడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు. నా సమాజం

ఆదర్శవంతం కావాలంటే చలనశీలంగా అంటే డైనమిక్‌గా ఉండాలి, స్టాటిక్‌గా ఉండకూడదని కోరుకున్న మహానుభావుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు. సామాజిక సమానత్వం వస్తేనే సంపూర్ణ స్వరాజ్యం వస్తుందని ప్రవచించిన మహానుభావుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు. ఆయన చెప్పిన మాటల్లో ఒకానొక గొప్పమాట.. 26, నవంబరు 1949 రాజ్యాంగానికి సంబంధించిన చర్చలో అంబేద్కర్‌గారు మాట్లాడిన మాట నేను గుర్తు చేస్తున్నాను "మన దేశంలో కొత్త రాజ్యాంగం వచ్చిన తరువాత ఇకపై రాజకీయంగా ఒక మనిషికి ఒక ఓటు అనే విలువను ఆ సూత్రాన్ని పాటిస్తాము. కానీ సామాజిక ఆర్థిక జీవనంలో మాత్రం ఒక మనిషికి ఒకే రకమైన విలువ ఉండాలి అనే సూత్రాన్ని మాత్రం నిరాకరిస్తునే ఉన్నాము, ఈ వైరుధ్యాన్ని వీలైనంత త్వరగా తొలగించాలి, లేకపోతే ఎంతో శ్రమతో నిర్మించుకున్న రాజకీయ ప్రజాస్వామ్య సౌధాన్ని అసమానతలు అనుభవిస్తున్న వారు ధ్వంసం చేస్తారు, ఈ విషయంలో ప్రజాస్వామికవాదులు జాగ్రత్తపడాల్సిన అవసరం ఉందని ఆనాడు 1949వ సంవత్సరంలోనే ఒక ప్రమాద ఘంటికలను సూచించడం జరిగింది. ఆయన చెప్పిన దానికి ప్రధానమైన ఉద్దేశం ఏమంటే - సామాజిక , ఆర్థిక ప్రజాస్వామ్యం సాధించకుండా రాజకీయ ప్రజాస్వామ్యం విజయవంతం కాదు, విజయవంతంగా నిలదొక్కుకోదు అనే గొప్ప మాటను వారు చెప్పడం జరిగింది. ఈరోజు మనం కుర్చొని మాట్లాడుకుంటున్న తెలంగాణ శాసన సభ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి మూలకారకుడు, మహానుభావుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు. వారు రాసిన రాజ్యాంగంలో ఆర్టికల్-3 లేకపోతే, కొత్త రాష్ట్రాలకు అవకాశాలు ఇవ్వకపోతే తెలంగాణ రాష్ట్రమే ఏర్పడేది కాదు. తెలంగాణ శాసనసభనే ఉండేది కాదు, అది వాస్తవం. రాజకీయ ప్రజాస్వామ్యాన్ని, సామాజిక ప్రజాస్వామ్యంగా తీర్చిదిద్దకపోతే ఈ వైరుధ్యాలు దేశాన్ని నాశనం చేస్తాయని వారు చెప్పిన మాట అంత ఆశామాషీగా చెప్పలేదు. ఆయన ఎంత గొప్పవారంటే - ఎంతో అద్భుతమైన, ప్రపంచం మెచ్చుకునే రాజ్యాంగాన్ని తయారు చేసిన ఆయన దార్శనికత, ఆలోచన ఎంత గొప్పవంటే.. నేను రాసున్న రాజ్యాంగం, మనమందరం కలిసి ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగం గొప్పది. కానీ రాజ్యాంగ మంచి చెడుల గురించి నేను మాట్లాడను. This is quoted by Dr.B.R.Ambedkar గారు.. ఎందుకంటే దానిని అమలు చేయడానికి మనం ఎంపిక చేసుకునే వాళ్లను బట్టే రాజ్యాంగం చెడుగా ఉండవచ్చు, మంచిగా ఉండవచ్చు అని ఆనాడే పాలకులు సరిగ్గా లేకపోతే ఎలాంటి పరిస్థితులు వస్తాయో కూడా వర్ణించి, ఊహించి చెప్పగల్గిన దార్శనికుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు. మనం అందరం గుర్తు పెట్టుకోవాల్సిన ఒక గొప్ప మాట ఆయన చెప్పారు " If I find that the Constitution is being misused, I shall be the first person to burn it" అంటే నేను రాసిన రాజ్యాంగం గనుక దుర్వినియోగం అయితే దానిని తగులబెట్టడానికి నేనే మొట్ట మొదటి వ్యక్తిని అవుతానని చెప్పిన మహానుభావుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు. 18, మార్చి1955న రాజ్యసభలో దేవుడి కోసం గుడి కడితే, ముందే ఒకవేళ దెయ్యం వచ్చి కూర్చుంటే గుడిని ధ్వంసం చేయక తప్పదు కదా, దేవతలు ఉండాల్సిన గుడిలో అసురులను ఉండనిస్తామా అని వారు ఆనాడు అనడం జరిగింది. అంటే ఎంత దార్శనికతతో ముందు చూపుతో గొప్ప రాజ్యాంగం రాశానని జబ్బలు చరుచుకోకుండా రాజ్యాంగం అమలు చేయాల్సిన పాలకులు సరిగ్గా లేకపోతే ఇంత గొప్పగా కట్టిన గుడిలో అసురులు జమ అయితే దానిని ధ్వంసం చేయక తప్పదు, ప్రజాస్వామ్య విలువలకే అది విఘాతం కల్గిస్తోందని ముందే చెప్పిన మహానుభావుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు.

డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు కేవలం బడుగు బలహీన వర్గాల నాయకుడు కాదు, కొంత మంది డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారి గురించి మాట్లాడిన ప్రతి సందర్భంలో ఆయనేదో కొన్ని జాతులకు, కులాలకు, కొన్ని వర్గాలకు మాత్రమే ప్రతినిధిగా వర్ణిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే మహాత్మాగాంధీ గారికి ఏ మాత్రం తగ్గని

మహానుభావుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు. ఆయన ఒక్కరి గురించి పోరాడలేదు. వారు స్త్రీ పక్షపాతి, స్త్రీకి సమాన హక్కులు రావాలి అని ఆనాడే మహిళల హక్కుల కోసం పోరాడి పదవిని వదులుకున్న వ్యక్తి మహానుభావుడు డా.బాబాసాహెబ్ భీంరావు అంబేద్కర్‌గారు. ఆయన ఒక మాట అన్నారు, ఏమంటే – "I measure the progress of the community by the degree of progress which women have achieved" ఒక సమాజం యొక్క పురోగతిని ఒక దేశం యొక్క ప్రగతికి కొలమానంగా నేను భావించేది, ఆ సమాజంలో ఆ దేశంలో మహిళలు సాధించిన పురోగతినే ఒక కొలమానంగా తీసుకుంటానని చెప్పిన మహానుభావుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు. వారు ఆనాడే ఎంతో సమయాన్ని వెచ్చించి హిందు కోడ్ బిల్లును రూపొందించడం జరిగింది. రాజ్యాంగాన్ని ఆమోదించిన తరువాత 1955లో రూపొందించారు. దానిలో తండ్రి ఆస్థిలో సమాన హక్కు, వారసత్వ హక్కు బహుభార్యత్వం రద్దు, విడాకులు, పునఃవివాహం లాంటి ప్రగతిశీల అంశాలను పొందుపరచి మహిళలకు కూడా సమాన హక్కులుండాలి, వారు సమాజంలో సమవాటా కలిగిన వారని గొప్పగా సదరు బిల్లును రుపొందించడం జరిగింది. తరువాత ఆ బిల్లు ఆమోదం పొందలేదనే బాధతో, ఆవేదనతో రాజీనామా చేసిన వ్యక్తి డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు.

అధ్యక్షా, మరొక్క మాట కూడా చెప్పుకోవాలి. ఆనాడు ఇదే శాసన సభలో స్పీకర్‌గా ఉన్న పెద్దలు, ఉపసభాపతి భట్టి విక్రమార్కగారి ముందు టీఆర్‌యస్ పార్టీ తరపున మేము మాట్లాడడం జరిగింది. ఆరోజు కూడా Constitutent Assembly Debate లో డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు మాట్లాడుతూ చెప్పిన మాటలను కోట్ చేస్తూ చెప్పాము. ఆనాడు ఇదే శాసనసభలో ఒక చర్చ వచ్చింది, శాసన సభ తీర్మానం లేకుండా కొత్త రాష్ట్రం ఏ విధంగా ఏర్పాటు చేస్తారని వారు మాట్లాడిన మాట. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సమైక్యవాదులు రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా మాట్లాడిన మాట– రాష్ట్ర శాసన సభ అమోదించకుండా ఏ విధంగా రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తారు, ఇది అప్రజాస్వామికమని మాట్లాడితే Constitutent Assembly Debateలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు చెప్పిన మాట చెప్పండం జరిగింది. వారు మాట్లాడిన మాట "tyranny of majority shall not be allowed'' అంటే ఆయన ఉద్దేశం ఏమిటి? భాషాధిపత్యాన్ని, ప్రాంతీయ ఆధిపత్యాన్ని, ఒక రాష్ట్రంలో ఒక సమూహం ఆధిపత్యాన్ని వ్యతిరేకించిన దార్శనికుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు. Tyranny of majority కుదరదు, ఎవరైతే పీడిస్తున్నారని కంప్లైంట్ ఇస్తున్నారో, వారి నుంచి No Objection Certificate కావాలంటే ఏ విధంగా వస్తుంది, అది సాధ్యం కాదు, అందుకే రాష్ట్ర శాసన సభ ఆమోదంతోగాని, రాష్ట్ర శాసనసభ అంగీకారంతో నిమిత్తం లేకుండా కచ్చితంగా కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేయవచ్చు, పార్లమెంట్‌లో సింపుల్ మెజారిటీ అని చెప్పి ఆర్టికల్ –3 పొందుపరచిన మహానుభావుడికి తెలంగాణ జాతి యావత్తు సర్వదా, శతథా రుణపడి ఎప్పటికి ఉంటుంది. వారి ప్రజాస్వామిక దార్శనికతకు జోహార్లు అర్పిస్తున్నాను. రాజ్యాంగ సభ చర్చలో మాట్లాడుతూ, 1948వ సంవత్సరంలో వారు ఇంకో మాట కూడా అన్నారు, రాజ్యాంగ నైతికత అనేది సహజమైన భావన కాదు, దానిని ప్రతి వ్యక్తిలో ఎప్పటికప్పుడు పెంపొందించాలి. రాజ్యాంగం రాసినంత మాత్రాన ఆ స్ఫూర్తిని పాలకులు అందిపుచ్చుకోరు, ఎప్పటికప్పుడు గుర్తు తెచ్చుకోవాలి అని చెప్పిన మహానుభావుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు. ప్రజాస్వామ్యం – విద్య అనే పుస్తకంలో వారు అన్న మాట. We take lot of pride that India is the world's largest democracy. He has defined democracy in a beautiful way. Lot of people say democracy is for the people, by the people, of the people. అది మాత్రమే కాదు, Democracy is defined as a form and method of Government, whereby revolutionary changes in the economic and social life of the people are brought about without bloodshed'. ఒక చుక్క రక్తం చిందించకుండా సామాజిక, ఆర్థిక అసమానతలను తొలగించడానికి ఉపయోగపడే అద్భుతమైన ప్రజాస్వామ్య ప్రక్రియ,

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ అని వారు చెప్పడమే కాకుండా, ప్రజాస్వామ్యం అంటేనే పరస్పరం సహకారంతో కలిసి ముందుకు పోయే జీవన విధానం అని నిర్వచించిన మహానుభావుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు.

10.30 ఉ. భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీక, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి టెంపుల్ ఆఫ్ డెమాక్రసీ అని పార్లమెంటును అంటాము. అటువంటి పార్లమెంటు భవనానికి డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి పేరు పెట్టడమంటే ఇంతకు మించిన గొప్ప వ్యక్తి, ఇంతకు మించిన మహానుభావుడు ఎవరూ లేరు కాబట్టి తమరి అనుమతితో ఈ ప్రభుత్వ తీర్మానాన్ని నేను ప్రవేశపెడుతున్నాను.

ప్రభుత్వ తీర్మానం

"భారతదేశ ప్రజాస్వామ్య అత్యున్నత రూపం పార్లమెంటు. నూతనంగా నిర్మించిన పార్లమెంటు భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త సామాజిక సమానత్వం కోసం ఎనలేని కృషి చేసిన మహానుభావుడు, మహనీయుడు, మహా మేధావి అయిన భారత రత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి పేరు పెట్టడం సముచితంగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తూ ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నది." జై భీం, జై తెలంగాణ!

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, నూతనంగా నిర్మించిన భారత పార్లమెంటు భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి పేరును పెట్టాలని, తద్వారా ఈ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని చెప్పి కాంగ్రెస్ శాసన సభాపక్షం నుంచి నిన్న జరిగిన సమావేశాల సందర్భంగా మీద్వారా ఈ సభా నాయకుడిని నేను కోరిన వెంటనే దానికి అంగీకరించి, నూతన పార్లమెంటు భవనానికి డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి పేరును పెట్టడానికి ఇంతకంటే గొప్ప మహానుభావులు ఎవరూ ఉండరు కాబట్టి తప్పనిసరిగా పెడదాం, పెట్టడానికి కావలసిన తీర్మానాన్ని సభలో పాస్ చేసుకుందామని ముఖ్యమంత్రి గారు చెప్పిన మాటకు అనుగుణంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఈ తీర్మానాన్ని శాసనసభలో ప్రవేశపెట్టినందుకు వారికి నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అట్లాగే ఈ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడానికి కాంగ్రెస్ శాసనసభా పక్షం నుంచే కాకుండా సభలో ఉండే మిగతా పక్షాలకు కూడా విజ్ఞప్తి చేస్తూ ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా పాస్ చేసుకోవడానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అట్లాగే మేం చెప్పిన అంశాలన్నింటిని కూడా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి తీర్మానాన్ని ప్రవేశపెడుతూ మంత్రి గారు వారికి సంబంధించిన విషయాలను కూడా ఒకసారి ఈ సభ ద్వారా రాష్ట్రానికి, దేశానికి గుర్తు చేయడంతోబాటు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారు కేవలం కొన్ని జాతులకు మాత్రమే కాదు, ఈ దేశంలో ఉండే పౌరులందరికీ, ప్రజాస్వామ్య వాదులందరికీ ఈరోజు ఆయన కల్పించిన భారత రాజ్యాంగం ద్వారానే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందనే విషయాన్ని మేం అనేక సందర్భాలలో చెప్పిన మాట వాస్తవం, దానిని మంత్రిగారు కూడా ఈరోజు సభలో చెప్పినందుకు నిజంగా నేను వారిని కూడా అభినందిస్తున్నాను.

లిబర్టీ, ఈక్వాలిటీ అండ్ ఫ్రాటర్నిటీ .. అనే మూడు మాటల్లోనే ఈ సమాజం ఎలా ఉండాలనే అంశాలను ప్రియాంబుల్‌లో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారు పొందుపర్చి, దానికి అనుగుణంగా ఈ భారతదేశ సమాజ నిర్మాణం జరగాలని చాలా బలంగా కోరుకున్నారు. లిబర్టీ అంటే.. పౌరులందరూ స్వేచ్ఛగా ఈ దేశంలో బ్రతకాలని అర్థం. ఈక్వాలిటీ అంటే – ఎటువంటి అసమానతలు లేని సమాజ నిర్మాణం జరగాలని అర్థం. ఫ్రటర్నిటీ అంటే – సోదర భావంతో భారత జాతి నిర్మాణం జరగాలని .. ఈ మూడు పదాలతోనే మొత్తం ఈ దేశం ఎలా ఉండాలనేది చెప్పారు. కానీ దురదృష్టమేమంటే ఈ భారత రాజ్యాంగాన్ని అమలు చేసేటటువంటి వ్యక్తులు సరైన పరిస్థితులలో రాకపోతే దీనివల్ల రాజ్యాంగం ఇచ్చినటువంటి హక్కులను అమలు చేసే

ప్రక్రియ జరగదు, అమలు చేయాల్సిన వ్యక్తులు కూడా సక్రమమైన వ్యక్తులు ఉండాలని వారు కోరుకున్నారు. నిజంగానే వారు చెప్పిన మాటలకు భిన్నంగానే స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి లేదు, ఎవరైనా మాట్లాడితే వారి మీద అక్రమంగా కేసులు, ఐ.టి దాడులు లేదంటే రకరకాల దాడులు, లేదంటే ఇంకొక రకంగా భయపెట్టే పరిస్థితులు సృష్టిస్తున్నారు. ఈక్వాలిటీ అనేది అసలు లేనే లేదు. ఈ దేశ సంపద కొన్ని వర్గాలకు మాత్రమే దోపిడీ చేసి కొద్ది మందికే పంచే పరిస్థితి చూస్తున్నాము. ఇక ఫ్రాటర్నిటీ అంటే .. సోదర భావం అనేది ఈదేశంలోనే లేకుండా చేస్తున్నారు. ఒకరిపైన ఇంకొకరికి విద్వేషపూరితమైన పరిస్థితులు సృష్టించి ఈరోజు దేశ సమాజాన్నే కలుషితం చేసే పరిస్థితులు ఉన్నాయి. అందుకే తప్పనిసరిగా ప్రజాస్వామ్యానికి టెంపుల్ లాంటి భారత పార్లమెంటు భవనానికి డా.బాబా సాహెబ్ గారి పేరు పెట్టి ముందుకు పోతే కనీసం ఆ పార్లమెంటులో జరిగే ప్రతి చర్చలో కూడా ఈ మూడు అంశాలకు సంబంధించి అందులో ఉండే పార్లమెంటు సభ్యులు గుర్తు చేసుకొని ఈ దేశ నిర్మాణం లిబర్టీ, ఈక్వాలిటీ, ఫ్రాటర్నిటీ చుట్టూ తిప్పుతారనే ఆశతో మేము నిన్న సభలో కొత్త పార్లమెంటు భవనానికి అంబేద్కర్ గారి పేరు పెట్టాలని కోరాం. ఆ కోరిక మేరకు సభా నాయకుడు గారు ఈరోజు తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టినందుకు వారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

నేను ఇంకొక చిన్న విషయాన్ని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతటి గొప్ప మహానుభావుడికి సంబంధించిన ఒక చిన్న విషయంపైన ప్రభుత్వం దృష్టి సారించి వెంటనే చర్యలు తీసుకోవాలనుకుంటే వెంటనే దానికి తగు పరిష్కారం కూడా దొరుకుతుంది. మేం అనేకసార్లు మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాము. పంజాగుట్ట చౌరస్తాలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని పెట్టాలని మాజీ పార్లమెంటు సభ్యులు హనుమంతరావు గారు చేసిన ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. కొద్ది మంది అధికారులు ఆ విగ్రహాన్ని తీసుకెళ్లి ఒక పోలీస్ స్టేషన్ స్టేడియంలోని సైకిల్ స్టాండులో ఉంచారు. నేను వారిని రిక్వెస్టు చేస్తున్నదేమంటే దయచేసి సైకిల్ స్టాండులో ఉన్న ఆ విగ్రహాన్ని తెప్పించి పంజాగుట్ట చౌరస్తాలో మనందరం గర్వించేటట్లుగా ఆ విగ్రహానికి సరైన గౌరవ మర్యాదలు అందే విధంగా చూడాలని మీద్వారా వారికి విజ్ఞప్తి చేస్తూ, ఈసభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా పాస్ చేయాలని అందరికీ విజ్ఞప్తి చేస్తూ, ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

جناب احمد بن عبد اللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): اسپیکر صاحب!
پارلیمنٹ کی نئی عمارت جو تعمیر ہو رہی ہے، اس کے نام کے تعلق سے آج یہاں اس اسمبلی میں جو قرارداد پیش کی گئی ہے، میں میری پارٹی کی جانب سے یہ کہنا چاہوں گا کہ پارلیمنٹ کی جو عمارت ہے وہ pinnacle of democracy ہے اور آج ہندوستان میں جمہوریت قائم ہے تو وہ صرف بابا صاحب امبیڈکر کے بنائے ہوئے دستور کی وجہ سے ہے۔ اس لئے ہم یہ سمجھتے ہیں کہ بابا صاحب امبیڈکر سے زیادہ قابل اور زیادہ حقدار اس عمارت کے نام کے لئے کوئی دوسرا نہیں ہے۔ تو ہم ہماری پارٹی کی جانب سے بھی یہی کہیں گے کہ اس عمارت کے نام کے لئے سب سے زیادہ حقدار اگر کوئی ہے تو وہ بابا صاحب امبیڈکر ہیں۔ ہم بھی اس کی تائید کرتے ہیں کہ اس عمارت کا نام بابا صاحب امبیڈکر کے نام سے رکھا جائے۔ شکریہ۔

10.40 ఉ. **శ్రీ కె. తారక రామారావు** :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారికి డా. బి.ఆర్. అంబేద్కర్ గారి మీద ఉన్న గౌరవ ప్రపత్తులకి నిదర్శనం, అంబేద్కర్ గారి యొక్క 125వ జయంతి సందర్భంగా మా శాసనసభ యువ మిత్రులు కొంతమంది గౌరవ ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి .. సార్ అంబేద్కర్ గారి యొక్క 125వ జయంతి కార్యక్రమాన్ని గొప్పగా చేద్దామని కోరగా, ఇది సరిపోదు కొత్త గురుకులాలు మాత్రమే కాదు, అద్భుతంగా భవిష్యత్ తరాలు గుర్తుపెట్టుకునే విధంగా మా శ్రీ కొప్పుల ఈశ్వర్ గారి నాయకత్వంలో 125 అడుగుల డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఇక్కడే అద్భుతంగా తెలంగాణ ప్రజలు, ఈ దేశం ఉన్నంత కాలం గుర్తుపెట్టుకునే విధంగా ఒక అపురూపమైన ప్రాంతంలో ఐమాక్స్ ప్రక్కనే అద్భుతంగా నిర్మించుకుంటున్నాం. అది బహుశా జనవరి వరకు అద్భుతంగా ఆవిష్కరణ కాబోతోంది. గౌరవ మంత్రివర్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్ గారు దానిని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

పంజాగుట్టలో జరిగిన సంఘటన గురించి కూడా చెప్పదలచిన బాధ్యత నామీద ఉంది. అధ్యక్షా, నేను మున్సిపల్ శాఖ మంత్రిని. జరిగింది ఏమిటంటే, భారతదేశం యొక్క అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు స్పష్టమైన గైడ్‌లైన్స్, ఆదేశాలిచ్చింది. గతంలో అక్కడ ఎవరో విగ్రహాలు పెట్టి ఉండవచ్చు, నేను కాదని అనడం లేదు. కానీ, అక్కడ అనుమతి లేకుండా పెట్టినప్పుడు సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా అక్కడ మున్సిపాలిటీ వారు యాక్షన్ తీసుకున్నారు తప్ప, మాకు అంబేద్కర్ వారిపట్ల గౌరవం లేక కాదు. గౌరవనీయులు శ్రీ భట్టి విక్రమార్క గారు గానీ, ఆ విగ్రహం కోసం గతంలో మాట్లాడిన శ్రీ వి. హన్మంత రావు గారు గానీ, ఇంకా ఇతర పెద్దలు గానీ వారు గమనించాల్సిన విషయం ఏమిటంటే, అక్కడికి కూతవేటు దూరంలోనే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించుకుంటున్నాం. కాబట్టి, సుప్రీంకోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా ప్రభుత్వం వ్యవహారం చేయలేదు. వారు కూడా అర్థం చేసుకోవాల్సిన అంశం ఏమిటంటే, సుప్రీంకోర్టు నిబంధనలు, సుప్రీంకోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా శాసనసభలో మనం ఈరోజు వ్యవహారం చేస్తామని మాట్లాడం సబబు కాదనే విషయం కూడా వారు గమనించాలని కోరుతూ, ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని మరొక్కసారి మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

MR.SPEAKER :- Discussion on the Government Resolution is completed. The question is:

"That the pinnacle of democracy of the Country is the Parliament. This House unanimously resolves to urge the Government of India to name the newly constructed Parliament House after Bharata Ratna Dr. B.R. Ambedkar, who was the Architect of Indian Constitution, Reformer and who fought vehemently for Social Equality".

(PAUSE)

The Motion was carried and the Resolution was adopted.

GOVERNMENT RESOLUTION - 2

MR.SPEAKER:- I request the Minister for Energy to move the Resolution.

SRI GUNTAKANDLA JAGADISH REDDY:- Speaker Sir, with your permission, I beg to move:

ప్రభుత్వ తీర్మానం

"కేంద్రం ప్రతిపాదించిన విద్యుత్ సవరణ బిల్లు-2022ను ఈ సభ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఈ బిల్లు దేశ ప్రగతికి, రైతుల ప్రయోజనాలకు, పేదల మరియు విద్యుత్ రంగ ఉద్యోగుల ప్రయోజనాలకు పూర్తిగా విరుద్ధమైనది. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా, రాష్ట్రాల హక్కులను హరించే విధంగా బిల్లు రూపకల్పన జరిగింది.

ఈ బిల్లులోని అంశాలు విద్యుత్ రంగంలో ప్రైవేటు కంపెనీల ఆధిపత్యానికి దారితీసే విధంగా ఉన్నాయి. ఏడు దశాబ్దాలకు పైబడి శ్రమించి, దేశ సంపద వెచ్చించి నిర్మించుకున్న ప్రజల ఆస్తులైన విద్యుత్ రంగ మౌలిక వసతులు ప్రైవేటుపరం కావడానికి బిల్లు అవకాశం కల్పిస్తున్నది. దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది."

MR. SPEAKER :- Resolution moved. Discussion on the Government Resolution.

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణ బిల్లు 2022కు సంబంధించి ఈ సభ ముందు తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని అనుకున్నాం. ఈ బిల్లు చట్టంగా మారితే రాబోయే ప్రమాదం గురించి ఈ దేశంలో ఉన్నటువంటి వ్యవసాయ రంగం భవిష్యత్తు గురించి, రైతుల భవిష్యత్తు గురించి, పేద ప్రజల, బడుగు బలహీన వర్గాల, దళిత, గిరిజన వర్గాల ప్రజలపైన పడే ప్రభావం గురించి క్రాస్ సబ్సిడీ ద్వారా లబ్ధి పొందుతున్న అల్పాదాయ వర్గాల గృహ వినియోగదారు గురించి వారందరిపైన ఎటువంటి ప్రభావం పడుతుందో, ఒక ఈ రాష్ట్రంలోనే దాదాపు 90 లక్షల గృహ వినియోగదారులపైన ఎటువంటి విద్యుత్ ప్రభావం

పడుతుందో వాటి విషయాలన్నింటి పైన నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు సవివరంగా సభకు, సభ ద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేయడం జరిగింది. స్పష్టమైన ఆధారలతో విషయాన్ని స్పష్టంగా అరటిపండు ఒలిచి నోట్లో పెట్టినట్లుగా ముఖ్యమంత్రి గారు చెప్పినప్పటికీ కూడా కొంతమంది మూర్ఖంగా అదే వాదనను ఎత్తుకొని సభ బయట మీటర్లు పెట్టమని చెప్పలేదు, మేము ప్రైవేటీకరణ చేస్తామని చెప్పలేదు అని చెప్పి ఇంకా మేము ప్రజల్ని మోసగిస్తామన్న పద్ధతుల్లో మాట్లాడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతోని ఈ ప్రభుత్వ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాం.

MR.SPEAKER:- Discussion on the Government Resolution is completed. The question is:

"The Electricity Amendment Bill – 2022 proposed by the Central Government is detrimental to the interests of Farmers, poor people, employees of Power Sector and for the progress of the Country. The Bill is against the very spirit of Federalism and violates the rights of the States.

The provisions contained in the Bill pave way to the private players to dominate the Power Sector. This Bill is intended towards privatization of infrastructure which was created during the past seven decades in the Power Sector by shelling out the Country's wealth. This House therefore, unanimously resolves to urge the Government of India to withdraw the proposed Electricity Bill".

(PAUSE)

The Motion was carried and the Resolution was adopted.

MR.SPEAKER :- All the Papers included in the Regular and Supplementary agenda are deemed to have been laid on the Table of the House.

PAPER LAID ON THE TABLE

"A copy of the Telangana Wood Based Industries (Regulation) Rules, 2022 issued vide G.O.Ms.No.69, Environment, Forests, Science & Technology (For-I) Department, dated 05.08.2022, as required under Section 68 of the Telangana Forest Act, 1967".

వాయిదా ప్రతిపాదన

గౌరవనీయులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు మరియు ఇతర సభ్యులు ...పెట్రోలు, డీజిల్, గ్యాస్ మరియు నిత్యావసర ధరల పెరుగుదల గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

GOVERNMENT BILLS

The Telangana Goods and Services Tax (Amendment) Bill, 2022 (L.A.Bill No. 5 of 2022).

MR.SPEAKER:- Now, I request the Minister for Animal Husbandry on behalf of the Chief Minister to move the Motion for taking into consideration the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2022.

SRI TALASANI SRINIVAS YADAV (MINISTER FOR ANIMAL HUSBANDRY FISHERIERS, DAIRY DEVELOPMENT AND CENIMATOGRAPHY) (DEPUTIZING HON'BLE CHIEF MINSITER) :- Speaker Sir, I beg to move:

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2022 be taken into consideration".

MR.SPEAKER:- Motion moved. I request the Minister to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ (సనత్‌నగర్):- అధ్యక్షా, జిఎస్‌టి బిల్లు –2022 ద్వారా ప్రతిపాదించబడిన ముఖ్యమైన సవరణలు. జిఎస్‌టి మే 20, 21 న్యూఢిల్లీలో జరిగినటువంటి 43వ జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో జిఎస్‌టి చట్టం 2017 మరియు రాష్ట్ర జిఎస్‌టి చట్టాలకు కొన్ని సవరణలు చేయుటకైసూచించడం జరిగింది. ఈ సవరణలు సిజిఎస్‌టి చట్టంలో భారత ప్రభుత్వం ఆర్థిక చట్టం 2022 ద్వారా సవరించడం జరిగింది. ఇదే విధమైనటువంటి సవరణను ఇప్పుడు తెలంగాణ జిఎస్‌టి చట్టం 2017కు చేర్చాలని తెలంగాణ జిఎస్‌టి సవరణ బిల్లు 2022 ద్వారా ప్రతిపాదించడం జరిగింది.

ఐటిసి పొందడం మరియు ఉపయోగించుకోవడం షరతులు. ప్రస్తుత చట్టం ప్రకారం Input Tax Credit (ITC) అనగా కొనుగోలు దారుడు వస్తువులను కొనుగోలు చేసినప్పుడు లేదా సేవలు పొందినప్పుడు సరఫరా దారునికి కట్టినటువంటి పన్నును తిరిగి ఉపయోగించుకొనుటకై కొన్ని షరతులు పొందుపరచడం జరిగింది. అయినప్పటికీ ఐటిసి క్లెయిమ్స్‌లో కొన్ని అవకతవకలు జరుగుతున్నాయి. కాబట్టి, వాటిని అరికట్టేందుకు కొన్ని సవరణలు ప్రతిపాదించడం జరిగింది.

సరఫరా దారుడు చేసినటువంటి outward supply statement ని అనుసరించి కొనుగోలుదారునికి inward supply statement లో auto generate చేయుడానికి సవరణను ప్రతిపాదించడం జరిగింది. కొనుగోలుదారుడు ఐటిసిని inward statement లో చూపించినట్లయితే క్లెయిమ్ పొందవచ్చని సూచించడం మరియు క్రెడిట్ పరిమితం చేయబడినప్పుడు మాత్రమే ఐటిసిని పొందవచ్చని ప్రతిపాదించబడింది.

ప్రస్తుతం ఐటిసి క్లెయిమ్ చేసుకోవడానికి తదుపరి సంవత్సరం అక్టోబర్ 20వ తారీఖు వరకు ఉంది. ప్రస్తుతం ఈ సవరణ ద్వారా ఈ గడువును నవంబర్ 30వ తారీఖు వరకు పొడగించడం జరుగుతుంది. పన్ను చెల్లింపులు నగదు లేదా క్రెడిట్ ద్వారా చేయవచ్చు. అయితే, క్రెడిట్ ద్వారా చెల్లించే పన్ను మొత్తానికి పరిమితులు విధించడం ద్వారా అవకతవకలు నివారించడానికి ప్రభుత్వానికి అధికారం ఇవ్వాలని ప్రతిపాదించడం జరిగింది. Registrations and Returns చిన్న పన్ను చెల్లింపుదారులు అనగా సంవత్సరానికి ఒకసారి రిటర్న్స్ దాఖలు చేసేవారు గడువు తేది ముగిసిన తరువాత కూడా మూడు నెలల వరకు రిటర్న్స్ దాఖలు చేయని ఎడల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని ప్రతిపాదించడం జరిగింది. పన్ను చెల్లింపుదారుడు ప్రతి నెల చేసిన అమ్మకాలకు GSTR-I Statement ద్వారా మరియు రిటర్న్స్‌ని GSTR-3B Form ద్వారా దాఖలు చేస్తారు. ఇప్పుడు సవరించినటువంటి ప్రతిపాదన ద్వారా ప్రస్తుతం నెలకు సంబంధించినటువంటి స్టేట్‌మెంట్స్‌ని చేసినప్పుడు మాత్రమే వచ్చే నెల దాఖలు చేయవలసినటువంటి స్టేట్‌మెంట్స్ దాఖలు చేయడానికి అవకాశం ఉంటుంది. చట్ట అనుమతి చర్యలు, ప్రస్తుతం చట్ట ప్రకారం Input Tax Credit(ITC) తప్పుగా క్లెయిమ్ చేసినప్పుడు అట్టి మొత్తంపై వడ్డీ విధించబడుతుంది. అయితే కొన్ని సందర్భాలల్లో ఐటిసి క్లెయిమ్ చేసినప్పటికీ, వాడుకోవడం జరగడం లేదు. ప్రస్తుతం ప్రతిపాదించినటువంటి సవరణ ద్వారా ఐటిసిని వాడుకున్నప్పుడు మాత్రమే వడ్డీ విధించాలని మరియు ఈ చట్ట సవరణ 1.7.2017 నుండి అమలులోకి వచ్చే విధంగా ప్రతిపాదించడం జరిగింది.

10.50 ఉ. ఆన్‌లైన్ సప్లైయర్స్ (ఈ కామర్స్ ఆపరేటర్లు) ప్రతి నెలా రిటర్న్స్ దాఖలు చేయవలసి ఉంటుంది. ప్రస్తుతం ప్రతిపాదించినటువంటి సవరణ ప్రకారం రిటర్న్స్‌ను ఆలస్యంగా దాఖలు చేసినట్లయితే అట్టి వారిపై అదనపు రుసుము విధించబడుతుంది. అలాగే 01.10.2019 నుండి రాష్ట్రం జారీ చేసినటువంటి ఆల్కహాలిక్ లిక్కర్ లైసెన్సులపై జి.ఎస్.టి మినహాయింపు ఇవ్వడం జరుగుతుంది. అయితే ప్రస్తుతం చేసిన సవరణ ద్వారా ఆ మినహాయింపును 01.07.2017 నుంచి ఇచ్చేందుకు ప్రతిపాదించడం జరిగింది అధ్యక్షా.

MR.SPEAKER:- Discussion on the Consideration of the Bill is over. ఇంకా ఏమైనా చెప్తారా?

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ :- అధ్యక్షా, ఇప్పటికే ఈ బిల్లు గురించి వివరించడం జరిగింది కాబట్టి గౌరవ సభ్యులు ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబు గారు..

శ్రీ డి. శ్రీధర్ బాబు (మంథని):- అధ్యక్షా, ఈరోజు జి.ఎస్.టికి సంబంధించిన ప్రతిపాదనలను అమలుచేయడానికి బిల్లు రూపంగా మార్చి అమలుచేసే

సందర్భంలో– ఇప్పటికే ఈ జి.ఎస్.టి వలన సామాన్య ప్రజానీకం చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ మధ్యన జరిగిన జి.ఎస్.టి కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు రాష్ట్రప్రభుత్వ ఖజానాకి నిధులు సమకూరుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రతినిధులు మాట్లాడుతున్నప్పటికీ ఈరోజు మనం తింటున్న ఉప్పు దగ్గర నుంచి మొదలుపెడితే ప్రతి ఒక్క వస్తువు పైన 5% జి.ఎస్.టిని వేసే విధంగా ఇటీవల జరిగిన జి.ఎస్.టి కౌన్సిల్ సమావేశంలో నిర్ణయం చేయడం జరిగింది. ఈ రోజు ప్రధానంగా పేద ప్రజానీకానికి సంబంధించి వారు అనునిత్యం ఉపయోగించే ఉప్పు, పప్పు, కారం ఆఖరికి పెరుగు, లస్సీల పైన కూడా 5% జి.ఎస్.టి పన్నును విధించే కార్యక్రమం కేంద్రప్రభుత్వం చేస్తున్న తరుణంలో, రాష్ట్ర ప్రభుత్వం దాన్ని మినహాయింపుచేసే కార్యక్రమం ఐనా చేయాలి లేదా ఇది సరికాదు అనే ఒక ప్రతిపాదన చేసి ఒక రిజల్యూషన్‌ని మూవ్ చేసే కార్యక్రమం చేయాలి. రెవెన్యూ వస్తుంది కదా, మేము 2017 సం.లో ఈ జి.ఎస్.టి బిల్లును ఒప్పుకున్నాము కాబట్టి మేము ఏం మాట్లాడకుండా ఉంటాము అంటే ప్రతి ఒక్క ప్రజానీకం పైన ఈ 5% భారం పడుతుంది. ఆఖరుకి విద్యార్థులు ఉపయోగించుకునే పెన్సిలు, షార్పనర్ పైన కూడా 18% జి.ఎస్.టి పడుతుంది. రైతులకు సంబంధించి డీప్ ట్యూబ్ వెల్ టర్బైన్ పంపులు, సెంట్రిఫ్యూగల్ పంపుల పైన, సబ్‌మెర్సిబుల్ పంపుల పైన 12% నుంచి 18% పన్ను పెంచారు అధ్యక్షా. ఇప్పటివరకు ప్యాకేజ్‌డ్ వస్తువుల పైన మాత్రమే జి.ఎస్.టి ఉండేది. కానీ ఈరోజు రిటైల్‌కు సంబంధించిన ప్రతి అంశం పైన కూడా ఏదీ వదలకుండా జి.ఎస్.టి వేసే కార్యక్రమం చేస్తున్నారు. బియ్యంకు సంబంధించి కానీ, ఎల్.ఇ.డి బల్బులు, హోటల్ బిల్లులు రూ.1000/– కంటే అదనంగా ఉంటే వాటి పైన, ఈరోజు ఆసుపత్రుల బిల్లులు చూస్తే అధ్యక్షా, ఆసుపత్రుల్లో రూం అద్దె రూ.5000/– దాటితే దానిపైన కూడా 18% జి.ఎస్.టి విధించడం వలన పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పేదప్రజల ఆదాయ వనరులను పెంచకుండా, ప్రతీరోజూ వారు తినే తిండిపై కూడా 5% జి.ఎస్.టి పన్నును విధించింది. జి.ఎస్.టి కౌన్సిల్ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధిగా మీరు వెళ్తూ ఉంటారు కనుక తప్పకుండా మీరు దీనిని వ్యతిరేకించాల్సిన అవసరం ఉంటుంది. అలాకాని పక్షంలో వారు విధించిన ఈ జి.ఎస్.టికి మీకు వచ్చే ఆదాయాన్ని మీరు మినహాయింపు చేసి ప్రజల అవసరాలను తీర్చే కార్యక్రమాలను చేయాలని కోరుతున్నాము.

ఈ బిల్లులో సెక్షన్–16కు సంబంధించి మీరు తీసుకువస్తామన్న అమెండ్‌మెంట్‌లో ఒక చిన్న తప్పు కనిపిస్తున్నది. కొనుగోలుదారుడు, అమ్మకందారుడికి జి.ఎస్.టి కట్టిన తరువాత ఆ జి.ఎస్.టిని చూపించకుండా ఉంటే కొనుగోలుదారు పైననే టాక్స్ అధికారులు ఫైన్ విధించే కార్యక్రమం చేస్తున్నారు. దానిని సవరణ చేయకపోతే మీరు దీనిని అధికారికంగా ధృవీకరించినట్లు ఉంటుందని మా అభిప్రాయం. ఎందుకంటే సెక్షన్–16కు సంబంధించి జి.ఎస్.టి కౌన్సిల్‌లో మాట్లాడినపుడు ఈ విషయాన్ని రెండు సార్లు మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. అదేవిధంగా ఇంకో విషయం– టర్నోవర్ థ్రెషోల్డ్ లిమిట్ రూ.20 లక్షలు ఉన్న లిమిట్‌ను చిన్న వ్యాపారులకు ఉపయోగపడే విధంగా మిగతా అన్ని రాష్ట్రాలలో ఆ థ్రెషోల్డ్ లిమిట్ ను రూ. 20 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచారు. కేంద్రప్రభుత్వం దానికి అనుమతి ఇచ్చింది. మన రాష్ట్రంలో కూడా ఈ చిన్న వ్యాపారులకు ఉపయోగపడే విధంగా వాటిల్లో చిన్న చిన్న హోటళ్లు, పాన్ షాపులు కూడా ఉంటాయి కాబట్టి వారికి ఉపయోగపడే విధంగా టర్నోవర్‌ను రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచితే వారి ఆదాయవనరులకు ఉపయోగపడే విధంగా ఉంటుంది. ఆ విషయమై అనేక సందర్భాలలో వ్యాపారస్తులు కూడా ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ పెట్టుకోవడం జరిగింది. ఈరోజు చాలా మంది ట్రేడర్లు ఇబ్బందిపడుతున్న తరుణంలో అన్ని రాష్ట్రాలు కూడా రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు థ్రెషోల్డ్ లిమిట్‌ని పెంచారు కాబట్టి దీని విషయంలో ప్రత్యేకంగా ఆలోచన చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాము.

ఇంకో విషయం అధ్యక్షా, వ్యాట్ మరియు సి.ఎస్.టి. లెగసీ యాక్ట్స్‌కి సంబంధించి ఏమైతే పాత డిమాండ్లు ఉన్నాయో వాటిని అగస్టు 15వ తేదీ నుంచి అగస్టు 31వ తేదీ వరకు, కేవలం 15 రోజుల వరకే వన్ టైం సెటిల్‌మెంట్‌కు అవకాశం ఇచ్చారు. ఇంకొద్ది రోజుల వరకు అవకాశం ఇస్తే అనేక మంది సెటిల్‌మెంట్ చేసుకునే అవకాశం ఉంటుంది. వారు కట్టలేని పరిస్థితుల్లో పెద్ద ఎత్తున రుసుము ఉంది కనుక వారు వాయిదాలు కోరుతున్నారు. ఒ.టి.ఎస్‌కు సంబంధించిన విషయంలో వాయిదాలు ఇచ్చుకుంటూ, లెగసీ యాక్టులకు సంబంధించిన డేట్స్ విషయంలో ఆలోచన చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

జి.ఎస్.టి-వ్యాట్‌కు సంబంధించిన అంశం వచ్చినపుడు, రాష్ట్రప్రభుత్వం వారు ఆరోజు కేంద్ర ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో మద్ధతు పలికారు. ఆరోజు ఇక్కడ ఉన్న శాసన సభ పక్షానికి సంబంధించిన నాయకులు శ్రీ జానారెడ్డిగారు కూడా ఆ ప్రస్తావన తీసుకువచ్చారు. రాబోయే కాలంలో కౌన్సిల్‌లో తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని మనందరం కూడా ఆచరణలోకి పెట్టాల్సిన అవసరం వస్తుంది. ఆ ఆచరణలో అనేక ఇబ్బందులు వస్తాయి. పన్నులను పెంచుతూ వుంటారు, పన్నులలో మినహాయింపులు ఇవ్వరు. ఇలాంటి ఇబ్బందులు జరుగుతావుంటాయి అంటే ఏకపక్షంగా మీరు ఆనాడు ఆ జి.ఎస్.టి బిల్లు మన రాష్ట్రంలో ప్రవేశపెట్టినపుడు మీరు వారికి సంఘీభావం పలికి ముందుకు వెళ్ళిన తరుణంలో ఈరోజు మనం ఇన్ని ఇబ్బందులు పడుతున్నాము. అనేక సమస్యలను ప్రస్తావించిన తరుణంలో మరొక్కసారి ఆ సమస్యలను పరిశీలించాలని గౌరవ మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

11.00 ఉ. **శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ, ఇటీవల చండీఘడ్‌లో జరిగిన 47వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో చర్చించబడిన అంశాల గురించి వారు ప్రస్తావించడం జరిగింది. నేడు కేంద్ర ప్రభుత్వ పరిస్థితిని గమనించినట్లయితే పెరుగు, బియ్యం, బెల్లం వంటి నిత్యావసరాల మీద 5 శాతం జీఎస్టీ విధించాలనే అంశం గురించి, అలాగే స్మశాన వాటికలకు సంబంధించి కాంట్రాక్టు పనులలో 12 శాతం నుండి 18 శాతం వరకు జీఎస్టీ విధించడంతో పాటు, ఆసుపత్రులలో గదుల అద్దెకి సంబంధించిన 5 వేల రూపాయల కంటే ఎక్కువ ఉంటే అక్కడ కూడా 5 శాతం జీఎస్టీ విధించడం గురించి కూడా శ్రీధర్‌బాబు గారు చెప్పడం జరిగింది. అయితే తెలంగాణ ప్రభుత్వానికి దీనిద్వారా ఆదాయం సమకూరుతుంది అని మన ప్రభుత్వం ఏ రోజూ కూడా అటువంటి ఆలోచన చెయ్యలేదు. ప్రజల మీద భారం పడే అంశాల విషయంలో రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు మరియు ఆ శాఖకు చెందిన అధికారులు ఎప్పటికప్పుడు ఆ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే అటువంటి అంశాలను వ్యతిరేకించడం జరుగుతున్నది. అలాగే వ్యక్తిగత ఆస్తుల మీద ఇంతకుముందు జీఎస్టీ మినహాయింపు ఉండేది. ఇంటి అద్దెలు గాని, వాణిజ్య భవనాలకు సైతం నేడు 18 శాతం జీఎస్టీ విధించడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం తమకు అధికారం ఉందని చెప్పి ఈ విధంగా బుల్డోజ్ చేసుకుంటూ వస్తున్నారు. జీఎస్టీ కౌన్సిల్‌లో రాష్ట్రాలు వ్యతిరేకించినాగాని, వారికి త్రీ ఫోర్త్ మెజారిటీ ఉంది, అలాగే రాష్ట్రాలలో కూడా వారికి టూ థర్డ్ మెజారిటీ ఉన్నది. తమ ఇష్టప్రకారం బిల్స్ తీసుకువచ్చి, వారు దౌర్జన్యంగా రాష్ట్రాల మీద బలవంతంగా రుద్దేటటువంటి ప్రయత్నం జరుగుతున్నది. మన రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అటువంటి బిల్స్‌ని వ్యతిరేకిస్తూ, మన ప్రజానీకం మరియు రైతాంగం ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటుంది. అలాగే లోక్‌సభ మరియు రాజ్య సభలో ఆయా అంశాలను వ్యతిరేకిస్తూ, పోరాటం చేయడం ఇవన్నీ జరుగుతున్నాయి. కాని కేంద్ర ప్రభుత్వం యొక్క ఆలోచన ఒక్కటే. మాకు మెజారిటీ ఉంది కాబట్టి మా ఇష్టానుసారం చేస్తామనే ఆలోచన వారు చేయడం మూలానే ఈ కార్యక్రమాలన్నీ వస్తున్నాయి. చండీఘడ్ సమావేశంలో జరిగిన అంశాల గురించి గౌరవ సభ్యులు ఏవైతే అంశాలు మాట్లాడారో వాటి గురించి తప్పకుండా రాష్ట్రప్రభుత్వం తప్పకుండా తీవ్ర

స్థాయిలో పోరాడుతుందని తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను.

తెలంగాణ ప్రభుత్వం ప్రజలతో ఫ్రెండ్లీగా ఉంటుంది తప్ప, బలవంతంగా పన్నులు వసూలు చేయాలని ఎప్పుడూ అనుకోదు కాబట్టి, వారు చెప్పిన అంశాల గురించి తప్పకుండా పరిశీలన చేస్తామని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, ఇది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అంశం. టర్నోవర్ థ్రెషోల్డ్ లిమిట్ పెంచే అవకాశం ఉంది. దీనిని 20 లక్షల రూపాయల నుండి 40 లక్షల రూపాయలకు పెంచితే చాలామంది వర్తకులకు మేలు జరుగుతుంది. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లిమిట్స్‌లో ఉన్న అనేకమంది ట్రేడర్స్‌కి ఉపయోగపడుతుంది. దీనికి జీఎస్టీ కౌన్సిల్ కూడా అనుమతిచ్చింది.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, ఇది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉంది కాబట్టి, తప్పకుండా పరిశీలన చేయడం జరుగుతుంది. ఆర్థిక శాఖ మంత్రిగారు దీనిని ఇనీషియేట్ చేస్తారని తెలియజేసుకుంటున్నాను.

MR. SPEAKER:- Reply by the Minister is over. The question is**:**

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2022, be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

<u>CLAUSES 2 TO 19, SCHEDULES, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:</u>

MR.SPEAKER:- I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 19, Schedules, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 19, Schedules, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 19, Schedules, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI TALASANI SRINIVAS YADAV (MINISTER FOR ANIMAL HUSBANDRY) (DEPUTIZING THE CHIEF MINISTER):- Speaker Sir, I beg to move:

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2022 be passed."

MR.SPEAKER:- Motion moved. The question is :

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2022 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

Now I request the Minister for Municipal Administration & Urban Development to move the Motion for taking into consideration the Azamabad Industrial Area (Termination and Regulation of Leases) (Amendment) Bill, 2022.

SRI K. TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT):- Speaker Sir, I beg to move:

"That the Azamabad Industrial Area (Termination and Regulation of Leases) (Amendment) Bill, 2022 be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. I request the Minster to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, ఇది చాలా సరళమైన బిల్లు. ఆజామాబాద్ పారిశ్రామిక వాడ ఏదైతే ఉన్నదో అది హైదరాబాద్ నగరం నడిబొడ్డున, ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉంటుంది. కాకపోతే ఆనాడు ఉన్న అప్పటి ప్రభుత్వం పారిశ్రామిక వాడను క్రియేట్ చేస్తూ, అందులో ఉండే వివిధ సంస్థలకు లీజ్ హోల్డ్ మీద స్థలాలను కేటాయించడం జరిగింది. కాని గత 30, 35 ఏళ్లలో వచ్చిన మార్పుల దృష్ట్యా చుటుపక్కన వచ్చిన భవన నిర్మాణ సముదాయాలుగాని, గృహ నిర్మాణాలు గాని, వీటన్నింటి

దృష్ట్యా దానితో పాటు అక్కడ కొన్ని పరిశ్రమలు మూతబడడం కారణంగా, ఆజామాబాద్ పారిశ్రామిక వాడలో ఏదైతే లీజ్ హోల్డ్‌గా ఉందో ఆ స్థలాలన్నింటిని, ఎక్కడైతే రన్నింగ్ ఇండస్ట్రీ ఉందో, వాటిని లీజ్ హోల్డ్ నుండి ఫ్రీ హోల్డ్‌గా కన్వర్ట్ చేయడానికి ఈ బిల్లుని తీసుకురావడం జరిగింది. ఇది చాలా straightforward and nothing complicate. దయచేసి ఈ బిల్లుని ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, ఈ ఆజామాబాద్ పారిశ్రామిక వాడకి సంబంధించి కొన్ని సందేహాలు ఉన్నాయి. ఆ రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాలని ఈ ప్రాంతాన్ని డెవలప్ చేసి, వారందరికీ లీజ్ హోల్డ్‌గా ఇచ్చారు. కాలక్రమేణా కొన్ని పరిశ్రమలు మూతబడడం, జరుగుతున్న ప్రపంచీకరణలో భాగంగా కొన్ని పరిశ్రమలు అప్‌డేట్ కాక, కొన్నింటిని మూసివేయడం వంటివి జరిగాయి. ఆ ప్రాంతం చుట్టూ అర్బనైజేషన్ బాగా పెరిగింది. అక్కడ large extent of area కూడా అందుబాటులో ఉంది. దీనిని అక్కడ పర్మనెంట్ లీజ్ హోల్డర్స్‌కి రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమాన్ని ఈ బిల్లు ద్వారా తీసుకుని వస్తున్నారు.

11.10 ఉ. గతంలో హైదరాబాద్ నగరంలో ఇండస్ట్రియల్ జోన్స్ డెవలప్ చేసి అక్కడ ఇండస్ట్రీస్ పెట్టుకోవడానికి అవకాశం కల్పించినప్పుడు చాలా సంవత్సరాల క్రితం చేసిన వాటిలో కొన్ని ఇండస్ట్రీస్ లేకపోవడం వల్ల, అర్బనైజేషన్ పెరగడం వల్ల వాటిని కన్వర్షన్ చేసే ప్రక్రియ కూడా ఈ రాష్ట్రప్రభుత్వం చేపడుతున్నది. అజామాబాద్‌కు సంబంధించి కూడా అక్కడున్న ఇండస్ట్రీస్ నడుపుతున్న వాళ్లకు మీరు రెగ్యులరైజ్ చేస్తామని చెబుతున్నారు, రిజిస్ట్రేషన్ చేస్తామంటున్నారు, అది కూడా రిజిస్ట్రేషన్‌వ్యాల్యూలో ఇప్పుడున్న దాంట్లో వందశాతం, క్యాటగిరి-2కి రెండు వందల శాతం ఏదో చేస్తామంటున్నారు కానీ మిగతావాటిని ఏమి చేస్తారు? మిగతా ల్యాండ్‌ను ఏమి చేస్తారు? ఈ ల్యాండ్‌ను మీరు రెసిడెన్సియల్ జోన్‌లాగా మారుస్తారా లేదా ఇండస్ట్రియల్ జోన్‌గానే ఉంచుతారా లేకపోతే మిగిలి ఉన్న ల్యాండ్‌ను ఆక్షన్ చేయాలన్నా ఆలోచన ఏమైనా ఉన్నదా? ఒకవేళ ఆక్షన్ చేద్దామనుకున్నప్పుడు అది పెట్టిన పర్పస్ డిఫీట్ అయిపోయి ఈ రోజు ఉన్న భూములు ఆస్తులను అమ్ముకొని ధనాన్ని సమీకరించుకోవడానికే వస్తుంది కాబట్టి దీని మీద మంత్రిగారు కొంత క్లారిటీ ఇవ్వాలని ఇదంతా చెబుతున్నాను.

ఈ మధ్య హిందూజా వాళ్లకు సంబంధించిన ఇండస్ట్రియల్ ఏరియాకు కూడా ఇలాగే కన్‌వర్షన్ చేసి ఒక పెద్ద ఇష్యూ అయినట్లుగా పేపర్‌లో నేను చదివాను. ఇండస్ట్రియల్ పార్కులు ఆనాటి ప్రభుత్వాలు ఇండస్ట్రియలైజేషన్ పెరగాలని పెట్టిన వ్యవస్థలు అవి. ఒకవేళ అవి పెరగనప్పుడు దాన్ని తిరిగి తీసుకుని మీరు హౌసింగ్ బోర్డులాగా ఒకదానిని ఏర్పాటు చేస్తే బాగుంటుంది. గత ప్రభుత్వాలు హైదరాబాద్ నగరంలో ఉన్న లోయర్ ఇన్‌కమ్ గ్రూప్, మిడిల్ ఇన్‌కమ్ గ్రూప్ ఉన్నటువంటి వాళ్లకు affordability లేనటువంటి ప్రజలకు హౌసింగ్ బోర్డు ద్వారా ఇండ్లు కట్టించి ఇచ్చాము. కనీసం ఆ కార్యక్రమం అయినా చేపట్టండి కానీ, వీటిని ఆక్షన్ చేసి అమ్మి వేసే కార్యక్రమం, లేకపోతే ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చే కార్యక్రమం మాత్రం చేయవద్దని మీ ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ దీని మీద కొంత క్లారిటీ ఇవ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.తారకరామారావు :- అధ్యక్షా, పారిశ్రామికీకరణ జరిగే క్రమంలో ప్రభుత్వాలు ఎవరున్నా అది కాంగ్రెస్ ప్రభుత్వం ఉండవచ్చు, టిఆర్ఎస్ ప్రభుత్వం ఉండవచ్చు ఏదైనా ప్రభుత్వం ఉండవచ్చు జనరల్‌గా పరిశ్రమలకు భూములు ఎందుకు కేటాయిస్తామంటే ఉపాధి కల్పన కోసమే కేటాయిస్తాము. ఒకవైపు ఉపాధి కల్పన జరగాలి, మన పిల్లలకు కొలువులు రావాలి, మరొకవైపు ఆ వచ్చే పరిశ్రమల వల్ల ఆదాయము రావాలి, రెవెన్యూ రావాలి, తద్వారా రాష్ట్రం యొక్క సంపద పెరిగిన తర్వాత సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలనే దృక్పథంతో ప్రభుత్వాన్ని ఎవ్వరు నిర్వహించినా, ఎవ్వరు నడిపినా అదేరకమైన కార్యక్రమాన్ని ముందుకు తీసుకొని పోతారు. ఆ క్రమంలో హైదరాబాద్

మహానగరం పరిధిలో ఎందుకంటే హైదరాబాద్‌కు ఉండే అట్రాక్షన్ అలాంటిది, హైదరాబాద్ భారతదేశంలోనే ఉజ్వలంగా వెలుగుతున్న వెలుగొందుతున్న ఒక నగరం. ఈ నగరానికి ఉండే అట్రాక్షన్ దృష్ట్యా సహజంగా గతంలో 1948నుంచి నేటి వరకు కూడా వివిధ రకాల పరిశ్రమలు ఇన్‌ఫ్యాక్ట్ 1948కంటే ముందు కూడా వివిధ రకాల పరిశ్రమలు ఈ ప్రాంతంలో ఆనాడు హైదరాబాద్ స్టేట్‌లో కూడా చాలా పెద్దఎత్తున హైదరాబాద్ మహానగరం చుట్టూ కూడా పరిశ్రమలు వచ్చాయి. ఆ క్రమంలోనే ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు భూకేటాయింపులు జరుపుతాయి.

భూకేటాయింపులు రెండు రకాలుగా జరుపుతారు. ఒకటి మొదట మొత్తానికి మొత్తంగా ఎలియనేట్ చేస్తూ, ఒక భూమిని పరిశ్రమకు కేటాయించినప్పుడు మొత్తంగా టైటిల్ ట్రాన్స్‌ఫర్ చేస్తూ ఇవ్వడం ఒక భాగం. రెండవది టైటిల్ ట్రాన్స్‌ఫర్ చేయకుండా లాంగ్ లీజ్ ఇవ్వడం అంటే 25ఏళ్లు, 30ఏళ్లు, 40ఏళ్లు కానీ ఇప్పుడు ఎలాగైతే మనం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ శంషాబాద్‌లో ఏదైతే కట్టామో ఏ రకంగా అయితే ఆనాడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం లీజుకు ఇచ్చిందో అదే పద్ధతుల్లో లీజ్ హోల్డ్ కూడా ఇస్తాము. ఈ అజామాబాద్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ గురించి వారు ప్రస్తావించారు. మొత్తం చూసినట్లయితే 136.4ఎకరాలు దాని విస్తీర్ణం. ఆనాడు అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ లీజ్ హోల్డ్ ఇవ్వడం జరిగింది. అది కూడా ఏ ప్రాతిపదికన ఇచ్చారంటే అక్కడ కొన్ని యూనిట్లు ఎస్టాబ్లిష్‌చేయాలి, పరిశ్రమలు రావాలి అనే ఉద్దేశంతో లీజు ఇచ్చారు. జనరల్‌గా ఒకసారి ఎలియనబుల్ రైట్స్ ఇచ్చిన తర్వాత అంటే రైట్ మొత్తం టైటిల్ ట్రాన్స్‌ఫర్ చేసిన తర్వాత కానీ, లాంగ్ లీజ్ ఇచ్చిన తర్వాత కానీ బ్యాంకులు ఎందుకంటే పరిశ్రమలు పెట్టాలంటే బ్యాంకుల వద్ద రుణం తీసుకోవడం తప్పదు, ఏదో ఒక ఆర్థిక సంస్థ దగ్గర రుణం తీసుకోవడం తప్పదు. వారు ప్రభుత్వాన్ని ఏమి కోరుతారంటే మీరు మీ ల్యాండ్‌ను కూడా మార్టిగేజ్ చేసుకోవడం కానీ, ల్యాండ్‌ను తనఖా పెట్టడం వంటి కార్యక్రమాలు చేసుకొని వాళ్లు డబ్బులు తీసుకుని పరిశ్రమలు మొదలుపెడుతారు. ఆ క్రమంలో అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు అడిగారు. లాంగ్ లీజ్ ఇవ్వండి, అలా ఇచ్చినట్లయితే ఆ లీజును కూడా మేము బ్యాంకులో పెట్టుకుని మేము తద్వారా పరిశ్రమను స్థాపిస్తాము,పరిశ్రమను ఏర్పాటు చేస్తాము. ఆ క్రమంలో పరిశ్రమలను ప్రారంభించారు. తదనంతరం 1992 నుంచి ఈ రోజు వరకు 30ఏళ్ల క్రమంలో చాలా మంది అక్కడ పరిశ్రమలు నడిపారు. పరిశ్రమల్లో ఏమి జరుగుతుందంటే టేకోవర్‌లు జరుగుతాయి, అప్పుడప్పుడు ఒక కంపెనీని వేరేవాళ్లు స్వాధీనం చేసుకుంటారు. ఒక చిన్న కంపెనీని పెద్ద కంపెనీ కొంటుంది. ఈ విధంగా రకరకాలుగా జరుగుతాయి. ఆ విధంగా కొన్ని టైటిల్స్ కూడా ట్రాన్స్‌ఫర్ అయ్యాయి. అక్కడ ఉండే లీజ్ హోల్డర్ ఒకరున్నారు, ప్రస్తుతం అక్కడ యూనిట్ నడుపుతున్నవారు మరొకరున్నారు. ఈ విధంగా రకరకాల పరిణామక్రమంలో చాలా జరిగాయి. మొత్తం 58యూనిట్లు అక్కడ స్థాపించబడ్డాయి. అదే ఏరియాలో మీరు చూసినట్లయితే వివిఎస్‌టి అనే ఇండస్ట్రీ ఉంటుంది. ఇంకా ఇతర ఇండస్ట్రీలు ఆ రామ్‌నగర్ మొత్తం అంతా ఉంటాయి. ప్రభుత్వ ఉద్దేశమేమంటే లీజ్ ఎక్స్‌పైర్ అయింది కాబట్టి అక్కడున్న వాళ్లందరూ ఏమని అడుగుతున్నారంటే హైదరాబాద్ మహానగరం విస్తరించింది, పరిశ్రమలు నడుపుతున్న వాళ్లము నడుపుతాము. మిగతావాళ్లు ఎవరైతే ఉన్నారో మొత్తం 58లో 36 ఒరిజనల్ లీజ్ హోల్డ్ ఎవరికైతే ఉన్నదో వారు యథాతథంగా నడుపుతున్నారు. మరొక 22 చేతులు మారాయి. ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమంటే లీజ్ హోల్డ్ అయిపోయింది కాబట్టి ఇప్పుడు వారికి రైట్ ఇస్తూ ఆ స్థలంలో ఉన్న పరిశ్రమను మూసివేసి మీరు గెట్ అవుట్ అంటే కుదరదు. ఎందుకంటే అప్పుడు మీరు ఇచ్చింది కాబట్టి ఏ కోర్టుకు వెళ్లినా కోర్టు వెంటనే స్టే ఇస్తుంది. పరిశ్రమ నడపడానికి ఇచ్చారు, పరిశ్రమ నడుపుతున్నారు, ఏ కారణం చేత మీరు తిరిగి స్వాధీనం చేసుకుంటారంటే దానికి సమాధానం ఉండదు. అందుకే మనం ఏమి చేస్తున్నామంటే ఎవరెవరైతే అక్కడ యూనిట్లు

నడపదలచుకున్నారో వారికి ఫ్రీ హోల్డ్ ఇస్తూ ఇప్పుడున్న రిజిస్ట్రేషన్ వ్యాల్యూ కి భట్టిగారు ఇందాక చెప్పినట్లుగా వందశాతం, రెండు వందల శాతం అని పెట్టి దాని వల్ల కొంత రాష్ట్రానికి, ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది కాబట్టి దానికి అనుగుణంగా పోతున్నాము. భట్టిగారు అన్నట్లుగా ప్రజాఉపయోగకరమైన ప్రజలకు అవసరమైన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కానీ ఇతరత్రా కానీ వాటికి ప్రభుత్వ స్థలాలను మనం వినియోగించాలి అన్నారు. వందశాతం కరెక్ట్.

కేబినెట్‌లో అజామాబాద్ బిల్లు చర్చకు వచ్చినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు మాకు ఆదేశం ఇచ్చారు. రామ్‌నగర్‌లో ఒక ఫిష్‌మార్కెట్ ఉన్నదనే విషయం రాష్ట్రంలోని ప్రజలందరికి తెలుసు. నిజానికి చాలా మంది అప్పుడప్పుడు వాడుకలో ఇదేమన్నా ఇళ్లు అనుకున్నావా ఫిష్ మార్కెట్ అనుకున్నావా అని అంటుంటారు. రామ్‌నగర్‌ఫిష్‌మార్కెట్‌కు వెళితే అక్కడ విపరీతమైన ఒత్తిడి, విపరీతమైన తాకిడి, శని,ఆదివారాల్లో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయి ఉంటుంది. అందుకే ముఖ్యమంత్రిగారు మాకు ఏమి ఆదేశం ఇచ్చారంటే ప్రక్కనే ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించిన బస్‌భవన్ ఉంటుంది. అక్కడ మాకు చాలా రోజుల నుంచి డిమాండ్ ఉంది. ఆ ఫిష్ మార్కెట్‌ను చక్కటి ఒక ఆధునికమైన ప్రాంగణంలోకి తీసుకొని పోయి కట్టండి తద్వారా అక్కడ కన్‌జెషన్ ఈజ్ చేయండని అనే డిమాండ్ కూడా మాకు ఉంది. ముఖ్యమంత్రిగారు కేబినేట్‌లో ఇచ్చిన ఆదేశమేమంటే ఆ ఫిష్ మార్కెట్ కోసం కూడా కొద్దిగా స్థలం కేటాయించండి, అవసరమైతే ఆర్‌టిసి దగ్గర కొంత స్థలం తీసుకోమని చెప్పారు. ఎందుకంటే పక్కపక్కన ఉంటుందని చెప్పారు. ఆర్‌టిసికి ఆ పక్కన ఉన్న అజామాబాద్ లో స్థలం ఇచ్చేయండని చెప్పారు. తద్వారా కార్పోరేషన్‌కు కూడా నష్టం లేకుండా చూసుకోండని చెప్పారు. దానితోపాటు ప్రజాఉపయోగకరమైన ఇతర అంశాలు అక్కడ లోకల్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌గారు కూడా మాకు విజ్ఞప్తి చేస్తూ ఉంటారు. అక్కడ ఇంకా ఇతరత్ర కొన్ని అవసరాలు ఉన్నాయి, కమ్యూనిటీ హాల్ కావాలని అడిగారు. దాని కోసం కూడా వాడుకోమని చెప్పారు. మిగతాది 58 యూనిట్లకు కేటాయించిన స్థలం ఏదైతే ఉన్నదో దానిని మనం ఫ్రీ హోల్డ్‌గా కన్‌వర్ట్ చేస్తూ వారితో ప్రభుత్వానికి రుసుము వచ్చే విధంగా చెల్లిస్తూ చర్య తీసుకున్నాము.

సభ్యులు భట్టిగారు హిందూజా గురించి ప్రస్తావించారు. హిందూజాకి సంబంధించి వారికి బహుశా ఐడియా ఉంటుంది. ఇది ఈ ప్రభుత్వం చేసింది ఏది కాదు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవనీయులు డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే వారు ఒక జి.ఓ.ఇచ్చారు. ఆ జి.ఓను ఈ ప్రభుత్వం అమలు చేసింది తప్ప మేము కొత్తగా చేసింది ఏమి లేదు. మా ప్రభుత్వం కొత్తగా ఒక జి.ఓఇవ్వలేదు, కొత్తగా ఏమీ చేయలేదు. ఏదో జరిగిపోయిందని మీరన్నారు. ఏమీ జరగలేదు. దయచేసి మీరు కూడా అలాంటి అనవసరపు వార్తలు చదివి లేనిపోని దురుద్దేశాలు ఆపాదించే ప్రయత్నం మాకు చేయడం కానీ లేదా మీరు కన్‌ఫ్యూజ్ అయి మమ్మల్ని కన్‌ఫ్యూజ్ చేసే ప్రయత్నం చేయవద్దని భట్టిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మరొక మాట కూడా నేను మీకు చెప్పాలి. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎనిమిదేళ్లల్లో ఎక్కడెక్కడ అయితే పరిశ్రమల కోసం స్థలాలు ఇచ్చామో, ఎక్కడైతే వారు వినియోగంలోకి తీసుకొని రాలేదో రెండేళ్ల క్రిందటి వరకు నాదగ్గర లెక్క ఉంది. ఈ రోజు ఆ సబ్జెక్ట్ కాదు కాబట్టి నేను ఆ సమాచారం తీసుకొని రాలేదు. రెండేళ్ల క్రిందటివరకే నేను చెప్పేది 2020కల్లా 1,234ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. పరిశ్రమలకు భూములిచ్చి నిరుపయోగంగా ఉంటే వాటిని అట్లాగే మేము ఎక్కడా వదిలిపెట్టలేదు. ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాము. వాటని వినియోగంలోకి తీసుకొని రాకపోతే ఉపాధి అవకాశాలు కల్పించకపోతే తిరిగి వెనక్కి స్వాధీనం కూడా చేసుకుంటున్నాము. కాబట్టి ప్రజా ఉపయోగకరమైన పనులకు మాత్రమే ఈ భూములు వాడుతాము. దానితోపాటు ఫ్రీ హోల్డ్ ఇచ్చిన తర్వాత అక్కడ ఆ ఫ్రీ హోల్డ్‌రైట్ ఉన్నవాళ్లు తప్పకుండా కావాలంటే మిక్సడ్ డెవలప్‌మెంట్ చేసుకోవచ్చు. దాని వల్ల ఏమి జరుగుతుందంటే సిటీకి కూడా ఆదాయం వస్తుంది.

జిహెచ్ఎంసికి కూడా ప్రాపర్టీ ట్యాక్స్ వస్తుంది. అక్కడ కూడా గృహనిర్మాణ సముదాయాలు వస్తాయి. అందులో తప్పుపట్టవలసింది ఏమీ లేదు. చుట్టుప్రక్కల అంతా గృహాలు వచ్చాయి. అర్బనైజేషన్ జరిగిపోయిందని భట్టిగారే అన్నారు. అర్బనైజేషన్ జరిగిన తర్వాత అక్కడ ఏదైనా కాలుష్యకారక పరిశ్రమ ఉంటే మీ ప్రభుత్వమే ఆనాడు 2013లో జి.ఓ.నెం.20ని ఇచ్చి ఇక్కడ ఉండే కాలుష్య కారక పరిశ్రమలన్నీ కూడా ఓఆర్ఆర్ బయటకు తరలించండని చెప్పారు.

11.20 ఉ. సుప్రీం కోర్టు ఆదేశానికి అనుగుణంగా కాలుష్య కారక పరిశ్రమను తరలించే క్రమంలో సహజంగా ఆ స్థలంలో 30, 40 ఏళ్లు పరిశ్రమను నడుపుకున్న వ్యక్తి.. ఆలెరెడీ మీరు ఆ స్థలాన్ని విలీనం చేసి పోయారు. అది ఇప్పుడు మనది కాదు. ఆ స్థలాన్ని మరేమి చేయాలి, అందుకే దాన్ని mixed development కి ఇచ్చి తద్వారా నగరానికి ఆదాయాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నాం తప్ప, దీని వెనుక ఎలాంటి దురుద్దేశం కాని, ఎలాంటి వేరే ఆలోచన గాని ప్రభుత్వానికి లేదు. భట్టి గారితోపాటు మిగతా సభ్యులు కూడా దయచేసి ఈ బిల్లును ఆమోదించాలని హృదయపూర్వకంగా కోరుతున్నాను.

MR.SPEAKER:- Reply by the Minister is over.

The question is:

"That the Azamabad Industrial Area (Termination and Regulation of Leases) (Amendment) Bill, 2022 (L.A. Bill No.6 of 2022), be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES 2- 6, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR. SPEAKER: I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2-6, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 - 6, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 2 - 6, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request the Minister for Municipal Administration and Urban Development to move the Motion for passing of the Bill.

SRI KALVAKUNTLA TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT):- Speaker Sir, I beg to move:

"That the Azamabad Industrial Area (Termination and Regulation of Leases) (Amendment) Bill, 2022 (L.A. Bill No.6 of 2022), be passed"

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Azamabad Industrial Area (Termination and Regulation of Leases) (Amendment) Bill, 2022 (L.A. Bill No.6 of 2022), be passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

SRI VEMULA PRASHANT REDDY:- With your permission, Speaker Sir, on behalf of the Minister for Education, I beg to move:

"That under Sub-Rule 4 of Rule 90 and Rules 97, 98 and 2nd proviso to 99 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, may be suspended Under Rule 358 of the said rules for the time being in its application to the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022 listed in the Supplementary agenda for today i.e., 13.09.2022 for its consideration and passing.

MR. SPEAKER:- Motion moved. The question is:

"That under Sub-Rule 4 of Rule 90 and Rules 97, 98 and 2nd proviso to 99 of the Rules of Procedure and Conduct of Business in the

Telangana Legislative Assembly, may be suspended Under Rule 358 of the said rules for the time being in its application to the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022 listed in the Supplementary agenda for today i.e., 13.09.2022 for its consideration and passing."

(PAUSE)

The motion was adopted and Sub-Rule 4 of Rule 90 and Rules 97, 98 and 2nd proviso to 99 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly are suspended Under Rule 358 of the said rules for the time being in its application to the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022.

The Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022.

MR. SPEAKER:- I request the Minister for Education to move the Motion for leave to introduce the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022.

SMT PATLOLLA SABITHA INDRA REDDY (MINISTER FOR EDUCATION) :- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER:- I request the Minister for Education to move the Motion for taking into consideration the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022."

SMT PATLOLLA SABITHA INDRA REDDY, (MINISTER FOR EDUCATION):- Speaker Sir, I beg to move:

"That the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022, be taken into consideration."

MR. SPEAKER:- Motion moved. Now I request the Minister to explain the aims and objects and salient features of the Bill.

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యా రంగంలో నాణ్యమైన విద్య, పరిశోధనాత్మక విద్య, పరిశ్రమ సంబంధిత, ఉన్నత స్థాయి విద్యనందించేందుకు గౌరవ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు గారి ఆదేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు విశ్వ విద్యాలయ స్థాపన, వాటి నిధుల నియంత్రణ తదితర నియమాలకు లోబడి 2018 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు విశ్వ విద్యాలయ స్థాపన మరియు నియంత్రణ చట్టం – 2018 తీసుకురావడం జరిగింది. ఈ చట్టం జి.ఓ.ఎంఎస్. నెం.17 ఉన్నత విద్యాశాఖ ద్వారా 15-07-2019వ తేదీన అమలులోకి తీసుకురావడం జరిగింది. అదేవిధంగా నిపుణుల కమిటీ సిఫారసులకు అనుగుణంగా ఈ చట్టానికి సవరణ చేస్తూ Nicmar University, MNR Univiersity, Guru Nanak University, Sree Nidhi University, Kaveri University లను ఈ చట్టంలో చేర్చే విధంగా Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Act, 2022 తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అందరికీ నాణ్యమైన విద్యనందించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక చర్యలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యలో విస్తృతమైన అవకాశాలు కల్పించాలని, విద్యార్థులకు ఎక్కువ లాభం చేకూరాలని ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్న విశ్వ విద్యాలయాలే కాకుండా ప్రైవేటు విశ్వ విద్యాలయాలకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని గత శాసన సభలో బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. ఆ సమయంలో ఈ విషయంపై విస్తృతమైన చర్చ

కూడా జరిగింది. అన్ని రాజకీయ పక్షాలకు సంబంధించిన గౌరవ సభ్యులు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. తెలంగాణలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతూ వస్తోంది. వీరందరు ఉన్నత విద్య గురించి పొరుగు రాష్ట్రాలపై, విదేశాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి చదువుకోవడం ఖర్చుతో కూడుకున్న పని కాబట్టి అందరికి విద్యనందించాలనే సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రైవేటు విశ్వ విద్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించడం జరిగింది. మన రాష్ట్రంలో నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్య పెరుగుతుందని, గ్లోబల్ ఎక్స్‌పోజర్ అవకాశం ఉంటుందని భావించి బిల్లును గతంలో శాసనసభలో ఆమోదించడం జరిగింది. తెలంగాణ ప్రైవేటు యూనివర్శిటీ ఎస్టాబ్లిష్‌మెంట్ అండ్ రెగ్యులేషన్ అమెండ్‌మెంట్ చట్టం – 2018ను సవరణ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఎస్టాబ్లిష్‌మెంట్ అండ్ రెగ్యులేషన్ అమెండ్‌మెంట్ చట్టం – 2022 బిల్లును ఆమోదించవలసిందిగా మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, 2018లో ప్రైవేటు యూనివర్శిటీలకు సంబంధించి ఎస్టాబ్లిష్‌మెంట్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్‌కు సంబంధించిన అంశాన్ని విస్తృతంగా డిస్కషన్ చేసినప్పుడు మేము పలు అభ్యంతరాలను ప్రభుత్వానికి, ప్రధానంగా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాము. ఆరోజు మేము Recommendations of the Expert Committee కూడా హౌస్‌లో ప్రవేశపెట్టాలని మంత్రి గారిని కోరాం. దానికి సంబంధించి గౌరవ మంత్రి గారిని మరొక్కసారి కోరుతున్నాను. ఎవరెవరు యూనివర్శిటీలకు అప్లై చేశారు, ఎవరికి Expert Committee recommend చేసింది, ఏ ప్రతిపాదనలు తీసుకొని ఆ సంస్థలకు ప్రైవేటు యూనివర్శిటీ ఎస్టాబ్లిష్ చేయడానికి అనుమతులు ఇచ్చారో తెలియజేయాలని వారిని కోరాం, మరొక్కసారి మేము కోరుతున్నాం.

రెండవది, ఆనాడు కూడా మేము ప్రస్తావనకు తీసుకువచ్చాం. ప్రధానంగా ప్రభుత్వం నడుపబడే యూనివర్శిటీలు నిర్వీర్యమైపోయే ప్రమాదముంది. అనేక రాష్ట్రాల్లో చూస్తున్నాం. గవర్నమెంట్ యూనివర్శిటీలకు సంబంధించి ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి అక్కడ చదువుతున్న అనేక మంది బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులు నిజంగానే ఎకనామిక్ రిసోర్సెస్ లేకుండా హయ్యర్ ఎడ్యుకేషన్ చేయాలనుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉంటుంది. యూనివర్శిటీలలో రిక్రూట్‌మెంట్ లేదు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ లేదు, ప్రభుత్వం నుంచి బ్లాక్ గ్రాంట్స్ రావడం లేదు, యుజిసి నుంచి గ్రాంట్స్ రావడం లేదని ఆనాడు మేము ప్రస్తావనకు తీసుకురావడం జరిగింది. అయినా కొన్ని ప్రైవేటు యూనివర్శిటీలను అనుమతించడమనేది సరికాదు. కాబట్టి ఈ బిల్లుకు వ్యతిరేకంగా తప్పకుండా చెప్పాల్సిన అవసరముంటుందని మనవి చేస్తున్నాము. ఈరోజు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సంబంధించి రిజర్వేషన్ ప్రక్రియ ప్రైవేటు యూనివర్శిటీలలో కూడా ఉండాలని చెప్పడం జరిగింది. కాని దాని గురించి ప్రస్తావనే లేదు. ఈరోజు రిజర్వేషన్‌కి సంబంధించిన అంశం వచ్చినప్పుడు ప్రైవేటు యూనివర్శిటీలు ఇష్టా రాజ్యంగా, అడ్డగోలుగా... అంటే స్థాపన చేసినప్పుడే వారికి ఒక కమర్షియల్ మోటివ్ ఉంటుంది.

11.30 ఉ. ఈరోజు social objective తక్కువ ఉంటుంది కనుక, ఈరోజు ఆ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని, రిజర్వేషన్ అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని గౌరవ మంత్రిగారిని కోరుతూ, మరొక్కసారి ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు సంబంధించి సవరణ తీసుకువచ్చినప్పుడు మేము తప్పకుండా ఈ ప్రస్తావన తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది, ఏదైతే రూల్స్‌ని సస్పెండ్ చేసి ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు సంబంధించి అత్యవసరంగా ఎనిమిది విశ్వవిద్యాలయాలను అనుమతించాలని శాసనసభలో పెట్టారో, ఈ రెండు మూడు అంశాలపై ప్రస్తావన లేదు, మెటీరియల్ ఇచ్చిన దానిలో

రిజర్వేషన్ అంశం లేదు, ఎక్స్‌పర్ట్ కమిటీ రెకమండేషన్స్ ఏమున్నాయో తెలియవు వీటి ప్రస్తావన లేకుండా, మేము తెలంగాణ యూనివర్సిటీస్ సవరణ బిల్లుకు తప్పకుండా వ్యతిరేకిస్తాము.

جناب کوثر محی الدین(JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! آج خانگی یونیورسٹیز کے تعلق سے جو بل لایا گیا ہے اس کی مجلس اتحاد المسلمین تائید کرتی ہے۔ مگر میں اس میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہتا ہوں کہ چاہے وہ عثمانیہ یونیورسٹی ہو یا جے این ٹی یو ہو یا کاکتیہ یونیورسٹی وغیرہ ہوں، ان میں کئی سالوں سے نہ صرف خانگی لکچررس بلکہ کلاس فور کے ملازمین بھی کام کررہے ہیں۔ ان کے تعلق سے حکومت کو سوچنے کی ضرورت ہے۔ کئی لکچررس کنٹراکٹ کی اساس پر اور گیسٹ لکچررس کے طور پر کام کررہے ہیں۔ ان کے تعلق سے بھی حکومت کو سوچنے کی ضرورت ہے۔ میں پھر ایک مرتبہ اس بل کی تائید کرتا ہوں۔

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి :- అధ్యక్షా, గతంలో బిల్లు పెట్టినప్పుడు స్పష్టంగా డిస్కస్ చేసి ఉన్నాము. ఆరోజు కూడా ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు ఇవ్వాలన్నారు మాకేమి అభ్యంతరం లేదు. 1953వ సంవత్సరంలో భారతదేశంలో ప్రభుత్వంతోపాటు ప్రైవేటు యూనివర్సిటీలకు కూడా అవకాశం ఇవ్వాలని నిర్ణయించిన పరిస్థితి మనందరికీ తెలుసు. ఆరోజు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మరొక్కసారి ప్రస్తావిస్తాను, అప్పటి నుండి ఇప్పటి వరకు మన రాష్ట్రంలోని విద్యార్థులు పక్క రాష్ట్రంలో చదువుకుంటున్న తరుణంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచించడం జరిగింది. అప్పటికే 24 రాష్ట్రాలలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలున్నాయి. ప్రతి రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు పెద్ద మొత్తంలో అవకాశం కల్పించారు. అది కాంగ్రెస్ పార్టీ పాలిస్తున్న రాష్ట్రాలా, బిజేపీ పార్టీ పాలిస్తున్న రాష్ట్రాలు అని కాదు, గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబుగారికి ఏ ఏ రాష్ట్రాలలో ప్రైవేటు యూనివర్సిటీలు ఉన్నాయనే విషయాలు వారికి స్పష్టంగా తెలుసు. ఎక్స్‌పర్ట్ కమిటీ నిర్దేశించిన యూనివర్సిటీలకు మాత్రమే మనం ప్రతిపాదించడం జరుగుతోంది. గత సమావేశంలో ఐదు యూనివర్సిటీస్‌లకు అవకాశం ఇవ్వడం జరిగింది. ఎక్స్‌పర్ట్ కమిటీ ప్రతిపాదించిన Mahindra University, Woxsen University, Malla Reddy University, Anurag University మరియు S.R. Universityలను ఇవ్వడం జరిగింది. ఆ ఎక్స్‌పర్ట్ కమిటీనే ఈ ఐదు యూనివర్సిటీలను ప్రతిపాదించడం జరిగింది. దానిలో వారు ఇష్టారాజ్యంగా వ్యవహరించకుండా ప్రభుత్వ నియంత్రణ ఉండాలని నిబంధన పెట్టడం జరిగింది. ప్రభుత్వం ప్రతిపాదించిన దానికి అంగీకరిస్తామని వారు సమ్మతిని తెలియజేయాలని నిబంధన పెట్టడం జరిగింది. కొత్తగా ఏర్పడిన విశ్వవిద్యాలయాలల్లో 25శాతం మన తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు కేటాయించాలనే నిబంధనను పొందుపరచడం జరిగింది. ఒకవేళ 25శాతం విద్యార్థులు రాలేకపోతే దానిలో కొంత వెసులుబాటు కల్పించాము. విద్యార్థుల తల్లిదండ్రులు రెండు సంవత్సరాలపాటు రాష్ట్రంలో నివసిస్తే వారిని తెలంగాణ బిడ్డలుగా గుర్తిస్తూ నిబంధన పెట్టడం జరిగింది. ప్రైవేటు విశ్వవిద్యాలయాలు వస్తే ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు నిర్వీర్యం అవుతాయనే వాదన సరైనది కాదు. నియామక బోర్డుకు సంబంధించిన డిస్క్రిషన్ ఉంది, విశ్వవిద్యాలయాల్లో నియామకాలు, గ్రాంటు మొదలైనవాటికి ప్రభుత్వం మంజూరు ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వం ఎక్కడా కూడా నిర్వీర్యం చేయకుండా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేస్తునే, ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అవకాశం కల్పించాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. దయచేసి గౌరవ సభ్యులందరూ దీనిని పరిశీలించి ఉన్నారు కాబట్టి ఆమోదం తెలపాలని కోరుతున్నాను.

MR. SPEAKER:- Reply by the Minister is over. The question is:

"That the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022, be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR. SPEAKER:- I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request the Minister for Education to move the Motion for passing of the Bill.

SMT PATLOLLA SABITHA INDRA REDDY (MINISTER FOR EDUCATION):- Speaker Sir, I beg to move:

"That the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022, be passed"

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022, be passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

Telangana Municipal Laws (Amendment) Bill (L.A. Bill No.7 of 2022), 2022.

MR. SPEAKER:- I request the Minister for Municipal Administration and Urban Development to move the Motion for taking into consideration the Telangana Municipal Laws (Amendment) Bill (L.A. Bill No.7 of 2022), 2022.

SRI KALVAKUNTLA TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT):- Speaker Sir, I beg to move:

"That the Telangana Municipal Laws (Amendment) Bill, 2022 (L.A. Bill No.7 of 2022) be taken into consideration."

MR. SPEAKER:- Motion moved. Now I request the Minister to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ కె. తారకరామారావు:- అధ్యక్షా, గతంలో ఇదే శాసనసభలో ఆమోదించుకున్న తెలంగాణ పురపాలక చట్టంలో కొన్ని సవరణలకు గాను సభ, సభ్యుల ముందు ప్రతిపాదిస్తున్నాను. దానిలో మొదటిది ఆనాడు Municipal Corporation of Hyderabad గా ఉన్నప్పుడు – హైదరాబాదు మహానగరానికి సంబంధించి వంద వార్డులు మాత్రమే ఉన్నప్పుడు అప్పటి జనాభా, అప్పటి వార్డుల ప్రాతిపదికన కో–ఆప్షన్ సభ్యులను ఆనాడు ఐదుగా ప్రతిపాదించడం జరిగింది, దానిని ఐదు నుంచి పదిహేనుకి సవరిస్తూ ప్రతిపాదిస్తున్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్త కార్పొరేషన్లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణీకరణ వేగంగా జరుగుతున్న నేపథ్యంలో సమీప గ్రామాలను కలుపుకొని పెరుగుతున్న జనాభా దృష్ట్యా ఖమ్మం, కరీంనగర్, జవహర్‌నగర్, నిజాంపేట మరియు ఇతర కార్పొరేషన్లలో కో–ఆప్షన్ సభ్యులను అదనంగా పెంచాలనే సవరణను తీసుకువచ్చాము. దీనితోపాటు గౌరవ రాజ్యసభ, మండలి సభ్యులు గతంలో అల్రెడీ ఉంది దానిలో వారి ఎక్స్‌అఫిషియో మెంబర్‌షిప్ విషయమై ఒక చిన్న టైపోగ్రాఫికల్ ఎర్రర్ ఉంటే దానిని సవరించాలని సభ ముందుంచాము. దీనితోపాటు రాష్ట్రంలో పంచాయతీ రాజ్ చట్టంలో మండల, జిల్లా పరిషత్తులలో నాలుగు సంవత్సరాల పాటు అవిశ్వాసం పెట్టడానికి వీలులేకుండా దానిలో మనం ఆల్‌రెడీ చట్టం తీసుకువచ్చాము. మున్సిపల్ చట్టాన్ని కూడా వాటితోపాటు ఒకటే ప్రాతిపదికన ఆలోచిస్తూ అవిశ్వాసాన్ని ప్రవేశపెట్టడానికి ప్రస్తుతం ఉన్న మూడు సంవత్సరాల కాలపరిమితిని నాలుగు సంవత్సరాలకు మారుస్తూ ఒక సవరణ తీసుకువచ్చాము. దానితోపాటు మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి కూడా ఒక సవరణ – పోలింగ్ బ్యాలెట్ బాక్సులను భద్రపరచుకోవడానికి ఎన్నికల సంఘం వెసులుబాటు కోసం ప్రైవేటు వ్యక్తుల

భవనాలను అద్దెకు తీసుకోవడానికి చిన్న సవరణ చేస్తున్నాము. అదేవిధంగా చెన్నూరు నియోజకవర్గంలో క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ ఎక్కువభాగం రామకృష్ణాపూర్ అనే ప్రాంతానికి విస్తరించి ఉంది.

11.40 ఉ. రామక్రిష్ణాపూర్ చాలా పాపులర్. ఎందుకంటే అక్కడ సింగరేణి బొగ్గు గనులు కూడా ఉన్నాయి. గౌరవ స్థానిక ప్రజలు మరియు స్థానిక శాసనసభ్యుడు బాల్క సుమన్ గారి విజ్ఞప్తి మేరకు క్యాతన్‌పల్లి మునిసిపాలిటీని రామక్రిష్ణాపూర్ మునిసిపాలిటీగా పేరు మారుస్తూ ప్రతిపాదిస్తున్నాము. దీంతోబాటు రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో కొత్త జిల్లాలు కూడా ఏర్పాటు చేసుకున్నాము. అందులో స్వపక్షం, విపక్షం అనే తేడా లేకుండా ఎక్కడెక్కడైతే ముఖ్యమంత్రిగారు శాస్త్రీయంగా ఒక పద్ధతి ప్రకారం, ఒక ఆలోచనతో ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో, గిరిజన ఆవాసాలలో అక్కడ భౌగోళిక విస్తీర్ణం ఎక్కువగా ఉండి జనాభా తక్కువగా ఉన్నా, పరిపాలనా సౌలభ్యం కోసం ఆ ప్రాంత ప్రజల అభివృద్ధిని, సంక్షేమాన్ని కాంక్షించి కొత్త జిల్లాలు కూడా ఏర్పాటు చేశారు. ఆ క్రమంలో ములుగును కూడా జిల్లాగా ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ విపక్ష శాసనసభ్యురాలు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన మాట ప్రకారం వారు జిల్లా ఏర్పాటు చేయడం జరిగింది. కానీ జిల్లా కేంద్రంగా ఏర్పాటైన ములుగు గ్రామ పంచాయతీగా ఉండటం సముచితం కాదనే ఉద్దేశంతో ములుగు గ్రామ పంచాయతీని కూడా దాని టర్మ్ ముగిసిన తరువాత ఆటోమేటిక్‌గా దానిని మునిసిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ ములుగును కూడా కొత్త మునిసిపాలిటీగా ప్రతిపాదిస్తూ, ఈ ఆరు సవరణలను కూడా మనం ఈరోజు ఈ బిల్లు ద్వారా సభ ముందుకు తీసుకొచ్చాం కాబట్టి ఈ బిల్లును ఆమోదించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! آج بلدیہ کے تعلق سے جو بل پیش کیا گیا ہے، بے شک ہم ہماری پارٹی کی جانب سے نہ صرف اس کی تائید کرتے ہیں بلکہ آپ کے ذریعہ ایک چھوٹی سی گزارش کرنا چاہتے ہیں۔ اطراف کے میونسپالٹیز کو جی ایچ ایم سی میں شامل کرکے انہیں ترقی دی جارہی ہے۔ ان کو ترقی دیا جانا بہت اچھی بات ہے۔ مگر جی ایچ ایم سی کی جو اہم بنیاد ہے، جس کے تحت ہم جی ایچ ایم سی کے لئے قرض لیتے ہیں، اگر وہ پیسہ اطراف کے میونسپالٹیز پر زیادہ خرچ ہوجائے تو جی ایچ ایم سی کے اصل علاقے ترقی سے محروم ہوسکتے ہیں۔ تو ہم چاہتے ہیں کہ منسٹر صاحب جی ایچ ایم سی پر بھی توجہ دیتے ہوئے اسے زیادہ سے زیادہ ترقی دیں تو بڑی مہربانی ہوگی۔ ہم ہماری پارٹی کی جانب سے اس بل کی تائید کرتے ہیں۔ بہت بہت شکریہ۔

శ్రీమతి డి. అనసూయ:- అధ్యక్షా, ఈరోజు తెలంగాణ పురపాలక చట్టం,2019ని సవరించుటకై తీసుకొచ్చిన ఈ బిల్లులో మరీ ముఖ్యంగా గ్రామ పంచాయతీగా ఉన్న మా ములుగును మునిసిపాలిటీగా ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, మునిసిపల్ శాఖామాత్యులు కేటీఆర్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా మా జిల్లా మంత్రులు సత్యవతి రాథోడ్,ఎర్రబెల్లి దయాకర్‌రావు గార్లకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా పట్టణీకరణ పెరుగుతున్నది, ఖర్చులు కూడా పెరుగుతున్నాయి, బడ్జెట్ ప్రకటిస్తున్నప్పటికీ అనేక సందర్భాలలో మనం చూస్తున్నాం, వర్షాలు పడిన ప్రతి సందర్భంలో డ్రైనేజీ సిస్టం సరిగా లేక అక్కడక్కడ ఉండే మురికి గుంటలతో కూడా పట్టణాలన్నీ జలమయమవుతున్న పరిస్థితులను కూడా చూస్తున్నాం కాబట్టి వాటికి ఒక శాశ్వతమైన పరిష్కారం చూపాలని మునిసిపల్ శాఖామాత్యులను కోరుతున్నాను.

అదే విధంగా మా ములుగులో కలిపిన బండారుపల్లి, జాంగ్రావ్‌పల్లి రెండూ గ్రామీణ ప్రాంతాలు. అక్కడ కూడా సైడ్ డ్రైన్స్, ఇంటర్నల్ రోడ్స్ వంటివి టౌన్‌లో ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నది. స్వపక్షం, విపక్షం అనే తేడా లేకుండా మా ములుగును జిల్లాగా ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా దగ్గర కలెక్టరేట్ భవన నిర్మాణం ఇంకా జరగనందున ముఖ్యమంత్రిగారు కొంచెం చొరవ తీసుకొని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించి త్వరలో కలెక్టరేట్ నిర్మాణంతోబాటు విద్యుత్తు శాఖ జిల్లా కార్యాలయాన్ని కూడా అందుబాటులోకి తేవాలని కోరుతున్నాను. అదే విధంగా 2014వ సంవత్సరం నుంచి

మా మల్లంపల్లి ప్రాంత ప్రజలు మండలం కావాలని పోరాడుతున్నారు కాబట్టి దయచేసి దానిని మండలంగా ప్రకటించాలని కోరుతున్నాను. ఏటూరు నాగారం చుట్టుపక్కల పెద్ద ఏజెన్సీ ప్రాంతం, ఇది ఆరు మండలాలతో కూడుకున్న ప్రాంతమైనందున రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని మంత్రిగారి ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ములుగు నియోజకవర్గ హెడ్‌క్వార్టర్‌లో బస్ స్టేషన్ లేదు. దయచేసి బస్ స్టేషన్ నిర్మాణం కూడా చేపట్టాలని కోరుతున్నాను. ముఖ్యంగా ఉపాధి హామీ చట్టం అనేది పట్టణ ప్రాంతాలలో కూడా వర్తింపచేసే విధంగా చూడాలి. ఎందుకంటే పట్టణాలలో పేదరికంతో పస్తులుండే పరిస్థితులున్నందున అలాంటి వారికి కూడా పని కల్పించాల్సిన అవసరమున్నది..........

శ్రీ బాల్క సుమన్:- అధ్యక్షా, నేను కేవలం ధన్యవాదాలు మాత్రమే చెబుతాను తప్ప డిమాండ్లేమీ చెప్పను. ఎందుకంటే సబ్జెక్టు మునిసిపల్ శాఖకు సంబంధించింది కాబట్టి దానికే పరిమితమై నేను మాట్లాడతాను. మా చెన్నూరు నియోజకవర్గానికి సంబంధించిన క్యాతన్‌పల్లి మునిసిపాలిటీలో వాస్తవానికి రామక్రిష్ణాపూర్ పెద్ద పట్టణం అయినందున రామక్రిష్ణాపూర్ పేరు మీదనే మునిసిపాలిటీ ఉండాల్సింది కానీ గతంలో ఏం జరిగిందో తెలియదు గానీ క్యాతన్‌పల్లి మేజర్ గ్రామపంచాయతీగా ఉంటూ దాంట్లో గతంలో ఉన్న పాలకులు రామక్రిష్ణాపూర్‌ను మెర్జ్ చేయడం వల్ల మునిసిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసే విషయంలో క్యాతన్‌పల్లి మేజర్ గ్రామపంచాయతీగా ఉన్నందున మునిసిపాలిటీకి కూడా అదే పేరు వచ్చింది.

వాస్తవానికి అక్కడ జియోగ్రాఫికల్‌గా పరిస్థితులు చూసినట్లైతే రామక్రిష్ణాపూర్‌లో 18 పట్టణాలు ఉన్నాయి. క్యాతన్‌పల్లి అనేది కేవలం 600 జనాభాతో కూడిన ఒక చిన్న గ్రామం. ఆమ్రాబాద్, శేషుపల్లి, క్యాతన్‌పల్లి, తిమ్మాపూర్‌లు రామక్రిష్ణాపూర్ పట్టణాన్ని అనుసరించుకొని ఉన్న గ్రామాలు. వీటన్నింటిని కూడా దాంట్లో కలిపేశారు. కాబట్టి నేను సదరు విషయాన్ని గౌరవ మునిసిపల్ శాఖామాత్యుల దృష్టికి, ఆర్థిక శాఖామాత్యుల దృష్టికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లిన తరుణంలో వారు మా క్యాతన్‌పల్లి మునిసిపాలిటీని రామక్రిష్ణాపూర్ మునిసిపాలిటీగా పేరు మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు మా రామక్రిష్ణాపూర్ పట్టణ ప్రాంత ప్రజలందరి పక్షాన, చెన్నూరు నియోజకవర్గ ప్రజలందరి పక్షాన హృదయపూర్వకంగా గౌరవ మంత్రివర్యులకు, ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER:- Discussion is over. కానీ గౌరవ సభ్యులకు నా విజ్ఞప్తి ఏమిటంటే ఎవరైనా సభ్యులు మాట్లాడదల్చుకుంటే దయచేసి వారి స్థానం నుంచి మాత్రమే మాట్లాడండి. (గౌరవ సభ్యులు బాల్క సుమన్ గారిని ఉద్దేశించి).

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ ఈ సవరణలన్నింటికి స్వాగతం పలికి, ఆమోదించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.గౌరవ సభ్యురాలు అనసూయ (సీతక్క) మాట్లాడుతూ స్వపక్షం, విపక్షం అనే తేడా లేకుండా, పక్షపాత వైఖరి లేకుండా ములుగును జిల్లా కేంద్రంగా చేశారని గుర్తించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అక్క గారూ, కొత్త జిల్లా మాత్రమే కాదు మొత్తం రాష్ట్రంలో 33 జిల్లాలుంటే డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అనే ప్రాజెక్టు అక్కడ ప్రతిపక్ష పార్టీ వారు ప్రాతినిధ్యం వహిస్తున్నారనే వ్యత్యాసం లేకుండా వారు అడగకపోయినా గౌరవ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు వారే నిర్ణయం తీసుకొని రెండు జిల్లాలలో ఒకటి నేను ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల, రెండవది అభివృద్ధికి గతంలో నోచుకోని ఆమెడ దూరంలో ఉన్న ములుగు ప్రాంతానికి కూడా వెలుగులు నింపాలి, అక్కడి ఆదివాసీల జీవితాల్లో, అక్కడి కోయల జీవితాల్లో,అక్కడి వెనుకబడిన ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేంతోనే అక్కడ హెల్త్ ప్రొఫైల్ తీసుకోవడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం చాలా వివక్షాపూరితంగా సవతి తల్లి ప్రేమను కనబరుస్తూ ఈరోజు భారత దేశంలోని ఇతర రాష్ట్రాలకు 157 మెడికల్ కళాశాలలను మంజూరు చేస్తూ తెలంగాణ రాష్ట్రానికి కనీసం ఒక్క మెడికల్ కళాశాల ఇవ్వకపోయినా, సీతక్కగారు అడగపోయినా ములుగు ప్రాంత ప్రజల మీద ఉన్న ప్రేమతో అక్కడ మెడికల్ కళాశాలను మంజూరు చేసింది కూడా టీఆర్ఎస్ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగారు. అడగనిది అమ్మ అయినా అన్నం పెట్టదు కానీ మా సీతక్క గారు మెడికల్ కళాశాల కావాలని అడగకపోయినా ములుగును జిల్లాగా ప్రకటించి ఆ తరువాత మెడికల్ కళాశాలను మంజూరు చేసి, హెల్త్ ప్రొఫైల్ ప్రాజెక్టు చేసి, మునిసిపాలిటీ వంటివన్నీ ఇచ్చినందుకు వారు సహృదయంతో అభినందలు, ధన్యవాదాలు చెప్పినందుకు చాలా సంతోషం. ఇంకా మా సబ్జెక్టుకు సంబంధం లేని విషయాలు చాలా అడిగారు. అయినప్పటికీ తప్పకుండా వారికి ఒక్క మాట మాత్రం ఇస్తున్నాను. ఈ ప్రభుత్వం ఏ ప్రాజెక్టు తీసుకున్నా, ఏ పథకం తీసుకున్నా అది మిషన్ భగీరథ, రైతుబంధు, రైతు బీమా, కొత్త మండలాల ఏర్పాటు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి ప్రజా ఉపయోగకరమైన పనులు తీసుకున్నా, ఉచిత కరెంటు, చేప పిల్లల పంపిణీ, గొర్రెల పంపిణీ వంటి ఏ కార్యక్రమం తీసుకున్నా, స్వపక్షం, విపక్షం అనే వివక్ష లేకుండా కేంద్ర ప్రభుత్వం ఏ వైఖరితోనైతే ఈరోజు ప్రవర్తిస్తున్నదో అలాంటి వివక్షాపూరితమైన వైఖరి లేకుండా మొత్తం నాలుగు కోట్ల ప్రజలను సమ దృష్టితో, సహృదయంతో అందరి అభివృద్ధిని కాంక్షించే ప్రభుత్వంగా ఈ ప్రతిపాదన తీసుకొచ్చింది. సీతక్క గారు చెప్పిన మిగతా విషయాలన్నింటికి సంబంధించి ములుగు ప్రజల మీద ఉన్న ప్రేమతో తప్పకుండా మా ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని చెబుతూ ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని గౌరవ సభ్యులందరినీ నేను కోరుతున్నాను.

11.50 ఉ. **MR.SPEAKER**:- Reply by Minister is over. Now, the question is :

"That the Telangana Municipal Laws (Amendment) Bill, 2022, be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES 2-4 , CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR. SPEAKER:- I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2-4, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2-4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2-4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER:- Now I shall request the Minister for Municipal Administration & Urban Development to move the motion for passing the Bill.

SRI KALVAKUNTLA TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT):- Speaker Sir, I beg to move,

"That the Telangana Municipal Laws (Amendment) Bill, 2022, be passed".

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Municipal Laws (Amendment) Bill, 2022, be passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

THE TELANGANA PUBLIC EMPLOYMENT (REGULATION OF AGE OF SUPERANNUATION) (AMENDMENT) BILL, 2022. (L.A.BILL No.8 of 2022)

MR. SPEAKER:- I request the Minister for Finance to move the Motion for taking into

consideration the Telangana Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2022.

SRI T. HARISH RAO (MINISTER FOR FINANCE, MEDICAL, HEALTH AND FAMILY WELFARE):- Speaker Sir, I beg to move :

"That the Telangana Public employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2022, be taken into consideration."

MR. SPEAKER:- Motion moved. I request the Minister for Finance to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ టి. హరీష్‌రావు:- అధ్యక్షా, వాస్తవానికి వైద్య విద్యలో పనిచేస్తున్నటువంటి ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల యొక్క వయోపరిమితిని 65 సంవత్సరాలకు పెంచుతూ రాష్ట్రప్రభుత్వం గతంలోనే నిర్ణయం తీసుకుంది. ఇదే శాసనసభలో మనం చట్టం కూడా చేసుకున్నాం. ఈ ప్రొఫెసర్ల నుండే కొంతమందిని టీచింగ్ ఆసుపత్రి సూపరింటెండెంట్స్‌గా, వైద్య కళాశాలల ప్రిన్సిపల్స్‌గా, అడిషనల్ డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్‌గా, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్‌గా నియామకం చేసుకుంటాం.

అయితే, ఆరోజు మనం బిల్లు పాస్ చేసుకున్నప్పుడు, Professor, Associate Professor and Assistant Professor వరకే వయోపరిమితిని 65 ఏళ్లకు పెంచుతూ బిల్లును పాస్ చేసుకున్నాం. కానీ, ఆరోజు మనం ప్రిన్సిపాల్స్, సూపరింటెండెంట్‌లు, అడిషనల్ డిఎంఈ, డిఎంఈలకు కూడా వయోపరిమితిని పెంచే అంశాన్ని ఆ బిల్లులో పొందుపరచలేదు. ఈరోజు వారికి కూడా 65 సంవత్సరాల వయోపరిమితిని వర్తింపజేస్తూ ఈ బిల్లులో ఈయొక్క సవరణను ప్రతిపాదించడం జరిగింది.

రాష్ట్రం ఆవిర్భవించిన నాడు మన రాష్ట్రంలో ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలలు ఉంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ వైద్య కళాశాల చొప్పున 33 వైద్య కళాశాలలు ఏర్పాటు చేయాలని ఒక విప్లవాత్మకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. అందులో 17 వైద్య కళాశాలలు ఈ విద్యా సంవత్సరం నుండే పనిచేయబోతున్నాయి, మరో 9 వైద్య కళాశాలలు వచ్చే విద్యా సంవత్సరంలో ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ బిల్లు వల్ల దాదాపు 49 మందికి, ప్రొఫెసర్లు ఎవరైతే రేపు ప్రిన్సిపల్స్‌గా, సూపరింటెండెంట్లుగా, అడిషనల్ డిఎంఈలుగా, డిఎంఈలుగా పనిచేస్తారో వారందరికీ కూడా వయోపరిమితి పెరగడానికి అవకాశం ఉంటుంది. భవిష్యత్తులో ఇంకా కొత్త వైద్య కళాశాలలు వస్తే అక్కడ కూడా మనం నియమించుకుంటాం. కనుక, ప్రొఫెసర్లతోపాటు, టీచింగ్‌లో ఉన్నవాళ్లతోపాటు, ప్రిన్సిపల్స్‌గా, సూపరింటెండెంట్లుగా, అడిషనల్ డిఎంఈలుగా, డిఎంఈలుగా ఉన్న వాళ్లకు కూడా అదే వయోపరిమితిని వర్తింపజేస్తూ ఈ చట్ట సవరణను ప్రతిపాదిస్తున్నాం.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, ఈ సవరణని ఖచ్చితంగా స్వాగతిస్తున్నాం. గతంలో కూడా గౌరవ మంత్రివర్యులు అనేక సందర్భాల్లో చెప్పడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో చాలా వరకు డాక్టర్ పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి. నియామకం చేసే కార్యక్రమాన్ని వెంటనే తీసుకుంటామని చెప్పారు. కానీ వాగ్దానాలు పత్రికల్లోనే కనబడుతున్నాయి, నియామకాలు జరగడం లేదు. కాబట్టి, ఆ కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను. వైద్య కళాశాలల గురించి, Professors, Assistant Professors and Associate Professors విషయంలో, అలాగే Semi Autonomous, Autonomous విషయంలో, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అన్నింట్లో కూడా నియామకాలు చేపడతామన్నారు, దానిని మేము స్వాగతిస్తున్నాం. అలాగే అనేకమంది పదోన్నతుల గురించి కూడా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఉన్న డిఎంఈ గారు అనేక సంవత్సరాల నుండి వారు ఇన్‌ఛార్జిగా ఉంటున్నారు. ఈ 65 సంవత్సరాల వయోపరిమితిని పెంచుకుంటే, వీరికే రెగ్యులర్ డిఎంఈగా కొనసాగే అవకాశం ఉంటుంది. కానీ, డిఎంఈ కావడానికి చాలామంది మెరిట్ ప్రొఫెసర్స్ ఉన్నారు. దాంతో అనేకమందికి పదోన్నతులు వచ్చే అవకాశం ఉండేది. అయినప్పటికీ అది ఏమైనా ప్రభుత్వం యొక్క discretion ఉంటుంది. 61 నుండి 65 వరకు పెంచుతున్న

వయోపరిమితి అడ్మినిస్ట్రేషన్స్ పోస్టులకు చేస్తే చాలా ఉపయోగపరంగా ఉంటుంది.

నాకున్న సమాచారం మేరకు రాష్ట్రంలో మొత్తం 2000 అసిస్టెంట్ ప్రొఫెసర్స్ పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి. కాబట్టి, అమెండ్‌మెంట్‌తోపాటు ఈ ఖాళీలను కూడా భర్తీ చేసే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతున్నాను. చాలా ఆసుపత్రుల్లో డాక్టర్లు కాకుండా వివిధ రకాలైన పోస్టుల్లో క్యాడర్ స్ట్రెన్త్ లేకుండా పోయింది. ఆసుపత్రుల్లోని మౌలిక వసతుల కల్పనలో గౌరవ మంత్రివర్యులు రెవ్యూ చేస్తున్నట్లుగా కనబడుతోంది. Ventilators, MRI, ECG, CT Scanning విషయంలో ప్రత్యేకంగా చొరవ చూపెట్టాలని కోరుతున్నాను. నా నియోజకవర్గానికి సంబంధించిన మంథని, మహదేవ్‌పూర్ ప్రధాన ఆసుపత్రుల్లో డాక్టర్స్ లేరు. గతంలో గౌరవ మంత్రివర్యులు మా దగ్గరకు వచ్చినప్పుడు ఈ అంశాలు వారి దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేశాం. మాది మారుమూల ప్రాంతం, ఈ మారుమూల ప్రాంతంలో డాక్టర్స్ సదుపాయం గానీ, పరికరాల సదుపాయం గానీ లేకుండా అనేకమంది ఇబ్బంది పడుతున్న తరుణంలో గౌరవ మంత్రివర్యులు దీని గురించి ప్రత్యేక ప్రస్తావన చేయాలని కోరుతున్నాను.

جناب احمد بن عبد اللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): اسپیکر صاحب! Superannuation age کو 61 سے بڑھا کر 65 سال کرنے کے لئے یہ جو بل لایا گیا ہے، اس بل میں کہا گیا ہے کہ یہ صرف میڈیکل کالجس کے اسٹاف کی حد تک ہی ہے۔ ہم اس بل کی تائید کرتے ہیں لیکن ساتھ ہی ساتھ حکومت سے ہماری گزارش ہے کہ میڈیکل کالجس کے اسٹاف ہی کی طرح اعلیٰ تعلیم کے اسٹاف کو بھی اس میں شامل کیا جائے تاکہ اعلیٰ تعلیم کا اسٹاف جو انجینئرنگ کالجس، عثمانیہ یونیورسٹی، جے این ٹی یو وغیرہ میں خدمات انجام دے رہا ہے، ان کی superannuation age کو بھی بڑھایا جائے۔ ہم حکومت سے گزارش کرتے ہیں کہ اعلیٰ تعلیم کے اسٹاف کو بھی اس میں شامل کیا جائے۔ ہم اس بل کی تائید کرتے ہیں۔ شکریہ۔

శ్రీ యం. రఘునందన్ రావు:- అధ్యక్షా, వైద్య కళాశాలల్లో పనిచేసేటువంటి ప్రిన్సిపాల్స్, సూపరింటెండెంట్‌లు, అడిషనల్ డిఎంఈ, డిఎంఈలకు కూడా వయోపరిమితిని పెంచేందుకు నిర్ణయం తీసుకున్నందుకు స్వాగతిస్తున్నాను. ఇటీవలి కాలంలో అనేక నియోజకవర్గాల్లో వంద పడకల ఆసుపత్రులను గౌరవ మంత్రివర్యులు ప్రారంభిస్తూ వస్తున్నారు. వంద పడకల ఆసుపత్రి ప్రారంభించిన ప్రతి చోట కూడా అవసరమున్నంత సిబ్బందిని కూడా నియామకం చేస్తూ, అన్ని వంద పడకల ఆసుపత్రికి ఒకేరకమైన జి.ఓ. ఇస్తూ ఇటీవల మంత్రివర్యులు మా నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా అప్పుడే పుట్టినటువంటి పిల్లలకి అవసరమైన మెరుగైన వైద్య సదుపాయం కోసం కొన్ని వసతులను మంజూరు చేశారు.

బాధాకరమైన విషయం ఏమిటంటే, మాదగ్గర ఉన్నటువంటి ఆసుపత్రిని మంత్రి గారి చేతుల మీదుగా ప్రారంభించి ఆరు మాసాల నుండి ఎనిమిది మాసాలు కావస్తున్న ఇప్పటికి కూడా కొత్త నియామకాలకు సంబంధించి.......

మిస్టర్ స్పీకర్ :- వేరే అంశాల్లోకి వెళ్తున్నారు రఘునందన్ రావు గారు...

శ్రీ యం. రఘునందన్ రావు:- దీనికి సంబంధించే మాట్లాడుతున్నాను. వారు మా జిల్లా మంత్రి వర్యులే కాబట్టి, అన్ని వంద పడకల ఆసుపత్రులను ఎక్కడ ప్రారంభించినా ఒకే రకమైన జి.ఓ. ఇచ్చి తెల్లారే సూపర్ స్పెషలైజేషన్ ఉన్నటువంటి డాక్టర్లందరికి కూడా సహకరిస్తూ వారి వయోపరిమితిని కూడా 65కు పెంచితే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను. డిఎంఈ గారికి సంబంధించి గత శాసనసభలో చర్చ జరిగినప్పుడు ప్రస్తుతమున్న ఇన్‌ఛార్జ్ డిఎంఈ గారి కంటే అనుభవజ్ఞులైన వారు 31మంది ఉన్నారని ఈ సభ దృష్టికి తీసుకువచ్చినప్పుడు ఆరోజు మంత్రిగారు we will rectify it అని చెప్పారు. దయచేసి ఆ విషయంలో కూడా వారు వివరణ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. SPEAKER :- Discussion is over, Now reply by the Minister.

శ్రీ టి. హరీష్‌రావు:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ డి. శ్రీధర్ బాబు గారు నియామకాల గురించి ప్రస్తావించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వచ్చిన తరువాత వైద్య, ఆరోగ్య శాఖలో వేలాదిమంది డాక్టర్లను, స్టాఫ్ నర్సుల నియామకాన్ని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. మరొక వెయ్యి మంది డాక్టర్లకి సంబంధించిన నియామక ప్రక్రియ చివరి దశలో ఉంది. ఇప్పటికే ఇంటర్వ్యూస్ కూడా ప్రారంభించడం జరిగింది. బహుశా ఈ నెల ఆఖరుకు గానీ, అక్టోబర్ మొదటి వారంలో గానీ, దసరా కానుకగా వెయ్యిమంది కొత్త డాక్టర్లను వైద్య, ఆరోగ్య శాఖలో నియామకం కొరకు ఉత్తర్వులు ఇవ్వబోతున్నాం. ఇప్పటికే కొందరిని విశ్వ విద్యాలయాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకం చేసుకున్నాం. ఈమధ్య ఒక మంచి నిర్ణయం తీసుకున్నాం. అదేమంటే, Senior Residents (SRs)ని గతంలో ఎక్కువగా హైదరాబాద్‌లోనే నియామకం చేసుకునేవాళ్లం. కానీ, ఈసారి 800 మంది Senior Residents (SRs)ని పూర్తిగా జిల్లాల్లోనే కౌన్సిలింగ్ ద్వారా నియామకం చేశాం.

12.00 మ. ఉదాహరణకు రామగుండంలో 25 మంది డాక్టర్లని, మంచిర్యాలలో 25, జగిత్యాలలో 25, అదిలాబాద్ జిల్లాలో 23 మంది డాక్టర్లను వేశాము. మాఉద్దేశ్యం ఏంటంటే, హైద్రాబాదులో మనకు కావలసినంతమంది డాక్టర్లు ఉన్నారు. అలాగే తెలంగాణలోని జిల్లాలలో, మారుమూల ప్రాంతాలలో కూడా డాక్టర్లు ఉండాలని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రూరల్ జిల్లాలలో మెడికల్ కాలేజీలలో, జిల్లా కేంద్రాలలో 800 మంది డాక్టర్లను నియమించడం జరిగింది. దసరా కానుకగా దాదాపు 1000 మంది డాక్టర్లకు నియామక ఉత్తర్వులు ఇవ్వబోతున్నాము. ఇతర సిబ్బందికి సంబంధించి కూడా త్వరలోనే నోటిఫికేషన్ ఇస్తున్నాము. స్టాఫ్‌నర్సులు, ఏ.ఎన్.ఎంలు, టెక్నీషియన్లు, ప్రొఫెసర్లకు సంబంధించిన రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌ను కూడా ఒకవారం, పది రోజుల్లో విడుదల చేయబోతున్నాము.

ہمارے بلعلہ صاحب نے بھی اس بل کی تائید کی۔ میں ان کا بھی شکریہ ادا کرتا ہوں۔ آپ نے دوسرے محکموں کے بارے میں جو بات کی، میں اس کے بارے میں نہیں بول سکتا ہوں۔ اس کو میں سی ایم صاحب کی نظر میں لے کر جاتا ہوں۔

గౌరవనీయులు రఘునందన్‌రావు గారు 100 పడకల ఆసుపత్రి గురించి అడిగారు. గతంలో రామలింగారెడ్డిగారు శాసన సభ్యుడుగా ఉన్నపుడు దుబ్బాకలో 100 పడకల ఆసుపత్రి మంజూరు చేస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చి, అక్కడ 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుచేయడం జరిగింది. ఆ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు చేశాము. నేను ఈ మధ్య దుబ్బాకకు వెళ్ళినపుడు అక్కడ ఒక డయాలసిస్ సెంటరు కావాలని కోరితే వెంటనే డయాలసిస్ సెంటరును మంజూరు చేశాము. వచ్చే 10-15 రోజుల్లో ఆ డయాలసిస్ సెంటరు పనిచేయడం కూడా ప్రారంభిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్రంలో మూడు డయాలసిస్ సెంటర్లు మాత్రమే ఉండేవి. ఈరోజు ఈ రాష్ట్రంలో మనం ఏర్పాటుచేసుకున్న డయాలసిస్ సెంటర్లు 103 అధ్యక్షా.. ఎక్కడ 3, ఎక్కడ 103. అప్పుడు మొత్తం ఉమ్మడి మెదక్ జిల్లాలో ఒక్క డయాలసిస్ సెంటరు కూడా ఉండకపోతుండే. ఈరోజు ఉమ్మడి మెదక్ జిల్లాలో సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, సంగారెడ్డి, మెదక్, జహీరాబాద్, నారాయణ్‌ఖేడ్‌లలో డయాలసిస్ సెంటర్లు ఉన్నాయి. అంటే ఎక్కడికక్కడ మొత్తం రాష్ట్రంలోని శాసనసభ నియోజకవర్గ కేంద్రాలలో 103 డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేసి, ఉచితంగా సింగిల్ యూజ్ ఫిల్టర్ విధానంలో పేదలకు వైద్యం అందిస్తున్న ప్రభుత్వం టి.ఆర్.ఎస్ ప్రభుత్వం. అదేవిధంగా దుబ్బాకలో న్యూబోర్న్ స్టెబిలైజేషన్ యూనిట్ – అప్పుడే పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని, శిశుమరణాలను తగ్గించాలనికూడా అక్కడ ఒక యూనిట్‌ని మంజూరు చేయడం జరిగింది. అదేవిధంగా మొన్న నేను అక్కడికి వెళ్ళినపుడు దుబ్బాకలో ఒక బస్తీ దవాఖానా కావాలని కోరారు. దుబ్బాక చిన్న మునిసిపాలిటీ అయినా కూడా ముఖ్యమంత్రిగారికి చాలా ఇష్టమైనది, ముఖ్యమంత్రిగారు చదువుకున్న పట్టణం అని, అక్కడ ప్రత్యేకంగా ఒక బస్తీ

దవాఖానాని మంజూరు చేయడం జరిగింది. అధ్యక్షా, దుబ్బాక ఆసుపత్రిని అన్ని రకాలుగా, చక్కగా అభివృద్ధిలోకి తీసుకుపోతాము. గౌరవ శాసన సభ్యులకు నా మనవి ఏమిటంటే, వాస్తవానికి అక్కడ ఉన్న 100 పడకల ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో పేషెంట్లు ఉండటం లేదు. 100 పడకల ఆసుపత్రి అయినాగానీ, 20-30 పడకలే ఆక్యుపెన్సీ ఉన్నది. ఇంకా ప్రజలలో చైతన్యం తీసుకురండి. ఆసుపత్రి ఎక్కువగా ప్రజలకు సేవలు అందించే విధంగా మీరు కృషి చేయాలని చెప్పి మీద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఈ బిల్లు అన్ని రాష్ట్రాలలో ఉంది అధ్యక్షా. నేషనల్ మెడికల్ కౌన్సిల్ కూడా 70 సంవత్సరాలు వయోపరిమితి పెంచుకోవచ్చు అని కేంద్రప్రభుత్వమే చెప్పింది. మిగతా రాష్ట్రాలు, కేంద్రప్రభుత్వ రంగ సంస్థలైన All India Institute of Medical Sciences, PGIMER Chandigarh, JIPMER, వీళ్ళందరూ కూడా 65 సంవత్సరాల వయోపరిమితిని పాటిస్తున్నారు. మిగతా రాష్ట్రాలు, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ, అస్సాం, మధ్యప్రదేశ్ తదితర అనేక రాష్ట్రాలు 65 సంవత్సరాల వయోపరిమితిని పాటిస్తున్నాయి. బీహార్, వెస్ట్‌బెంగాల్ లాంటి రాష్ట్రాలలో 70 సంవత్సరాల వరకు వయోపరిమితిని పెంచారు. అయితే మన రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా దీనిని 65 సంవత్సరాలకు పెంచుతూ ఈ బిల్లులో ఈ సవరణను ప్రతిపాదిస్తున్నాము.

శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి:- ఆర్.టి.సి కి సంబంధించిన విషయం అధ్యక్షా. ...

మిస్టర్ స్పీకర్ :- ఆర్.టి.సి నా, నో.. నో..

MR.SPEAKER:- The question is :

"That the Telangana Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2022 (L.A. Bill No.8 of 2022) be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR. SPEAKER:- I shall now put the Clauses to vote.

There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request the Minister for Finance to move the Motion for passing of the Bill.

SRI T. HARISH RAO (MINISTER FOR FINANCE, HEALTH, MEDICAL AND FAMILY WELFARE) :- Speaker Sir, I beg to move:

"That the Telangana Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2022 (L.A. Bill No.8 of 2022) be passed"

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2022 (L.A. Bill No.8 of 2022) be passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

THE UNIVERSITY OF FORESTRY TELANGANA BILL, 2022 (L.A. BILL NO.9 OF 2022)

MR.SPEAKER :- Now, I request the Minister for Forest to move the Motion for taking into consideration the University of Forestry Telangana Bill, 2022 (L.A. Bill No. 9 of 2022)

SRI ALLOLA INDRAKARAN REDDY (MINISTER FOR FOREST & ENVIRONMENT, SCIENCE & TECHNOLOGY, LAW & ENDOWMENTS) :- Speaker Sir, I beg to move:

"That the University of Forestry Telangana Bill, 2022 (L.A. Bill No. 9 of 2022), be taken into consideration."

MR.SPEAKER :- Motion moved. I request the Minister to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా వృత్తిపరమైన అటవీ విద్యను నేర్పించుటకై తెలంగాణ ప్రభుత్వం 2016వ సంవత్సరం సిద్దిపేట జిల్లా, ములుగు నందు అటవీ కళాశాల మరియు పరిశోధనా సంస్థ ఎఫ్.సి.ఆర్.ఐని ఏర్పాటు చేసింది. అటవీ కళాశాల మరియు పరిశోధనా సంస్థ ప్రస్తుతం కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం అటవీ విద్య, పరిశోధన, విస్తరణ మరియు వ్యాప్తికై ఒక ప్రత్యేకమైన ప్రపంచస్థాయి సంస్థను స్థాపించాలని నిర్ణయించినది. పై ప్రయోజనం కొరకు ఈ క్రింది లక్ష్యాలను హైద్రాబాదులోని అటవీ కళాశాల మరియు పరిశోధనా సంస్థ ఎఫ్.సి.ఆర్.ఐ ఒక పరిపూర్ణమైన తెలంగాణ అటవీ విశ్వ విద్యాలయము యు.ఒ.ఎఫ్‌గా అభివృద్ధి చేయుటకు ప్రతిపాదించినది. అటవీ వనరుల పరిరక్షణ మరియు సుస్థిర నిర్వహణకై అర్హత గల అటవీ వృత్తి నిపుణులను తయారు చేయుటకు, అదేవిధంగా పారిశ్రామిక మరియు గృహ అవసరాల నుంచి వచ్చే డిమాండ్‌ను ఎదుర్కొనుటకై, తోట పంటలను ఉత్పత్తి చేయుటకై, సముచిత పద్ధతులను అభివృద్ధి చేయు పరిశోధనను పెంపొందించుటకు, అదేవిధంగా వ్యవసాయం సమాజంలో ఆర్థికోన్నతికి, జీవావరణ పరిస్థితులను మెరుగుపరచడానికి గానూ, సాంప్రదాయకమైన అటవీ వ్యవసాయంతో పాటుగా సహజసిద్ధమైన అడవులపై ఒత్తిడిని తగ్గించేందుకు వీలుగా వివిధ వ్యవసాయ జీవావరణ పరిస్థితులను, అనుకూలమైన అటవీ వ్యవసాయాన్ని భారీ ఎత్తున ప్రోత్సహించడం ద్వారా అటవీ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయుటకు తోడ్పడుతుంది. ఒకే రకమైన సంస్థలతో కలిసి కట్టుగా అధ్యయనం చేయుట, నెట్‌వర్క్ మరియు భాగస్వామ్యం కొరకు వ్యవసాయ దారులకు విస్తృతమైన శిక్షణను సమకూర్చడం ద్వారా పరిశోధన చర్యలను ప్రోత్సహించడం జరుగుతుంది.

తెలంగాణ మరియు భారతదేశంలో అటవీ వృత్తి నిపుణులను తయారు చేయుటకు ఇది దేశంలోనే మొట్టమొదటి విశ్వవిద్యాలయంగా ఉంటుందని చెప్పి గర్వపడుతున్నాము. మన రాష్ట్రంలో పచ్చదనాన్ని అభివృద్ధి పరచుటకు ప్రారంభించబడిన హరితహారం అనే కార్యక్రమం తెలంగాణ రాష్ట్రానికి మకుటాయమానంగా ఉండటమే కాకుండా, ఇది భారతదేశంతోపాటూ విదేశాలనుంచి కూడా ప్రశంశలను అందుకుంటుంది. తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ పార్కులను, అన్ని గ్రామ పంచాయితీలలో పల్లె ప్రకృతి వనాలను మరియు నర్సరీలను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ హరితహారం కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించుటకు గాను పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంను విస్తరించ పరచుటకు మరియు దాని ఫలితాలను అందుకొనుటకు తెలంగాణ 'హరిత నిధి' ఏర్పాటు చేయడం జరిగింది. పై లక్ష్యంను సాధించుటకు శిక్షణ పొందిన అటవీ వృత్తి నిపుణుల లభ్యత ప్రధానమైనది. తెలంగాణ అటవీ విశ్వ విద్యాలయం ఏర్పాటు వలన తెలంగాణ రాష్ట్రానికి అనువైన వివిధ అటవీ వ్యవసాయ నమూనాలను ప్రోత్సహించడం మరియు అభివృద్ధి పరచుట ద్వారా పరిశోధన మరియు విస్తృత కార్యకలాపాలను జరుపుకునేందుకు శిక్షణ పొందిన అటవీ వృత్తి నిపుణులు లభించేందుకు వీలు కలుగుతుంది. రాష్ట్ర అటవీ శాఖ అవసరాలకు మరియు జాతీయ విధానాలకు అనుగుణంగా

కొత్తగా అభివృద్ధి చెందుతున్న రంగాలైన పర్యావరణ శాస్త్రం, అటవీ నిర్వహణ మరియు శీతోష్ణస్థితి శాస్త్రాలతో నూతనమైన విద్యా విషయక కార్యక్రమాలను ఏర్పాటు చేయుటకు, మరియు ఎంచుకున్న రంగాలలో ఉన్నత ప్రమాణాలను, ఉన్నత విద్యను ప్రోత్సహించుటకు ఈ విశ్వవిద్యాలయం లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ బిల్లులోని లక్ష్యాలను అమలుపరచుటకు, ఈ విశ్వవిద్యాలయ ప్రతిపాదనను గౌరవ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

12.10 మ. **MR.SPEAKER**:- Now discussion and reply by the Minister is over.

The question is :

"That the University of Forestry Telangana Bill, (L.A. Bill No. 9 of 2022), be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES 2- 63, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR. SPEAKER:- I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 - 63, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 - 63, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 2 - 63, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request the Minister to move the Motion for passing of the Bill.

SRI ALLOLA INDRAKARAN REDDY (MINISTER FOR FOREST & ENVIRONMENT, SCIENCE & TECHNOLOGY, LAW & ENDOWMENTS):- Speaker Sir, I beg to move:

"That the University of Forestry Telangana Bill, (L.A. Bill No. 9 of 2022), be passed."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the University of Forestry Telangana Bill, (L.A. Bill No. 9 of 2022), be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

THE TELANGANA UNIVERSITIES COMMON RECRUITMENT BOARD BILL, 2022(L.A.BILL NO. 10 OF 2022)

MR.SPEAKER:- I request the Minister for Education to move the Motion for taking into consideration the Telangana Universities Common Recruitment Board Bill, 2022 (L.A. Bill No. 10 of 2022)

SMT. PATLOLLA SABITHA INDRA REDDY (MINISTER FOR EDUCATION):- Speaker Sir, I beg to move:

"That the Telangana Universities Common Recruitment Board Bill, 2022 (L.A. Bill No. 10 of 2022) be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. I request the Minister to explain the aims and objects and salient features of the Bill.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, తెలంగాణ స్టేట్ యూనివర్సిటీస్ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయడానికి గల ఆవశ్యకతను గౌరవ సభ ముందు ఉంచదలచుకున్నాను. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యా శాఖ, వ్యవసాయ మరియు సహకార శాఖ, పశు సంవర్థక మరియు పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య శాఖల పరిపాలనా నియంత్రణలో 15 యూనివర్సిటీలు ఉన్నాయి. వివిధ ప్రభుత్వ శాఖల నియంత్రణలో ఉన్న ఈ 15 యూనివర్సిటీలలో 7 సంప్రదాయక యూనివర్సిటీలు ఉన్నాయి. అవి కాకతీయ యూనివర్సిటీ, వరంగల్, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్, తెలంగాణ

యూనివర్శిటీ, నిజామాబాద్, మహాత్మాగాంధీ యూనివర్శిటీ, నల్గొండ, శాతవాహన యూనివర్శిటీ, కరీంనగర్, పాలమూరు యూనివర్శిటీ, మహబూబ్ నగర్, తెలంగాణ మహిళా యూనివర్శిటీ, హైదరాబాద్. తెలంగాణ యూనివర్శిటీల చట్టం 1991 ప్రకారం ఏర్పడడం జరిగింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్శిటీ, హైదరాబాద్, డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక యూనివర్శిటీ, హైదరాబాద్, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ, హైదరాబాద్, పి.వి. నరసింహారావు పశు వైద్య యూనివర్శిటీ, హైదరాబాద్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన యూనివర్శిటీ, ములుగు, రాజీవ్ గాంధీ సాంకేతిక విజ్ఞాన యూనివర్శిటీ, బాసర, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక యూనివర్శిటీ, హైదరాబాద్, జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ మరియు ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ, హైదరాబాద్, వేరు వేరుగా వాటి స్వంత చట్టాల ప్రకారం ఏర్పాటు కావడం జరిగింది.

సంబంధిత యూనివర్శిటీల చట్టం క్రింద యూనివర్శిటీలలో పలు బోధన, బోధనేతర ఉద్యోగాల నియామకాలకై వేరు వేరు నిబంధనలు పొందుపరచబడినాయి. బోధన మరియు బోధనేతర ఉద్యోగాల నియామకాలకై ఏకీకృత మార్గదర్శకాలు లేకపోవడం వలన ఉద్యోగాల నియామక ప్రక్రియలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అధ్యక్షా. ఈ ఇబ్బందులను అధిగమించేందుకు బోధన మరియు బోధనేతర ఉద్యోగాలకు ఒక ఉమ్మడి నియామక బోర్డు ద్వారా కేంద్రీకృత నియామక ప్రక్రియ చేపట్టడం అవసరమని ప్రభుత్వం భావించింది. ఏప్రిల్ 12,2022నాడు జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఒక ఉమ్మడి నియామక బోర్డు ద్వారా ఉన్నత విద్యా శాఖ మరియు వ్యవసాయ, సహకార శాఖ, పశు సంవర్థక మరియు పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖల పరిపాలనల నియంత్రణలో ఉన్న యూనివర్శిటీల బోధన మరియు బోధనేతర ఉద్యోగాల నియామకం కొరకు కేంద్రీకృత నియామకాలను చేపట్టాలని తీర్మానించడం జరిగింది అధ్యక్షా.

రాష్ట్రంలోని వైద్య యూనివర్శిటీని మినహాయించి, ఇతర యూనివర్శిటీలలోని బోధన మరియు బోధనేతర ఉద్యోగాల కేంద్రీకృత నియామకాలకై ఒక ఉమ్మడి నియామకాల బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది అధ్యక్షా. జూన్ 23, 2022 నాటి ఉన్నత విద్యాశాఖ వారు జారీ చేసిన జీ.ఓ. ఎం.ఎస్.నెం.16 ప్రకారం సంబంధిత యూనివర్శిటీల చట్టం సవరించాలని నిర్ణయించడం జరిగింది. యూనివర్శిటీ చట్టంలో పొందుపరచిన బోధన మరియు బోధనేతర ఉద్యోగాలకు ప్రత్యక్ష నియామకం ద్వారా వ్యక్తుల ఎంపికకు సంబంధించిన కొన్ని నిబంధనలను రద్దు చేయడం ద్వారా కొత్త చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ బిల్లును తీసుకురావడంలో ప్రభుత్వ ఉద్దేశాన్ని సభ ముందు ఉంచడం జరిగింది. కావున గౌరవ సభ్యులందరూ ఈ బిల్లును ఆమోదించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, ఈ బిల్లుకి సంబంధించి ప్రధానమైన అభ్యంతరం ఏమిటంటే విశ్వ విద్యాలయాలకు ఉన్న autonomous characterని కోల్పోవడం జరుగుతుంది. మొత్తం విశ్వ విద్యాలయానికి సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని కూడా ప్రభుత్వ ఆధీనంలోకి పోతా ఉంది. సాధారణంగా యూనివర్శిటీల రిక్రూట్‌మెంట్‌కి సంబంధించి UGC norms ప్రకారం గాని, మన చట్టాల ప్రకారంగాని వారివారి ఖాళీలను భర్తీ చేయడానికి వారికి అధికారాలు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఆ అధికారాలన్నీ కూడా ప్రభుత్వపరంగా ఉన్న అధికారుల చేతుల్లోకి వెళతాయి. ఈరోజు కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డుకి సంబంధించి ఎవరుంటారు అధ్యక్షా? ఐఏఎస్ ఆఫీసర్స్ ఆ రిక్రూట్‌మెంట్ బోర్డులో ఉంటారు. మీరిచ్చిన బిల్స్‌కి సంబంధించిన అంశంలో సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్స్ ఈ రిక్రూట్‌మెంట్ బోర్డులో ఉంటారు. అకాడమిక్‌కి సంబంధించిన విషయంలో అక్కడున్న వైస్ ఛాన్సలర్స్‌కి సంబంధం లేకుండా, అక్కడున్న స్టాఫ్‌కి సంబంధం లేకుండా రిక్రూట్‌మెంట్ పూర్తి స్థాయిలో జరుగుతుందని మీరు చెబుతున్నారు. సో.. అటానమీ అక్కడే

కూలిపోయింది. యూనివర్శిటీలకు సంబంధించి ఐడెంటిటీ కూలిపోయింది. Government is there to regulate. పూర్తి స్థాయిలో గవర్నమెంటు దానిలో కూడా జోక్యం చేసుకుంటుంది. We have to bring in parity between public university and private university. ప్రైవేట్ యూనివర్శిటీ పరంగా ఏ విధంగా నడుపుతారు, దాని స్టాండర్స్ ఏ విధంగా ఉన్నాయి అనేది ఒకసారి చూడండి. ఈరోజు ఆదర్శంగా నిలబడిన ప్రైవేటు యూనివర్శిటీలో ఎక్కడైనా ప్రభుత్వపరంగా intervention వచ్చినప్పుడు ఎంత red tapism జరుగుతదో, ఎన్ని ఇబ్బందులుంటాయో ప్రతి ఒక్కరికీ తెలుసు. అటానమీ కోల్పోయిన యూనివర్శిటీకి సంబంధించి మీరు పూర్తి స్థాయిలో సెంట్రలైజ్ చేయాలి. ఎంతవరకైతే ఎడ్యుకేషన్‌ని డీ-సెంట్రలైజ్ చేసే ప్రయత్నం చేయడం జరుగుతుందో అప్పుడు education standards పెరుగుతాయి. కాని మొత్తం పూర్తి స్థాయిలో సెంట్రలైజేషన్ చేసి, ప్రభుత్వపరంగ మొత్తం ఆధీనంలోకి తీసుకుని, ప్రభుత్వం చేతిలో పెట్టుకోవాలనే ఒక ఆకాంక్ష సరికాదు అని మేము గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాము.

కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నియామకాలు చేపడతామని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. మీరు చెప్పిన యూనివర్శిటీలు ఉస్మానియా కానీ, కాకతీయ, శాతవాహన కానీ ప్రతి జిల్లాలో మేము ఆ రోజు మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జిల్లాకొక యూనివర్శిటీని ఎస్టాబ్లిష్ చేశాము. ఆ యూనివర్శిటీలలో అనేక సందర్భాలలో, అనేక మంది టీచింగ్ స్టాఫ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ పనిచేస్తున్నారు. గౌరవ మంత్రిగారు చెప్పినట్లు జీ.ఓ. ఎం.ఎస్. నెం.16, ఫైనాన్స్ డిపార్టుమెంట్, తేదీ 26-2-2016 ప్రకారం all employees with requisite qualification, working on full time contract basis with monthly remuneration and continuing till date of proposed regularization, their services can be regularized.

మీరు కూడా దానిని ప్రస్తావనకు తీసుకువచ్చారు. ఈ జీ.ఓ. నెంబర్ 16 ద్వారా ఇక్కడ పని చేసే ప్రతి ఒక్క స్టాఫ్ they are eligible for regularization. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీ మేరకు they are eligible for regularization. ఫస్ట్ మేము కోరేది ఏమిటంటే before going in for this common recruitment Board, regularize contract Assistant Professors who have been working since long time. ముందు వారిని రెగ్యులరైజ్ చేయండి. యూనివర్శిటీలలో 20, 25 సంవత్సరాల నుండి అన్ని అర్హతలు కలిగి, పని చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ని రెగ్యులరైజ్ చేసిన తరువాత మీరు ఈ రిక్రూట్‌మెంట్ బోర్డ్‌కి సంబంధించిన అంశాన్ని ప్రస్తావనకు తీసుకువస్తే బాగుంటుంది.

12.20 మ. అదేవిధంగా నాన్‌టీచింగ్ స్టాఫ్‌లో కూడా చాలా మంది పని చేస్తున్నారు. బోర్డు ఏర్పాటు చేస్తే కొత్త రెగ్యులేషన్ వస్తుంది. వీళ్లందరూ ఎక్కడకు పోతారు?

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, ఇష్యూ బిల్లు విషయం కాబట్టి సబ్జెక్ట్ మీద మాట్లాడమనండి. బిల్లు ఏమంటే యూనివర్శిటీలలో ఉద్యోగాలను నింపడానికి కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేయడం. దాని తదుపరి జరగబోయేటివన్నీ ఇప్పుడే వారు ఊహించుకుని ఏదో చెప్పేస్తే ఎలా? బోర్డు క్రియేషన్ కోసం చెబుతున్నాము అది తప్పా? పారదర్శకంగా మంచిగా ఫస్ట్‌క్లాస్‌గా రిక్రూట్‌మెంట్ జరగాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఎక్కడికక్కడ డీసెంట్రలైజ్ చేసి పైరవీలు జరగాలనేది మా ఉద్దేశం కాదు. అవన్నీ వాళ్ల ప్రభుత్వంలో జరిగాయి. గతంలో వాళ్లు అధికారంలో ఉన్నప్పుడే పైరవీలు జరిగాయి. అది వద్దు పారదర్శకంగా జరగాలి, మంచిగా కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఒకటి పెట్టి ఫస్ట్ క్లాస్‌గా పబ్లిక్ సర్వీస్ కమిషన్ కావచ్చు, నేషనల్ రిక్రూట్‌మెంట్ బోర్డులో ఎట్లా ఉన్నాయో అట్లా మంచిగా తీసుకొని రావాలనే ఉద్దేశంతో దాన్ని యుజిసి నార్మ్స్ ప్రకారం ఆ విధంగా చేద్దామనేది మా ఉద్దేశము. ఇది అయితే అది అవుతుంది, అది అయితే ఇది అవుతుంది అంటూ ఎందుకు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. It is simple issue. ఉద్యోగాల కోసం కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేయడం మంచిదా కాదా?

SRI D.SRIDHAR BABU :- The character of the university and the meaning of the university will be changed. Any university in this Country is autonomous. అటానమీ పోయే ప్రమాదం ఉంటుంది. There are so many Educationists who are here. అనేక అవకతవకలు జరిగాయని వారంటున్నారు. You cannot attribute to any Vice-Chancellor.

MR.SPEAKER :- Please come to the subject.

శ్రీ డి.శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, సిన్సియర్‌గా పనిచేసే వైస్‌ఛాన్స్‌లర్స్‌ని You cannot attribute to any Vice - Chancellor. I am giving suggestions Sir. ఇన్ని రోజులుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ను, నాన్‌టీచింగ్ స్టాఫ్‌లను రెగ్యులరైజ్ చేయమంటున్నాను.

MR.SPEAKER :- Please come to the subject. ఇప్పుడే మంత్రిగారు చెప్పారు.

SRI D.SRIDHAR BABU :- If I give advice also.. అదికాదు మేమే ప్రభుత్వంపరంగా చేస్తాము. ఏ యూనివర్శిటీ అవసరం లేదు, వైస్ ఛాన్స్‌లర్ అవసరం లేదు మా పరంగా నడిపిస్తామంటే ఎలా?

MR.SPEAKER :- Sridhar Babu garu, you are deviating from the subject. Please come to the subject.

SRI D.SRIDHAR BABU :- Sir, sorry if I am deviating. You have been giving me an opportunity. I always confine to the point. This also pertains to the subject. When people are working since long time, if they have not been considered according to the G.O. issued...... Before the Board is constituted if these things are not considered, the people will be at loss. I just thought of bringing it to the notice of the Hon'ble Minister.

جناب احمد بن عبداللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): اسپیکر صاحب! حکومت کی جانب سے یہ جو بل پیش کیا گیا ہے، ہم اس کی تائید کرتے ہیں۔ میں ساتھ ہی ساتھ آپ کے ذریعہ منسٹر صاحب سے یہ بھی کہنا چاہوں گا کہ اردو میڈیم کے جو امیدوار 1998ء میں ڈی ایس سی میں اہل قرار دئے گئے تھے، ان کے معاملہ کو ابھی تک clear نہیں کیا گیا۔ ہم نے اس بارے میں کئی مرتبہ حکومت سے نمائندگی کی اور منسٹر صاحب سے شخصی طور پر ملاقات کرتے ہوئے ایک مکتوب حوالہ کیا لیکن آج تک اس کو clear نہیں کیا گیا۔ اس کے ساتھ ہی ساتھ میں ذاکر لکچررس کے بارے میں بھی کہوں گا کہ 2016ء کے سرکاری احکامات ہیں کہ The Principals of Government Colleges are requested to engage the services of eligible candidates in the existing vacancies. لیکن اس پر بھی کوئی عمل آوری نہیں کی جا رہی ہے۔ ہم خاتون ڈائرکٹر سے بھی بار بار گزارش کر رہے ہیں، لیکن اس مسئلہ کا کوئی حل نہیں نکالا جا رہا ہے۔ میڈم! اس کام کا کیا جانا ضروری ہے۔ ایسے ہی اردو میڈیم کے گیسٹ لکچررس کے 69 posts ایک زمانہ سے زیر التواء ہیں۔ Self finance کے تحت ان کو باقاعدہ بنایا جاتا ہے۔ آج تک وہ کام بھی نہیں ہوا ہے۔ تو ہم آپ کے اس بل کی تائید کرتے ہیں اور ساتھ ہی ساتھ جو خامیاں اور کمیاں پوری نہیں ہو رہی ہیں، وہ آپ کے علم میں لانا چاہتے ہیں۔ اس کی وجہ سے لکچررس کو تکلیف ہو رہی ہے۔ ہم گزارش کرتے ہیں کہ آپ ایک میٹنگ طلب کرتے ہوئے اس مسئلہ کا حل نکالیں تاکہ ان کی تکلیف دور ہو سکے۔ شکریہ۔

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీధర్‌బాబుగారికి, బలాల గారికి ధన్యవాదాలు. మొదటగా నేను వివరించినట్లు అన్ని యూనివర్శిటీలకు ఒక్కొక్క యూనివర్శిటీకి ఒక్కొక్క రకంగా ఉంటుంది కాబట్టి 15యూనివర్శిటీలకు సంబంధించి కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలనే ఒక మంచి ఉద్దేశంతోనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. గతంలో ఏవిధంగా ఉండేదో ఇప్పటికీ మనందరికి తెలుసు ఒక్కొక్క యూనివర్శిటీల్లో ఒక్కొక్క సిస్టమ్

పెట్టుకునే వారు. ప్రభుత్వం శాంక్షన్ ఇచ్చినప్పుడు అన్ని యూనివర్శిటీలకు సంబంధించి ఒకేసారి రిక్రూట్‌మెంట్ మొదలు పెడుతున్నప్పుడు ఒక వ్యక్తి అన్ని యూనివర్శిటీలల్లో అప్లై చేసుకోవడం వల్ల ఖాళీలు ఏర్పడడం వంటి ఇబ్బందులు వస్తున్నాయి కాబట్టి మళ్లీ ఆ ఖాళీలు అలాగే కంటిన్యూ అయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు తీసుకొచ్చి అన్ని యూనివర్శిటీలకు సంబంధించి ఒక పద్ధతి ప్రకారం స్పీడ్‌గా అయ్యేట్లు అవినీతికి ఆస్కారం లేకుండా ఒక సిస్టమ్యాటిక్‌గా చేయాలన్నది రిక్రూట్‌మెంట్ బోర్డు ఉద్దేశం. ఇందులో యూనివర్శిటీలకు కానీ, వి.సి.లకు సంబంధించిన హక్కులను హరించడం కానీ, యూనివర్శిటీ ప్రాధాన్యత తగ్గించడం కానీ జరగదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఎవరెవరు ఉంటారు ఏ విధంగా ఉంటారనేది మొత్తం బిల్లులో పొందుపరచడం జరిగింది. పాత పద్ధతిలో చేస్తుంటే అక్కడక్కడ కోర్టు కేసులు వస్తూ సమస్యలు ఏర్పడం వల్ల అవి ఇప్పటికీ పెండింగులో ఉన్నాయని, రిక్రూట్‌మెంట్ అయిన చాలా రోజుల తర్వాత కోర్టు కేసులు రావడం వల్ల పనిచేస్తున్న వాళ్లను కూడా తీసివేయమనే ఆర్డర్స్ కోర్టు నుంచి రావడం జరిగింది. అలాంటి అభద్రత భావంతో ఉండవద్దనే ఉద్దేశంతో ఉదాహరణకు కెయులో కానీ, టియులో గతంలో జరిగిన నియామకాలలో అవకతవకలు జరిగాయి. వాళ్లను తీసివేయండని కోర్టు ఆర్డర్ ఇవ్వడం జరిగింది. అలాంటివన్నీ రాకుండా ఉండేట్లు యుజిసి నిబంధనల ప్రకారం ఎక్కడ డీవియేట్ కాకుండా తీసుకొని రావడం జరుగుతుందని మరొక్కసారి తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా ఈ బోర్డులో ఎవరుంటారనేది బిల్లులో పొందుపరచడం జరిగింది. బోర్డు అధ్యక్షుడుగా ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌గారు ఉంటారు. డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన సెక్రటరీల విషయానికి వస్తే ఉన్నత విద్యాశాఖకు సంబంధించిన సెక్రటరీగారు ఉంటారు. ఇతర డిపార్ట్‌మెంట్లు కూడా ఉన్నాయి. అగ్రికల్చరల్ యూనివర్శిటీ కానీ, యానిమల్‌హస్బెండరీ యూనివర్శిటీలకు సంబంధించి వాటికి సంబంధించి సెక్రటరీ కూడా ఒక మెంబర్‌గా ఉంటారు. అదేవిధంగా ఫైనాన్స్ సెక్రటరీగారు కూడా ఒక సభ్యునిగా ఉంటారు. కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ మెంబర్ కన్వీనియర్‌గా కూడా ఉండడం జరుగుతున్నది. యూనివర్శిటీలలో ఎన్ని ఖాళీలు ఉన్నాయనేది మామూలుగా రిజిస్ట్రార్ అంత చేసి ప్రభుత్వం శాంక్షన్ ఇచ్చిన తర్వాత ఈ బోర్డుకు రెఫర్ చేయడం జరుగుతుంది. బోర్డుకు రెఫర్ చేసిన తర్వాత బోర్డు మామూలుగా పేపర్‌లో నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది. అందులో కూడా అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌కు సంబంధించి రెండు విభాగాలుగా రెక్రూట్‌మెంట్ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. షార్ట్‌లిస్టింగ్ అదే విధంగా ఇంటర్వ్యూ. బేసిక్ అకాడమీ స్కోర్ మరియు రిటన్ టెస్ట్ కంబైండ్ స్కోర్ ఆధారంగా మెరిట్ జాబితా తయారు చేసి 1:3 ప్రకారం ఇంటర్వ్యూ కోసం మళ్లీ యూనివర్శిటీ వాళ్లకే అప్పజెప్పడం జరుగుతుంది. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఏ విధంగా ఉన్నదో ఇది కూడా అదే విధంగా చేయడానికి బోర్డు నిర్ణయం తీసుకోవడం జరిగింది. బోర్డును కానిస్టిట్యూట్ చేయడానికి మనం పర్మిట్ చేస్తే వాళ్లు గైడ్‌లైన్స్‌ను ఫ్రేమ్ చేయడానికి అవకాశం ఉంటుంది. కామన్ బోర్డులో కూడా ప్రతి సబ్జెక్ట్‌కు ఒకటి కంటే ఎక్కువ సెలక్షన్ కమిటీలను కూడా ఈ విధంగా ఏర్పాటు చేస్తాము. తెలంగాణలోని యూనివర్శిటీ వైస్ ఛాన్స్‌లర్లను కామన్‌బోర్డ్ సెలక్షన్ కమిటీల ఛైర్మన్‌లుగా ఈ బోర్డు నామినేట్ చేస్తుంది. యూనివర్శిటీ వీసీలే కమిటీ ఛైర్మన్లుగా ఉంటారు. సబ్జెక్ట్‌కు సంబంధించి యూనివర్శిటీలలో ప్యానెల్‌లో ఉన్న ముగ్గురు సబ్జెక్ట్ నిపుణులను ఈ బోర్డు కమిటీకి నామినేట్ చేయడం జరుగుతుంది. అక్కడ యూనివర్శిటీలలో ఉన్న ఫ్యాకల్టీ డీన్‌లు కానీ హెడ్స్ కానీ వాళ్లను కూడా నామినేట్ చేస్తారు. ఎస్‌సి, ఎస్‌టి ,ఓబిసి, మైనారిటీ, మహిళలు, వికలాంగుల వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యావేత్తలను కూడా కామన్ బోర్డు ద్వారా నామినేట్ చేస్తారు. కామన్ బోర్డు అభ్యర్థుల యొక్క సబ్జెక్ట్ వారీగా మెరిట్ జాబితాను సిద్ధం చేసి ఫార్వర్డ్ చేస్తుంది. దానితోపాటు అభ్యర్థుల ఆప్షన్ ఆధారంగా మెరిట్ ప్రకారం యూనివర్శిటీలకు అలాట్ చేస్తారు.

ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ విషయానికి వస్తే యూనివర్శిటీల్లో కౌన్సిల్ ఉంటుందో వాళ్ళ ఆమోదించిన తర్వాత యూనివర్శిటీ వాళ్లే రిక్రూట్‌మెంట్ ఆర్డర్ కూడా ఇవ్వడం జరుగుతుంది. దీనివల్ల అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత ఉంటుంది అవినీతికి తావు ఉండదు. ఖాళీలన్నీ భర్తీ చేయడానికి అవకాశం ఉంటుంది. ఉదాహరణకు పాత పద్ధతిలో అయితే ఒక అభ్యర్థి అన్ని యూనివర్శిటీలలో అప్లై చేసుకునే వారు. రెండు మూడు యూనివర్శిటీలలో సెలక్ట్ అయిన తర్వాత ఒక యూనివర్శిటీని సెలక్ట్ చేసుకుంటే మిగతా రెండు యూనివర్శిటీలలో ఖాళీగా ఉండేది. మళ్లీ వాళ్లకు రిక్రూట్ చేసుకునేందుకు అవకాశం ఉండేది కాదు. ప్రస్తుతం ఆ విధంగా ఖాళీలు లేకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది. అనవసరమైన న్యాయవివాదాలకు కూడా ఆస్కారం ఉండదు. యూనివర్శిటీ వారీగానే రోస్టర్ విధానం అవలంభించబడుతుంది. యూనివర్శిటీ వారీగానే అలాట్‌మెంట్ జరుగుతుంది. యూనివర్శిటీ వారీగానే సీనియారిటీ పదోన్నతులు నిర్వహించబడుతాయి. బోర్డుకు సంబంధించి రిక్రూట్‌మెంట్ వరకే వీసీల ఆధ్వర్యంలోనే చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

12.30 మ. మనందరికీ తెలుసు, దాదాపుగా 3 వేల పైచిలుకు పోస్టులు ఈరోజు యూనివర్శిటీల్లో శాంక్షన్ ఇవ్వడం జరిగింది. అందులో 296 ప్రొఫెసర్స్, 776 అసోసియేట్ ప్రొఫెసర్స్, 1434 అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ల నియామకం ఈ బోర్డు ద్వారా చేపట్టబోతున్నాం. అదేకాకుండా నాన్ టీచింగ్, జూనియర్ అసిస్టెంట్‌కి సంబంధించిన పోస్టులను పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా రిక్రూట్‌మెంట్ చేయడం జరుగుతుంది. గౌరవ శాసన సభ్యులు అడిగిన దాని ప్రకారం జి.ఓ.నెం.16కి సంబంధించి మనందరికి తెలుసు అధ్యక్షా. ఇది యుజిసి గైడ్‌లైన్స్‌లోకి రాదు. కాని అక్కడ పని చేస్తున్న వాళ్లందరికీ కూడా దేశంలో ఎక్కడా లేని విధంగా పే స్కేల్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. అయితే బోర్డు అనుమతి ప్రకారం గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేయడం జరుగుతుంది. దీనివలన ఎవరి ప్రాధాన్యతా తగ్గదు, ఇంకా పారదర్శకంగా ఉండటానికి అవకాశముంటుందని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తూ, ఈ బిల్లును ఆమోదించవలసిందిగా మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

L.A.BILL No.10 of 2022

The Telangana Universities Common Recruitment Board Bill, 2022 (L.A.Bill No. 10 of 2022)

MR. SPEAKER:- Discussion on the consideration of the Government Bill is over. Now, the question is **:**

"That the Telangana Universities Common Recruitment Board Bill, 2022 be taken into consideration".

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSES 2 to 13, the Schedules, Clause 1, Enacting Formula and Long Title

MR.SPEAKER:- I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 13, the Schedules, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 13, the Schedules, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clauses 2 to 13, the Schedules, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request the Minister for Education to move the Motion for passing of the Bill.

SMT.PATLOLLA SABITHA INDRA REDDY (MINISTER FOR HIGHER AND SCHOOL EDUCATION):- Speaker Sir, I beg to move:

"That the Telangana Universities Common Recruitment Board Bill, 2022 be passed".

MR.SPEAKER :- Motion moved. The question is

"That the Telangana Universities Common Recruitment Board Bill, 2022 be passed".

(PAUSE)

The Motion was carried and the Bill was passed

L.A.BILL No.11 of 2022

The Telangana Motor Vehicles Taxation (Amendment) Bill 2022 (L.A.Bill No. 11 of 2022)

MR.SPEAKER:- Now, I request the Minister for Transport to move the Motion for taking into consideration the Telangana Motor Vehicles Taxation (Amendment) Bill, 2022.

SRI PUVVADA AJAY KUMAR (MINISTER FOR TRANSPORT, ROADS AND BUILDINGS) :- Speaker Sir, I beg to move:

"That the Telangana Motor Vehicles Taxation (Amendment) Bill, 2022 be taken into consideration".

MR.SPEAKER :- Motion moved. I request the Minister for Transport to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- అధ్యక్షా, ఈ అమెండ్‌మెంట్ బిల్లులో ప్రధానంగా రెండు సెక్షన్‌లకు సంబంధించిన అమెండ్‌మెంట్స్ ఉన్నాయి. అందులో ఒకటి 1963 మోటార్ వెహికిల్ యాక్ట్‌లో సెక్షన్-2 కి సవరణ చేస్తూ వాహన ఖరీదు అంటే cost of the vehicle ని డిఫైన్ చేసే సవరణ. దీనికి సంబంధించి ఇంతకు ముందు మోటార్ వెహికిల్ యాక్ట్‌లో cost of the vehicle అనేది డెఫినేషన్ లేదు. Cost of the vehicle అనే డెఫినేషన్ లేకపోవడం వల్ల ఒక్కొక్క డీలర్ same vehicle modelకి సంబంధించిన దానికి ఒక్కో ధర నిర్ణయించడం వల్ల, దానిమీద వాళ్లు ఇచ్చే రిబేటు లేదా రాయితీ మీద ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నది. కాబట్టి cost of the vehicleని డిఫైన్ చేయడం కోసం అదనంగా ఒక sub clause AA ఇందులో పొందుపరుస్తూ ఆ వెహికిల్ ఖరీదుని డిఫైన్ చేస్తూ, తయారీ ఖరీదుతోపాటుగా అమ్మకం పన్ను మరియు ఎక్సైజ్ డ్యూటీ/ జిఎస్‌టి ఏదైనా నగదు లేదా వర్తకపు తగ్గింపును అనుమతించకుండా వర్తించినటువంటి ఇతర విధింపు అని అర్థం. ఈ cost of the vehicleని డిఫైన్ చేయడం వల్ల మనకు uniform price of a model ఉంటుంది so that the taxes can't be evaded. తద్వారా ప్రభుత్వానికి ఆదాయం ఎగ్గొట్టే అవకాశం లేకుండా ఉంటుంది. ఈ cost of the vehicleకి డెఫినేషన్ లేకపోవడం వల్ల అనేక మంది డీలర్లు కోర్టులకు కూడా వెళ్లి డైరెక్షన్ తెచ్చుకొని వాళ్లు ఈ వెహికిల్ మ్యానుఫ్యాక్చరింగ్ కాస్ట్‌ని డిఫైన్ చేయని దానిమీద వాళ్లందరూ ఈ రకమైన రాయితీ పొందుతున్నారు. దాన్ని నిలువరించడం కోసం తీసుకువచ్చిన అమెండ్‌మెంట్ అధ్యక్షా.

Another Amendment which is being brought to Motor Vehicle Act 1963 is సెక్షన్ 17 లోని sub-section 2 ని సవరించే ప్రతిపాదన. ఇది గతంలో ఉన్న sub-section 2 క్రింద చేయడానికి ప్రతిపాదించిన ఏదైన ఆర్డర్ యొక్క ముసాయిదా రాష్ట్ర శాసనసభ యొక్క టేబుల్‌పై ఉంచబడుతుంది. మరియు అసెంబ్లీ ముసాయిదాను ఎటువంటి సవరణ లేదా చేర్పులు లేకుండా లేదా చేర్పులతో ఆమోదించినట్లయితే తప్ప ఆర్డర్ చేయబడదు. అటువంటి ఆమోదించబడిన రూపంలో ఆర్డర్ చేయబడవచ్చు. అటువంటి ఆర్డర్‌ను అలా చేసిన తర్వాత తెలంగాణ గెజిట్‌లో ప్రచురించబడుతుంది. అంటే, అధ్యక్షా ఈ schedule of charges ని తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తర్వాత దాన్ని నిర్ణయం చేయవలసిన అవసరముంటుంది. ఈ ప్రక్రియ వల్ల ఆలస్యం, అసౌకర్యం ఉంది కాబట్టి సెక్షన్17(2)ను ఈ క్రింది విధంగా మార్చి పొందుపరచడం జరిగింది "ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీ చేసిన ఏదైన ఉత్తరువును, దానిని జారీ చేసిన వెంటనే, రాష్ట్రశాసన మండలి సమక్షమున ఉంచవలెను." ఈ రెండు సవరణలు కేవలం పరిపాలన సౌలభ్యం కోసం తీసుకువచ్చిన సవరణలు మాత్రమే కాబట్టి సభ్యులందరూ కూడా ఈ రెండు సవరణలకి సంబంధించిన బిల్లుని ఆమోదించవలసిందిగా మీద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! ابھی ٹرانسپورٹ منسٹر صاحب نے Taxation کا جو بل پیش کیا ہے، اس کی ہماری پارٹی تائید کرتی ہے۔ میں دو تین باتیں ہمارے منسٹر صاحب کے علم میں لانا چاہتا ہوں۔ ریاست تلنگانہ آندھرا پردیش سے الگ ہو کر آٹھ سال ہو گئے ہیں۔ لاری کے مالکین اگر آندھرا پردیش جانا چاہتے ہیں تو ان کو ایک ہفتہ کا 1,500-3,000 روپے ٹیکس ادا کرنا پڑ رہا ہے۔ اگر وہ ایک دن کے لئے بھی جا کر آئیں تو ان کو 1,500-3,000 روپے ادا کرنے پڑتے ہیں۔ اس پر بھی روشنی ڈالتے ہوئے اس مسئلہ کا کس طرح سے حل نکالا جائے، ہمیں لاری کے مالکین کو بتانا چاہئے۔

اسی طرح Green Taxation کا بھی مسئلہ ہے۔ Before March, 2022, every lorry owner was paying Rs.250-300/- per year towards Green Tax. سات سال سے دس سال پرانی جو گاڑیاں ہیں، محکمہ ٹرانسپورٹ کی جانب سے ان پر دس ہزار روپے سالانہ ٹیکس لگایا جا رہا ہے۔ ایسے ہی دس سال سے بارہ سال پرانی جو گاڑیاں ہیں، ان پر بھی دس تا بیس ہزار روپے سالانہ ٹیکس لگایا جا رہا ہے جو بہت ہی زیادہ ہے۔ اس پر بھی روشنی ڈالنے کی ضرورت ہے۔ چونکہ تلنگانہ میں 90% لاریاں پرانی لاریاں ہیں، ان کے مالکین کو بہت تکلیف ہو رہی ہے۔ تو میں سی ایم صاحب، منسٹر صاحب اور حکومت سے گزارش کرنا چاہتا ہوں کہ لاری مالکین کے اس مسئلہ کو حل کیا جائے کیونکہ آج ٹرانسپورٹ کی صنعت مکمل طور پر ٹھپ ہو چکی ہے، جس طرح سے کورونا کے دور میں وہ بالکل ٹھپ ہو گئی تھی۔ آپ اس پر بھی روشنی ڈالئے۔ میں آپ کے اس بل کی تائید کرتا ہوں اور امید کرتا ہوں کہ ہماری پارٹی کی جانب سے جن مسائل کو اٹھایا گیا ہے، آپ ان کا مناسب جواب دیں گے۔ بہت بہت شکریہ۔

శ్రీ తూరుపు జయప్రకాష్ రెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు, ప్రభుత్వానికి ఆదాయం వచ్చే ప్రక్రియలో కస్టమర్‌కి భారం కాకుండా చూసుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తే బాగుంటుందనే విషయాన్ని తెలియజేస్తూ, గవర్నమెంట్ హైస్కూల్స్‌లో చదివే పిల్లలకు బస్‌పాస్ ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్నది. ఇంటర్మీడియెట్, డిగ్రీ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు మధ్య తరగతి కుటుంబానికి చెందిన వారు. అందువల్ల వారికి భారమవుతుంది కాబట్టి వారికి కూడా బస్‌పాస్‌లు ఉచితంగా ఇస్తే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కోరుతున్నాను.

12.40 మ. **శ్రీ పువ్వాడ అజయ్ కుమార్** :- అధ్యక్షా, గౌరవ సభ్యులు జాఫర్ హుస్సేన్‌గారు ప్రస్తావించిన లారీ ఓనర్స్‌కి సంబంధించిన సమస్య ఇంటర్ స్టేట్ ట్యాక్స్ గురించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారులతో మాట్లాడుతున్నాము, త్వరలోనే సమస్యకు పరిష్కారం తీసుకువస్తాము. గ్రీన్ ట్యాక్స్ మనం పెట్టింది కాదు. కేంద్ర ప్రభుత్వం పెట్టింది. ఇది మనకు ఇష్టంలేకపోయినా కూడా కేంద్ర ప్రభుత్వం మనపై అనివార్యంగా పెట్టింది కాబట్టి, ఇంపోజ్ చేయాల్సి వచ్చింది. దానిని కూడా పక్క రాష్ట్రాలతో పోల్చే పెట్టాము. దానిని సహేతుకంగా ఆలోచించే పెట్టాము. అది మన చేతుల్లో లేదు. కేంద్ర ప్రభుత్వం మోటార్ వెహికిల్ యాక్ట్‌ను సవరణ చేసింది. కేంద్ర ప్రభుత్వం డైరెక్షన్ వల్ల గ్రీన్ ట్యాక్స్‌ను వసూలు చేస్తున్నాము. అలాగే క్వార్టర్లీ ట్యాక్స్‌కు సంబంధించి లారీలు మరియు ఇతర కమర్షియల్ వాహనాలకు సంబంధించి 2006, 2010వ సంవత్సరంలో చేసినవే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ట్యాక్సుల సవరణ జరగలేదు. కాబట్టి క్వార్టర్లీ ట్యాక్స్‌లు కూడా ఆలోచించి సహేతుకంగా చేశాము. నేను చెప్పిన అంశాలకు గౌరవ సభ్యులు జాఫర్ హుస్సేన్‌గారు తృప్తి చెందారని నేను భావిస్తున్నాను.

అలాగే గౌరవ సభ్యులు జగ్గారెడ్డిగారు వెహికిల్స్ కస్టమర్స్‌కి సంబంధించిన విషయంలో మేము చేసిన సవరణల వల్ల వినియోగదారులకు పెద్దగా నష్టం వాటిల్లదు. చిన్న చిన్న వాహనాలలో తేడాలు రావు. హెవీ వెహికిల్స్, ఇంపోర్టెడ్, అతి ఖరీదైన వాహనాలకు సంబంధించిన విషయంలో తయారీదారుడే ధర నిర్ణయిస్తారు కాబట్టి వాటి ధరలలో పెద్ద తేడా రాదు. ఈవిధంగా చేయడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం మరింత చేకూరుతుంది కాబట్టి, అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. అలాగే బిల్లుకి సంబంధించిన విషయం కాకపోయిన ఆర్టీసీకి సంబంధించిన బస్‌పాసుల విషయాన్ని తప్పకుండా పరిశీలన చేసి పరిష్కరిస్తామని తెలుపుతున్నాను.

MR. SPEAKER :- Reply by the Minister is over. The question is:

"That the Telangana Motor Vehicles Taxation (Amendment) Bill, 2022, be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSES 2 & 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER :- I shall now put the clauses to vote.

There are no amendments to Clauses 2 & 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 & 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 & 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI PUVVADA AJAY KUMAR (MINISTER FOR TRANSPORT) :- Speaker Sir, I beg to move:

"That the Telangana Motor Vehicles Taxation (Amendment) Bill, 2022 be passed."

MR.SPEAKER:- Motion moved. The question is :

"That the Telangana Motor Vehicles Taxation (Amendment) Bill, 2022 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

Now we will take-up Short Discussion on "Central Government dual policy in implementation of FRBM Act – Impact on State's Progress."

"Central Government dual policy in implementation of FRBM Act – Impact on State's Progress."

శ్రీ కె.పి.వివేకానంద్(కుత్బుల్లాపూర్) :- అధ్యక్షా, ఎఫ్ఆర్‌బీఎం చట్టం అమలులో కేంద్ర ప్రభుత్వం యొక్క ద్వంద్వ వైఖరి, దాని ప్రభావం మన ప్రగతిపై ఏ విధంగా ఉందనే అంశంపై చర్చలో భాగంగా మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మొదటి బడ్జెట్ సమావేశాలలో ఎఫ్ఆర్‌బీఎం పై సుదీర్ఘమైన చర్చ జరిగిన అంశాన్ని నేను గుర్తు చేస్తున్నాను. ఇది సామాన్యమైన ప్రజలకి అంతు పట్టని అంశం. వారికి తప్పకుండా ఈ సభ ద్వారా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరిని తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేను భావిస్తున్నాను.

ఎఫ్ఆర్‌బీఎం చట్టాన్ని వాస్తవంగా ఎందుకు తీసుకువచ్చారంటే, ఆర్థికంగా శక్తిలేని రాష్ట్రాలు, ఆ ప్రభుత్వాలు ఆర్థికంగా ఇష్టారాజ్యంగా ఖర్చు పెట్టడాన్ని నిరోధించడానికి వచ్చిన చట్టమే ఎఫ్ఆర్‌బీఎం చట్టం అధ్యక్షా. మన రాష్ట్రం అన్ని విధాలా ఆర్థిక వనరులు ఉన్నటువంటి రాష్ట్రం, ధనిక రాష్ట్రం. ఆర్థిక వనరులు లేని రాష్ట్రాలు క్రమశిక్షణ దాటకుండా ఉండడానికి నిర్దేశించిన చట్టాన్ని యాంత్రికంగా తెలంగాణ రాష్ట్రానికి వర్తింపచేస్తున్నారు. అర్థశాస్త్రంలో అప్పుతీసుకోవడం అనేదానికి సరైన జవాబు లేదు. వాస్తవంగా అప్పు తీసుకున్న వారి శక్తి ఎంత? వారి ఆదాయం ఎంత? వారికి తిరిగి చెల్లించే సామర్థ్యం ఎంత? వారి ఆదాయంలో అప్పు వాటా ఎంత? వడ్డీ భారం ఎంత? అప్పులు ఎందుకొరకు ఖర్చు పెడుతున్నారో, అన్ని ఫ్యాక్టర్స్ కలిపి అప్పు తీసుకోవడం కరెక్టా కాదా అనేది తెలుస్తుంది. రాష్ట్రప్రభుత్వం అప్పులు చేస్తోంది, ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటుతోందని చాలా సందర్భాల్లో ప్రతిపక్షాలు, కేంద్రంలో ఉన్న ఆర్థిక శాఖా మంత్రి, వారి యొక్క అధికారులు పదేపదే విమర్శలు చేస్తున్న సందర్భాలు చూశాము. అంటే వారికి ఆర్థిక తాత్త్విక చింతన లేకపోవడం వల్లనో, అర్థం కాకపోవడం వల్లనో లేకపోతే తెలిసి కూడా చెప్పలేకపోవడమో అర్థం కావడం లేదు. బలహీనమైన రాష్ట్రాలు మితిమీరి అప్పులు చేయకుండా నియంత్రించడానికే ఎఫ్ఆర్‌బీఎం తప్ప, మన లాంటి రాష్ట్రాల ప్రగతికి అడ్డుపడే విధంగా ఎఫ్ఆర్‌బీఎం చట్టం ఉండరాదు. ప్రభుత్వాలు ఖర్చు

పెట్టకూడదన్నట్టు, ప్రభుత్వాలు ప్రజావసరాలు తీర్చకూడదన్నట్టు, ప్రభుత్వాలు అప్పే చేయకూడదన్నట్టు ప్రదర్శిస్తున్న తీరు సరైనది కాదు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలు ఏవైనా సరే, అమెరికాగాని, చైనాగాని, జపాన్‌గాని మొదలైన దేశాలు అప్పులు తీసుకొనే అభివృద్ధి చెందుతున్నాయి. అభివృద్ధి చెందినాయి. అందువల్ల ఇలాంటి లెక్కలు వేస్తే కేంద్ర ప్రభుత్వం ప్రమాదంలో పడే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వానికి అప్పులు లేవా, ఎఫ్ఆర్‌బీఎంకి లోబడే అప్పులు చేస్తున్నారా? వారి చేతుల్లో రిజర్వు బ్యాంకు లేదా, వారు చేసే అప్పులకు సరైన లెక్క చూపకుండా, రాష్ట్రంలో వచ్చే ప్రతి అప్పును కూడా ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోనికి తీసుకురావాలని చేయడమే ద్వంద్వ వైఖరికి నిదర్శనం అని చెప్పక తప్పదు. ఆఫ్ బడ్జెట్ రుణాలను కేంద్రంలో కూడా వారు బడ్జెలో చూపించరు. కార్పొరేషన్ తీసుకున్న రుణాలను కూడా బడ్జెట్‌లో చూపించాలని కొత్తగా వాదన చేస్తున్నారు. ఈ ప్రాక్టీస్ చాలా రోజుల నుంచి నడుస్తోంది. కేంద్రం మరియు రాష్ట్రంలో అనేక ద్రవ్య విధానాలు ఉంటాయి. ఎఫ్ఆర్‌బీఎం చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఏ మేరకు అమలు చేస్తుందో ఒక్కసారి ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం లిమిట్ దాటలేదా అనే ప్రశ్నను అడగాల్సిన అవసరం ఉంది అధ్యక్షా. రాష్ట్రాల యొక్క ఆర్థిక పరిస్థితులు కేంద్రం కన్నా చాలా బాగా ఉన్నాయి. ఒక self discipline కొరకు చట్ట సభ తనకు తాను ఏర్పరచుకున్న చట్టం ఎఫ్ఆర్‌బీఎం. ఇదేమి అకాశం నుంచి ఊడిపడిందో లేక బ్రహ్మ పదార్థం కాదు. బాధ్యతతో బడ్జెట్ నిర్వహించుకోవడానికి ప్రభుత్వాలకు చట్టసభలలో తమకు తాము నిర్ణయించుకున్న స్వీయ నియంత్రణ అధ్యక్షా. స్వీయ నియంత్రణను యాంత్రిక దృక్పథంతో చూడాలి తప్ప తాత్విక చింతనగా చూడాల్సిన అవసరం లేదని అభిప్రాయపడుతున్నాను. ఈ మధ్య కాలంలో 15వ ఆర్థిక సంఘం రాష్ట్రాలు ఏ విధంగా ముందుకు పోతే ప్రగతి సాధిస్తాయనే విషయాలను సూచించింది. ఆ సూచనలతోపాటు కొన్ని బకాయిలను కూడా చెల్లించాల్సిందిగా వారు సూచించారు. అవేవి కూడా ఖాతరు చేయకుండా బేఖాతరు చేస్తూ, 75 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో ఏ కేంద్ర ప్రభుత్వమైనా సరే ఫైనాన్స్ కమిషన్ చెప్పిన సలహాలు, సూచనలు పాటించుకుంటూ ఫెడరల్ స్ఫూర్తికి అనుగుణంగా పనిచేస్తూ వచ్చాయి. కానీ ఈరోజు కేంద్రంలో ఉన్న నరేంద్రమోడీ గారి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా, ఫైనాన్స్ కమిషన్ రికమండేషన్స్‌ను బేఖాతరు చేస్తూ వస్తున్న సంగతిని గుర్తు చేస్తున్నాను. నీతి ఆయోగ్ చేస్తున్న సూచనలను కూడా బేఖాతరు చేస్తుంది. మనకు రావాల్సిన వేల కోట్ల రూపాయలు చెల్లించకుండా మొండి వైఖరి ప్రదర్శిస్తోంది. మొన్న కరోన వల్ల వచ్చిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని జీయస్‌డీపీపైన 3.5శాతం ఉన్నదానిని నాలుగు శాతం చేయాలని చేసిన సూచనను అమలు చేయకుండా, ఒక కమిటీ వేసి రికమండ్ చేసి తీసుకోమంటే దానిలో కేంద్ర ప్రభుత్వానికి అనుకూలమైన రికమండేషన్స్ తీసుకుని ఇబ్బందులు పెడుతున్న పరిస్థితులను గుర్తు చేస్తున్నాను. 3.5 నుంచి 4.0 శాతానికి చేయాలని ప్రతిపాదించినప్పటికీ, దానికి కొత్త మెలికలు పెడుతున్నారు. నిన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో చెప్పారు ఏ విధంగా మనం సంవత్సరానికి ఐదువేల కోట్ల రూపాయల చొప్పున ఐదు సంవత్సరాల కాలంలో 25వేల కోట్ల రూపాయలు కోల్పోతున్నాం అనే విషయాన్ని ప్రస్తావిస్తూ, వ్యవసాయ మోటార్లకు నా కంఠంలో ప్రాణం ఉండగా మీటర్లు పెట్టబోనని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన మాట నేను గుర్తు చేస్తున్నాను.

12.50 మ. ఈ రకంగా మెలికలు వేస్తూ కాళ్లల్లో కట్టెలు పెట్టే విధంగా, అభివృద్ధిని ఆపే విధంగా, ప్రగతికి అడ్డంకులు వేసే విధంగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రజలందరూ గమనించాలని మీద్వారా కోరుతున్నాను. అంతే కాకుండా XIV ఫైనాన్స్ కమిషన్ సిఫార్సు చేసిన డబ్బులను కూడా ఈరోజు వరకు మన రాష్ట్రానికి చెల్లించలేదు. కరోనా సమయంలో కూడా మనకు న్యాయంగా రావలసిన జిఎస్‌టి నిధులను చెల్లించమంటే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగారు నిన్న గాక మొన్న మన రాష్ట్రానికి వచ్చి మోడీ ఫోటోలు దేవులాడుకుంటూ తిరిగింది. అంటే కేంద్రంలో ఉన్న ప్రభుత్వం రోజు, రోజుకు దిగజారి పోతున్నది, వాళ్ల ప్రధానమంత్రి గారి ఇమేజ్ పడిపోతున్నదని భావించి గ్రామాలకు వెళ్లి మంత్రి తన హోదాను కూడా మర్చిపోయి దిగజారి మోడీ గారి ఫోటోలు పెట్టాలని మాట్లాడారు. ఆరోజు ఇదే కేంద్ర మంత్రిని మన రాష్ట్రానికి న్యాయంగా రావలసిన జిఎస్‌టి బకాయిలను చెల్లించమని అడిగితే మేం చెల్లించలేము, యాక్ట్ ఆఫ్ గాడ్ అంటే దేవుడు చేసిన పని, మేమేం చేయాలని అన్నారు. మనకు కేంద్రం నుంచి న్యాయంగా రావలసిన డబ్బులు చెల్లించకపోయినా మన కాళ్లపైన మనం నిలబడి మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటుంటే దానికి కూడా అడ్డంకులు సృష్టించుకుంటూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును ఈ సభ ద్వారా ప్రజలు కూడా గమనించాల్సిన అవసరమున్నదని తెలియజేస్తున్నాను.

అంతే కాకుండా కేంద్రం సెంట్రల్ ట్యాక్సెస్‌లో స్టేట్ షేర్‌ను 32శాతంగా ఉన్న దానిని 40 శాతానికి పెంచామని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ ఈరోజు వరకు 29శాతం దాటలేదు. ఈ రకంగా కూడా రాష్ట్రాలు నష్టపోతున్నాయి. ట్యాక్స్ డైరెక్టుగా వేస్తే మన స్టేట్ షేర్ కూడా వస్తుంది కాబట్టి ఆ విధంగా చేయకుండా అనేక రకాల సరుకులపైన, పెట్రోల్‌పైన సెస్ డైరెక్టుగా వేసి రాష్ట్రానికి రావలసిన వాటాను కూడా రాకుండా చేస్తున్న సంగతిని నేను గుర్తుచేస్తున్నాను.

ఈ రకంగా రాష్ట్రానికి రావలసిన అనేక బకాయిలున్నాయి. నేను మీద్వారా గౌరవ ఆర్థిక శాఖ మంత్రి గారిని కోరేదేమంటే డేవన్ నుంచి ఈరోజు వరకు న్యాయంగా తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నిధులన్నింటిని తప్పకుండా సభ దృష్టికి తీసుకురావాలి, ప్రజలు కూడా తెలుసుకోవాలి. రాష్ట్రానికి ఎన్ని వేల కోట్ల రూపాయలు కేంద్రం నుంచి రావాలి, రాకుండా అడ్డదారుల్లో నిలిపేసి న్యాయంగా చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా రావలసిన నిధలను కూడా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు. మన రాష్ట్రం నుంచి బిజెపి ఎంపీలు నలుగురు ఉన్నారు. శాసనసభ్యులంటే ఢిల్లీ వరకు వెళ్లలేరు, దాంట్లకెళ్లి ఒక కేంద్ర మంత్రి ఉన్నారు, ఒకాయనేమో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు. వారు చేయాల్సింది ఇక్కడ పర్యటనలు కాదు. కేంద్రం నుంచి మన రాష్ట్రానికి న్యాయంగా రావలసిన నిధులను తీసుకురావాలి, చట్టబద్ధమైన నిధులు మన తెలంగాణ ప్రజల హక్కు, మన కష్టార్జితం, మన చెమట, మన రక్తంలో నుంచి వచ్చిన డబ్బులు కేంద్రంలో మూలుగుతున్నాయి, వాటిని తప్పకుండా తేవాల్సిన బాధ్యత రాష్ట్రం నుంచి గెలిచిన నలుగురు ఎంపీలపైన ఉన్నది. ఒకాయన కొత్తగా ఎంపీగా గెలిచి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అయితే కోతికి కొబ్బరికాయ దొరికినట్లుగా ఉన్నది. ఆయన నిన్న మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి వచ్చారు. నేనేమో ఏం సభ పెడతాడు, ఏం మాట్లాడతాడని అనుకున్నాను. ఆ సభకు ఎంత మంది వచ్చారంటే పది, పదిహేను సంవత్సరాల క్రితం సిటీలోని జంక్షన్‌లలో, చౌరస్తాలలో కోతులను, పాములను ఆడిస్తే ఎంత మంది జమ అయ్యేవారో అంత మంది కూడా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి సభలో లేరు. అంటే రాష్ట్ర అధ్యక్షుడు కోతులను, పాములను ఆడించడం కాదు, ఢిల్లీకి వెళ్లి మన రాష్ట్రానికి రావలసిన నిధులను తీసుకురాగలిగితేనే నిజమైన తెలంగాణ బిడ్డవు, నిజమైన ప్రజా ప్రతినిధిగా ప్రజలు భావిస్తారు. రాష్ట్రంలో ఉండి రాజకీయాలు మాట్లాడుతూ దుమ్మెత్తిపోయడం కాదు. ప్రజలు వారిని పార్లమెంటుకు పంపించింది ఎందుకంటే మన రాష్ట్రానికి రావలసిన

న్యాయమైన వాటా తీసుకురావాలని పంపించారు తప్ప రాష్ట్రంలో కూర్చొని తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ కూర్చొని రాజకీయాలు చేయడం కాదని ఈ సభ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

మన రాష్ట్రం అప్పులు చేయాల్సిన అవసరం ఎందుకొచ్చిదంటే మన రాష్ట్ర ఆదాయంలో రూపాయికి 54 పైసలు మన తెలంగాణ రాష్ట్రానికొస్తే 46 పైసలు కేంద్రానికి వెళుతున్నాయి. అంటే ఆల్‌మోస్ట్ ఆల్ ప్రతి సంవత్సరం 50 శాతం నిధులు కేంద్రానికే పోతున్నాయి. ఆ నిధులే మనకుంటే మనకు సరిపోతాయి, మన రాష్ట్రం అభివృద్ధిలో ఇంకా ముందుకు పోతుంది, మనం ప్రగతిని సాధించగలుగడమే కాకుండా FRBM పరిధి దాటాల్సిన అవసరం కూడా మనకు ఉండదు. కానీ అలా కాకుండా మనతోబాటు ఇతర రాష్ట్రాలు కూడా బాగుపడాలి అని ఆలోచిస్తాము. దేశాన్ని ప్రగతిబాటలో నడిపిస్తున్న రాష్ట్రాలలో మన రాష్ట్రం కూడా ముందంజలో ఒకటిగా ఉన్నందుకు మనం భారతీయులుగా గర్వపడుతున్నాము. మనం ఉత్తర్‌ప్రదేశ్ లాంటి రాష్ట్రం యొక్క భారాన్ని మోస్తున్నాం, భారతదేశంలో మనం 2.5శాతం జనాభా అయినప్పటికీ we are contributing 5% to the Country's GDP. దానికి గర్వపడుతున్నాం, గడచిన ఎనిమిది సంవత్సరాలలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో పర్ క్యాపిటా ఇన్‌కమ్ టాప్‌మోస్ట్‌కు వెళ్లింది. ఈరోజు తలసరి విద్యుత్ వినియోగంలో మనం టాప్‌లో ఉన్నాము. అగ్రికల్చర్ సెక్టార్‌కు సంబంధించి 2014-15లో 28 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్న వ్యవసాయ ఉత్పత్తులు ఈరోజు 2 కోట్ల 59 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను.

దేశానికే ఆదర్శవంతమైన పథకాలు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటివి ఎన్నో అమలులోకి తీసుకొచ్చాము. పార్లమెంటు సమావేశాల సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్రంలో ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలు 967 ఉంటే ఇప్పుడు అది జీరోకు చేరిందని చెప్పడమంటే మన రాష్ట్ర అభివృద్ధి ఏ రకమైన ఫలితాలనిస్తున్నదనేది చెప్పడానికి ఇదొక నిదర్శనమని చెప్పక తప్పదు. కొందరు సభ్యులు మాట్లాడుతూ అప్పులు చేస్తున్నారని చెబుతున్నారు. అప్పులు చేసి అభివృద్ధికి కేటాయిస్తే అది ఇన్వెస్ట్‌మెంటు అవుతుంది తప్ప అప్పు కాదు. రాష్ట్రం చేసిన అప్పు రాష్ట్రం కడుతుంది కేంద్రానికి ఏం సంబంధమని అడుగుతున్నాము. మన రాష్ట్రానికి వచ్చిన ఆదాయంతో దేశాన్ని ముందుకు నడిపిస్తుంటే ప్రోత్సహించకపోగా నిరుత్సాహపరుస్తూ అడ్డంకులు సృష్టించడం మంచి పద్ధతి కాదు. అన్ని రంగాలలో మన రాష్ట్రం ప్రగతిని సాధిస్తున్నది.

పరిశ్రమలకు సంబంధించి టిఎస్ ఐపాస్ ద్వారా వేల పరిశ్రమలతోబాటు లక్షల, కోట్ల రూపాయల పెట్టుబడులు మన రాష్ట్రానికి వస్తున్నాయి. ఐ.టి మరియు సేవా రంగంలో ఎక్స్‌పోర్ట్స్ గడచిన ఆరేడు సంవత్సరాలలో నాలుగైదింతలు పెరిగిపోయింది. రియల్ ఎస్టేట్ సంగతి గురించి సభ్యులకు తెలుసు, రాష్ట్ర ప్రజలందరికి తెలుసు. హయ్యెస్ట్ కమర్షియల్ కంజంప్షన్ స్పేస్ ఈరోజు హైదరాబాదు నగరంలో ఉన్నది. ఈ విధంగా అన్ని రకాలుగా రాష్ట్రం ముందుకు దూసుకుపోతుంటే దేశవ్యాప్తంగా ఉన్న కొన్ని రాష్ట్రాలు బీహార్, ఒరిస్సా, యూపీ, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి అనేక మంది కూలీలు మన రాష్ట్రానికి వచ్చి పని చేసుకుంటూ సుఖ పడుతున్నారు. అనేక మంది ఉద్యోగులు మన రాష్ట్రంలో ఉద్యోగాలు చేసుకుంటున్నారు. అనేక మంది వ్యాపారులు మన రాష్ట్రానికి వచ్చి వ్యాపారం చేసుకుంటున్నారు. అనేక మంది పెట్టుబడిదారులు మన రాష్ట్రానికొచ్చి పెట్టుబడులు పెట్టి ఇక్కడ లాభపడుతున్నారు. ఇంత చక్కగా ప్రగతిని సాధించుకుంటూ ముందుకు దూసుకుపోతున్న తరుణంలో చూసి వాళ్లు ఓర్చుకోలేక ఏ రకంగానైనా అడ్డంకులు సృష్టించడానికి రాజకీయంగా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతోనే ఈ రకమైన ఆర్థికపరమైన లిమిటేషన్‌లు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

కేంద్రం యొక్క అసమర్థ, అనాలోచిత, అవివేక, అనుభవరహిత నిర్ణయాల వల్ల వాళ్లు ఏం ఆలోచన

చేస్తున్నారంటే తెలంగాణ ప్రజలు మళ్లీ కూలీలుగా మారి ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లి బ్రతకాలని ఆలోచిస్తున్నారు తప్ప మనం దేశానికి అన్నం పెట్టే దాంట్లో ముందున్నప్పటికీ మనకు సున్నం పెట్టే ఆలోచనతో కేంద్రం ఉన్నదని చెప్పక తప్పదు. ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం ఫ్రీ ట్రేడింగ్ అగ్రిమెంటును కుదుర్చుకున్నది. అంటే ఇది కార్పోరేట్లకు భారీ రాయితీలు ఇచ్చే విధంగా తీసుకున్న నిర్ణయం. ఉదాహరణకు కార్పోరేట్ల ఇన్‌కం ట్యాక్స్‌ను 32శాతం నుంచి 28 శాతానికి తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకోవడం వలన లక్షా 84వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని ఒక్క ఏడాదిలోనే కేంద్రం కోల్పోయిందని కేంద్రంలోని పార్లమెంటరీ పార్టీ కమిటీ నివేదించిన సంగతిని గుర్తుచేస్తున్నాను. దాంట్లో ఎక్కువ శాతం బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యులే ఉన్నారు. ఈ లక్షా 84వేల కోట్ల రూపాయలలో మన రాష్ట్రం వాటా కూడా మనం కోల్పోయాము. ఈ రకమైన నిర్ణయాలతో అంటే కేంద్రానికి దీనిపైన దూరదృష్టిలేదు, లోతైన అధ్యయనం లేనందు వలన మన రాష్ట్రం ఈ రకంగా కూడా నష్టపోవాల్సిన సందర్భం వచ్చిందని మనవి చేస్తున్నాను.

1.00 మ. అధ్యక్షా, అంతేకాదు, ఈరోజు సెస్‌ల గురించి మాట్లాడుకుంటున్నాం. కేంద్రం రాష్ట్రాలతో పంచుకోవాల్సిన పన్నును పెంచకుండా, సెస్‌నుపెంచుతోంది. ఈ సెస్‌లు విధిస్తూ, రాష్ట్రాలకు రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన వాటాలను ఇవ్వకుండా, రాజ్యాంగ ఉల్లంఘునకు పాల్పడుతుందని చెప్పక తప్పదు. నిజంగానే మనకు ఆదాయం వచ్చి, మనకు న్యాయంగా రావాల్సిన రాష్ట్రా వాటా మనకు వస్తే, మనకు రావాల్సిన బకాయిలు మనకు చెల్లిస్తే మనకు చేతిగుండా నిధులు అవసరం పడవు. మన రాష్ట్ర ఆదాయంతో దేశమే ముందుకు నడుస్తోంది, ఇది నిజం. కాబట్టి, కేంద్రం నుండి ఎన్ని నిధులు రావాలో చర్చిస్తే, ప్రజలకు కూడా తెలుస్తుంది. అధ్యక్షా కేంద్రంలో బి.జె.పి. ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వ ఆస్తులు తగ్గిపోతున్నాయి, ప్రైవేటు ఆస్తులు పెరిగిపోతున్నాయి. అంబానీ, అదాని. అదానీ ఈ నాలుగైదు సంవత్సరాల్లో ఎక్కడినుండి పుట్టుకొచ్చాడో తెలియదు. గతంలో మనం టాటాలు, బిర్లాలు అని వింటుండేవారిమి. టాటా అలానే ఉన్నాడు, బిర్లా అలానే ఉన్నాడు. కానీ, ఈ అదాని వచ్చి ప్రపంచ కుబేరుల్లో మూడవ స్థానంలో ఉన్నాడు, పదవ లోపు ర్యాంకులో అంబాని ఉన్నాడు. అంటే, ఇలా వారి ఆస్తులు పెరుగుతున్నాయి, ప్రజల ఆస్తులు తరుగుతున్నాయి.

అధ్యక్షా, అదాని గురించి ఒక్కసారి సభ దృష్టికి తీసుకురావాలి. ఈ గౌతమ్ అదాని 2021-22 కాలంలో రూ.2,23,000 కోట్లు అప్పుల్లో ఉన్నాడు. అదే తెలంగాణ అప్పులతో చూస్తే మనం చాలా తక్కువ భాగంలో ఉంటాం. ఇటీవలే క్రెడిట్ సంస్థ ఇచ్చిన నివేదికలో అదాని కంపెనీ పెట్టుబడితో పోలిస్తే విపరీతమైన అప్పు ఉంది. అదానీ ఎనర్జీ కంపెనీ 2021 per cent debt equity ratio లో ఉంది, ఇది ఎప్పటికైనా అప్పుల ఊబిలో కూరుకుపోవచ్చని ఫ్రిన్స్ సంస్థ వారు హెచ్చరించిన సంగతి నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. దాంతో బ్యాంకింగ్ వ్యవస్థ గానీ, ఆర్థిక వ్యవస్థ గానీ ప్రమాదంలో పడుతుంది. అదాని అప్పులపై ఆర్‌బిఐ ఎందుకు మాట్లాడదు? మోడి ప్రభుత్వం ఎందుకు మాట్లాడదు? రాష్ట్ర ప్రభుత్వం ప్రజలతో ఎన్నుకోబడి, ఆర్థిక శక్తికి లోబడి అప్పు చేస్తే కేంద్రంలో ఎందుకు గోల చేస్తున్నారో తెలియదు.

ఒక బడా పారిశ్రామిక వేత్త అడ్డగోలుగా అప్పులు చేస్తుంటే, అయ్యా ఇది ఎప్పుడైనా కూలిపోవచ్చని ప్రఖ్యాత సంస్థలు హెచ్చరిస్తుంటే దానిపై ఎందుకు మాట్లాడరు? వారు విమానాశ్రయాలు, పోర్టులు, బొగ్గుగనులు, ఇవన్నీ కూడా కొనుక్కుంటూ పోతున్నారు, ప్రభుత్వ ఆస్తులు తగ్గుతున్నాయి. ఇది కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర ఆర్థిక శాఖకు కనపడడం లేదా? అదాని ఎకనామిక్స్ కేంద్రానికి ఆదర్శం అవుతుంది, తెలంగాణ ఎకనామిక్స్ కేంద్రానికి ఎందుకు శత్రువు అవుతుంది? కాబట్టి, కేంద్రం అదాని అర్థశాస్త్రాన్ని

తెలంగాణపై రుద్దే ప్రయత్నం చేయవద్దని తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం అదానికంటే అప్పులు ఎక్కువ ఏమీ చేయలేదు. అదాని ఒక ప్రైవేటు వ్యక్తి, కానీ తెలంగాణ ఒక ప్రభుత్వం. బాధ్యతాయుతంగా ప్రజలు ఏన్నుకున్న ప్రభుత్వం. అదాని అప్పులు చేసేది తన స్వలాభం కోసం. కానీ, తెలంగాణ అప్పులు చేసేది తెలంగాణ ప్రజల కోసం, ప్రజల యొక్క జీవన ప్రమాణాన్ని పెంచడానికి ఈయొక్క అప్పులు చేయడం జరుగుతుంది. బడా పారిశ్రామిక వేత్తలు ఇష్టానుసారంగా అప్పులు చేస్తే కేంద్రానికి అభ్యంతరం లేదు. కానీ, తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ బాగోగుల కొరకు, వారి అభివృద్ధి కొరకు అప్పులు చేస్తే అడ్డంకులు సృష్టించడం మంచి పద్ధతి కాదని ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఆగస్టు 15న నరేంద్ర మోడీ గారు మాట్లాడుతూ, కొన్ని స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. వారు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ, మనల్ని ఏ రకంగా ఇబ్బంది పెడుతున్నారో ఒకసారి గుర్తు చేయాలనుకుంటున్నాను. వారు ఏమన్నారంటే, బ్రిటీష్‌వారు వాడిన పేర్లనను, గుర్తులను వదిలించుకోవాల్సిన అవసరమున్నదని అన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొనే ఇండియా గేటు వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుండి రాష్ట్రపతి భవన్ వరకు ఉన్నటువంటి రోడ్డు పేరు రాజ్‌ఫథ్‌గా ఉంటే, దానిని ఇప్పుడు కర్తవ్యపథ్‌గా మార్చారు. వారు చెప్పుకుంటూ, చెప్పుకుంటూ ఏమన్నారంటే బ్రిటీష్ సామ్రాజ్యవాద భావజాలాన్ని, అద్దంపట్టే ప్రతి చిహ్నాన్ని కనిపించకుండా చేయడమే తమ లక్ష్యమని మోడీ గారు అన్నారు.

అధ్యక్షా, మార్చాల్సింది రోడ్ల పేర్లు, పథకాల పేర్లు కాదు. రాజ్‌భవన్ పేరు మార్చాలి తొందరగా. బ్రిటీష్‌వారు తీసుకువచ్చినటువంటి గవర్నర్ వ్యవస్థని రద్దు చేయాలి. బ్రిటీష్‌వారు గవర్నర్ వ్యవస్థని తీసుకువచ్చి పెత్తనం చేశారు, అదే భావ జాలాన్ని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రదర్శిస్తుందని చెప్పక తప్పదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చుతూ, రాష్ట్ర ప్రభుత్వాలకు అడ్డంకులు సృష్టిస్తూ, ఆర్థిక ఇబ్బందులు పెట్టుకుంటూ, రాజకీయంగా ఇబ్బంది పెడుతున్న సంగతి గుర్తు చేస్తున్నాను. నరేంద్ర మోడీ గారు ఏ రకంగానైతే బ్రిటీష్ సామ్రాజ్య వాద భావజాలాన్ని అద్దంపట్టే ప్రతి చిహ్నాన్ని కనిపించకుండా చేస్తానంటున్నారు. కానీ, వారు ప్రదర్శించేది, వారి పరిపాలనా అంతా కూడా ఈరోజు బ్రిటీష్‌సామ్రాజ్యవాద భావజాలాన్ని ప్రదర్శిస్తున్నారు. ఏ రకంగానైతే బ్రిటీష్ వారు అక్రమ కేసులు పెట్టి ఆరోజు ఉన్నటువంటి నాయకత్వాన్ని ఇబ్బంది పెట్టారో అదేరకంగా ఈరోజు నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రాలను ఇబ్బంది పెడుతుంది. కాబట్టి, మార్చాల్సింది రోడ్ల పేరు కాదు మార్చాల్సింది భవనాల పేర్లు. రాజ్ భవన్ పేరు మార్చి కర్తవ్య భవన్‌గా పెట్టినప్పుడే నరేంద్ర మోడీ నిజమైన ప్రధాన మంత్రి అని సభాముఖంగా మనవి చేస్తున్నాను. కాబట్టి, కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టించడం మానుకోవాలని కోరుకుంటున్నాను.

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అన్ని విధాల ముందుకు పోతుంది. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏ రకంగానైతే రోల్‌మోడల్‌గా తయారు చేశారో, తప్పకుండా రేపు దేశం రాజకీయాల్లో కూడా ప్రవేశించి తెలంగాణ మోడల్‌ని దేశం వ్యాప్తంగా అమలు చేసి, ఏ రకంగానైతే ఈరోజు ప్రొద్దున గౌరవ మంత్రివర్యులు చెప్పారో పవిత్రమైనటువంటి పార్లమెంట్ వ్యవస్థలో రాజ్యాంగాన్ని నిర్మించిన డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఏదైతే కలలు కన్నారో, పార్లమెంట్‌లో దేవుళ్లు కూర్చునే చోట దెయ్యాలు వచ్చాయి. ఈ దెయ్యాలను తీసేసే దమ్ము,ధైర్యమున్న నాయకుడు కేసీఆర్ అని చెప్పి మనవి చేస్తున్నారు.

కేసీఆర్ గారు తప్పకుండా ముందుకువెళ్లాలి. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరు కూడా మీ వెంబడున్నారని తెలియజేస్తూ, నాకు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేసుకొంటూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్, జై తెలంగాణ, జై కెసిఆర్.

SRI MD. MOZAM KHAN (BAHADURPURA):- Janab Panel Speaker Sir, short discussion on Fiscal Responsibility and Budget Management (FRBM).

FRBM Act, 2003 is equally applicable to the Central Government as well as to the State Governments. However, the Central Government has been regularly far exceeding the fiscal deficit target year after year. During the financial year 2020-21, the fiscal deficit of the Central Government was 9.5 percent of the GDP whereas the target under FRBM Act was to reduce it by 3 percent by the end of March, 2021.

Speaker Sir, however, the Central Government under the Prime Ministership of Mr. Narendra Modi has been targeting Telangana State by restricting the borrowings of the State by clubbing the loans taken from Corporations/Government undertakings through Government guarantees. In the financial year 2021-22, the fiscal deficit of the Central Government was 6.7 percent and the target for current financial year is 6.4 percent. Then why is the Central Government refusing permission to Telangana Government to raise borrowings to meet its budgetary targets?

Sir, a closer look at the Telangana Government's finances in terms of revenues and expenditures during the first four months of the current financial year 2022-23 shows that the State's total receipts were only 24.3 percent of the budgeted amount and the total expenditure was 25.36 percent of the budgeted amount whereas the figure should be less than 33.33 percent.

1.10 మ. The shortfall in receipts has occurred largely due to the lesser revenues towards State's share of union taxes and grants-in-aid from Central Government and lesser borrowings due to restrictions imposed by the Reserve Bank of India.

Sir, due to the restrictions imposed by the Central Government, Telangana State is facing a severe financial crisis which is impacting the welfare schemes on the one hand and the developmental works on the other. The impact of the cut in revenue and capital expenditure on account of lesser revenues and borrowings is felt by all the welfare departments, more particularly the Minorities Welfare Department.

Sir, the Minorities Welfare Budget Estimates for 2022-23 is Rs. 1,824.59 crores, including additional budget sanctions of Rs. 141.22 crores. But the major share of 44% of the allocations amounting to Rs. 802.07 crores, goes to TMREIS and remaining 56% or Rs. 1022.63 crores are allocated for welfare schemes and staff salaries. As on date, Budget Release Orders (BROs) of Rs. 1,214.28 crores were issued and actual expenditure is only Rs. 536.38 crores i.e. 35% even as half of the financial year is over.

Sir, about 1.5 lakh applications for Bankable Scheme for minorities are pending since 2016-17 financial year. When these loans will be sanctioned and released? Sir, due to shortage of funds, the salaries of Government employees of almost all the departments of the State Government are not released in time. Then how will the Government pay salaries to new recruits? When will the Government clear the PRC arrears to the employees? When will the Government provide financial assistance to unemployed youth in Telangana as promised by the TRS? When will the Government clear the dues of scholarships (RTF and MTF)? When will the Government clear dues of Contractors of irrigation projects? How will the Government complete Kaleshwaram and other lift irrigation projects in the State now in the wake of financial distress? Whether it is a fact that the Central Government has issued orders to recover Rs. 8,814 crores every year for 4

years from 2022-23 to 2025-26 towards adjustments of FRBM excess loans?

What is the borrowing eligibility limit of Telangana for the current financial year as per RBI and Union Finance Ministry? Because of Union Government policies, there is an acute shortage of funds *vis-à-vis* budgeted revenues and borrowings of the State. How will the Government tackle this situation?

Sir, Urdu Officers working in Districts need to be deputed in DMWO Offices to look after the ongoing schemes. Presently, there is no regular staff in DMWO Offices. Sir, 3-4 regular employees are working in Minorities Finance Corporation. They will retire in the coming 2-3 years. Similarly, Minorities Finance Corporation will work only with outsourcing staff. Hence it should be merged with Minorities Directorate.

70% of construction work of Anees-ul-Ghurba orphanage has been completed, but payment of cheques to the Contractors to a tune of about Rs. 3.00 crores is pending with the Government. Similarly, payment of Rs.1.00 crore towards the works of Dargah Barhane Shah saheb qiblah is pending with the Government. Bills in respect of construction of ramp of Pahadi Shareef Dargah are also pending to be cleared by the Government. Land has been purchased for construction of Rubath at Ajmer at a cost of Rs.3 crores, but still there is no progress on the work of construction. Only one Officer is looking after Urdu Academy, Minorities Study Circle and Wakf Board. Similarly one Officer is looking after the Haj Committee, Minorities Finance Corporation and Christian Minority Finance Corporation. Honorarium in respect of Imams and Muazzins is also pending since last so many months. This also needs to be cleared.

میں آخر میں یہ بھی کہوں گا کہ آج حکومت تلنگانہ جس طریقہ سے ترقی کر رہی ہے اس ترقی کو روکنے کے لئے مرکزی حکومت طرح طرح سے ریاستی حکومت کو ستا رہی ہے۔ تو اس مختصر مباحث میں میں ریاستی حکومت سے اور خاص طور سے ہمارے سی ایم صاحب سے کہنا چاہتا ہوں کہ آپ مضبوط رہئے اور مرکزی حکومت سے لڑیئے۔ ہر سیاسی جماعت جو اس ریاست کو چاہتی ہے ہمیشہ آپ کے ساتھ رہے گی۔ بہت بہت شکریہ۔

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర) :- అధ్యక్షా, ఎఫ్.ఆర్.బి.ఎం చట్టంలోని అంశాలపై చాలా సంవత్సరాలుగా చట్ట సవరణ చర్చలు జరుగుతూనే ఉన్నాయి. దానిపై ఈరోజు లఘు చర్చ తీసుకుని మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. ఈ ఎఫ్.ఆర్.బి.ఎం చట్టం భారత పార్లమెంటు ద్వారా తీసుకువచ్చినటువంటి చట్టం. దేశంలో ఉన్నటువంటి ఆర్థిక క్రమశిక్షణలో balanced budget తీసుకురావాలని దీనిని ప్రవేశ పెట్టినప్పటికీ 2003వ సంవత్సరం వరకు దీనిని చట్టంగా చేయలేదు. దీని ఉద్దేశ్యమంతా ఒక్కటే. రాష్ట్రాలు ఇబ్బడిముబ్బడిగా అప్పులు తీసుకుని, ఆర్థిక క్రమశిక్షణ లేకుండా అప్పుల భారంతో రాష్ట్రం డెబ్ట్ ట్రాప్‌లోకి పడిపోకుండా ఉండటం కోసం Fiscal Responsibility and Budget Management Act (FRBM), 2003 చట్టాన్ని తీసుకునివచ్చారు. బేసిక్‌గా ఇది ఫైనాన్షియల్ డిసిప్లిన్ కోసం తీసుకువచ్చిన చట్టం. సహజంగా రాష్ట్రాల మీద ఇంట్రస్టు ఉన్న పాలకులు రాష్ట్రం బాగుండాలి, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలి, భవిష్యత్తులో కూడా రాష్ట్రాలమీద భారం లేకుండా రాష్ట్ర అభివృద్ధి జరుగుతూ ఉండాలి అనే ఆలోచనతో ఉండాలి. తీసుకున్న అప్పులు రాష్ట్ర బడ్జెట్‌లో ఫిస్కల్ డెఫిసిట్ 3% దాటకుండా ఉండాలి. రాష్ట్రాలలో కరోనా ఇబ్బంది వచ్చిన తరువాత రాష్ట్రాల ఆదాయం పడిపోయింది కాబట్టి దాన్ని 4.5% పెంచుకోవడానికి వెసులుబాటు కలిగిస్తూ కేంద్ర ప్రభుత్వం మనకు అవకాశం ఇచ్చింది. 2014వ సం. నుంచీ 2022-23 సం. వరకు పెట్టిన ప్రతి బడ్జెట్ సమావేశంలో నేను బడ్జెట్‌పై మాట్లాడుకుంటూ వస్తున్నాను. ప్రతి సందర్భంలో కూడా మీరు ప్రవేశ పెట్టినటువంటి బడ్జెట్‌లో వాస్తవాలకి దూరంగా ఫిస్కల్ డెఫిసిట్‌ను పెంచుతూ పోతావున్నారు. ఇది రాష్ట్రం మీద చాలా భారం పడుతుంది. 2023-24 సంవత్సరం వచ్చే వరకు దాదాపు రూ.5 లక్షల కోట్ల అప్పుకు ఈ రాష్ట్రం వెళ్ళిపోతుంది, ఇది మంచిది కాదు అని చాలా సందర్భాలలో నేను ఈ సభలో చెప్పాను, బయట కూడా చెప్పాను. ప్రతిసారీ కూడా అన్ని అప్పులు ఎక్కడ

ఉన్నాయి అంత లేవు కదా? అని మమ్మలను అనడం, మేము ఉన్నాయని చెప్పడం, ఇది ఒక తంతులాగా మారిపోయింది అధ్యక్షా.

ఈ మధ్య కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి నాయకత్వం... రాష్ట్ర ప్రభుత్వం నేరుగా తీసుకున్నటువంటి అప్పులను మాత్రమే అప్పులుగా చూపిస్తున్నారు. పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్, అంటే ప్రభుత్వపరంగా కొన్ని కార్పోరేషన్లు పెట్టి, కార్పోరేషన్ల ద్వారా తీసుకున్నటువంటి అప్పులకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇస్తూ ఆ అప్పులను రాష్ట్ర ప్రభుత్వం అప్పులుగా చూపించకుండా, అవి ఎఫ్.ఆర్.బి.ఎం లిమిట్ దాటకుండా ఉన్నాయి కాబట్టి మేము ఆ లిమిట్ క్రిందనే చాలా ఆరోగ్యకరమైన బడ్జెట్‌తో పోతున్నామని అని చెప్పుకుంటూ వచ్చారు. అధ్యక్షా, గతంలో పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ పెట్టుకున్నప్పుడు కమర్షియల్ యాక్టివిటీస్‌తో ఉన్నవి చాలా ఉండేవి. బి.హెచ్.ఇ.ఎల్., బి.ఇ.ఎల్., ఇ.సి.ఐ.ఎల్ .,డి.ఆర్.డి.ఒ లాంటి పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ ఉన్నప్పుడు వాళ్ళే కమర్షియల్ యాక్టివిటీస్‌తో వ్యాపారం చేసుకునే వాళ్ళు. వాళ్ళు వ్యాపారం చేసుకోవడానికి, ఆ కార్పోరేషన్ వాళ్ళు లోన్లు తెచ్చుకోవడానికి ప్రభుత్వం గ్యారంటీ ఇస్తే, వ్యాపారం చేసి ఆ కార్పోరేషన్లు అప్పు కట్టేవి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మీద భారం ఉండేది కాదు. పాతరోజుల్లో కార్పోరేషన్లకు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చే విధానాన్ని పెట్టి, ఆ కార్పోరేషన్ తీసుకున్న అప్పులను రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అప్పులుగా పరిగణనలోనికి తీసుకోకుండా దాన్ని సెపరేట్‌గా చూశారు.

1.20 మ. కాని మన రాష్ట్రం ఏర్పడిన తరువాత మనం కూడా అప్పులు తీసుకురావడం కొరకు కొన్ని కార్పోరేషన్లు పెట్టుకున్నాము. ఉదాహరణకి మిషన్ భగీరథ, ఇంకొకటి కాళేశ్వరానికి సంబంధించినటువంటిది. ఇంకొకటి తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టులకి సంబంధించినటువంటిది. ఇట్లా కొన్ని కార్పొరేషన్లను పెట్టి, వీటి ద్వారా తీసుకున్న లోన్లు కొన్ని ఉన్నాయి. వీటికి కమర్షియల్ యాక్టివిటీ ఏమీ లేదు. పొలాలకి నీళ్లు ఇచ్చి, ఆ మోటర్లకి మీటర్లు పెట్టి, దానికి డబ్బులు వసూలు చేస్తారా అంటే సమాధానం రాలేదు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీళ్లు ఇచ్చి, ప్రజల దగ్గర నుండి డబ్బు వసూలు చేస్తారా అంటే అప్పుడు కూడా సమాధానం రాలేదు. అప్పుడు ఎంత సేపటికీ ఏం చెప్పారంటే దాని ద్వారా కూడా ఆదాయం వస్తుంది, మేము అప్పులు కడతాము అన్నారు తప్ప, ప్రభుత్వం నుండి ఇంతవరకు స్పష్టమైన సమాధానం రాలేదు.

ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందంటే మీరు ఈ కార్పోరేషన్ ద్వారా తీసుకున్న లోన్లని, రాష్ట్రప్రభుత్వం నేరుగా తీసుకున్న లోన్లు ఈ రెండింటినీ కలిపి, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అప్పులుగానే చూడాలి, ఇది ఎఫ్ఆర్‌బిఎం లిమిట్ 4.5 శాతం నుండి, 5 శాతం కూడా దాటిందని చెబుతున్నారు. ఆ రకంగా లిమిట్ దాటింది కాబట్టి కేంద్ర ప్రభుత్వం అప్పుల విషయంలో మనల్ని కట్టడి చేయడానికి ప్రయత్నిస్తున్నది. ఈ విషయం మేము కూడా గత ఐదారు సంవత్సరాల నుండి చెప్పుకుంటూ వస్తున్నాము. ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వం కూడా అదే మాట చెప్పి, కట్టడి చేయడంతో, మేము ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం కొన్ని అప్పులు చేశాము, లేకపోతే మిషన్ భగీరథ కోసం చేశాము లేదా పవర్ సెక్టార్ కోసం చేశాం, సరే పవర్ సెక్టార్‌ని ఇందులో కలపను. ఈ ప్రాజెక్టులకి లోన్లు ఆపితే, అవి ముందుకు పోవు. ఇబ్బంది పడతాము. ఈ మాట మేము అప్పుడే చెప్పాం. అందుకోసమే మేము మొదటినుంచి చెప్పుకుంటూ వస్తే, దాన్ని బేఖాతరు చేస్తూ వచ్చిన ప్రభుత్వం ఈ రోజు ఇబ్బంది పడుతున్నది.

2022-23వ సంవత్సరానికి బడ్జెట్ ఎస్టిమేషన్స్ తీసుకుంటే, మనకున్నటువంటి పబ్లిక్ డెబ్ట్ ఔట్ స్టాండింగ్ 3 లక్షల, 29 వేల, 988 కోట్ల రూపాయలు. subject to corrections. కరెక్షన్ ఏమైనా ఉంటే ఫైనాన్స్ మినిస్టర్‌గారు చెప్పొచ్చు. నా దగ్గర ఉన్నటువంటి ఈ బుక్ సమాచారం ప్రకారం చెబుతున్నాను. అలాగే outstanding guarantees. కార్పొరేషన్ పేరు మీద ఇచ్చినటువంటి గ్యారెంటీలు. 1 లక్షా, 67 వేల 308 కోట్ల రూపాయలు. మొత్తం

కలిపి 4 లక్షల, 97 వేల, 296 కోట్ల రూపాయలు. ఈ రెండూ కలిపితే, నేను అనుకుంటూ, తప్పకుండా ఎఫ్ఆర్‌బిఎం లిమిట్, డెఫినెట్‌గా రాష్ట్రం దాటింది. దాటినప్పుడు అది ప్రమాదమే. హెల్తీ బడ్జెట్ కాదు కదా? దీనిని మీరు ఏ రకంగా సరిచేస్తారు? రావలసిన అప్పులు రాకపోతే, on-going projects పరిస్థితి ఏమిటి? ఉదాహరణకి ఇరిగేషన్ ప్రాజెక్టు అప్పు తీసుకువచ్చి, సగం కట్టిన తరువాత అప్పు రాకపోతే దానిని పూర్తి చేసేది ఎట్లా? It becomes a burden on the State again. అప్పులు రావు, మరో పక్క వడ్డీలు పెరుగుతాయి. ప్రాజెక్టులు పూర్తి కావు. ఈ రెండూ భారంగా మారి, రాష్ట్రానికి చాలా ఇబ్బందికరంగా మారేటటువంటి ప్రమాదం ఉంది.

నేను చాలా సందర్భాలలో చెబుతూ వచ్చాను. మీరు బ్యాంక్ గ్యారెంటీలు ఇవ్వడానికి two hundred percent of the revenue receipts అని పెట్టుకున్నారు. అంటే 1 లక్షా, 10 వేల కోట్లు revenue receipts ఉంటే, two hundred percent అంటే 2 లక్షల, 20 వేల కోట్ల వరకు మనం గ్యారెంటీలు ఇచ్చుకోవచ్చు అని పరిమితి పెట్టుకున్నాము. అంటే గతంలో ఉన్న టెన్ పర్సెంట్ నుండి, అంటే పాత దాని లెక్క ప్రకారం చూస్తే అది కూడా దాటిపోయింది. టెన్ పర్సెంట్ ఉండాల్సింది 11 లేదా 11.5 శాతం వరకు వచ్చింది. అంటే ఏ రకంగా చూసినా, ఇవ్వాళ రాష్ట్రం FRBM లిమిట్స్‌ను దాటి, unhealthy budget లోనే ఉందని చెప్పడానికి మాకు ఎటువంటి సందేహం లేదు. మేము మొదట్నుంచి చెప్పినట్లుగానే అప్పుల రాష్ట్రంగా తెలంగాణ మారుతా ఉంది. మన రాష్ట్రం తెచ్చుకున్నది, ఉమ్మడి రాష్ట్రం నుండి విడివడి, హైదరాబాద్ సిటీ రాజధానిగా ఏర్పాటు చేసుకున్నాము. ఆనాడు అనేక ప్రభుత్వ రంగ సంస్థలు, వ్యవస్థలు, ఐ.టి. పరిశ్రమలు ఇక్కడికి తరలి రావడం వలన విపరీతమైన గ్రోత్‌తో కూడిన హైదరాబాద్ నగరం ఏర్పడింది. మంచి రెవెన్యూ పొటెన్షియల్‌తో సెపరేట్ స్టేట్ అయిన తరువాత, ఇదంతా మనకే మిగిలి ఉంది. మంచి గ్రోత్‌తో ఉన్నటువంటి రాష్ట్రం, ప్రాపర్ ప్లానింగ్ చేసుకుని ముందుకు పోయి ఉంటే ఈ debt trap లో మనం పడే వాళ్లం కాదు. అందుకే FRBM చట్టం మీద చర్చకు వచ్చినప్పుడు నేను చాలా స్పష్టంగా తమరి ద్వారా నేను ప్రభుత్వ దృష్టికి తీసుకు రాదలచుకున్నాను.

మొదట్నుంచి మేము ప్రతిపక్షాలు చెప్పినటువంటి మాటల్ని మీరు constructive suggestion లాగా తీసుకుని, ప్రాపర్‌గా ముందుకు పోయి ఉంటే, ఈ పరిస్థితులు వచ్చేవి కావు. మీరు ఎంత సేపటికీ మేము విమర్శిస్తున్నాం కాబట్టి, వీళ్ల మాట వినకూడదు అనే ధోరణితోనే ఉండడం వల్ల ఈ రోజు కేంద్ర ప్రభుత్వం లోన్ల విషయంలో ఈ రకంగా చేస్తున్నది. డైరెక్టుగా ప్రభుత్వం తీసుకున్న లోన్లని, గ్యారెంటీ ఇచ్చిన మొత్తాలు ఈ రెండింటిని కలిపి FRBM క్రింద లెక్కిస్తామని చెప్పి ఉంటే, అది వేరే రకంగా ఉండేదేమో. అంతేకాక వాటిని రెట్రాస్పెక్టివ్‌గా కూడా చూస్తామని ఈ మధ్య చెబుతున్నారు. సరె, బాగున్నప్పుడు ఒక రకంగా, బాగాలేనప్పుడు ఇంకో రకంగా వాళ్ల నిర్ణయాలు మారుతున్నప్పుడల్లా మనమేం చేయలేం కాని,

(అంతరాయం)

వాళ్ల అప్పులు కూడా చెప్పమంటారా? సరే, లక్ష కోట్ల రూపాయలు దాటిందట.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, భట్టిగారిని నేను కోరుతున్నా– సడన్‌గా కేంద్ర ప్రభుత్వం తీరు మార్చుకున్న దాని మీద కూడా వారి వైఖరిని స్పష్టంగా చెప్పాలని నేను కోరుకుంటున్నాను. మా మీదనే పడిపోవడం కాదు, మా మంత్రిగారు ఎటూ సమాధానం చెబుతారు, బట్ ఈ షార్ట్ డిస్కషన్ తీసుకున్నది కేంద్ర ప్రభుత్వ వైఖరి గురించి చర్చించడానికి. కేంద్రం తన వైఖరిని మార్చుకున్నదాని గురించి కూడా వారు మాట్లాడాలి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం మార్చుకున్న వైఖరి గురించి కాదు నా బాధంతా. నా బాధంతా ఈ రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితి, ఈ రాష్ట్రం

తీసుకువస్తున్న అప్పులు, గ్యారెంటీలు ఇవి అన్నీ మీద పడి, ఈ రాష్ట్రం భరించలేనంత అప్పుల రాష్ట్రంగా మారి, debt trapలో పడితే, తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం, ఉన్నతమైన ఆశయాలతో మనం ఈ రాష్ట్రం తెచ్చుకున్నాం. నీళ్లు, నిధులు, నియామకాలు అని మనం ఈ రాష్ట్రం తెచ్చుకున్నాం. నీళ్ల కోసం ప్రాజెక్టులు కడితే, ఇప్పుడు FRBM లిమిట్ దాటిపోయిందని చెప్పి, అప్పులన్నీ ఆపేశారు. దాని వలన కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తికాదు, లేకపోతే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి కాదు. ఇతరత్రా ఏదీ కాదు. మేము అందుకే ఈ సభలో చాలా సందర్భాలలో అడిగాను అధ్యక్షా. ఈ కార్పొరేషన్లు పెట్టి, విపరీతంగా లోన్లు తీసుకువస్తున్నారు. ఇన్ని వేల కోట్లు అప్పుతీసుకువస్తున్నారు. ప్రజలకు తెలవాలి. Detailed Project Report సభలో సభ్యులందరికీ ఇవ్వమని కోరితే, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సభలో చెప్పారు అధ్యక్షా. Yes, మీకొక్కళ్లకే కాదు, సభలో ఉన్న సభ్యులందరికీ డీపీఆర్‌లు ఇచ్చేస్తాము, వాటిని చదవాల్సిందే అన్నారు. మరి ఇంతవరకు రాలేదు DPRలు. రెండోసారో, మూడోసారో అడిగితే ప్రాజెక్టుల DPRలు లారీలు, లారీలు పడుతుంది, అన్ని లారీలు యాడ పంపించేదన్నారు. సార్, నేను ఏమంటున్నానంటే ఈ రాష్ట్రం అందరిది. కోటి ఆశలతో తెచ్చుకున్న రాష్ట్రం ఇది. వచ్చే ప్రతి రూపాయి ఆదాయాన్ని ఒక పద్ధతిగా ఈ రాష్ట్రం కోసం ఖర్చు పెట్టాలి తప్ప, ఎక్కడ ఖర్చు పెట్టారండీ? డా. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు 38 వేల కోట్ల రూపాయలతో పూర్తయ్యేదానిని 1 లక్షా, 15 వేల కోట్లకు పెంచి, దాన్ని కూడా పూర్తి చేయలేదు.

1.30 మ. ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్ ప్రాజెక్టులు రూ. 1500 కోట్లతో అయ్యే దాన్ని రీడిజైన్ చేశారు, సీతారామ ప్రాజెక్టు అన్నారు దాన్ని పూర్తి చేయలేకపోయారు, దీన్ని కూడా పూర్తి చేయలేకపోయారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు అన్నారు దాన్ని పూర్తి చేయలేకపోయారు. ఉద్యోగాలు అంటే ఉద్యోగాలు లేవు.

శ్రీ టి.హరీశ్‌రావు:- అధ్యక్షా, చర్చ దేని మీద జరుగుతుంది. భట్టి గారూ దేని గురించి మాట్లాడుతున్నారు. నాకు అర్థమయిందేమంటే ఆయన దగ్గర సబ్జెక్ట్ అయిపోయింది. మీరు అలౌ చేస్తే డీవియేట్ అయిపోయి వేరే విషయం మీద మాట్లాడుతున్నారు. చర్చ దేని మీద జరుగుతుందో దాని మీదవారిని మాట్లాడమనండి. విషయం ఏమి అర్థమయిందంటే వారు తెచ్చుకున్న నోట్స్ అయిపోయింది. ఇప్పుడు ఏమి మాట్లాడాలో అర్థం కాక స్వీపింగ్ రిమార్క్ చేసే కార్యక్రమం చేస్తున్నారు. దయచేసి మరో సభ్యుడు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, అసలు ఎఫ్ఆర్‌బిఎమ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్ ఇవన్నీ మనకు వచ్చే ఆదాయం, ఖర్చు ఈ రెండూ పోనూ ఆ ఫిస్కల్ డెఫిసిటి ఎంత ఉన్నదో దాన్ని కవర్ చేసుకోవడానికి మీరు తీసుకొచ్చేదే అప్పు. ఈ అప్పు మీరు వేసుకున్న ప్రణాళికలకు 3శాతం నుంచి 3.5శాతానికి దాటవద్దని, 25శాతం జిడిపి దాటవద్దని అనుకున్నారు అలాకాకుండా దాటుతుంది కదా అని నేను చెబుతుంటే మీరు నా దగ్గర సబ్జెక్ట్ అయిపోయిందని మాట్లాడుతున్నారు. మీరు తీసుకువచ్చిన అప్పును దేనికోసం తీసుకొచ్చారు. నేను ఇందాక చెప్పిన వాటికోసమే కదా అవన్నీ పూర్తి కాలేదని బాధ ఉంటుంది కదా. దీనికి సంబంధం లేదు అంటే ఎలా? వందశాతం వీటికి సంబంధం ఉన్న సబ్జెక్టే నేను మాట్లాడాను. మేము మొదటి నుంచి చెప్పిందే ఇవాళ వాస్తవ రూపంలోకి వచ్చింది.

మిస్టర్ ప్యానెల్ ఛైర్మన్ (శ్రీ హనుమంత్‌షిండే) :- భట్టిగారూ, త్వరగా ముగించండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- 2014-15వ సంవత్సరంలో మీరు ఇచ్చిన గ్యారంటీస్ ఎంత? తెచ్చిన అప్పు ఎంత? 2022-23కి వచ్చేవరకు ఎంత వరకు వచ్చింది, ఇంత ఎక్కువగా ఎందుకు పెరుగుకుంటూ వస్తున్నది. ఇదంతా మిస్ మేనేజ్‌మెంటే కదా. కాబట్టి నేను ఆర్థిక శాఖ మంత్రిగారికి ఏమి చెబుతున్నానంటే మీరు ఎక్కువ కాలం ఫైనాన్స్‌మంత్రిగా బడ్జెట్ ప్రజెంటేషన్ చేశారు. మీకే ఎక్కువగా బాధ్యత ఉన్నది.

మొన్న ఆర్థిక మంత్రిగారు ఇక్కడకు వచ్చి మాట్లాడారు. గతంలో ఇక్కడ సభ్యుడిగా ఉన్న పెద్ద మనిషి ఇప్పుడు పార్లమెంటులో సభ్యుడుగా ఉన్న ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు ప్రశ్నిస్తే కూడా ఈ రాష్ట్రం తీసుకొచ్చిన అప్పులకు సంబంధించి, ఈ రాష్ట్రం తీసుకువచ్చిన గ్యారంటీలకు సంబంధించి, ఈ రాష్ట్రం ఎఫ్ఆర్‌బిఎమ్ లిమిట్ దాటిన విధానం గురించి కూడా లెక్కలతో సహా చెప్పారు. ఆ కాపీ కూడా నా దగ్గర ఉన్నది. మీ ద్వారా రాష్ట్రప్రభుత్వానికి ఏమి చెప్పదలచుకున్నానంటే ఇప్పటికైనా బడ్జెట్ మేనేజ్‌మెంట్‌లో మీరు తీసుకొచ్చే అప్పులను, ఇచ్చే గ్యారంటీలను తగ్గించి రెండూ కలిపి ఎఫ్ఆర్‌బిఎమ్ లిమిట్ దాటకుండా చూసుకోండి. ఈ విధంగా ముందుకుపోగలిగితే ఈ రాష్ట్రం ఆశించిన లక్ష్యాలను చేరుకోగలదు. లేదంటే భవిష్యత్తు చాలా గందరగోళం, అప్పుల మయం, డెట్ ట్రాప్ తప్ప ఈ రాష్ట్రానికి ఏమీ మిగలదు.

శ్రీ ఎమ్.రఘునందన్‌రావు (దుబ్బాక) :- అధ్యక్షా, ఫిస్కల్ రెస్పాన్సిబులిటి అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్ యాక్ట్ సంబంధించిన లఘు చర్చలో నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. నరేంద్రమోడీగారు ప్రధానమంత్రి అయిన తర్వాత 2004వ సంవత్సరంలో గతంలో రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే పన్నుల వాటాను 32శాతం నుంచి ఒకేసారి 42శాతానికి పెంచారు. దీని వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు కలుగుతున్న అనేక రకాల అసౌకర్యాలు తొలగిపోతాయి. ఈ దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల తరఫున నేను ప్రధానమంత్రికి ఈ సందర్భంగా బదాయి తెలియజేస్తున్నాను అని గౌరవ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుగారు 07.08.2016న గజ్వేల్ నియోజకవర్గంలో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి విచ్చేసినప్పుడు ప్రపంచమంతా చూసే రీతిలో చెప్పడం జరిగింది. అంతకుముందు 30శాతం ఉన్న పన్నులను 32శాతానికి పెంచడానికి దాదాపు పది సంవత్సరాలు కాంగ్రెస్ హయాంలో కష్టపడాల్సి వచ్చింది. 30శాతం రాష్ట్రాలకు వచ్చే పన్నుల వాటాను 32శాతం పెంచడానికి పది సంవత్సరాలు పడితే నరేంద్రమోడీగారు ప్రధానమంత్రికాగానే 32శాతం నుంచి 42శాతానికి రాష్ట్రాలకు వచ్చే నిధులను పంపిణీ చేయడం జరిగింది.

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నిన్న ముఖ్యమంత్రిగారు ఇదే నిండు సభలో ఒక మాట చెప్పారు. ప్రతిపక్షాలు మాట్లాడుతుంటే వినే ఓపిక ఉండాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలి. కేంద్రంలో ఉన్న మోడీగారి ప్రభుత్వం గౌరవించడం లేదు. మేము గౌరవిస్తున్నామని చెప్పారు. మా గౌరవ సహచర శాసనసభ్యులు మాట్లాడుతున్న మాటలు ఏమిటి? ముఖ్యమంత్రిగారికి వారు ఇస్తున్న గౌరవమేమిటని ఒకసారి అర్థం చేసుకోవాలి. ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే నాకంటే ముందు మాట్లాడిన టిఆర్ఎస్ మిత్రుడు 42శాతం రావట్లేదని చెప్పారు. మంత్రిగారు సమాధానం చెప్పేదానికంటే ముందు మాట్లాడిన మిత్రుడు 42శాతం రావట్లేదు, 29శాతం మాత్రమే వస్తున్నాయని వారు కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్‌తో మొదలుపెట్టారు కాబట్టి నేను వారికి 07.08.2016 రోజు మొత్తం ప్రపంచం చూసిన సందర్భంగా ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటను మీ ద్వారా వారి దృష్టికి తీసుకొని రావడానికి చేసిన ప్రయత్నం తప్ప సద్విమర్శలను కూడా వినడానికివారు సిద్ధంగా లేకపోతే నేను చేయగలిగిందేమీ లేదు. ఈ కార్యక్రమంలో కేవలం కేంద్రప్రభుత్వాన్ని విమర్శించడమే లక్ష్యమని నా సహచర మిత్రులు భావిస్తే I leave it to their discretion. ఎఫ్ఆర్‌బిఎమ్ లిమిటేషన్ ఎంత ఉంది, ఎంత వాడుకుంటున్నాము, కేంద్రం నుంచి అప్పులు తేవడం లేదా, కేంద్రం నుంచి ఎంత తెచ్చారో చెప్పమని కొందరు కావాలని అడుగుతున్నట్లు నాకు అనిపిస్తున్నది. అప్పు చేయడాన్ని ఎవరూ తప్పు పట్టడం లేదు. అప్పు చేయకుండా ఏ రాష్ట్రం లేదు, కేంద్రం లేదు, ప్రపంచంలో ఉన్న ఏ దేశం లేదు. ఇక్కడున్న శాసనసభ్యులందరము కూడా ఏదో ఒకసందర్భంలో అప్పులు తెచ్చుకుంటున్నాము. తెచ్చుకున్న అప్పును మనం ఏ ప్రయారిటీలో ఖర్చు పెడుతున్నాము. Whether it is going on productivity or non productivity వైపు

పోతున్నదా? మనం చేసిన ప్రొడక్టివిటీ వల్ల ఈ రాష్ట్రం యొక్క జిడిపి పెరిగిందా? తిరిగి అప్పులను చెల్లించే విధానంలో మనం ఏమైన మార్పులు తీసుకొచ్చామా?

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

దయచేసి వినండి. మూడు నిమిషాలు పూర్తి కాకముందే గోల చేస్తే ఎలా? I am not deviating from the subject. నాకంటే ముందు మాట్లాడిన పెద్దలు చెప్పిన ఎఫ్ఆర్‌బిఎమ్ లిమిట్స్ లోపల 2003 చట్టానికి , 2004లో రూల్స్‌ను ఫ్రేమ్ చేశారన్నారు. 2003లో వచ్చిన ఎఫ్ఆర్‌బిఎమ్ చట్టానికి కొత్తగా వచ్చిన 2004 రూల్స్ నోటిఫికేషన్ జిఎస్ఆర్ 395, తేది.02.07.2004 మినహా కొత్తగా మేము ఏమి చేయలేదు. అందులో క్యాటగారికల్‌గా 3 శాతం ఉంటే, మారిన ప్యాండమిక్ పరిస్థితుల తర్వాత దాన్ని 4.5శాతానికి పెంచి, రాష్ట్రాల యొక్క అవస్థలను కరోనా ప్యాండిమిక్ పరిస్థితుల వల్ల ప్రజల పడుతున్న అవస్థలను గుర్తించే కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు ఎఫ్ఆర్‌బిఎమ్‌ని మూడుశాతం నుంచి 4.5శాతం వరకు పెంచింది. ఆర్థికమంత్రిగారు ప్రతి నెల జరిగే జిఎస్‌టి కౌన్సిల్ సమావేశానికి వారు కూడా కేంద్ర కౌన్సిల్ లోపల కేంద్ర ఆర్థిక మంత్రితోపాటు వేదికను పంచుకుంటున్నారు. ఈ రోజు మాకు ఇచ్చిన ఈ చర్చకు సంబంధించిన అంశంలో ఇంకొన్ని బకాయిలు జిఎస్‌టి నుంచి మాకు రావల్సి ఉన్నాయని నోట్‌లో పెట్టడం జరిగింది. If that is the fact, మంత్రిగారే ప్రతి నెల జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో హాజరవుతున్నారు కాబట్టి I hope that, that will be the proper platform where he can represent it in a proper way and he can get the finances for the State Government. No Member of this Assembly will oppose if this State is going to get extra amount from Central Government.

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఇది సరైన సాంప్రదాయం కాదు. పారదర్శకంగా నిజాయితీగా మాట్లాడుతున్నాము. సభాపక్షనాయకులు ముఖ్యమంత్రిగారు చెప్పిన డెమొక్రటిక్ పద్ధతిలో మాట్లాడుతున్నాము. We are not blaming anybody. Is it an offence to increase the FRBM from 3% to 4.5%? దేశంలో వచ్చిన కరోనా ప్యాండమిక్ పరిస్థితులలో అన్ని రాష్ట్రాలకు వెసులుబాటు ఇచ్చినట్లు ఈ రాష్ట్రానికి కూడా ఇచ్చాము. గత శాసనసభలో నా స్థానంలో గౌరవనీయులు ప్రస్తుత కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిగారు ఉన్నప్పుడు ఇదే సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు మూడు శాతాన్ని ఐదుశాతానికి పెంచి తీసుకొని రండి అంటే కూడా అప్పుడు మేము పెంచి 3.5శాతానికి తీసుకొచ్చి ఇచ్చాము. I am not deviating from any point. నేను ఉన్నది ఉన్నట్లు వాస్తవాలను చెబుతున్నాను. వాస్తవాలు చెబితే వినడానికి ఇష్టం లేక కేవలం కేంద్రాన్ని బద్నాం చేయడానికి మాత్రమే ఈ చర్చను కొనసాగించాలని వారు అనుకుంటే వారి విజ్ఞతకు వదిలేస్తున్నాను.

1.40 మ. Why you are not allowing me to speak? Where I have deviated? I am concentrating on FRBM only. ఎఫ్ఆర్‌బిఎం రూల్స్‌ని, ఎఫ్ఆర్‌బిఎం చట్టాన్ని ఒక్క అక్షరం నేను డీవియేట్ చేసి మాట్లాడితే చెప్పండి. సహచర సభ్యులు చదవనట్లుంది. సెక్షన్-4, ఎఫ్ఆర్‌బిఎం చట్టం 2003 ఏమి చెబుతుందంటే "Not give additional guaranties with respect to any loan on security of the other corporations" అని ఆ చట్టంలోనే ఉంది. I am not deviating from the point of the subject which was given to me. నేను వాస్తవాలను చెబుతున్నాను. గణాంకాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నాను తప్ప I never deviated from the FRBM issue. ప్రపంచంలో, ఈ దేశంలో వచ్చిన ప్యాండమిక్ సిచ్యుయేషన్ తర్వాత రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను గమనంలోకి తీసుకొని ఎఫ్ఆర్‌బిఎంను 3 శాతం నుండి 4.5 శాతానికి పెంచాం. మంత్రి గారూ, మీరు ఏమి చెప్పమంటారో చెప్పండి,

నేను అదే చదివిపోతాను. అరె, నేను ఏమి అడుగుతున్నాను. జూన్, 02 2014 నుంచి ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అప్పులు ప్రాధాన్యత క్రమంలో ఎక్కడ ఖర్చు పెట్టారు, ప్రొడక్టివిటి పెరిగిందా, ప్రజల పేయింగ్ కెపాసిటీ పెరిగిందా, ఆ దిశగా ఈ రాష్ట్రం అడుగులు పడతా ఉన్నాయా, లేదా కేవలం అప్పుల భారం మాత్రమే పుట్టబోయే ప్రతి బిడ్డ మీద లక్ష 50 వేల రూపాయల అప్పు భారంగా పడబోతుందనే చర్చ జరుగుతోంది. దాని గురించి గౌరవ మంత్రి గారు చెబితే బాగుంటుందనే దిశగా నేను చర్చ చేస్తూవుంటే, this is very unfair to obstruct.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, నేను మాట్లాడినా దాంట్లో nothing is un-parliamentary, nothing I have deviated from the subject. దయుంచి మీ ద్వారా సభ్యులకు నేను చేసే అప్పీల్ ఏందంటే, అప్పు తీసుకోవడం తప్పు అని చెప్పలేదు, మధ్యలో వచ్చి మిత్రులు రన్నింగ్ కామెంటరీ చెప్పొద్దని మీ ద్వారా వారికి సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. నేను చర్చ ప్రారంభించినప్పుడు అప్పు తీసుకోవడం తప్పని చెప్పలేదు అధ్యక్షా, ప్రతి రాష్ట్రం, ప్రతి దేశం అప్పు తీసుకుంటుంది. మనం తీసుకున్న అప్పులు ప్రొడక్టివిటి వైపు పోతున్నాయా, లేదా? మిషన్ భగీరథ కొరకు అప్పు తీసుకునే సమయంలో బ్యాంకుకు ఏమని రాసి ఇచ్చాం? తిరిగి ఆ లోన్ పేమెంట్ ఎక్కడి నుంచి చేస్తామని బ్యాంకుకి రాసి ఇచ్చాం? ఇట్లాంటి విషయాల మీద ఒక క్లారిఫికేషన్ గౌరవ మంత్రి గారి ద్వారా రాష్ట్రప్రజలకు రావాలనేదే మా ఉద్దేశ్యం తప్ప మీ లాగా ఎవరినో బదనాం చేయాలనేది నా ఇన్‌టెన్షన్ కాదు. This is very unfair. I am not deviating from the subject. అంబేద్కర్ పంచ తీర్థాలు తెచ్చింది మేమండి, అంబేద్కర్ గారిని గౌరవించింది మేమండి. ఏమి మాట్లాడుతారండి, మీరు? జూన్ 2, 2014 తర్వాత మిగులు బడ్జెట్ ఉన్న ఈ రాష్ట్రంలో ప్రజల మీద ఏమైన భారం ఉండేనా? ఈరోజు ఇంత గొప్పగా తెలంగాణ అభివృద్ధి సాధించిన తర్వాత ప్రజల మీద, పుట్టబోయే బిడ్డ మీద ఇంత భారం ఎందుకు వస్తోందనే విషయంలో గౌరవ మంత్రి గారి ద్వారా ఎక్స్‌ప్లనేషన్ మేము వినాలని అనుకుంటున్నాం.

(అంతరాయం)

మీరు ఎవరి కోసం చేస్తున్నారు, ఈ రాష్ట్రంలోఅన్ని కాంట్రాక్టులు ఇద్దరే చేస్తున్నారు. తెలంగాణ కాంట్రాక్టర్లు బాకీలు పడి ఉన్నారు. ఆంధ్ర కాంట్రాక్టర్ల కోసం చేస్తున్నారు.

(మైక్ కట్)

శ్రీ టి. హరీష్‌రావు (సిద్ధిపేట) :- ఈరోజు మన రాష్ట్రంలో ఎఫ్ఆర్‌బిఎం చట్టం అమలు గురించి అధ్యక్షుల వారు నన్ను సమాధానం చెప్పమని డైరెక్షన్ ఇచ్చారు. వారి డైరెక్షన్ మేరకు మాట్లాడటం జరుగుతుంది. ఎఫ్ఆర్‌బిఎం చట్టం అమలులో కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరి రాష్ట్రప్రగతిపై దాని ప్రభావం మీద లఘు చర్చకు మీరు అవకాశమిచ్చారు. ఈ లఘు చర్చలో గౌరవ సభ్యులు కె.పి. వివేకానంద గారు, భట్టి విక్రమార్క గారు, మౌజమ్‌ఖాన్ గారు, రఘునందన్‌రావు గారు మాట్లాడటం జరిగింది. వారు కొన్ని సూచనలు చేశారు, కొన్ని స్వీపింగ్ రిమార్క్స్ చేశారు, కొన్ని క్లారిఫికేషన్స్ కూడా అడగడం జరిగింది. ఈరోజు ఒక విషయం మనం గమనించాల్సింది ఏందంటే, 15 ఆర్థిక సంఘం తన నివేదికలో ఏమి చెప్పిందంటే, కేంద్రం గాని, రాష్ట్రాలు గాని తమ రుణ పరిమితులపైన సమీక్ష చేయాల్సిన అవసరముంది. దీన్ని ఒక క్రమ పద్ధతిలోకి తేవాల్సిన అవసరముంది. దీనికోసం High-Power Inter-Governmental Committee అంటే, కేంద్ర, రాష్ట్రాల నుంచి సభ్యులతో కూడిన ఒక కమిటీ వేసి దీన్ని సమీక్ష చేయండి అని చెప్పి 15వ ఆర్థిక సంఘం తన నివేదికలో చెప్పింది. It is a Constitutional Body. కాని కేంద్ర ప్రభుత్వం ఏమి చేసిందంటే, ఈ High-Power Inter-Governmental Committee ఏర్పాటు చేయకుండా ఏకపక్షంగా ఎఫ్ఆర్‌బిఎం చట్టాన్ని సవరించే ప్రయత్నం చేసింది. అంటే మొత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సభ్యులందరూ కలిసి నిర్ణయం తీసుకుంటే సరైనటువంటి నిర్ణయం జరిగేది. కాని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఎట్లుందంటే, బలమైనటువంటి కేంద్రం, బలహీనమైనటువంటి రాష్ట్రాలు

ఉండాలి. రాష్ట్రాలు బలహీన పరచాలనే ఉద్దేశ్యంతో అటువంటి కమిటీ వేయకుండా ఏకపక్షంగా ఎఫ్ఆర్‌బిఎం చట్టంలో సవరణలు చేశారు. ఆ సవరణలు ఎట్లున్నాయంటే అధ్యక్షా, ఆ సవరణలు కేంద్ర ప్రభుత్వం పాటించదట, రాష్ట్రాలకు మాత్రమే వర్తింపచేసే విధానం తీసుకువచ్చారు. కేంద్రానికి ఒక నీతి, రాష్ట్రానికి ఒక నీతి ఉంటదా అధ్యక్షా?

ఈరోజు కేంద్ర ప్రభుత్వం కార్పొరేషన్‌ల పేరు మీద తన రెవెన్యూ లోటును భర్తీ చేసుకోవడానికి కూడా పెద్ద ఎత్తున అప్పులు తీసుకురావడం జరిగింది. అయితే తాను తీసుకున్న అప్పులను మాత్రం రికవరీలో పెట్టడం లేదు, రాష్ట్రాలు ఏదైన ప్రభుత్వ రంగ సంస్థల నుంచి అప్పులు తీసుకుంటే, దాన్ని retrospective effect తో ఈరోజు దాన్ని రికవరీ చేస్తము, మీ యొక్క అప్పుల పరిమితిని తగ్గిస్తామనే ఒక ఏక పక్షమైన నిర్ణయం, ద్వంద్వ వైఖరికి ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వం పాల్పడింది. నీతి ఏదైన కేంద్రానికే అదే ఉండాలి, రాష్ట్రానికి అదే ఉండాలి. ఆర్థిక సంఘం చెప్పింది కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సభ్యులతో కూడిన కమిటీ వేసి ఒక నిర్ణయం తీసుకోమన్నారు. ఒకటి, కమిటీ వేయలేదు. రెండు, రాష్ట్రాల మీద మాత్రమే ఇంపోజ్ చేస్తున్నారు. మూడు, ఏ నిర్ణయం తీసుకున్న ప్రభుత్వాలు prospective గా ఉంటాయి. కాని వీళ్లు retrospective గా దాన్ని అమలు చేసి రాష్ట్రాల యొక్క ఆర్థిక స్థితిగతులను దెబ్బ తీసేటటువంటి ఒక కుట్రకు వాళ్లు పాల్పడుతున్నారు. అది కూడా ఎప్పుడు నిర్ణయం తీసుకున్నారు అధ్యక్షా, మనం మార్చి రెండవ వారంలోనే శాసనసభ పెట్టుకొని, శాసనసభలో మనకు ఎఫ్ఆర్‌బిఎం చట్ట ప్రకారం ఇండికేట్ చేసిన ప్రకారం రాష్ట్ర జిఎస్‌డిపిలో 4 పర్సెంట్ వరకు అప్పులు తీసుకోవడానికి అనుమతి ఉంది. 4 పర్సెంట్‌లో ఒక 0.5 పర్సెంట్ మనమే వదులుకున్నాం. ఎందుకు, విద్యుత్ చట్టం. వాళ్లేమి చెప్పారు, బావుల దగ్గర, బోర్‌ల దగ్గర మీటర్లు పెట్టి, విద్యుత్తు సంస్కరణలు అమలు చేస్తే మీకు అర శాతం ఎఫ్ఆర్‌బిఎం ఇస్తాం లేకపోతే ఈ అర శాతం ఇవ్వము అన్నారు. దానికి రాష్ట్రప్రభుత్వం నుంచి ఒక అండర్‌టేకింగ్ అడిగారు. మేము బావుల దగ్గర మీటర్లు పెడతాము, మేము విద్యుత్ సంస్కరణలను అమలు చేస్తాము, మీరు అండర్‌టేకింగ్ ఇస్తే అర శాతం ఎఫ్ఆర్‌బిఎం ఇస్తామని చెప్పి వారు స్పష్టంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగారు. అందుకు మన ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. నా గొంతులో ప్రాణముండగా తెలంగాణ రైతు బాయికాడ, బోరు కాడ మీటరు పెట్టముకాక పెట్టమని ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు. ఆ అర శాతం మనమే వదులుకున్నాము. ఆ అర శాతం విలువ రూ.6,104 కోట్లు. అంటే ఆ రూ.6,104 కోట్ల డబ్బును సమకూర్చుకోవడం ముఖ్యమా, రైతుల ప్రయోజనాలు ముఖ్యమా అనే రెండు అంశాలు ఈ రాష్ట్ర ప్రభుత్వ మీద ఉండే. ఈ రూ.6,104 కోట్ల కంటే కూడా ఈ రాష్ట్రంలో ఉండే 60 లక్షల మంది రైతుల ప్రయోజనాలే ముఖ్యము అని ఈ రాష్ట్రం భావించింది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వమే ఆ రూ.6,104 కోట్లను వదులుకొని మూడున్నర శాతం ఎఫ్ఆర్‌బిఎంతోని ఈ రాష్ట్ర శాసనసభలో బడ్జెట్‌ను పొందుపరచి మనం ఆమోదించుకోవడం జరిగింది. శాసనసభలో బడ్జెట్ ఆమోదమైపోయిన తరువాత retrospective గా మీ బడ్జెట్‌లో కోత పెడతామంటే, అప్పటికే మనం ప్లాన్ చేసుకున్న బడ్జెట్‌ను ఎట్లా అమలు చేయగలుగుతాం? మొత్తం బడ్జెట్ అంచనాలు తలక్రిందులైతాయి కదా? ఏదైనా ఉంటే prospective గా చెప్పాలి. బడ్జెట్ ఆమోదం పొందకముందు చెప్పాలి. కాని బడ్జెట్ ఆమోదం పొందిన తరువాత retrospective గా చేశారు. పోని చేస్తే చేశారు, అది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే చేయలి కదా? ప్రభుత్వాలను కన్సర్న్ చేయాలి కదా? రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించాలి కదా? చర్చించకుండా ఏకపక్షంగా, తమకు వర్తించకుండా, కేవలం రాష్ట్రాల మీద బలవంతంగా దీన్ని ఇంపోస్ చేసే ప్రయత్నం చేయడం జరిగింది.

ఇంకో విషయం కూడా గమనించాలి. ఇక్కడ చర్చ జరగాలి అధ్యక్షా. ఏమంటున్నారు, 15వ ఆర్థిక సంఘం సూచించింది గనుక మేము చేశాం అని అంటున్నారు. First of all ఆర్థిక సంఘం సూచించినట్లుగా నిపుణుల కమిటీ వేయలేదు,

ఒకవేళ కోతలు విధిస్తే అది కేంద్ర ప్రభుత్వం విధించుకోవాలి, రాష్ట్రాలకు విధించాలి. కాని కేంద్రానికి విధించకుండా రాష్ట్రాలకు విధించారు. అదే 15వ ఆర్థిక సంఘం తెలంగాణ రాష్ట్రానికి కొన్ని నిధులు ఇవ్వమని చెప్పింది. జనరల్‌గా అధ్యక్షా, ఈ 15వ ఆర్థిక సంఘం కంటే ముందు ఈ దేశంలో 14 ఆర్థిక సంఘం నివేదికలున్నాయి.

1.50 ము. ఆర్థిక సంఘం నివేదిక ఒక భగవద్గీత, బైబిల్, ఖురాన్. ఏ ఆర్థిక సంఘం నివేదిక ఇచ్చినా దానిని తు.చ. తప్పకుండా యథావిధిగా గత కేంద్ర ప్రభుత్వాలు అమలు చేశాయి. కాని ప్రస్తుతమున్న కేంద్ర ప్రభుత్వం ఇదే 15వ ఆర్థిక సంఘం 2020-2021వ సంవత్సరంలో రూ.723కోట్లు ప్రత్యేక గ్రాంట్‌గా తెలంగాణకు ఇవ్వాలని చెప్పారు. అదేవిధంగా పౌష్టికాహారం కోసం 171 కోట్ల రూపాయలు ఇవ్వాలని చెప్పారు. 2021-26 మధ్య State Specific Grant, Sector Specific Grants క్రింద 5,374 కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వాలని 15వ ఆర్థిక సంఘం సూచించింది. మొత్తంగా తెలంగాణ రాష్ట్రానికి రూ.6268 కోట్ల రూపాయలు ఇవ్వాలని 15వ ఆర్థిక సంఘం సూచించింది. ఇది మాత్రం ఆమోదించలేదు. రాష్ట్రానికి డబ్బులు ఇవ్వమని ఆర్థిక సంఘం చెప్పిన చోట దానిని ఆమోదించకుండా మొండి చెయ్యి చూపించారు. రాష్ట్రాల రుణ పరిమితులు తగ్గించాలని సూచించిన దగ్గర మాత్రం ఏకపక్షంగా రాష్ట్రాలు డబ్బులు సేకరించకుండా దాని మీద కోతలు విధించారు. ఇదెక్కడి న్యాయం అధ్యక్ష. మీరు ఆర్థిక సంఘం రిపోర్టు అమోదిస్తే మొత్తం ఆమోదించండి. ఇవ్వమని సూచించిన దగ్గర ఇవ్వండి, కోతలు పెట్టమని సూచించిన దగ్గర కోతలు విధించండి. కోతలు పెట్టమని సూచించిన దగ్గర కోతలు పెట్టి రాష్ట్రానికి గ్రాంటుగా రూ.6,268 కోట్లు ఇవ్వమని సూచిస్తే దానిని మాత్రం ఆమోదించలేదు. ఇది ఈ దేశ చరిత్రలో మొదటిసారి. ఇంతవరకు భారతదేశ చరిత్రలో ఎప్పుడైనా కూడా ఆర్థిక సంఘం రిపోర్టును యథావిధిగా గత ప్రభుత్వాలు అమలు చేశాయి. కానీ దురదృష్టం ప్రస్తుతమున్న బీజేపీ ప్రభుత్వం కుట్రతో, కక్షతో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చే డబ్బులు మాత్రం ఇవ్వకుండా ఆపింది. అంతేకాకుండా 14వ ఆర్థిక సంఘం సిఫారసు చేసిన గ్రాంట్లలో రూ.817కోట్లు బకాయి పడ్డారు. అది ఇవ్వమని అడిగితే దాని గురించి కూడా స్పందన రాలేదు. ఇవే కాకుండా మిషన్ భగీరథకు రూ.19,205 కోట్ల రూపాయలు, మిషన్ కాకతీయ పథకానికి రూ.5,000/- కోట్ల రూపాయలు ఇవ్వమని నీతి ఆయోగ్ చెప్పింది. కానీ ఐదు రూపాయలు కూడా ఇవ్వలేదు.

(ఈ సందర్భంలో కొంతమంది అధికార పార్టీ సభ్యులు షేమ్ .. షేమ్... అని నినదించారు)

మిషన్ కాకతీయకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఇవే కాకుండా 2014-15వ సంవత్సరంలో రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో Central Sponsored Schemes(CSS) క్రింద తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన వాటాను తప్పుగా ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చింది. మా రాష్ట్ర వాటా మాకు ఇవ్వాలని వంద పర్యాయాలు ఉత్తరాలు వ్రాశాము. మా ఆర్థికశాఖ అధికారులు, కేంద్ర ప్రభుత్వ అధికారులతో కలిసి మా రాష్ట్ర వాటా మాకు ఇవ్వాలని చెప్పారు కానీ ఈరోజు వరకు ఆ డబ్బు వాపసు రాలేదు. తెలంగాణ రాష్ట్ర డబ్బులను పొరపాటుగా తప్పుగా ఆంధ్రప్రదేశ్ ఖాతాలో జమ చేశారు. తప్పును ఒప్పుకున్నారు, తిరిగి మా వాటా మాకు ఇవ్వాలని కోరాము. ఆంధ్రప్రదేశ్‌కు ఈ సంవత్సరం విడుదల చేసే నిధులు ఆపి తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వాలని కోరితే రూ.495/- కోట్ల రూపాయలు ఎనిమిది సంవత్సరాలైన మన రాష్ట్ర డబ్బులు మనకు ఇవ్వడం లేదు. గౌరవ సభ్యులు రఘునందన్‌రావు గారు ఒక అందమైన అబద్ధం మాట్లాడే ప్రయత్నం చేశారు. సరే, నేను అబద్ధం అనను కానీ వారు కొత్త సభ్యుడు అవగాహన లేక మాట్లాడారని అనుకుంటాను. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలో మాట్లాడుతూ, నరేంద్ర మోడీగారు కేంద్ర పన్నులలో రాష్ట్రాల వాటాను 32 శాతం నుంచి 42శాతానికి పెంచారని చెప్పారని అన్నారు. కరెక్టే చెప్పారు. కానీ వారి ముసుగు ఎలా ఉందంటే 32శాతం నుంచి 42శాతానికి పెంచినట్టే పెంచారు. పెంచినప్పుడు

నమ్మాము. ఒక ప్రధానమంత్రిగారి స్థాయిలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే సరిగ్గా అమలు చేస్తుందని నమ్ముతాం కదా. నోటితో నవ్వి నొసటితో వెక్కిరిస్తారని అనుకోము కదా. వారి తీరు అలా ఉంది. 42శాతానికి పెంచామని చెబితే హర్షం వ్యక్తం చేశాము. మంచిని మంచి అని చేప్పే సంస్కారం తెలంగాణకు ఉంటుంది. కాని జరిగింది ఏమంటే పెంచినట్టే పెంచి సెస్సుల రూపంలో పన్నుల వాటాను తగ్గించారు. పైకి మాత్రం 32శాతం నుంచి 42శాతానికి పెంచారు. కానీ పెట్రోల్, డీజీల్, ఎడ్యుకేషన్ మరియు ఇతరత్రాలపై కేంద్ర ప్రభుత్వం దొడ్డి దారిన సెస్సుల రూపంలో తమ ఆదాయాన్ని సమకూర్చుకునే ప్రయత్నం చేసింది. అంటే కేంద్ర ప్రభుత్వ ఖజానాకు Consolidate fund of India కి వస్తేనేమో దానిలో 42శాతం వాటా రాష్ట్రాలకు పంచుతారు. సెస్సుల రూపంలో వచ్చిన డబ్బు రాష్ట్రాలకు పంచడం జరగదు. సెస్సుల రూపంలో తమ ఆదాయాన్ని సమకూర్చుకునే ప్రక్రియను ప్రారంభించారు. సెస్సుల రూపంలో కేంద్ర ప్రభుత్వం ఎంత డబ్బు సమకూర్చుకుంది అంటే 2021-22వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వానికి తనకు వచ్చే ఆదాయంలో 22.56శాతం సెస్సుల రూపంలో సమకూర్చుకున్నది. 78శాతం కేంద్ర ప్రభుత్వానికి వచ్చే డబ్బులో మాత్రమే 42శాతం ఇచ్చారు. మన రాష్ట్రానికి ఎంత వాటా వచ్చిందంటే మా గౌరవ సభ్యుడు వివేకానంద్‌గారు చక్కగా చెప్పారు. వాస్తవానికి రాష్ట్రానికి ఈవాళ పన్నుల వాటా ఎంత వస్తుందంటే 29.6శాతం మాత్రమే వస్తుంది. చెప్పిందేమో 42శాతం కానీ ఇచ్చిందేమో 29.06శాతం. గౌరవ సభ్యులు చెప్పినట్టు నిజంగా 42శాతం ఇస్తే తెలంగాణ రాష్ట్రానికి ఎంత డబ్బు వస్తుందంటే రూ.33,712/- కోట్లు వస్తుంది. ఇది గ్రాంటు. ఎంత నష్టపోయామంటే దాదాపు 12.4శాతం నష్టపోతున్నాం. ఈ 12.4శాతం వివరాలు సంవత్సరాల వారిగా లెక్కచూస్తే 2014-15వ సంవత్సరంలో రూ.3,336/-కోట్లు, 2015-16వ సంవత్సరంలో రూ.2,548/-కోట్లు, 2016-17వ సంవత్సరంలో రూ.2,686/-కోట్లు మొత్తం తొమ్మిది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు న్యాయ బద్ధంగా హక్కుగా తమ వాటాగా వచ్చే డబ్బులో వారు తక్కువ చేసి సెస్సుల రూపంలో వసూలు చేసుకుని ఒక తెలంగాణ రాష్ట్రానికి రూ.33,712/- కోట్లు నష్టం చేశారు. ఈ రూ.33,712/- కోట్లు వచ్చి ఉంటే మనం అంతే మొత్తంలో అప్పు తక్కువ తీసుకునే వాళ్లం కదా. గౌరవ సభ్యులు అంటున్నారు 42శాతం ఇచ్చామని. వాస్తవంగా ఇచ్చింది 29.6శాతం మాత్రమే. గౌరవ సభ్యులు భట్టిగారు మాట్లాడిన మాట ఎలా ఉందంటే గుమ్మిలో వడ్లు గుమ్మిలోనే ఉండాలి కానీ గూటాల్లాగా పిల్లలుండాలంటా. భట్టి గారు మా పరిపాలన చాలా గొప్పగా ఉండేదని అన్నారు, మీ కాంగ్రెస్ పార్టీ పరిపాలన మాకు తెలియనిదా! ఎప్పుడైనా ఈ శాసన సభ ఖాళీ కుండలు లేకుండా, కందిళ్లు లేకుండా ఎప్పుడైనా శాసన సభలో బడ్జెట్ సమావేశాలు ప్రారభంమవుతుండెనా?, ఎన్నడైనా స్వాంతంత్ర్యం వచ్చిన డెబ్బై సంవత్సరాల నుంచి ఎప్పుడు చూసిన అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి ఖాళీ కుండల ప్రదర్శనతో శాసన సభకు బయలుదేరిన శాసన సభ్యులు, కందిళ్లతో గన్‌పార్కు నుంచి బయలుదేరిన ఎమ్మెల్యేలు.. ఎండిపోయిన మొక్కజొన్న మొక్కలతో, ఎండిపోయిన వరి కంకులతో శాసన సభకు బయలుదేరిన ప్రతిపక్ష శాసన సభ్యులు, ఇది సినిమా కదా! ఎప్పుడైనా ఈ తెలంగాణ రాష్ట్ర శాసన సభలో ఎనిమిది సంవత్సరాల కాలంలో కరెంటు రావడం లేదని ఒక్క సభ్యుడైనా మాట్లాడిండా, మంచి నీళ్లు రావడం లేదని మాట్లాడినారా, ఖాళీ కుండల ప్రదర్శన ఏరోజైన ఈ శాసన సభలో జరిగిందా? అయ్యా మీ పరిపాలన లాగా ఉండాలని కోరుకోకండి. మేము మీరు పరిపాలన లాగా చేయమంటే, కరెంటు కోతలు, నీటి బాధలు, ఎండిపోయే పంటలు, కాలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు కావాలంటున్నారా భట్టిగారూ ? ఎరువుల కొరతలు, మందు సంచులు కావాలంటే చెప్పులు లైన్లో పెట్టుకుని రోజుల తరబడి నిలబడే పాత రోజులు గుర్తు చేయకండి భట్టిగారూ... ఆరోజులు గుర్తు చేసుకుంటే ఒళ్లు జలదరిస్తుంది అధ్యక్షా... గతంలో ఉన్న ప్రభుత్వం పెంచిన కరెంటు బిల్లులు తగ్గించమంటే బషీర్‌బాగ్ చౌరస్తాలో రైతుల్ని పిట్టల్లాగా కాల్చి

చంపిన ప్రభుత్వాలున్నాయి. రైతులకు 24గంటల ఉచిత నాణ్యమైన కరెంటు ఇచ్చే ఒకే ఒక్క రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అప్పులను విద్యుత్తు రంగంలో, సాగునీటి రంగంలో, త్రాగునీటి రంగంలో ఖర్చు పెట్టాము. ప్రతి పైసా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌పై ఖర్చు చేశాము. ప్రజల అవసరాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ఉండాలని ఎన్నో పోరాటాలతో, త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాము. ఈ పోరాటాల ఫలితాలు ప్రజలకు అందాలి. తెలంగాణ ఉద్యమమే నీళ్లు, నిధులు, నియామకాల మీద. ఇవాళ నీళ్లు వచ్చాయి కదా, ఇవాళ తెలంగాణ రాష్ట్రం బ్రహ్మాండంగా కోటి ఎకరాల మాగాణీగా మారింది.

2.00 మ. ఇవ్వాళ రాష్ట్రంలో పండిన పంటనే దానికి సాక్ష్యం. భారత దేశంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించిన తొలి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఇంకేదైనా రాష్ట్రంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీటిని ఇచ్చారా అని అడుగుతున్నాను. Telangana is the champion. తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించిన "మిషన్ భగీరథ" దేశానికి ఆదర్శంగా "హర్ ఘర్‌కో జల్" అనే విధంగా తెలంగాణ రాష్ట్రం నిలబడింది, ఇది మన ప్రభుత్వ పనితీరు. "మిషన్ భగీరథ" పథకం అమలుకు కేంద్రం ఒక్కపైసా ఇవ్వలేదు. నీతి ఆయోగ్ సిఫార్సు చేసినా మొండిచేయి చూపించిన ప్రభుత్వం కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం. ఈ మధ్య భారత పార్లమెంటులో 17,సెప్టెంబరు,2020నాడు మన రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యుడు ఫ్లోరైడ్ ప్రభావిత ఆవాసాల సంఖ్య తెలంగాణ రాష్ట్రంలో ఎంత అని అడిగితే ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలు తెలంగాణ రాష్ట్రంలో ఒక్కటి కూడా లేదు, ఫ్లోరైడ్ రహిత రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటించింది.

భట్టి గారూ, మీ కాంగ్రెస్ ప్రభుత్వం మాదిరిగా మమ్మల్ని పరిపాలన చేయాలని అంటే ఇంకా కొన్ని వేలు, లక్షల మంది ఫ్లోరైడ్ బారిన పడి కాళ్లు, చేతులు వంకరపోయే విధంగా ఉంచమని చెబుతారా? గతంలో పి.వి.నరసింహ్మారావు గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు నల్గొండ జిల్లా నుంచి కాళ్లు, చేతులు వంకర పోయిన పిల్లలను ప్రధానమంత్రి గారి టేబుల్ మీద పెట్టినా కనికరం రాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా, గల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా కనీసం ఫ్లోరైడ్ బాధను తీర్చలేని, చేతగాని, చేవలేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. దశాబ్దాల తరబడి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా కనీసం ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించలేకపోయారు. కానీ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో ఇదే శాసనసభలో ఎన్నికలలో హామీ ఇవ్వకపోయినా, ఓట్ల కోసం చెప్పకపోయినా వచ్చే శాసనసభ ఎన్నికలలోపు ఇంటింటికి నల్లా పెట్టి స్వచ్ఛమైన త్రాగునీరు ఇవ్వకపోతే ఓట్లే అడగనని చెప్పిన దమ్మున్న, ధైర్యమున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాదిరిగా ఓట్ల కోసం చెప్పలేదు. తెలంగాణ ఉద్యమ నాయకుడే ఈ రాష్ట్రానికి ప్రభుత్వ అధినేతగా ఉన్నారు కాబట్టి ఫ్లోరైడ్ కష్టాలు చూసిన నాయకుడు గనుక ఉద్యమంలో గల్లీ గల్లీ, గ్రామం, గ్రామం తెలంగాణ వ్యాప్తంగా తిరిగిన నాయకుడైనందున ఆ కష్టాలను తీర్చాలని ఒక హృదయంలో నుంచి వచ్చిన ఆవేదనతో నేను వచ్చే ఎన్నికలలోపు ఇంటింటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తానని చెప్పిన మాటను నిలబెట్టుకున్న నాయకుడు కేసీఆర్ గారు. మేము ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పలేదు, ఓట్ల కోసం చెప్పలేదు, హృదయంలో నుంచి వచ్చిన ఆవేదనతో చెప్పాము, ప్రజల కష్టాలను తీర్చడం కోసం చెప్పినటువంటి ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం. ఇది నేను ఎందుకు చెప్పే ప్రయత్నం చేస్తున్నానంటే "మిషన్ భగీరథ" కోసం అప్పులు తెచ్చారని భట్టిగారు చెప్పారు కాబట్టే నేను చెప్పాల్సి వచ్చింది తప్ప నాకు నేను చెప్పడం లేదు.

ఈ ప్రభుత్వం కాళేశ్వరం మీద ఖర్చు పెట్టింది, "మిషన్ భగీరథ" మీద ఖర్చు పెట్టిందని అంటే మేం తీసుకున్న ప్రతి పైసా క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ మీద పెట్టాము. తీసుకున్న ప్రతి రూపాయి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం ఖర్చు పెట్టాము, ప్రజల అవసరాలను తీర్చడం కోసం పెట్టామనే విషయాన్ని గౌరవ సభ్యులు భట్టి గారికి నేను చెప్పే ప్రయత్నం చేస్తున్నాను.

భట్టిగారు ఎంతసేపూ రాష్ట్ర అప్పులు పెరిగాయనే దాని మీదనే మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. అప్పులు పెరగడమే కాదు ఆదాయం కూడా పెరిగింది. భట్టి గారు ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. నేను గర్వంగా చెబుతున్నదేమంటే ఈ దేశంలో రాష్ట్రసొంత పన్నుల రాబడిలో దేశంలోనే అతి ఎక్కువ రాబడిని సాధించి మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని నేను చెబుతున్నది కాదు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. 2015-16 నుంచి 2020-21 మధ్య తెలంగాణ రాష్ట్రానికి పన్నుల ద్వారా వచ్చిన రాబడిలో సగటున 11.5 వృద్ధిరేటుతో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచింది. మన తరువాత రెండవ స్థానంలో 9.7 తో రెండవ స్థానంలో ఒరిస్సా రాష్ట్రం ఉంటే 9.2 శాతంతో హర్యానా రాష్ట్రం మూడవ స్థానంలో ఉన్నది. అంటే అప్పులు పెరగడమే కాదు, ఆదాయం పెరుగుదలలో కూడా దేశంలో నంబర్ వన్ స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉంది. రాష్ట్రం ఏర్పడిన నాడు దేశ జిడిపికి మన రాష్ట్రం యొక్క కాంట్రిబ్యూషన్ 4 శాతం. కానీ గడచిన ఆరేడు సంవత్సరాల కాలంలో దేశ జిడిపికి మనం సమకూరుస్తున్నది 4.9 శాతం అంటే పాయింట్ 9 శాతం మన వృద్ధి రేటును మనం సాధించుకోవడంతోబాటు దేశ జిడిపి వృద్ధికి కూడా మనం పని చేస్తున్నాము.

ఇంకొక ముఖ్యమైన పాయింట్ మనం గమనించాలి. దేశ జనాభాలో మన జనాభా 2.9 శాతం కానీ జిడిపికి మన కాంట్రిబ్యూషన్ 4.9 శాతం. మన జనాభా కంటే కూడా దేశానికి మనం ఎక్కువగా కాంట్రిబ్యూషన్ అందిస్తున్నామనే విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలి. తలసరి ఆదాయానికి సంబంధించి 2013-14లో మన రాష్ట్ర తలసరి ఆదాయం గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో లక్షా 12వేల 162 కోట్ల రూపాయలుగా ఉంటే 2022-23లో 2 లక్షల 75వేల 443 కోట్ల రూపాయలకు పెంచుకోవడం జరిగింది. అంటే దేశ తలసరి ఆదాయం కంటే మన రాష్ట్ర తలసరి ఆదాయం 84శాతం ఎక్కువగా ఉన్నది. అంటే దేశం పెర్ఫార్మ్ చేసిన దానికంటే రాష్ట్రం బాగా ఎర్ఫార్మ్ చేస్తున్నది. మన తలసరి ఆదాయం పెంచుకున్నాం, సొంత పన్నుల రాబడి పెంచుకున్నాం, మన ఆదాయ వనరులను పెంచుకున్నాం. గౌరవ ముఖ్యమంత్రి గారు సంపద పెంచిండ్రు, పేదలకు పంచిండ్రు తప్ప కేంద్ర ప్రభుత్వం మాదిరిగా మేం గద్దలకు పంచలేదు, కార్పోరేట్ కంపెనీల రుణాలను మాఫీ చేయలేదు. పెంచిన సంపదను ఈ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, రైతాంగానికి, పేదల సంక్షేమానికి, రెసిడెన్షియల్ పాఠశాలల కోసం, పేదల సంక్షేమం కోసం పంచే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేసిందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇందాక గౌరవ సభ్యులు రఘు గారు మాట్లాడుతూ, మీరు తీసుకున్న డబ్బు ఏం చేశారు, ప్రాధాన్యత లేనిదని అన్నారు కానీ మా ప్రాధాన్యత ఈ రాష్ట్రంలోని ప్రతి రైతుకు మోటర్లు కాలకుండా, ట్రాన్స్‌ఫార్మర్లు కాలకుండా 24 గంటల కరెంటునివ్వడం మా ప్రాధాన్యత. ప్రతి ఇంటికి శుద్ధి చేసిన స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడం మా ప్రాధాన్యత. ఈ రాష్ట్రంలోని రైతులు బోర్లు తవ్వి, మోటార్లు పెట్టి అప్పుల పాలు కావద్దు, ఆత్మహత్యలు చేసుకోవద్దు, ఈ రాష్ట్ర రైతాంగానికి క్రిష్ణా, గోదావరి జలాలు అందించడమే మా ప్రాధాన్యత. మరి కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్యత ఏమిటని గౌరవ సభ్యులు రఘునందన్‌రావు గారిని అడుగుతున్నాను. ఇదే కేంద్ర ప్రభుత్వం 2017–18లో 81వేల 282 కోట్ల రూపాయలు, 2018–19లో లక్షా 58వేల కోట్ల రూపాయలు కేంద్రం రెవెన్యూ వ్యయం కోసం అవుటాఫ్ బడ్జెట్ అప్పులు తీసుకున్నట్లుగా నేను చెప్పడం లేదు కాగ్ తప్పు బట్టింది. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా .. కేంద్ర ప్రభుత్వం అవుటాఫ్ బడ్జెట్‌లో చూపించకుండా FRBM బయట మీరు అప్పులు చేశారని కేంద్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేసింది. కానీ ఇదే తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ప్రతి పైసా క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ మీద ఖర్చు పెట్టింది. కానీ కేంద్ర ప్రభుత్వం తాను అవుటాఫ్ బడ్జెట్ డబ్బులు, FRBM బయట డబ్బులు బడ్జెట్‌లో చూపించకుండా రెవెన్యూ వ్యయం మీద ఖర్చు పెట్టిన

విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇలా ఒకటి, రెండు రూపాయలు కాదు గడచిన అయిదారు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం దాదాపు ఆరు లక్షల కోట్ల రూపాయలను FRBM బయట డబ్బులు తీసుకున్నది. రెవెన్యూ వ్యయం మీద కొంత ఖర్చు పెట్టారు కానీ తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆకాంక్షల కోసం ఖర్చు పెడితే దానిని తప్పు పట్టే విధంగా మాట్లాడటం సరైంది కాదని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు భట్టి గారు కూడా కొన్ని స్వీపింగ్ రిమార్క్స్ చేసే ప్రయత్నం చేశారు. వారు కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మాట్లాడారు. ఇదే శాసనసభలో అనేకమార్లు నేను చాలా స్పష్టంగా కాళేశ్వరం గురించి మాట్లాడటం జరిగింది.

2.10 ম. అధ్యక్షా, వారు కావాలంటే రికార్డ్స్ తీసి చూసుకోవచ్చు. కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ పార్టీ ఎన్ని ప్రశ్నలడిగితే అన్ని ప్రశ్నలకి సమాధానాలు చెప్పాను. ప్రాజెక్టు వ్యయం పెరిగిందని స్వీపింగ్ రిమార్క్స్ చేస్తున్నారు, అది చాలా తప్పు. నిజానికి గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క కృషితో, వారియొక్క పట్టుదలతో రాష్ట్రంలో అతి తక్కువ వ్యయం పెంచుకొని పూర్తి చేసుకున్న ప్రాజెక్టుల్లో, కాళేశ్వరం ప్రాజెక్టు ఒకటి. ఎందుకు ఈ మాట అంటున్నానంటే, గౌరవ సభ్యులు భట్టి గారు వ్రాసుకుంటే వ్రాసుకోవచ్చు, లేదంటే కాగితం పంపిస్తా చదువుకుంటే చదువుకోవచ్చు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం రూ.122కోట్లతో ప్రారంభించారు, పూర్తయ్యేసరికి దానికి రూ.1180కోట్లు ఖర్చయింది. పదింతలు పెరిగింది. అధ్యక్షా, గత కాంగ్రెస్ పార్టీ హయాంలో శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు రూపకల్పన చేసినప్పుడు రూ.40కోట్లతో ప్రారంభిస్తే, పూర్తయ్యేసరికి రూ.4,300కోట్లు అయింది. జూరాల ప్రాజెక్టును రూ.75 కోట్లతో ప్రారంభిస్తే, పూర్తయ్యేసరికి రూ.1815 కోట్లు ఖర్చయింది. పులిచింతల ప్రాజెక్టును రూ.565 కోట్లతో ప్రారంభిస్తే, పూర్తయ్యేసరికి రూ.1816కోట్లు ఖర్చయింది. సింగూరు ప్రాజెక్టును రూ.29కోట్లతో ప్రారంభిస్తే, పూర్తయ్యేసరికి రూ.170కోట్లు ఖర్చయింది. మరి ఇవన్ని ఎలా పెరిగాయి, దీనికి సమాధానం చెబుతారా? వాస్తవానికి కాళేశ్వరం ప్రాజెక్టులో మనకు ఖర్చు పెరగలేదు. తెలుసుకోవాల్సింది ఏమిటంటే, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రాణహిత-చేవెళ్లకు రూ.16,000కోట్లకు జి.ఓ. ఇచ్చింది. పనులు ప్రారంభం కాకముందే రూ.16,000కోట్లు పోయి, రూ.32,000కోట్లకు పెంచి జి.ఓ. ఇచ్చారు. రూ.32,000కోట్లను రూ.38,000 కోట్లకు పెంచారు. 2013 లో సెంట్రల్ వాటర్ కమిషన్‌కు రూ.48,000 కోట్లకు ప్రతిపాదన పంపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రూ.16,000 కోట్ల నుండి రూ.48,000కోట్లకు మూడు వంతుల వ్యయం పెంచారు. చేసిన పని ఐదు పైసలు, పెంచింది మూడు వంతులు. కానీ, టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత తెలంగాణ సోయితోని, తెలంగాణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆ రిజర్వాయిర్ల సామర్థ్యం ఆనాడు 16టిఎంసిలు ఉంటే, 142టిఎంసిల సామర్థ్యానికి పెంచుకోవడం జరిగింది. ఆరోజు కేవలం 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంగా పెట్టుకుంటే, కొత్త ఆయుకట్టు మరియు స్థిరీకరణ కలిపి మొత్తం 35లక్షల ఎకరాల సామర్థ్యానికి కాళేశ్వరం ప్రాజెక్టును పెంచుకోవడం జరిగింది. అట్లా అనేక విధాలుగా మనం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కరవు వచ్చినప్పుడు కూడా త్రాగునీటికి, సాగునీటికి, పారిశ్రామిక అవసరాల కొరకు ఇబ్బంది పడవద్దని రిజర్వాయిర్ల సామర్థ్యాన్ని పెంచుకోవడం జరిగింది. మల్లన్నసాగర్‌లో 15టిఎంసిలు, కొండపోచమ్మ సాగర్‌లో 15టిఎంసిలు, రంగనాయక సాగర్‌లో 3టిఎంసిలు, అన్నపూర్ణలో 3టిఎంసిలు ఉన్నాయి. వారు అంత కలిపితే 16టిఎంసిలే నిర్ణయించారు. 16టిఎంసిలో బ్యారేజి లోపల 5టిఎంసిలు ఉంటాయి. ఇలా ఎక్కడినుండి ఎక్కడికి పెంచామో ఒకసారి తెలుసుకొని మాట్లాడాలి. నిజానికి కొంతమంది తెలిసి, తెలియక కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధులు వృథా అయ్యాయని మాట్లాడుతున్నారు. వృథా కాదు, ఆదా అయ్యాయి. నిజంగా గౌరవ ముఖ్యమంత్రి గారు అంత పట్టుబట్టి ప్రాజెక్టును పూర్తిచేసి ఉండకపోతే కాళేశ్వరం ప్రాజెక్టు

పూర్తి చేయాలంటే ఇంకా లక్ష కోట్లు అవసరం అవుతుండేవి. నాగార్జునసాగర్‌కు, పులిచింతలకో, శ్రీరాం సాగర్‌కో, సింగూర్‌కో వారు పెంచినట్లు మేము పెంచితే, కాళేశ్వరం ప్రాజెక్టుకు పదింతలు ప్రాజెక్టు వ్యయం పెరుగుతుండేది. ఎందుకంటే, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించిన నాడు స్టీల్ ధర రూ.38,000/- ఉండేది. అదే స్టీల్ ధర ఈరోజు చూసుకుంటే రూ.71,000/- అయింది. ఇలా చూసుకుంటే, ప్రాజెక్టు వ్యయం రెట్టింపు అయేది కదా! ఆనాడు డీజిల్ ధర లీటరుకు రూ.55/- ఉంటే, ఈరోజు అది రూ.100/-కి పెరిగింది. ఆనాడు ప్రాజెక్టు నిర్మాణం కొరకు భూమి సేకరించడం జరిగింది. కానీ, ఈరోజు తెలంగాణలో ఎక్కడికి పోయినా ఇరవై లక్షలకు, ముప్పై లక్షలకు కూడా ఎకరం భూమి దొరికే పరిస్థితి లేదు. భూసేకరణ చేద్దామంటే, ధర మూడు వంతులు పెరిగింది. స్టీల్ ధర పెరిగింది, సిమెంట్ ధర పెరిగింది, డీజిల్ ధర పెరిగింది. అంటే, అత్యంత వేగంగా ప్రాజెక్టును పూర్తి చేసుకోవడం వల్ల తెలంగాణ ప్రజల ఆదాయం ఆదా అయిందనే విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలి.

కొంతమంది తెలియక స్వీపింగ్ రిమార్క్స్ చేసేటువంటి ప్రయత్నం చేస్తున్నారు. వాటిని ఇప్పటికైనా విత్‌డ్రా చేసుకుంటే మంచిది. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ధనం దుర్వినియోగం కాదు అధ్యక్షా, సద్వినియోగం అయింది. సత్వరమే ఫలితాలు అందడం వల్ల రైతుల ఆదాయం పెరిగింది. రైతుల ఆదాయం పెరగడం వల్ల మన రాష్ట్ర జిఎస్‌డిపి పెరిగింది. రాష్ట్ర జిఎస్‌డిపి పెరగడం వల్ల మన రాష్ట్ర ప్రజల యొక్క తలసరి ఆదాయం పెరిగింది. ఇది మన కళ్ల ముందు ఉన్న ఉదాహరణ. అధ్యక్షా, పండిన పంటే సాక్ష్యం కదా. తెలంగాణలో ఈరోజు ఉన్న పరిస్థితి ఏంది? ఒకనాడు బొంబాయి, బొగ్గుబాయి, దుబాయి అని మాట్లాడిన తెలంగాణలో ఈరోజు పరిస్థితి ఏమిటి? వరినాట్లు వేయాలంటే బెంగాల్ నుండి కూలీలు వస్తున్నారు. సంచులు లేపాలంటే బిహార్ నుండి హమాలీ వస్తేనే కాంట ఎక్కుతుంది, లారీ ఎక్కుతుంది, రైస్ మిల్లులో దిగే పరిస్థితి వచ్చింది. ఇది తెలంగాణ సాధించినటువంటి విజయం అనేది గౌరవ సభ్యులు గుర్తుంచుకోవాలి.

అధ్యక్షా, భట్టి గారు మాట్లాడుతూ, అప్పులు బాగా పెరిగాయి, ఇదేదో జరగరానిది జరిగింది అని చెప్పారు. అధ్యక్షా, ఇది మేము చెబుతున్న సొంత కవిత్వం కాదు. ఆర్‌బిఐ రిపోర్ట్ ఏమి చెబుతుందంటే, నిన్నటిదాకా కాంగ్రెస్ పరిపాలనలో ఉన్న పంజాబ్ రాష్ట్రం అప్పుల్లో నెంబర్ వన్‌లో ఉంది. ఎంతుందంటే, డెట్ టు జిఎస్‌డిపి రేషియోలో చూస్తే పంజాబ్ 42.5శాతం అప్పుల్లో ఉంది. తెలంగాణ విషయానికి వస్తే 23.5శాతం మాత్రమే. డెట్ టు జిఎస్‌డిపిలోపైనుండి కిందకి చూసుకుంటే తెలంగాణ 23వ సానంలో ఉంది. అంటే మనకంటే 22 రాష్ట్రాలు డెట్ టు జిఎస్‌డిపిలో ఎక్కువగా ఉన్నాయనే విషయాన్ని గౌరవ సభ్యులు భట్టి గారికి తెలియజేస్తున్నాను. ఈ పేపర్ కూడా వారికి పంపిస్తాను వారిని చూసుకోమనండి (పేపర్ పంపించడం జరిగింది).

అధ్యక్షా, ఇంకో విషయం భట్టి గారు మంచిగా వినాలి. అప్పుల విషయంలో అభివృద్ధి చెందిన దేశాలు .. జపాన్ దేశానిది డెట్ టు జిఎస్‌డిపి రేషియో 221శాతం, సింగపూర్ 155శాతం, అమెరికా 119శాతం, యుకె 103శాతం. ఇకపోతే మన భారతదేశం 55శాతం, తెలంగాణ రాష్ట్రం 23.5శాతం.

అధ్యక్షా, భట్టి గారు మరో మాట మాట్లాడారు. పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని, unhealthy అనే పదం వాడారు. unhealthy situation లో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులున్నాయని భట్టి గారు మాట్లాడారు. ఈ నివేదిక కూడా మీద్వారా భట్టి గారికి పంపిసాను అధ్యక్షా(నివేదికను సభాపతి గారికి పంపించడం జరిగింది). State Finances - A Risk Anylysis అని జూన్, 2022లో రిజర్వ్ బ్యాంక్

ఆఫ్ ఇండియా ఈ నోట్‌ను విడుదల చేసింది. ఈ నోట్‌లో మన దేశంలో అతి ఎక్కువ అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాల గురించి ప్రస్తావించడం జరిగింది. కూరుకుపోవడమే కాకుండా అప్పులు చెల్లించలేని స్థితిలో ఉన్నాయని, వారి ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఒక ఐదు రాష్ట్రాల పేర్లను కేంద్ర ప్రభుత్వం అనాలసిస్ చేసి చెప్పింది. అందులో తెలంగాణ రాష్ట్రం పేరు లేదు. ఏయే రాష్ట్రాలు ఉన్నాయంటే – బీహార్, కేరళ, పంజాబ్, రాజస్థాన్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలున్నాయి. అందులో ఇప్పుడు ఒకటి కాంగ్రెస్ పరిపాలనలో ఉన్న రాజస్థాన్ మరియు మొన్నటిదాక కాంగ్రెస్ పరిపాలనలో ఉన్న పంజాబ్. అంటే, most vulnerable States. అంటే, వారి ఆర్థిక పరిస్థితులు చాలా ఆందోళన కరంగా ఉన్నాయని చెప్పి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమగ్ర నివేదిక ఇచ్చింది, అందులో తెలంగాణ రాష్ట్రం లేదు. కానీ, భట్టి గారు మాత్రం ఇక్కడ ఏదో జరిగిపోతుంది. చాలా ఆందోళనకరంగా ఉందని చెప్పే ప్రయత్నం చేయడం కేవలం స్వీపింగ్ రిమార్క్స్‌గా, ఉద్దేశ్యపూర్వకంగా మాట్లాడినట్లే అనిపిస్తుంది.

భట్టి గారు మీకు, రాష్ట్రప్రజలకు కూడా చెప్పాల్సిన అవసరం ఉంది. కొంతమంది జాతీయ రహదారులకు లక్ష కోట్లు ఇచ్చామని చెబుతున్నారు. వాటి గురించి కూడా చెప్పాలి. ఒకాయన రైల్వేలో రూ.31,000కోట్లు ఇచ్చారని చెబుతున్నారు. వాటి కథ అంతా చెప్పాలి.

2.20 మ. ఇక్కడ ఏమి మాట్లాడినా కూడా వాస్తవాలు ఉంటాయి, రికార్డులోకి పోతాయి, ప్రజలకు కూడా ఒక క్లారిటీ ఉంటుంది. చెట్ల కింద ఎవరుపడితే వాళ్ళు ఏది పడితే అది మాట్లాడే వాళ్ళ గురించి కొంత వివరంగా చెప్పాల్సిన బాధ్యత మామీద ఉంది. అధ్యక్షా, పన్నుల విషయానికొస్తే, కేంద్రం ఏదో రాష్ట్రానికి ఇస్తుంది, కేంద్రప్రభుత్వమేదో రాష్ట్రానికి అంత ఇస్తుంది . . ఏమి ఇస్తుంది అధ్యక్షా. వివరాల్లోకి వస్తే ఈ రాష్ట్రం ఏర్పడిన నుంచీ ఇప్పటివరకు మన రాష్ట్రం నుంచి కేంద్రప్రభుత్వానికి పన్నుల రూపంలో ఇచ్చింది రూ.3,65,797 కోట్లు. కేంద్రప్రభుత్వం మన రాష్ట్రానికి తిరిగి ఇచ్చింది share in Central Taxes కావచ్చు, డివల్యూషన్‌గా మన హక్కుగా వచ్చేది కావచ్చు, సి.ఎస్.ఎస్ కావచ్చు, బి.ఆర్.జి.ఎఫ్ కావచ్చు మొత్తంగా మనకు వచ్చింది రూ.1,96,448/–కోట్లు. అంటే కేంద్రం మనకు ఇచ్చిందా, లేదా మనం కేంద్రానికి ఇచ్చామా అధ్యక్షా? ఈరోజు కేంద్రానికి ఈ రాష్ట్ర ప్రజలు ఇచ్చింది రూ.1,69,349 కోట్లు. అంటే ఈ రాష్ట్ర ప్రజలు ఇటు కేంద్రాన్ని, ఈ కేంద్రంతోపాటూ దేశంలోని అనేక ఇతర రాష్ట్రాలను సాదుతున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. కేంద్రం తెలంగాణకి ఇస్తలేదు. తెలంగాణ ప్రజలు కేంద్రానికి ఇస్తున్నారు. కేంద్రం ద్వారా ఈ దేశంలోని ఇతర రాష్ట్రాలకు నిధులు ఇస్తున్నారు మా తెలంగాణ ప్రజలు, ఈ తెలంగాణ రాష్ట్రం అని చెపుతున్నాను. ప్రతి రూపాయిలో, మనం కట్టిన పన్నులలో 53 పైసలు మనకు వస్తే, 47 పైసలు మన రాష్ట్రం కేంద్రంలోని ఇతర రాష్ట్రాలకు ఇస్తున్నది. ప్రతి రూపాయిలో మనం 47 పైసలు మనం ఈ దేశం ద్వారా ఇతర రాష్ట్రాలకు ఇస్తున్నాము. అధ్యక్షా, రఘునందన్‌గారు మాట్లాడుతూ జి.డి.పి పెరిగిందా అంటూ కొన్ని విషయాలు మాట్లాడారు. అప్పులు ఎక్కువ చేశారు అంటున్నారు. అప్పులు ఎవరు ఎక్కువ చేశారో, ప్రజల మీద భారం ఎవరు మోపారో చెప్తా అధ్యక్షా. అది చెప్పడానికంటే ముందు ఒక్క మాట చెప్పాలి. ఈ రాష్ట్రానికి నిజంగా కేంద్రప్రభుత్వం నిష్పాక్షికంగా. . . మేమేమీ మాకు మేలు చేయమని అడుగడం లేదు. మాకు హక్కుగా మాకు రావలసిన డబ్బులు, న్యాయబద్ధంగా మాకు రావలసిన డబ్బులు ఇచ్చి ఉంటే ఈరోజు ఒక లక్ష కోట్ల రూపాయలు మనం అప్పు తీసుకోవలసిన అవసరం ఉండేది కాదు. నేను ఆ వివరాలు చెపుతాను అధ్యక్షా, రఘునందన్ గారికి వీలైతే మాట్లాడి ఆ లక్షకోట్లు ఇప్పించమనండి. వారి మెడలో ఒక దండ వేస్తాము, ఈ సభ ద్వారా బిజెపి పార్టీకి కృతజ్ఞతలు కూడా చెపుతాము. ఈ లక్ష కోట్లు ఇప్పించమనండి. అధ్యక్షా, ఎఫ్.ఆర్.బి.ఎంలో ఇప్పుడు సడెన్‌గా పెట్టిన కోతలు. .. కోతలు పెడితే కేంద్రానికి

కూడా పెట్టుకోవాలి. వాళ్ళకి మాత్రం పెట్టరు, రాష్ట్రానికి మాత్రం ఏకపక్షంగా కోతలు పెట్టారు. పెడితే ప్రాస్పెక్టివ్‌గా పెట్టాలి, కానీ రెట్రాస్పెక్టివ్‌గా పెట్టారు. ఎఫ్.ఆర్.బి.ఎంలో ఏకపక్షంగా కేంద్రప్రభుత్వం పెట్టిన కోతల వల్ల ఈ సంవత్సరం రూ.15 వేల 33 కోట్ల రూపాయలు మన బడ్జెట్‌లో ప్లాన్ చేసుకున్న దానికంటే తగ్గింది. ఇది నెం.1; నెం.2- విద్యుత్ సంస్కరణలు, విద్యుత్ సంస్కరణలంటే అధ్యక్షా 0.5% మనం వదులుకున్నాము. ఇప్పుడు వాళ్ళు అంటున్నారు కదా, బావి దగ్గర మీటర్లు అవసరం లేదు. అవసరం లేకపోతే ఎందుకు ఆపారు ఈ రాష్ట్రానికి 0.5%, ఇచ్చేయొచ్చుకదా? ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కి ఏమి చెప్పారంటే - ప్రొఫార్మా వాళ్ళే రాసి పంపారు, మేము బావిల దగ్గర నూటికి నూరు శాతం మీటర్లు పెడతామని క్రింద సంతకం పెట్టి పంపండి, పంపితే 0.5% ఇస్తాము అన్నారు. మీటర్లు వద్దు అని ఎక్కడా మేము చెప్పలేదు అంటున్నారు కదా? ఇచ్చేయండి మరి 0.5%. ఆ 0.5% ఇస్తే రూ.6,104 కోట్ల రూపాయలు వస్తాయి. ఇది నెం.2; నెం.3- ఇందాక నేను చెప్పినటువంటి 15వ ఆర్థిక సంఘం మనకు 2020-21 సం.లో రికమండ్ చేసిన రూ.894 కోట్లు ఇప్పించండి. 15వ ఆర్థిక సంఘం 2021-26 ఐదు సంవత్సరాల కోసం వారు ఇచ్చిన రిపోర్టులో తెలంగాణకు రూ.5,374 కోట్లు ఇవ్వమన్నారు. ఫైనాన్స్ కమిషన్ యొక్క రికమెండేషన్లను గతంలో ఏ ప్రభుత్వం అయినా గతంలో శిరసావహించింది. దాన్ని కూడా ఒప్పుకుని ఆ రూ.5,374 కోట్లు ఇవ్వమనండి. 14వ ఆర్థిక సంఘం ద్వారా లోకల్ బాడీస్‌కి వచ్చే డ్యూస్ రూ.817 కోట్లు ఉన్నాయి, ఇవి కూడా ఇప్పించండి. పన్నులలో 42% అన్నారు, సరే జమ్మూ-కాశ్మీర్ పోయినంక 41% అయింది, రఘునందన్‌గారు చెప్పారు మేము 41% ఇచ్చామని, ఆ 41% వాటా ఇస్తే రూ.33,712 కోట్లు ఈ రాష్ట్రానికి రావాలి, ఆ రూ.33,712 కోట్లు ఇప్పించండి. విద్యుత్ బకాయిలు - నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో చెప్పారు, ఆంధ్రప్రదేశ్ నుంచి రూ.17,828 కోట్లు ఈ రాష్ట్రానికి రావాలి, దాన్ని రాష్ట్ర విభజన చట్టం హక్కుగా మన రాష్ట్రానికి రావలసింది ఇప్పించండి. 2014-15 సం.లో మన రాష్ట్ర సి.ఎస్.ఎస్ డబ్బులు తప్పుగా ఆంధ్రప్రదేశ్‌కు రూ.495 కోట్లు ఇచ్చినారు, తిరిగి ఆ రూ.495 కోట్లు ఇప్పించండి. మొన్న కేంద్ర ఆర్థిక మంత్రిగారు ఈ రాష్ట్రానికి వచ్చినపుడు మేము స్పెషల్ అసిస్టెన్స్ గ్రాంటు క్రింద రూ.1350 కోట్లు తెలంగాణకు ఇచ్చాము అని చెప్పారు, ఒక్క రూపాయి రాలేదు, ఆ రూ.1350 కోట్లు ఇప్పించండి. నీతి ఆయోగ్ సిఫారసు చేసినట్టు మిషన్ భగీరథకు రూ.19,205 కోట్లు, మిషన్ కాకతీయకు రూ.5000 కోట్లు ఇప్పించండి. ఈ మొత్తం కలిపితే తెలంగాణకు రావలసిన డబ్బు రూ.1,05,812 కోట్లు అధ్యక్షా. ఈ రూ.1,05,812 కోట్లు మన వాటాగా, మన హక్కుగా, నీతి ఆయోగ్ రికమండేషన్‌గా 42% వాటాలో భాగంగా ఇచ్చివుంటే రూ.1,05,000 కోట్ల రూపాయలు ఈ రాష్ట్రానికి ఆదాయం ఉండేదిగా అధ్యక్షా. ఈ రాష్ట్రానికి రూ.1,05,000 కోట్లు ఈరోజు మిగులు ఉండేది కదా? దీనికి కారణం కేంద్రప్రభుత్వం కాదా. ఇపుడు కేంద్రానికి తెలంగాణ ఇస్తుందా? లేదా కేంద్రం తెలంగాణకి ఇస్తుందా? ఒక్కసారి చెప్పండి. ఇవన్నీ గొంతెమ్మ కోరికలు కావు. This is a right of Telangana people. ఇది మన హక్కుగా రావలసిన డబ్బు ఇవ్వకుండా కేంద్రప్రభుత్వం మనకు చేస్తున్న అన్యాయం అధ్యక్షా. అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం చేసిన అప్పుల వల్ల ప్రజల మీద రూ.1,25,000/లు పర్‌క్యాపిటా అప్పు అయిందని గౌరవ సభ్యులు మాట్లాడారు. అయితే అధ్యక్షా అది బి.జె.పి పార్టీది, కేంద్రప్రభుత్వానిది అనబోయి రాష్ట్ర ప్రభుత్వానిది అన్నట్టున్నారు, తడబడ్డట్టు అనిపించింది, I want to correct it Sir, కేంద్రప్రభుత్వం ఈరోజు, ఈ దేశంలో చేసిన అప్పు, మన మీద ఉన్న అప్పు ఎంతంటే రూ.1,52,17,910 కోట్లు. దీన్ని కాలిక్యులేట్ చేస్తే ఈ దేశంలో ఉన్న ప్రతి పౌరుడి మీద రూ.1,25,679/ల అప్పు ఉంది. కానీ వారు ఏమన్నారంటే రూ.1,25,000/లు తెలంగాణ అప్పు ఉందని చెప్పారు. వాస్తవానికి తెలంగాణ అప్పు ఎంతంటే రూ.3,29,980 కోట్లు , దీన్ని కాలిక్యులేట్ చేస్తే రూ.94,272/లు. కానీ కేంద్రం అప్పును రాష్ట్రం యొక్క

పర్ క్యాపిటా అప్పుగా చెప్పే ప్రయత్నం గౌరవ సభ్యులు చేయడం జరిగింది.

ఇంకా చాలా విషయాలు గౌరవ సభ్యులు మాట్లాడారు. మన రాజ్యాంగం ఏమి చెప్పిందంటే అధ్యక్షా, మన భారత రాజ్యాంగంలోని తొలి అధికరణం ఏమి చెప్పిందంటే India shall be a Union of States. దేశాన్ని రాష్ట్రాల సమాఖ్యగా నిర్వచించింది. రాష్ట్రాల అభివృద్ధే దేశాల అభివృద్ధి. ప్రతి రాష్ట్రం జాతి నిర్మాణంలో ఉజ్వలమైన పాత్ర నిర్వహించాలని, నిధులు, అధికారాల వికేంద్రీకరణ జరగాలని, తద్వారా దేశ అభివృద్ధి జరగాలని మన రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. కానీ ఇపుడున్నటువంటి కేంద్రప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తిని ఏమాత్రం గౌరవించకుండా రాష్ట్రాలు, కేంద్రప్రభుత్వం యొక్క దయాదాక్షిణ్యాల మీద ఆధారపడాలని, కేంద్ర ప్రభుత్వం అనుకుంటేనే ఈ రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు సజావుగా జరగాలనేటువంటి తీరులో ఈ దేశంలో ఉండే కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది. బి.జె.పి ప్రభుత్వం యొక్క మౌలిక సిద్ధాంతం ఏమి కనపడతదంటే బలమైన కేంద్రం, బలహీనమైనటువంటి రాష్ట్రం. ఈ సిద్ధాంతాన్ని ఈరోజు ఈ కేంద్రప్రభుత్వం మన దేశంలో అమలు చేసే ప్రయత్నం చేస్తుంది. అనేక నిర్ణయాలు, ఉమ్మడి జాబితాలో ఉండేటువంటి అంశాలపైన కూడా ఏకపక్షమైనటువంటి నిర్ణయాలు. ఉదాహరణకు రైతు వ్యతిరేక చట్టాలు కానీ, విద్యుత్ సంస్కరణలు కానీ, ఎఫ్.ఆర్.బి.ఎం చట్టంలో మార్పులు గానీ, ఈరోజు ఐ.ఏ.ఎస్ అధికారులను, రాష్ట్రం యొక్క అనుమతి లేకుండా మేము ఇష్టం వచ్చినట్టు వారిని తీసుకుని పోతామని తెచ్చేటువంటి చట్టాలు గానీ, ఇలా అనేకరకాలైనటువంటి ఏకపక్ష నిర్ణయాలు ఈరోజు కేంద్రప్రభుత్వం చేస్తుంది. ఈరోజు టి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఏమి చేసిందో, కేంద్ర ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజల ముందు ఉంది అధ్యక్షా. ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం యొక్క ఎనిమిదేళ్ళ సారాంశాన్ని మూడు మాటల్లో చెప్పాలంటే సఫలం, సంక్షేమం, సామరస్యం – ఇది తెలంగాణ ప్రభుత్వం ఎనిమిదేళ్ళ పరిపాలన యొక్క తీరు అధ్యక్షా.

(అధికారపక్ష సభ్యుల హర్షధ్వానాలు)

2.30 మ. అధ్యక్షా, బీజేపీ 8 ఏళ్లపరిపాలన సారాంశం–విఫలం, విషం, విద్వేషం. ఇంతకు మించి ఇంకేమన్నా ఉందా అధ్యక్షా? ఇవ్వాళ దేశం యొక్క ఆర్థిక స్థితి క్షీణించి పోతున్నది. మన్మోహన్ సింగ్‌గారు ఈ దేశ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు దేశం యొక్క వృద్ధి రేటు 8.2 శాతం ఉంటే, ఈనాడు ఈ దేశం యొక్క వృద్ధి రేటు 5.3 శాతానికి పడిపోయింది. దాదాపు దేశం యొక్క వృద్ధి రేటు 3 శాతం పడిపోయినటువంటి పరిస్థితి అధ్యక్షా. ద్రవ్యోల్బణం అదుపు తప్పి పోయింది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు పూర్తిగా అడుగంటిపోతా ఉన్నాయి. రూపాయి విలువ అంపశయ్య మీద ఉన్నది. 2014 కంటే ముందు డాలర్‌తో పోలిస్తే, రూ.59.70 ఉండేది మన రూపాయి విలువ. కాని ఈ రోజు US డాలర్‌తో మన రూపాయిని పోలిస్తే, 80 రూపాయలకు పోయింది. అంటే 30 రూపాయలు పెరిగింది. దాని అర్థం 30 రూపాయలు డాలర్ విలువ పెరిగినట్లు. అంటే మన రూపాయి విలువ ఎంత పడిపోయిందో, ఏ రకంగా ఈ నాటి కేంద్ర ప్రభుత్వ పరిపాలన ఉందో ఇవ్వాళ దీనిని బట్టి మనం అర్థం చేసుకోవాలి. దీని వలన ఏం జరుగుతుందంటే సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజల మీద తీవ్రమైన ప్రభావం పడతుంది. దిగుమతుల మీద తీవ్రమైన ఆర్థిక ప్రభావాన్ని చూపిస్తుంది. పిల్లలు విదేశాలలో చదువుకుంటుంటే ఆ తల్లిదండ్రుల మీద రూపాయి విలువ పడిపోవడం వల్ల ఆర్థిక భారం పెరుగుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది.

ఇకపోతే ధరల పెరుగుదల. ధరలు ఎట్లా పెరుగుతున్నాయంటే రాకెట్ వేగాన్ని మించి, ఈ దేశంలో గ్యాస్, డీజిల్, పెట్రోల్ మరియు నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అసలు జీడీపీ పెరగడం లేదు. బహుశా జీడిపి డెఫినిషన్ మార్చినట్లు కనబడుతోంది. అసలు జీడీపి పెరగడం లేదు గాని, గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు మాత్రం పెరుగుతున్నయి. జీడీపి పెరుగుడు అంటే ఈ కేంద్ర ప్రభుత్వ హయాంలో గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెరగడం అన్నట్లు

తయారైపోయింది అధ్యక్షా. వీళ్లకు ప్రజల మీద ప్రేమ లేదు. నేడు గ్యాస్ ధర ఏ విధంగా పెరిగింది? ఆ నాడు UPA ప్రభుత్వ హయాంలో రూ.400 ఉన్న గ్యాస్ సిలెండర్ ఇవ్వాళ రూ.1200కి పెరిగింది. ఇవ్వాళ గ్యాస్ పొయ్యి మీద ఉండే మంట కన్నా, పెరిగిన గ్యాస్ ధరల మంట ఎక్కువ ఉన్నది. గ్యాస్ పొయ్యి మీద మంట మండితే ఆ మంట కంటే కూడా, పెరిగినటువంటి గ్యాస్ ధర మంట ఎక్కువ ఉంది. ఇవ్వాళ కొంత మంది ఫొటోలు పెట్టాలి, ఫొటోలు పెట్టాలి అంటున్నరు. మరి సిలెండర్ మీద పెట్టండి. బ్రహ్మాండంగా పెట్టుకోండి సిలెండర్ మీద, ఎవరన్నా వద్దంటున్నరా? ఎవరొద్దంటున్నరు? ఆడ ఫొటో పెట్టు, ఈడ ఫొటో పెట్టు అంటున్నరు. పెరిగిన గ్యాస్ సిలెండర్ ధర కూడా మా పుణ్యమే అని బ్రహ్మాండంగా ఫొటోలు పెట్టుకోండి. ఇంటింటికి పోతది ఆ ధర, ఇంటింటికి పోతది ఆ ఫొటో. మేము వద్దంటున్నమా? పెట్టుకోండి. మీరు పెట్టమంటే మేము పెడతాము. పెట్రోల్ బంకుల కాడ పెట్టుకోండి. ఇవ్వాళ ప్రపంచంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు బాగా తగ్గుతున్నాయి. కాని మన దేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గినటువంటి పరిస్థితి లేదు అధ్యక్షా.

ఏ రంగంలో చూసినా సరే, ఇవ్వాళ ప్రగతి తగ్గిపోతున్నట్లు కనిపిస్తున్నది. గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఇండెక్స్‌లో 180వ స్థానం అధ్యక్షా. అంటే పర్యావరణం ప్రమాదంలో పడిపోయింది. ఇవ్వాళ అదే తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టిన హరిత హారం వలన ఈ రాష్ట్రంలో ఫారెస్ట్ కవర్ 7.7 శాతం పెరిగింది అధ్యక్షా. ఇది మేం చెప్పలే. Ministry of Forest, Government of India చెప్పింది. తెలంగాణలో 7.7 శాతం ఫారెస్ట్ కవర్ పెరిగిందని.

గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 101వ స్థానం. అంటే దేశాన్ని ఆకలి రాజ్యంగా మార్చిను. World Happiness Indexలో 136వ స్థానం మన దేశంది. అంటే దేశంలో దుఃఖం పెరిగింది, సంతోషం ఆవిరైపోయింది అధ్యక్షా. World Freedom Indexలో 150వ స్థానం. Global Innovation Indexలో 46వ స్థానం. World Competitive Indexలో 43వ స్థానం, Global Gender Gap Reportలో 135వ స్థానం. ఒక అందమైన నినాదం ఇచ్చిను. బేటీ బచావొ, బేటీ పడావొ. ఇక్కడ జరుగుతుంది ఏందంటే న బేటీకొ పడారే, న బేటీకొ బచారె. ఈ దేశంలో చూస్తే నిమిషానికో అత్యాచారం జరుగుతున్నది. నిమిషానికొక హత్య జరుగుతోంది. అంతకు మించి న బేటీకి పడాయె, న బేటీకి బచాయె. కరప్షన్ అయితే చెప్పనే లేం. ఇక కరప్షన్ గురించి చెబితే అది కర్నాటకలో కరప్షన్ ఎట్లా జరుగుతుందో బీజేపి ఎమ్మెల్యేలే చెబుతున్నరు. అక్కడ కాంట్రాక్టర్లు 40 శాతం కమీషన్లు ఇవ్వలేక, ఆత్మహత్యలు చేసుకుంటున్నటువంటి పరిస్థితి మనం పత్రికల్లో చదువుతున్నాం అధ్యక్షా.

అధ్యక్షా, వీళ్లు ఎంత సేపూ మాటలు చెప్పుడే తప్ప, ఎక్కడ కూడా లేదు అధ్యక్షా. ఇండెక్స్‌లో వివరం ఇట్లుంటే, ఇక నెరవేర్చని హామీలు చెప్పాలంటే అది చాంతాడంత పొడుగుంటది. వీళ్లు నెరవేర్చని హామీల గురించి చెబితే చాంతాడంత పొడుగుంటుంది.

విదేశాల నుంచి నల్లధనం తెస్తమన్నరు....Fail. పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామన్నరు..Fail. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తమన్నరు..Fail. పెద్ద నోట్ల రద్దు .. Fail. రైతుల ఆదాయం రెట్టింపు...

(అధికార పార్టీ సభ్యులు ప్రతి అంశానికి మద్దతుగా Fail, Fail అంటూ నినదించారు)

MSMEలకు గంట లోపు రుణాలు.. Fail, అర్హులందరికీ ఇళ్లు ... Fail. Make in India.. Fail. పటిష్టమైన లోకపాల్ బిల్లు . Fail. గంగానది ప్రక్షాళన ... Fail. నదుల అనుసంధానం .. Fail. టెర్రరిజం కూకటివేళ్లతో పెకిలిస్తాం .. Fail. బుల్లెట్ ట్రైన్... Fail. హర్ ఘర్ కో జల్.... Fail. ఇలా అన్నింటిలో ఫెయిల్, ఫెయిల్ తప్ప, వీళ్లు చేసింది ఒక్కటి కూడా లేదు అధ్యక్షా. ఉత్త మాటలు తప్ప, భ్రమ పెట్టడం తప్ప ఒక్కటి కూడా లేదు. ఇక ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం. నిన్న భట్టిగారు చెప్పారు ఆనాడు ఇదే శాసన సభలో విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అని పోరాడి,

సాధించుకున్నటువంటి విశాఖ ఉక్కును తుక్కుగా అమ్మి పారేశారు ఇవ్వాళ. ఈ దేశంలో 23 ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి పారేశారు. అడ్డికి పావు సేరు లెక్కన ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి, ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నటువంటి ప్రభుత్వం కేంద్రం ప్రభుత్వం అధ్యక్షా.

కాని మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ప్రభుత్వ రంగ సంస్థలు బలపడాలని ఈ రాష్ట్రంలో వివిధ ఆర్డర్లను బీహెచ్ఇఎల్‌కి ఇచ్చినాము అధ్యక్షా. అది మన సంస్కారం, అది మన దేశ భక్తికి చిహ్నం అధ్యక్షా. కాని అమ్మి పారేయడం బీజేపి మార్క్ సిద్ధాంతం. బీజేపి మార్కు దేశ భక్తి. వాళ్ల దేశ భక్తి ఏందంటే దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం. ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టడం. ఇది బీజేపి మార్కు దేశ భక్తి అధ్యక్షా.

కాని తెలంగాణ దేశ భక్తి, ఈ తెలంగాణ ప్రభుత్వం ఆర్డర్లను ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చి, బీహెచ్ఇఎల్ వంటి సంస్థలను బలోపేతం చేయడం టీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతం, తెలంగాణ ప్రజల సిద్ధాంతం. తెలంగాణ ప్రభుత్వం యొక్క సిద్ధాంతం. పాలిచ్చే ఆవును ఎనకటికి ఎవడో కోతకి అమ్మిండట. ఇవ్వాళ ఈ కేంద్ర ప్రభుత్వ పద్ధతి కూడా గట్లే ఉంది. ఇవ్వాళ LIC అనేది దేశానికే బీమా సంస్కృతి నేర్పిన, ప్రపంచంలోనే అతి పెద్ద బీమా సంస్థ మన LIC. మనకి గర్వకారణం. అటువంటి LICని, కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వాలకి ఇబ్బడి,ముబ్బడిగా నిధులు సమకూరుస్తున్న సంస్థ LIC. పాలిచ్చే బర్రెని కోతకి అమ్మినట్లు, ఎవరన్నా LICని అమ్ముతరా అధ్యక్షా? ఆ LICని అమ్మకం పెట్టారు అధ్యక్షా. మీరు ఎంతసేపు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం, ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టడం ఇది ఈ బీజేపి మార్కు సిద్ధాంతంగా ఉంది అధ్యక్షా. ఇదంతా కూడా వైఫల్యాల చరిత్ర. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చడానికి విద్వేష రాజకీయాలతో ప్రజలను విభజించే ప్రయత్నం చేస్తున్నారు. జనరల్‌గా అధికారంలో ఉన్న పార్టీ ప్రజల్లోకి పోతే ఏం చెబుతరు అధ్యక్షా? మేమీ అభివృద్ధి కార్యక్రమాలు చేసినం, మేమీ సంక్షేమ కార్యక్రమాలు చేసినం, దేశంలో ఈ గుణాత్మకమైన మార్పుని తీసుకువచ్చాం, తిరిగి మమ్మల్ని గెలిపించండి అని చెప్పి ఏ రాజకీయ పార్టీ అయినా, అధికారంలో ఉన్న ఏ పార్టీ అయినా జనరల్‌గా మాట్లాడుతుంటారు అధ్యక్షా.

కాని దురదృష్టం ఏమిటంటే ఇవ్వాళ కేంద్రంలో ఉండే బీజేపి ప్రభుత్వం దీపావళి వర్సెస్ రంజాన్ అని, ఇండియా వర్సెస్ పాకిస్తాన్ అని, స్మశానం వర్సెస్ కబరస్తాన్ అని, 80 వర్సెస్ 20 అని ఇదేవరన్నా మాట్లాడతారా అధ్యక్షా? ఇవా ఒక బాధ్యతాయుతమైన ప్రభుత్వం ఇచ్చే నినాదాలు? ఇవా ఒక బాధ్యతాయుతమైన పార్టీ ఇచ్చే నినాదాలు?

ఇవ్వాళ టిఆర్ఎస్ ప్రభుత్వం ఉంది అధ్యక్షా. మేము ఏం చేస్తాం అంటే పచ్చని పంటలు పండాలని పరితపించే ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. కాని మతం మంటలు పెట్టాలని ప్రయత్నం చేసేటటువంటి ప్రభుత్వం ఇవ్వాళ బీజేపి ప్రభుత్వం అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రిగారు మిషన్ కాకతీయతో, మిషన్ కాళేశ్వరంతో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి, సత్వరంగా పాలమూరు పూర్తి చేయాలి, సీతారామ పూర్తి చేయాలి, ఈ పొలాలకు నీళ్లు అందించాలి, బంగారం లాంటి పంటలు పండించాలని టిఆర్ఎస్ పార్టీ పరితపిస్తుంటే, మత ఘర్షణలలో తలలు పగిలి రక్తం పారించాలనేటటువంటి ప్రయత్నం కొన్ని పార్టీలు చేస్తా ఉన్నాయి అధ్యక్షా.

2.40 మ. ఈ పంట పొలాలలో గోదావరి, కృష్ణా నీళ్లు పారాలి,కానీ రక్తాలు పారితే మన ప్రజలు బ్రతుకుతారా అనే విషయాన్ని ఒక్కసారి వాళ్లు ఆలోచించాలని నేను కోరుతున్నాను. అందుకే ఈ మధ్య గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఒక చర్చను లేవదీశారు. ప్రజల మధ్య ఒక చర్చను పెట్టారు. పచ్చని పంటల తెలంగాణ కావాలా? మత పిచ్చి మంటల తెలంగాణ కావాలా అని ముఖ్యమంత్రిగారు ఈ మధ్య ఒక చర్చ పెట్టారు. ఈ రాష్ట్రంలోని మేధావులు, బుద్ధిజీవులు, ఉద్యోగులు, కవులు, కళాకారులు, రచయితలు మహిళలు, విద్యార్థులు, ప్రతిఒక్కరూ ఈ రాష్ట్రం ఎలా అభివృద్ధి జరగాలి, ఎటువైపు వెళ్లాలి అనే విషయాన్ని ఆలోచించాలి. పచ్చని పంటలు పండే తెలంగాణ కావాలా, శాంతి భద్రతతో భాయీ భాయీ అని అన్నదమ్ములలాగా కలిసిమెలిసి ఉండే

తెలంగాణ కావాలా! మన స్వంత నిధుల వృద్ధి రేటులో నెం.1గా ఉండే తెలంగాణ ఈ రకంగా ముందు ఉండాలా, మరి మతవిద్వేషాలతో ఈ రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడాలా అనే విషయాన్ని ఈ రాష్ట్రంలోని ప్రజలందరూ ఆలోచించాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు చెప్పినట్లు వారు ఎక్కడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ రాష్ట్రం ఆర్థిక వనరులను పెంచుకోవడంలో దేశంలో మొదటిస్థానంలో ఉన్నది. తీసుకున్న అప్పులు ఏ ఒక్క సంవత్సరం కూడా ఒక్క రూపాయి కూడా మనం బకాయి పడకుండా సకాలంలో అప్పులు చెల్లిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఏ ఒక్క సంస్థకు కూడా తీసుకున్న అప్పులు సకాలంలో కట్టకుండా వాయిదా ఒక్క రోజు కూడా పెట్టిన ప్రభుత్వం కాదు. అంటే we are well within our limits. మనం బ్రహ్మాండంగా సత్వర ఫలితాలు ఇచ్చాము. మిషన్ భగీరథ త్వరితగతిన పూర్తి చేసుకోవడం వల్ల మనం ఖర్చును బాగా తగ్గించాము. ప్రజలకు వెంటనే ఫలితాలు ఇచ్చాము. ఆ ఫలితాల ఫలితమే జిడిపి పెరుగుదల, తలసరి ఆదాయం పెరుగుదల, ప్రజల యొక్క జీవన స్థితిగతుల్లో మెరుగుదల అని చెప్పవచ్చు. నేడు రాష్ట్రంలో ఫ్లోరైడ్ తగ్గి బ్రహ్మాండంగా ప్రజలు చక్కగా శుద్ధిచేసిన తాగునీరు త్రాగుతున్నారు. గతంలో వర్షాకాలం వచ్చిదంటే సీజనల్ వ్యాధులతో ఖమ్మం, అదిలాబాద్ జిల్లాల్లో ప్రజలు చనిపోయే పరిస్థితి ఉండేది. నేడు ఆ పరిస్థితులు లేవు. మిషన్ భగీరథ వల్ల, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వల్ల చాలా వరకు సీజనల్ వ్యాధులను తగ్గించుకోగలిగాము. అంటే మనం తీసుకున్న ప్రతి పైసా, ప్రతి రూపాయి కూడా సద్వినియోగమై ఈ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడింది. ఈ రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడడానికి ఉపయోగపడ్డాయి. కానీ దురదృష్టవశాత్తు కేంద్రప్రభుత్వం మాత్రం ఎఫ్ఆర్బిఎమ్ చట్టం అమలులో ఈ రాష్ట్రానికి అన్యాయం చేస్తుంది, రాష్ట్రాలు బలహీనపడే విధంగా వ్యవహరిస్తున్నది. ద్వంద్వ నీతిని అవలంభిస్తున్నది. తనకో నీతి, రాష్ట్రాలకో నీతి అన్నట్లు వ్యవహరిస్తోంది. కేంద్రం చేస్తే ఒప్పు, రాష్ట్రాలు చేస్తే తప్పు అనే రీతిలో వ్యవహరిస్తోందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

శ్రీ ఎమ్.రఘునందన్ రావు :- అధ్యక్షా, ఆర్థిక సంఘాలను రద్దు చేసిన తర్వాత.....

మిస్టర్ స్పీకర్ :- రఘునందన్‌గారూ don't make speech. ఇది క్లారిఫికేషన్ మాత్రమే.

శ్రీ ఎమ్.రఘునందన్ రావు :- అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడిన విషయానికి కన్‌ఫైన్ అయి చెబుతాను. నీతి ఆయోగ్ లోపల గౌరవ ప్రధానమంత్రిగారు ముఖ్యమంత్రులందరు సమక్షంలో చెప్పిన విషయమేమంటే, అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే ఈ దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుంది. టీమిండియా కెప్టెన్‌గా నేను నాతోపాటు 28రాష్ట్రాలు కూడా సమానంగా అభివృద్ధి చెందాలని నరేంద్రమోడీ గారు కోరుకున్నారు తప్ప ఎక్కడా రాష్ట్రాలు బలహీనంగా ఉండాలి, కేంద్రాలు బలంగా ఉండాలని కోరుకోలేదు. 28రాష్ట్రాలతోపాటు భారతప్రభుత్వం సమానమైన రీతిలో అభివృద్ధి చెందడమే మా లక్ష్యమని టీమిండియా కెప్టెన్‌గా నరేంద్రమోడీగారు నీతి ఆయోగ్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యమంత్రులందరి ముందు చెప్పారనే విషయాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మంత్రిగారు మరో మాట అన్నారు. విద్వేషాలు, విషము, అగ్ని మీరు విరజిమ్ముతున్నారని చెప్పారు. కేంద్రప్రభుత్వం స్లోగన్ సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ అని చెప్పారు కాబట్టే భారతీయ జనతా పార్టీ 273 నుంచి 303కి పార్లమెంటు సభ్యులను పెంచుకోగలిగింది. వారు చెప్పిన మత ఘర్షణలు భైంసాలో ఎందుకు జరిగాయో సమాధానం ఆలోచించుకుంటే బాగుంటుంది. మేము సర్వమత సౌభ్రాతృత్వం కోసం పని చేస్తున్నాము తప్ప ఎక్కడ కూడా నరేంద్రమోడీ గారు ప్రధానమంత్రి అయిన 2014 మే నుంచి ఈ రోజు వరకు మత ఘర్షణలు జరగలేదు. వారు పదేపదే చెబుతున్నారు. భారతదేశానికి ఆదాయం ఇచ్చే రాష్ట్రాల్లో ఐదవస్థానంలో ప్రపంచంలో మీరు కావాలంటే ఏ

గణాంకాలు తీసుకున్నా మా ఆర్‌బిఐ చెప్పిన లెక్కల్లో ఉందని చెప్పారు. అంత గొప్పగా పన్నులు కడుతూ, అంతగొప్పగా ఆదాయాలు సమకూర్చుకుంటున్న రాష్ట్రం మూడు లక్షల ఇరవై తొమ్మిది వేల కోట్ల రూపాయలు అప్పుల వైపు ఎందుకు పోవల్సిందో కూడా గౌరవ మంత్రిగారు తెలియజేస్తే ఇంకా బాగుండేది. భారతదేశం నరేంద్రమోడీ గారి నాయకత్వంలో ప్రపంచంలో ఉన్న 192 దేశాల్లో తన ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకొని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ఎదిగినమాట వాస్తవం. వారు ఎంత సేపు మేము మూడు లక్షల యాభై ఆరు వేల కోట్లు కేంద్రానికి పంపించాము, మాకు తిరిగి లక్షా తొంభై ఆరు వేల కోట్లు మాత్రమే వచ్చాయని చెబుతున్నారు. నేషనల్ హైవేస్‌కి, రైల్వేస్‌కి వచ్చినవి చెప్పడం లేదు. అనేక కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన నిధులు గణాంకాలను మీరు ఒక్క నిమిషం అవకాశం ఇస్తే దయ ఉంచి మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లదలచుకున్నాను. వెనుకబడిన జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేసేటువంటి పరిశ్రమల్లో ఏర్పాటు చేసే కొత్త యంత్రాల మీద గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం 20శాతం సబ్సిడీ ఇస్తే ఇప్పుడు ఆ సబ్సిడీని 35శాతానికి పెంచి పరిశ్రమల స్థాపన కోసం కేంద్రప్రభుత్వం సహాయం చేస్తున్న మాట వాస్తవమనేది నేను మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. తెలంగాణలో వెనుకబడిన 9జిల్లాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం. ఇప్పటికి రూ. 2,250కోటను కేంద్రప్రభుత్వం విడుదల చేసింది. గత సంవత్సరం యుసిలు సమర్పించిన తర్వాత నీతి ఆయోగ్ మరో రూ.450కోట్లను గత సంవత్సరమే రిలీజ్ చేసిందనే విషయాన్ని మీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకొస్తున్నాను. గత ఆరు సంవత్సరాల్లో తెలంగాణకు ఆహార సబ్సిడీ క్రింద రూ.26765కోట్లు కేంద్రప్రభుత్వం విడుదల చేసింది. జిఎస్‌టి పరిహారం క్రింద తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకు రూ.2,379కోట్లను కేంద్రప్రభుత్వం ఈ రాష్ట్రానికి విడుదల చేసింది. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా తెలంగాణకు ఇప్పటిదాక.....

మిస్టర్ స్పీకర్ :- రఘునందన్‌గారూ, మంత్రిగారు చెప్పిన దానికి మీరు క్లారిఫికేషన్ అడగకుండా స్పీచ్ ఇస్తే ఎట్లా? మంత్రిగారు సమాచారం మొత్తం ఇచ్చారు. భట్టిగారూ మాట్లాడండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ఎఫ్‌ఆర్‌బిఎమ్ మీద మనం షార్ట్ డిస్కషన్ పెట్టుకున్నాము. మేము లేవనెత్తిన అంశాలు ఆర్థికశాఖ మాత్యుల వారు ....

(కొంత మంది అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER :- Please no running commentary. I am requesting both sides.. no running commentary.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఎఫ్‌ఆర్‌బిఎమ్ యాక్ట్ వల్ల ఈ మధ్య కాలంలో కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం retrospective గా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అప్పులు గ్యారంటీస్‌లను రెండింటిని కలిపి ఎఫ్‌ఆర్‌బిఎమ్ లిమిట్ దాటారు కాబట్టి మీకు అప్పులు తీసుకోవడానికి లిమిట్ పెడుతున్నాము ఆ పర్సంటేజ్ లోపల మీరు ఉండాలని వారు చెప్పిన మాట వాస్తవమా కాదా? దానికి సంబంధించి ఈ రాష్ట్ర బడ్జెట్‌లోనే దాదాపు 15వేల కోట్ల రూపాయలు అప్పులు రావాల్సింది పుట్టకపోతున్నాయి దాని వల్ల వాళ్లు కోత విధించారని చెబుతున్నారు. బడ్జెట్‌లో కేటాయించిన 15వేల కోట్ల రూపాయలు ఎక్కడో ఒక చోట మీరు కోత పెట్టాల్సిందే . అసలే మీరు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నాకు తెలిసి 40శాతం ఆదాయమే ఉండదు. దానికి తోడు మరో 15వేల కోట్ల రూపాయలు వాళ్లు కోత పెడితే అంతిమంగా మీరు చెప్పింది అసలు ఈ రాష్ట్రంలో అమలు జరుగుతాయా లేదా? only salaries and establishment కి మీ బడ్జెట్ సరిపోతుందేమో అని నా అనుమానం. రెండవ మరో ప్రధానమైన అంశమేమంటే retrospective గా కోత పెట్టడం వల్ల మీరు ఏ కార్పోరేషన్ల పేరు మీదయితే అప్పులు కోసం వెళ్లారో అవి వస్తాయని ఆశపడి మీరు ప్రాజెక్టులు కంటిన్యూ చేద్దామనుకుంటున్నారా? దీని వల్ల ఆ ప్రాజెక్టుల

పైన ఆదాయం రాకపోవడం వల్ల పనులు ఆగిపోతున్నాయా? లేవా? అలా ఆగిపోతే రాష్ట్రానికి ఇబ్బంది ఉందా? లేదా? అనే విషయాన్ని మంత్రిగారు చెప్పాలని నేను కోరుతున్నాను.

2.50 మ. హరీష్‌రావు గారు ఇంకో మాట కూడా చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అప్పుల వల్ల ఈ దేశంలో ఉన్న ప్రతి వ్యక్తి పైన లక్ష 25 వేల రూపాయల భారం పడుతుందని, అందులో తెలంగాణ ప్రజల పైన కూడా భారం పడుతుందని వారు అన్నారు. దానితోపాటు తెలంగాణ రాష్ట్రానికి తీసుకువచ్చిన అప్పుల వల్ల మరో 95 వేల రూపాయల భారం పడుతుందని చెబుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలపైన రూ.2.20 లక్షలు ప్రతి వ్యక్తి పైన భారం వేశారు. ఇది చాలా బాధాకరం. నిన్నటి వరకు ఒక లక్ష 25 వేల రూపాయలే అనుకున్నాం. మీరు చెప్పిన లెక్క చూస్తుంటే రూ.2.20 లక్షలు దాటింది. ఇది ఇంకా ప్రమాదకరం. ఇద్దరూ కలిసి ఇలా ఎడాపెడా బాదేస్తా ఉంటే ఇది కరెక్ట్ కాదు సార్. నేను వారికి ఏమి చెప్పదలచుకున్నానంటే, తెలంగాణ రాష్ట్ర ఆశయాలు, లక్ష్యాలు నెరవేరే విధంగా బడ్జెట్ ప్లాన్ ఉండాలని కోరితే, హరీష్ రావు గారు తెలంగాణ రాష్ట్రాన్ని వదలి పెట్టి, ప్రపంచ వ్యవహారమంతా చెప్పారు. ఈ ప్రపంచంలో ఉన్న అన్ని దేశాల యొక్క లెక్కలన్నీ చెప్పుకుంటూ వచ్చారు. నేను వారికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. అధ్యక్షా, మీరు ఎవరికైనా మైక్ ఇవ్వండీ గాని, వారికి మైక్ ఇస్తే అసలు విషయం వదిలి పెట్టి మొత్తం అన్ని విషయాలు చెప్పేస్తారు. ఇంకొకరి మాట వినే పరిస్థితి ఉండదు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ ఎఫ్ఆర్‌బిఎం రిస్ట్రిక్షన్ వల్ల.... గతంలో రాష్ట్రప్రభుత్వం నేరుగా తెచ్చే అప్పులు, ఇన్ డైరెక్ట్‌గా తీసుకువచ్చే గ్యారంటీస్, సెపరేట్‌గా ఉన్నప్పుడు ఒక వెసులుబాటు ఉండేది. ఇప్పుడు రెండింటిని కలిపి దాని లిమిట్‌లోనే చూపిస్తాం, అది 4.5 శాతం దాటకుండా ఉండాలి, దాటింది కాబట్టి మేము కోత పెడుతున్నామన్న మాట వాస్తవమా, కాదా? అలా కోత పెడితే రాష్ట్రానికి ఇబ్బందవుతుందా, లేదా? 3 శాతం దాటిన తర్వాత 15వేల రూపాయల కోతనా, 4.5 శాతం దాటిన తర్వాత 15 వేల రూపాయల కోతనా? 4.5 శాతానికి 15వేల రూపాయల కోత విధిస్తే.. కోవిడ్ వల్ల ద్రవ్యలోటు 4.5 శాతం పెంచి, కరోన తగ్గిన తర్వాత దాన్ని 3 శాతానికి తీసుకువచ్చారు. వాస్తవంగా తీసుకువస్తే అది ఎంత కోతకు పోతుందో తెలియదు. కాబట్టి ఈ విషయాల గురించి వారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇవి కాకుండా ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి కూడా చెప్పారు. ఆ ప్రాజెక్టుల మీద మీరు అప్పులు తెచ్చారా, లేదా? ఆన్ గోయింగ్ అప్పుల్లో కోత పడుతుందా, లేదా?

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు రఘునందన్‌రావు గారు మాట్లాడుతూ, మా బిజెపి ప్రభుత్వ సిద్ధాంతం 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్' అన్నారు. అందమైన మాటలు చెబుతారు గాని ఆచరణలో మాత్రం పూర్తిగా దానికి విరుద్ధంగా ఉన్నది. సబ్‌కా సాత్ కాదు అధ్యక్షా, సబ్‌కో దియా హాత్, సబ్‌మే లాయా అవిశ్వాస్. వీళ్లు చేసిందేమి లేదు. వీళ్ల పరిపాలనలో సబ్‌కా సత్యనాశ్ హోగయా. ఎందుకంటే, ఎవరు బాగుపడ్డరు, ఒకటి చెప్పండి అధ్యక్షా? ఈ దేశంలో రైతులు బాగుపడ్డరా? విద్యార్థులు బాగుపడ్డరా? ఉద్యోగులు బాగుపడ్డరా? మహిళలు బాగుపడ్డరా? కార్మికులు బాగుపడ్డరా? కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ఈ ఎనిమిదేండ్ల పరిపాలనలో ఏ వర్గానికి ఏమి చేసింది? దేశంలోని రైతులను మొత్తం రోడ్డు మీద వేసి 13 నెలలు ఢిల్లీ నడి వీధుల్లో చలికి, ఎండకు, వానకు ఇబ్బందులు పెట్టి రైతుల ఉసురు పోసిన ప్రభుత్వం కాదా అధ్యక్షా బిజెపి ప్రభుత్వం. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అంటే రైతులను ఢిల్లీ నడి వీధుల్లో 13 నెలల పాటు ఎండకు, వానకు, చలికి ఇబ్బందులు పెట్టడం సబ్‌కా వికాసా అధ్యక్షా? ఏం వికాస్ అధ్యక్షా? వారు వెనుకబడిన సంక్షేమ నిధి గురించి మాట్లాడారు. నేను, మా ఆర్థిక శాఖ కార్యదర్శి గారు జిఎస్‌టి మీటింగ్‌కి వెళ్లినప్పుడు, ప్రతీసారి కేంద్ర మంత్రి గారికి గుర్తు చేశాం. ఇప్పటికి మూడు సంవత్సరాలైంది. రూ.1350 కోట్లు వెనుకబడిన జిల్లాల సంక్షేమ నిధి క్రింద ఈ రాష్ట్రానికి డబ్బు ఇవ్వడం లేదు. This is the third year. ఒక వంద ఉత్తరాలు రాసి ఉంటాం. మూడుసార్లు స్వయంగా కలిసి రిక్వెస్ట్ చేశాం. రూ.1350 కోట్లు వెనుకబడిన జిల్లాల

సంక్షేమ నిధి డబ్బులు కేంద్రం పెండింగ్‌లో పెట్టింది, ఈ రాష్ట్రాన్ని ఇబ్బంది పెడతా ఉంది. జిఎస్‌టి పరిహారం గురించి మాట్లాడితే నేను ఏమి చేయాలి అధ్యక్షా? అసలు జిఎస్‌టి పరిహారం కేంద్రం ఇచ్చేదేంది? It is our right. One Nation - One Tax అని మనం కొంత నష్టపోయి, కోల్పోయి దేశం కోసం VAT ను కేంద్ర ప్రభుత్వంలో జిఎస్‌టిలో కలిపాం. నిజానికి VAT గాని ఉండి ఉంటే ఈ రాష్ట్రం ఎక్కువ ఆదాయం పొంది ఉండేది. దేశం కోసం, దేశ భవిష్యత్తు కోసం మనం కొంత నష్టపోయి కూడా జిఎస్‌టిలో కలిశాం. వాళ్లు ఇచ్చేదేమి లేదు. In fact Telangana has lost. నష్టం జరిగింది. హక్కుగా రావల్సినది ఇచ్చింది కూడా అప్పు తెచ్చుకోమన్నారు. ఇందులో అది కూడా ఉంది. అప్పు తెచ్చుకోండి, మీ ఎఫ్ఆర్‌బిఎం లిమిట్ పెంచుతాం అని అప్పు తెచ్చి రాష్ట్ర అప్పుల్లో కలిపి జిసిటి compensation ఇచ్చారు. నిజానికి ఇది మన పన్నుల రాబడి. మనం దేశంతో కలిసిన దానికి, దేశం మేలుకోసం కృషి చేసిన దానికి అప్పుగా మన రాష్ట్ర ఖాతాలో జమ అయింది. ఇది కూడా ఇచ్చామంటే ఇక నేను ఏమి చెప్పాలి అధ్యక్షా? ఇది ఇచ్చుడా? This is the right of our Telangana. ఇది మన పన్నులు, వాళ్లు ఇచ్చేదేమి లేదు. ఇచ్చిన పన్నులు అప్పుగా తెచ్చుకోమన్నారు. ఇది కూడా ఇచ్చామని గౌరవ సభ్యులు మాట్లాడితే అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. ఉన్న మోడల్ స్కూల్స్ ఎత్తి వేశారు, BRGF ఎత్తి వేశారు, అన్నీ ఎత్తేసుడు తప్ప ఇచ్చింది ఏమి లేదు. గౌరవ సభ్యులు కొద్దిగా దాన్ని తెలుసుకొని మాట్లాడితే మంచిది.

గౌరవనీయులు భట్టిగారు మాట్లాడి, బయటకు పోయినట్లు ఉన్నారు. నేనేదో వేరే విషయాలు మాట్లాడనని వారన్నారు. Comparison లో ఒకటి, రెండుసార్లు చెప్పాను గాని రాష్ట్రానికి సంబంధించినవి మరొకసారి చెపుదామని అనుకున్నాను. కాని ఆయన బయటికి వెళ్లారు. కేంద్ర ప్రభుత్వం లక్షా ఐదు వేల కోట్ల రూపాయలు దేంట్లో ఎంతెంత ఇవ్వాలో చెప్పాను. ఇది మన రాష్ట్రానికి సంబంధించిన ముచ్చట. 14వ ఆర్థిక సంఘం ఎంత, 15వ ఆర్థిక సంఘం ఎంత, నీతి ఆయోగ్ చెప్పిన దాని ప్రకారం ఎంత, విద్యుత్తు బకాయిల్లో ఎ.పి. ఎంత ఇవ్వాలి, Special Assistance Grant ఎంత అని నేను మన రాష్ట్రానికి సంబంధించిన లెక్కలు రూ.1,5812 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇవ్వవలసి ఉంది. అవి వచ్చి ఉంటే, ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి రాష్ట్రానికి ఉండకపోతుండే అని చెప్పే ప్రయత్నం చేశాను. కాళేశ్వరం గురించి మాట్లాడితే, డబ్బులు వృధా కాలేదు, ఆదా అయింది, మీ హయాంలో ప్రాజెక్టుల కాస్ట్‌లు ఎంతెంత పెరిగాయో చెప్పే ప్రయత్నం చేశాను. 42 శాతం పన్నుల వాటా ఇచ్చామంటే, ఇవ్వలేదు 42 శాతం కరెక్టుగా ఇచ్చి ఉంటే రూ.33,712 కోట్లు ఈ రాష్ట్రానికి సమకూర్చి ఉంటుండే అని నేను చెప్పే ప్రయత్నం చేశాను.

వారు ఇంకా కొన్ని విషయాలు అడిగారు. ఈ ప్రోగ్రాం అమలవుతుందా, లేదా సడెన్‌గా కేంద్ర ప్రభుత్వం కట్ చేసింది కదా, how do you manage your finances అని అడిగే ప్రయత్నం చేశారు. సరే, అది మంచి ప్రశ్న. వారు అడగడం సబబే. దానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రజల మీద పన్నులు వేయకుండా ప్రత్యామ్నాయ రాబడుల మీద మేము ప్రత్యేకంగా దృష్టి పెట్టాం. దాని మీద ఒక క్యాబినెట్ సబ్ కమిటీ, ఒక ఆఫీసర్స్ కమిటీ వేశారు. ప్రజల మీద ఎలాంటి భారం పడకుండా ఎక్కడెక్కడ మన రాష్ట్రానికి నిధులు సమకూర్చుకోవచ్చు, ఎక్కడెక్కడ మనం ఆదాయాన్ని పెంచుకోవచ్చు అనే దానిమీద మేము ప్రయత్నం చేస్తున్నాం. ఇవ్వాళ కేంద్రం డబ్బులు ఇవ్వకపోయినా మనం మిషన్ భగీరథ పూర్తి చేసుకున్నాం, కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసుకున్నాం, మిషన్ కాకతీయ లాంటి కార్యక్రమాలు చేసుకున్నాం. సరే, కేంద్రం ఎన్ని రకాలుగా ఇబ్బంది పెట్టినా ఇవ్వాళ అద్భుతంగా మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకు పోతున్నాం. ఇప్పుడు కూడా వాళ్లు కోతలు పెట్టినా, కొంత ప్రత్యామ్నాయ అవకాశాల మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టి దాన్ని ముందుకు తీసుకొని పోతున్నాం.

3.00 మ. అయితే మరొక విషయం గౌరవ సభ్యులు భట్టిగారు గమనించాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు పోరాడి తమ ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన

నాయకుడు. కేసీఆర్‌గారి కంటే తెలంగాణ రాష్ట్ర ప్రజల బాగోగులపై వేరొకరికి అంత పట్టింపు ఉంటుందని నేను అనుకోను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఏ నిర్ణయం తీసుకున్నా ఆచితూచి ఒకటికి పదిసార్లు రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకుంటారు. దానికి ఒక చిన్న ఉదాహరణ చెప్పి నేను ముగిస్తాను. 0.5శాతం ఎఫ్‌ఆర్‌బీఎం మీరు విద్యుత్తు సంస్కరణలకు సంతకం పెడితే ఆరువేల కోట్లు ఇస్తామని చెప్పారు. ఆరువేల కోట్ల రూపాయలు వస్తే టక్కున తెచ్చుకునే వాళ్లము కదా. మొత్తం ఐదు సంవత్సరాలకు ముప్పైవేల కోట్ల రూపాయలు వచ్చే డబ్బుని కూడా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు వదులుకున్నారంటే మాకు బాధ్యత ఉంది. రైతులపై ప్రేమ ఉంది కనుక రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముప్పైవేల కోట్ల రూపాయలు వదులుకున్నాము. నిజంగా డబ్బులే ముఖ్యమని అనుకుంటే పక్క రాష్ట్రం వారు సంతకం పెట్టలేదా? నిన్న ముఖ్యమంత్రిగారు చూపించారు కదా, శ్రీకాకుళంలో బావుల దగ్గర మీటర్లు పెట్టే ఫోటోలు చూపించారు కదా, పక్క రాష్ట్రం వారు పోయిన సంవత్సరమే విద్యుత్తు సంస్కరణలపై సంతకం పెట్టి 0.5శాతం తెచ్చుకున్నారు. ఈసారి కూడా 0.5శాతం తెచ్చుకున్నారు. కానీ మనం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పోయినసారి ఆరువేల కోట్లు, ఈసారి ఆరువేల కోట్లు అంటే పన్నెండు వేల కోట్ల రూపాయలు అంటే ఈ రాష్ట్ర రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వదులుకున్నాము. మాకు డబ్బుల కంటే రాష్ట్ర రైతుల ప్రయోజనాలు ముఖ్యమని ఇప్పటికే పన్నెండు వేల కోట్లు వదులుకున్నాం, మొత్తం ఐదు సంవత్సరాల కాలంలో ముప్పైవేల కోట్ల రూపాయలు వదులుకుంటున్నాము. గౌరవ సభ్యులు ఆ విషయాన్ని గమనించాలి. మీరు ఎలా పడితే అలా ఇబ్బడిముబ్బడిగా డబ్బులు తెస్తున్నామంటే, ఎలా పడితే అలా తీసుకురావడం లేదు. ఎలా పడితే అలా తేవాలంటే పక్క రాష్ట్రంలాగే సంతకం పెట్టి ఇప్పటికే 12వేల కోట్ల రూపాయలు తెచ్చేవాళ్లము. కానీ మాకు రైతు ప్రయోజనాలు ముఖ్యం. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం, ఒక బాధ్యతాయుతమైన ప్రభుత్వం గనుక, పోరాడి తెలంగాణ సాధించిన పార్టీ కనుకనే, రాష్ట్రం, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఏ నిర్ణయమైన ఆచితూచి ప్రజల ఆకాంక్షలకు, అనుగుణంగా, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చేస్తున్నాము.

సెప్టెంబరు, 13న సకల జనుల సమ్మెను ప్రారంభించడం జరిగింది. మిలియన్ మార్చ్, సాగరహారం ఇనుప కంచెలు పెట్టినా కూడా ఆరోజుల్లో ప్రాణాలకు తెగించి పోరాడి సకల జనుల సమ్మెను సక్సెస్ చేసి, సకల జనుల భాగస్వామ్యంతో తెలంగాణ సాధించినటువంటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. అందుకే ఈరోజు కూడా సకలజనుల యొక్క ఆకాంక్షలను, ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పని చేస్తుందని సభ్యులకు తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు.

MR.SPEAKER:- Now second short discussion on Failure of Central Government in implementing the assurances under AP Reorganization Act in Telangana State.

2. FAILURE OF CENTRAL GOVERNMENT IN IMPLEMENTING THE ASSURANCES UNDER A.P. RE-ORGANIZATION ACT IN TELANGANA STATE.

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN, NAMPALLY CONSTITUENCY):

محترم اسپیکر صاحب! سب سے پہلے میں آپ کا شکریہ ادا کرنا چاہتا ہوں کہ آپ نے مجھے A.P.Reorganization Act کے تعلق سے مختصر مباحث پر بات کرنے کا موقع دیا۔ میں آپ کو بتانا چاہوں کہ A.P.Reorganization Act کے بعد تلنگانہ بن کر تقریباً نو سال ہو چکے ہیں مگر آج تک مرکزی حکومت کا رویہ تلنگانہ کے ساتھ ٹھیک نہیں رہا اور تلنگانہ سے جو وعدے کئے گئے تھے، آج تک ان وعدوں کو پورا نہیں کیا گیا۔ آپ کو اس چیز کو دیکھنا چاہئے۔ ایک اور سال ہونے کے بعد پورے دس سال ہو جائیں گے اور آندھرا پردیش کے جو لوگ یہاں رہ رہے ہیں، وہ بھی آندھرا پردیش کو چلے جائیں گے۔ اس لحاظ سے تلنگانہ کے ساتھ نا انصافی ہوئی ہے۔

Under the AP Reorganization Act, the Government of India had incorporated several provisions for setting up educational and infrastructural facilities in Telangana, apart from Andhra Pradesh.

These provisions, by way of assurances, relate to the establishment of Tribal University in Telangana, setting up of integrated steel plant in Khammam district, establishment of a 4,000 Megawatt power plant under NTPC, setting up of a rail coach factory in Telangana, improvement of road connectivity under NHAI and rail connectivity in the State.

تو میں یہ بولنا چاہ رہا ہوں کہ ان سب چیزوں کے باوجود مرکزی حکومت کو جو کام کرنے چاہئیں، اس نے آج تک وہ کام نہیں کئے

However, even after 8 years since the formation of Telangana State, the Central Government is refusing to fulfil these assurances contained in the AP Reorganisation Act.

On the other hand, the Central Government is trying to harm the interests of Telangana by seeking to privatise some coal blocks of Singareni Collieries, pressurizing the State to privatise the nationalized bus routes operated by TSRTC and also gaining control over all the irrigation and power projects of the State.

Section 93 of the Reorganisation Act clearly mandates that the Union Government shall take all necessary measures as enumerated in the 13th Schedule for the progress and sustainable development of the successor States within a period of 10 years. The Centre has failed completely in resolving them.

Under the AP Reorganisation Act, 91 institutions are included in Schedule-IX and 142 institutions are included in Schedule-X. Sheela Bhide Committee constituted by the United AP has submitted a report on the division of 90 institutions under Schedule-IX. There is difference of opinion with regard to the definition of Headquarters in respect of institutions listed under Schedule-IX between AP and Telangana.

تو میں آپ کے ذریعہ یہ کہنا چاہتا ہوں کہ مرکزی حکومت تلنگانہ کو جو کچھ دینا چاہئے، اس نے ابھی تک نہیں دیا۔

The Union Home Ministry gave clear instructions on this issue in 2017. As per the instructions, the place where the main office of the institution is located should be treated as Headquarters and that this definition should be taken into account for the purpose of division of Assets. The Union Government failed to enforce Ministry's directions with regard to the division of assets under schedule- IX and X.

صاحب! میں آپ کے ذریعہ یہ کہنا چاہتا ہوں کہ حکومت کو چاہئے کہ ایک کل جماعتی اجلاس منعقد کرتے ہوئے ایک وفد کو دہلی لے جا کر A.P.Reorganization Act کے سلسلہ میں ہمارے ساتھ جو ناانصافی ہو رہی ہے، اس کے لئے مرکزی حکومت سے نمائندگی کرنا ضروری ہے۔ اس کے علاوہ...

Under the Thirteenth Schedule (Section 93) with regard to Education, the Government of India shall take steps to establish institutions of national importance in the 12th and 13th Plan periods in the successor State of Andhra Pradesh. This would include one IIT, one NIT, one IIM, one IISER, one Central University, one Petroleum University, one Agricultural University and one IIIT. This has not been fulfilled so far.

The Government of India shall establish one AIIMS-type Super-Speciality Hospital cum Teaching Institution in the successor of State of Andhra Pradesh.

The Government of India shall establish a Tribal University each in the State of Andhra Pradesh and in the State of Telangana.

A Horticulture University shall be established in the successor State of Telangana.

The Government of India shall establish the National Institute of Disaster Management in the successor State of Andhra Pradesh.

SAIL shall examine within six months from the appointed day, the feasibility of establishing an integrated steel plant in Khammam district of the successor State of Telangana.

NTPC shall establish a 4000 M.W. power facility in the successor State of Telangana after establishing necessary coal linkages.

Indian Railways shall, within six months from the appointed day, examine establishing a new railway zone in the successor State of

Andhra Pradesh and take an expeditious decision thereon.

NHAI shall take necessary steps to improve road connectivity in the backward regions of the successor State of Telangana.

The Indian Railways shall, within six months from the appointed day, examine the feasibility of establishing a Rail Coach Factory in the successor State of Telangana and improve rail connectivity in the State and take an expeditious decision thereon.

The Central Government shall take measures to establish rapid rail and road connectivity from the new capital of the successor State of Andhra Pradesh to Hyderabad and other important cities of Telangana.

تو میں آپ کے ذریعہ یہ کہنا چاہتا ہوں کہ مرکزی حکومت نے A.P.Reorganization Act کے تحت ان تمام چیزوں کا ہم سے جو وعدہ کیا تھا، ان کو پورا نہیں کیا۔ ہمیں مرکزی حکومت سے ان کاموں کو کروانا چاہئے اور تلنگانہ کی عوام کو یہ بتانا چاہئے کہ مرکزی حکومت ہمارے ساتھ سوتیلا سلوک کر رہی ہے۔ میں حکومت سے مطالبہ کرنا چاہتا ہوں کہ وہ اس پر روشنی ڈالے اور اس کا مناسب جواب دے۔ بہت بہت شکریہ۔

3.10 మ.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి (నర్సంపేట) :- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ విభజన చట్టంలో పొందుపర్చిన తెలంగాణ హక్కులు, మనకు రావలసిన నిధుల గురించి కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్ల, కేంద్రం వైఫల్యం చెందిన అంశాల పట్ల ఈరోజు ప్రత్యేకమైన లఘు చర్చ జరుగుతున్న సందర్భంగా నాకు మాట్లాడే అవకాశం కల్పించిన తమరికి, తమరి ద్వారా గౌరవ సభా నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

తెలంగాణ అనే పదాన్ని గడచిన 22 సంవత్సరాల నుంచి ఉపయోగిస్తున్నాము. టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఉద్యమాలు నడిపిన కేసీఆర్ గారి వెంట నడిచి ఒక కార్యకర్తగా పనిచేశాను. కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్ల తెలంగాణ రాష్ట్రానికి హక్కులో భాగంగా నిండు పార్లమెంటు సభలో ఆమోదించబడిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పొందుపర్చిన మన హక్కులో భాగంగా మనకు రావలసిన నిధులు ఇప్పించడంలో తాత్సార వైఖరే కాకుండా పూర్తిగా వ్యతిరేకమైన విషపూరితమైన వైఖరిని అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఈరోజు సభలో ప్రస్తావించదల్చుకున్నాను. ఎందుకంటే ఇప్పుడు పోరాటాలు ముగిశాయి, త్యాగాల వంతు దాదాపు పూర్తయింది. రాష్ట్రం ఫలించిందని సంబురాలు జరుపుకొని నిన్న గాక మొన్న 8వ వసంతాన్ని కూడా జరుపుకున్న సందర్భంగా ఇంకా కొన్ని సమస్యలు మనల్ని పట్టి పీడిస్తుండటం గాని కొన్ని సమస్యల పట్ల ఇంకా తెలంగాణ రాష్ట్రప్రజల యొక్క హక్కులను నెరవేర్చే క్రమంలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న తీరు నిజంగా జుగుప్సాకరమైన వాతావరణం మన ముందు కంటికి అగుపడుతున్నది.

ఎందుకంటే రాష్ట్ర విభజన చట్టంలో పొందుపర్చిన నదీ జలాల పంపిణీ, క్రిష్ణా జలాల పంపిణీ, చివరకు మన హక్కులో భాగంగా కట్టుకున్న ప్రాజెక్టుల పర్మిషన్‌లకు సంబంధించి కూడా కొత్త, కొత్త సమస్యలను తీసుకొచ్చి కాళ్లల్లో కట్టెలు పెట్టి బ్రహ్మాండంగా నడుస్తున్న తెలంగాణ పాలనను, కేసీఆర్ గారి నాయకత్వాన్ని అభినందించాల్సిన కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా భారతీయ జనతా పార్టీకి చెందిన కేంద్ర మంత్రులు నెలకొకరు మన రాష్ట్రానికొచ్చి లేనిపోని మాటలు మాట్లాడి తెలంగాణ రాష్ట్రానికి రావలసిన హక్కుల పట్ల ఒక్కరు ఒక్క మాట మాట్లాడకుండా వారి శాఖలకు సంబంధించి కూడా వారు వైఫల్యం చెంది మన రాష్ట్రానికొచ్చి అక్కరకు రానటువంటి అభాండాలు వేస్తూ రోజుకొక మాట మాట్లాడి పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్న కొన్ని విషయాలను మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని IX షెడ్యూల్‌లో పొందుపర్చిన 91సంస్థల విభజన ఇప్పటివరకు పూర్తి చెయ్యకపోగా X షెడ్యూల్‌లో పొందుపర్చిన 142 సంస్థల యొక్క విభజన కూడా పూర్తి చెయ్యకపోగా కేంద్ర హోం శాఖమంత్రి గారు ఇచ్చిన ఆదేశాలను కూడా చాలా స్పష్టంగా కేంద్ర ప్రభుత్వమే ఒప్పుకొని ఈ విభజనను పూర్తి చేయాలని

చెప్పినప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వం మానిటరింగ్ లోపం అందామా లేదంటే ఉద్దేశపూర్వకంగానే తాత్సారం చేయడం అందామా, బ్రహ్మాండంగా నడుస్తున్న పాలనలో పాలల్లో విషం నింపే చందంగా చేసే కుట్రలందామా ఏదో ఒకటి అయితే జరుగుతున్నది. ఎందుకంటే రాష్ట్రాల విభజన హక్కులకు సంబంధించి పునర్విభజన చట్టం ఆమోదించబడిన రోజు నుంచి పది సంవత్సరాలలోపు అందులో పొందుపర్చిన ప్రతి హక్కును తెలంగాణ రాష్ట్రప్రజల జన్మ హక్కుకు సంబంధించి రాష్ట్ర సాధనలో సాధించిన ప్రతి హక్కును అమలు చేయడంతోబాటు హక్కులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత పది సంవత్సరాల వరకు కేంద్ర ప్రభుత్వానిదేనని చాలా స్పష్టంగా చట్టంలో ఉన్నది. తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాతనే దేశంలో నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది, రాష్ట్రం సాధించుకొని ఎనిమిది సంవత్సరాలు పూర్తయింది. ఇక మోదీ గారి ప్రభుత్వ కాలం ముగియడానికి సంవత్సరంన్నర, రెండు సంవత్సరాలు మాత్రమే ఉన్నది. గడచిన ఎనిమిది సంవత్సరాల కాలంలో హక్కులో భాగంగా మన రాష్ట్రానికి రావలసిన మన నిధులను రానివ్వకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో ఇటీవల మనకు తలెత్తిన సమస్యలను పరిష్కరించకుండా ఉల్టా మనల్నే అవమానపర్చే విధంగా మనకే పెనాల్టీలు, అపరాధ రుసుము, లేని అప్పులు చేసినట్లుగా దుష్ప్రచారం చేసి తెలంగాణ ప్రజలను అవమానపర్చే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్నది.

కేంద్ర హోం శాఖ మంత్రిగారు చెప్పినటువంటి IX, X షెడ్యూల్‌లో పొందుపర్చిన కార్పొరేషన్‌ల విభజనకు సంబంధించిన విధి విధానాలను వారే ఇచ్చారు. గౌరవ సుప్రీం కోర్టు ఆదేశాలు అమలు చేయాలని కూడా వారు ఆదేశాలిచ్చారు. కానీ నెలకొకసారి తెలంగాణ రాష్ట్రానికి వచ్చే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా గారు ఈ విషయం మాత్రమే మాట్లాడకుండా మిగతా రాజకీయాలు మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూలుస్తామని, అంతం చేస్తామని, అవమానకరమైన, అప్రజాస్వామికమైన ప్రకటనలు చాలా చేస్తున్నారు. కేంద్ర హోం శాఖ గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఎందుకు ఆంధ్ర, తెలంగాణ మధ్య ఉన్న అంశాల పట్ల మాట్లాడలేకపోతున్నారు, ఎందుకు సరిదిద్దే ప్రయత్నం చేయలేకపోతున్నారు? ముఖ్యంగా IX షెడ్యూల్‌లో ఉండబడిన దాంట్లో ఒక సమస్య వచ్చింది. నేను కూడా గతంలో సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా ఉన్నాను. IX, X షెడ్యూల్‌కు సంబంధించి అనేక సమావేశాలలో పాల్గొన్నాను. ముఖ్యంగా IX షెడ్యూల్‌లో పొందుపర్చిన కార్పోరేషన్‌లకు సంబంధించి ఆస్తుల పంపకాల విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మళ్లీ కొర్రీ పెట్టింది. వారు ఏమంటున్నారంటే మొత్తం హెడ్‌క్వార్టర్‌లో ఉండబడిన ఆస్తులు అంటే దాని నిర్వచనానికి వాళ్లు ద్వందార్థం తీసుకొచ్చి కేంద్ర ప్రభుత్వం దగ్గర పంచాయతీ పెట్టగా కేంద్ర ప్రభుత్వం తేల్చలేకపోతే మనం సుప్రీం కోర్టును ఆశ్రయించగా సుప్రీం కోర్టు ఒక జడ్జిమెంటు ఇచ్చింది. హెడ్ క్వార్టర్స్ అంటే ముఖ్యమైన కార్యాలయం కాబట్టి ముఖ్య కార్యాలయంలోనే వాటా ఉంటుంది తప్ప జనాభా దామాషా ప్రకారంగా మొత్తం హైదరాబాదు నగరంలోని కార్పోరేషన్‌లకు చెందిన మిగతా ఆస్తుల మీద హక్కు ఉండదని సుప్రీం కోర్టు క్లారిటీ ఇచ్చింది.

ఉదాహరణకు విభజన చట్టంలో పొందుపర్చిన ఒక కార్పోరేషన్ గురించి చెబుతాను. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన బస్ భవన్ ఆస్తికి సంబంధించిన దానిమీద మాత్రమే జనాభా దామాషా ప్రకారంగా హక్కులుంటాయని స్పష్టంగా చెప్పారు. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏమంటున్నదంటే అటు పక్కన ఉండే ఆఫీసర్స్ క్వార్టర్స్ మీద గాని, ఆర్టీసి హాస్పటల్ మీద గాని లేదంటే బస్సులను తయారుచేసే బాడీ బిల్డింగు సెంటర్ మీద గాని వారికి హక్కులు కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టినటువంటి కొర్రీ. ఈ కొర్రీలను సమన్వయం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం ఒక్కనాడు కూడా చొరవ చూపెట్టకుండా అన్ని కార్పోరేషన్‌లను ఫంక్షనింగులో లేకుండా చేసి, వారి యాక్టివిటీలను పూర్తిగా నిర్వీర్యం చేసి తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది.

పది సంవత్సరాల పాటు కేంద్రమే మనకు పెద్దన్న పాత్ర పోషించి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య వివిధ సమస్యలను ఎనిమిది సంవత్సరాలు పూర్తయినా పరిష్కరించక పోవడంతో రాష్ట్రం నలిగిపోయింది. సమస్యలను కొత్తగా క్రియేట్ చేసింది, సమస్యలను పెంచి పోషించింది, ఉల్టా ఎ.పి జెన్‌కో మనకు బకాయిలుగా ఉన్న డబ్బులను మనకు ఇప్పించలేదు. ఆంధ్ర ప్రదేశ్ పునర్ విభజన చట్టంలో పొందుపర్చిన ఎ.పి జెన్‌కో మన రాష్ట్రానికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా అదనంగా తప్పుడు ఆదేశాలనిచ్చి మన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ గారి పేరు మీద లేఖ పంపి, మన రాష్ట్రమే అపరాధ రుసుముతో సహా తప్పు చేస్తే ఎలాగైతే పెనాల్టీ విధించే భాషను వాడతారో ఆ విధంగా వాడి తెలంగాణ ప్రభుత్వం క్రమశిక్షణ కలిగిన ఆర్థిక వ్యవస్థను నడిపే అధికారుల మనోధైర్యం దెబ్బతినే విధంగా ఆ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యపర్చేటట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొన్ని ఉత్తర్వులను ఇచ్చింది.

3.20 మ. అధ్యక్షా, అది మనకు అవమానకరం. తెలంగాణ ప్రాంత ప్రజల యొక్క ప్రత్యేక రాష్ట్రం కొరకు పోరాటం చేసినటువంటి ఆ త్యాగాలను అవమానించినట్లు. విభజన చట్టంలో పొందుపరచినటువంటి డబ్బులను మనకు ఇప్పించకుండా, మనమే తిరిగి వారికి బాకీ ఉన్నట్లు దానికి పెనాల్టీ విధించి వారు ప్రకటన చేసి సర్క్యులర్ పంపించిన దానిని ఈసభ పూర్తిగా తప్పు పట్టాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, పునర్ విభజన చట్టాన్ని అమలు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వమే. నీతి తప్పి, సమస్యలు క్రియేట్ చేసి, మనకు మద్దతునివ్వకుండా, కొత్త సమస్యలు క్రియేట్ చేసి, హక్కులో భాగంగా మనకు రావాల్సినటువంటి, న్యాయమైన నదీ జలాల వాటా తేల్చకుండా, కెసిఆర్ గారి నాయకత్వంలో తక్కువ కాలంలో ఒక ప్రణాళికాబద్ధంగా నిర్మించినటువంటి ప్రాజెక్టుల పైన దుష్ప్రచారం చేస్తూ, ఆ ప్రాజెక్టుల అనుమతులకు సంబంధించి కొత్త సమస్యలు క్రియేట్ చేసి, కేంద్ర ప్రభుత్వం అనేక రకాలైన అనుమతులిచ్చి, మళ్లీ అనుమతులు లేవని కొత్త కొర్రీలు పెడుతున్నది.

ఈరోజు గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ అదే విధంగా కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డును అపాయింట్ చేశారు. ఒక దిక్కు కృష్ణా నది పైన తెలంగాణ వాటా తేల్చాలని చెప్పి తెలంగాణ ప్రభుత్వం కొట్లాడుతుంటే, గోదావరి నదిపైన నిర్మించినటువంటి ప్రాజెక్టులకు క్వొరీలు పెట్టద్దని చెప్పి, అడిగిన ప్రతి కాగితం కూడా కేంద్ర ప్రభుత్వానికి, సిడబ్ల్యూసికి, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకి పంపించిన తరువాత కూడా, ఉద్దేశ్యపూర్వకంగా అన్యాయం చేస్తున్నారని మన ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశయిస్తే మీరు కేసు విత్‌డ్రా చేసుకుంటే న్యాయమైన వాటాను మేము సకాలంలో, తక్కువ కాలంలో తేలుస్తామని చెప్పి, మాట ఇచ్చి, మినిట్స్‌లో ప్రతి పదాన్ని ఎంట్రీ చేయడంతో కేంద్ర ప్రభుత్వాన్ని నమ్మి సుప్రీంకోర్టులో వేసిన కేసును విత్‌డ్రా చేసుకోవడం జరిగింది. కేసు విత్‌డ్రా చేసుకొని సంవత్సర కాలం గడిచినా, కృష్ణా జలాల్లో మనకు రావాల్సిన న్యాయమైన వాటాను ఇప్పటివరకు తేల్చలేదు.

ఇది ముమ్మాటికి మోసం, పచ్చి మోసం. ఇలాంటి మోసపూరితమైన, ఒక కక్షపూరితమైనటువంటి, తెలంగాణను టార్గెట్ చేసి, తెలంగాణ ప్రాంత హద్దులను టార్గెట్ చేసి, నీళ్లను టార్గెట్ చేసి, ఆర్థిక వ్యవస్థను టార్గెట్ చేసి, అస్థిత్వాన్ని దెబ్బతీసి తెలంగాణ ప్రాంత ప్రజలను, మన ఆత్మ గౌరవాన్ని అవమానపరచే విధంగా చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

2017వ సంవత్సరంలో రెండు రాష్ట్రాల ఒప్పందం ప్రకారం ఏ.పి. భవన కార్మిక సంక్షేమ మండలి నుండి మనకు రూ.456కోట్లు రావాల్సి ఉంది. దాని గురించి మాట్లాడరు. దీనిని ఇప్పించే బాధ్యత ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం పల్లెత్తి మాట మాట్లాడదు. ఎన్నిసార్లు ఉత్తరాలు వ్రాసినా స్పందన ఉండదు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని నెరవేర్చకుండా ప్రతి దానికి హైకోర్టు, సుప్రీంకోర్టుకు వెళ్లడం ద్వారా కేంద్ర ప్రభుత్వం చూసీ చూడనట్లే వ్యవహరించింది తప్ప, ఏ ఒక్కనాడు కూడా

కేంద్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం ఎన్నడూ ప్రయత్నం చేయలేదు. చేయకపోగా, మనకు రావాల్సినటువంటి నిధుల్లో కూడా కోతలు పెట్టి అనేకసార్లు ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు.

ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడిన తరువాత కొద్ది సంవత్సరాల పాటు ఉమ్మడి హైకోర్టును గానీ, హెచ్ఆర్సి గానీ, జుడీషియల్ అకాడమీ గానీ, ఇలా చెప్పుకొంటూ పోతే అనేక ఉమ్మడి సంస్థలను కూడా మెయింటెన్ చేసే బాధ్యత విభజన చట్టంలో ఆనాడు ఏ రాష్ట్రంలోనైతే అప్పటి వరకు హెడ్క్వార్టర్స్ ఉన్నాయో, ఆ రాష్ట్ర ప్రభుత్వమే వాటిని మెయింటెన్ చేయాలి, తరువాత ఆ మెయింటనెన్స్కి అయిన ఖర్చును రెండు రాష్ట్రాలు జనాభా దామాషా ప్రకారం లెక్కలు చూసుకోవాలని స్పష్టంగా చట్టంలో ఉంది. తెలంగాణ ప్రభుత్వం గౌరవ హైకోర్టు మెయింటనెన్స్ గానీ, ఉమ్మడి రాష్ట్రంలోని హెడ్క్వార్టర్లో అంటే, హైదరాబాద్లో పని చేసే అనేక సంస్థల యొక్క మెయింటనెన్స్ను మన ఖజానా నుండి ఖర్చు పెట్టి, ఆ ఖర్చులో భాగంగా ఆంధ్రప్రదేశ్ నుండి రావాల్సిన నిధుల గురించి మాట్లాడితే వాటిని ఇప్పించరు.

అదేవిధంగా ఏపి జెన్కో తెలంగాణ రాష్ట్రానికి బకాయిగా ఉన్నది. పునర్ విభజన చట్టంలో స్పష్టంగా పొందుపరచిన దాంట్లో మనకు రావాల్సిన నిధులు రూ.17,825కోట్లు. మనకు రావాల్సిన రూ.17,825కోట్ల విషయంలో ఏనాడు పల్లెత్తి మాట మాట్లాడని కేంద్ర ప్రభుత్వం ఇటీవలి కాలంలో తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్కు బకాయి ఉందని, ఆ బకాయికి పెనాల్టీ కట్టాలని, తప్పు చేసి అప్పులు చేసి వెళ్లిపోయిన వారిపైన ఎలాంటి భాషనైతే ప్రయోగిస్తారో, అటువంటి భాషను, కొద్దిగా అటూ-ఇటూగా ప్రయోగించి తెలంగాణ అస్తిత్వాన్ని, తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ఈరోజు అవమానకరంగా చేసింది కేంద్ర ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. బిజెపి పార్టీ సభ్యులు ఇక్కడున్నారు, వారు ఒకసారి రెవ్యూ చేసుకోవాలి, ఆత్మ విమర్శ చేసుకోవాలి. మనందరం తెలంగాణ బిడ్డలం. రాజకీయాలు ఉంటాయి, పోతాయి. పార్టీలు శాశ్వతం కాదు, కానీ తెలంగాణ శాశ్వతం. ఈ మట్టిలో పుట్టి ఈ మట్టిలో కలిసే బిడ్డలం. కాబట్టి, ఈ రాష్ట్రానికి రావాల్సినటువంటి హక్కులను సాధించడంలో, ఈ రాష్ట్రానికి జరిగే అవమానాలను ఎదురించడంలో, స్వయంపాలన కొరకు తెచ్చుకున్నటువంటి ఈ రాష్ట్రం అస్తిత్వాన్ని కాపాడటంలో మనం ప్రప్రథమంగా ముందుండేందుకు ప్రయత్నం చేస్తూ, ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని నేను బిజెపి సభ్యులను కోరుతున్నాను.

ముఖ్యంగా, గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ వేశారు. గోదావరి నదిపై నిర్మించే ప్రాజెక్టులకు అన్ని రకాలైన అనుమతులివ్వాలని మనం అడిగాం. కానీ, వారు ఏమి చేశారంటే – కాకతీయుల కాలంలో నిర్మించిన రామప్ప నుండి కాకతీయుల వంశం నిర్మించిన పాకాలకు గొప్ప మనసుతో ఆయా ప్రాజెక్టులకు కెసిఆర్ గారు నీళ్లు ఇస్తే ఆ ప్రాజెక్టులకు అడ్డంకులు సృష్టించే చిన్న మనస్తత్వం కలిగినటువంటి కేంద్ర ప్రభుత్వం, బిజెపి పార్టీ. గోదావరి నదీ, పెన్నా, కృష్ణా బేసిన్లు దాటి కావేరికి అనుసంధానం చేసేటువంటి నిర్ణయానికి రూ.6,000కోట్లు కేంద్రం ఎట్ల కేటాయించిందో బిజెపి పార్టీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలిని చెప్పి విజ్ఞప్తి చేస్తున్నాను. అటుపక్క చెరువు నుండి ఇటుపక్క చెరువులో నీళ్లు పోస్తేనే బేసిన్ సమస్యలు తీసుకువచ్చిన బిజెపి పార్టీ, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి శ్రీ గజేంద్రసింగ్ షెకావత్ గారు కొంపలన్నీ మునిగిపోతున్నాయని అనేకసార్లు ఉత్తరాలు వ్రాశారు. ఏదో సమస్యంతా పుట్టుకొచ్చినట్లు, ఏదో ఉత్పాతం వచ్చినట్లు ఉత్తరాల మీద ఉత్తరాలు వ్రాసి ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేశారు.

అధ్యక్షా, ఈరోజు కేంద్ర ప్రభుత్వాన్ని మీద్వారా అడుగుతున్నాను. గోదావరి – కావేరి అనుసంధానం ఎవరి అనుమతితో చేస్తున్నారు. గోదావరి, కృష్ణా నదులపై మనకు రావాల్సిన న్యాయమైన జలాల వాటా తేల్చకుండా ఏ రకంగా కావేరికి అనుసంధానం చేస్తున్నారో తెలంగాణ ప్రజలకి

సమాధానం చెప్పాలని తెలియజేస్తున్నాను. సమాధానం చెబుతూ, పాదయాత్రలు చేయాలే తప్ప, తప్పుడు మాటలు, రెచ్చగొట్టే మాటలు, రాష్ట్ర ముఖ్యమంత్రి గారిపై నిత్యం అవమానకరమైన మాటలు మాట్లాడుతున్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఓ తండ్రిలాంటి వాడు. ఆయన రాష్ట్ర సాధకుడు. రాష్ట్రాన్ని సృష్టించి రాష్ట్రం కోసం ప్రాణాలు అడ్డం పెట్టినటువంటి మహా నాయకుడు కెసిఆర్ గారు. మీకు కూడా తెలుసు, మీరు కూడా ఉద్యమంలో ఉన్నారు. అలాంటి మహానుభావుడిపై ఏదిపడితే అదే మాట్లాడటం. ఒక విలువ లేని మాటలు. బుడ్డోడు, చిన్నోడు, కుర్రోడు ఎవరుపడితే వారు మాట్లాడేటటువంటి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు.

అధ్యక్షా, గోదావరి నదిపై నిర్మించే ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వలేదు. కానీ, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డును మాత్రం అపాయింట్ చేశారు బిజెపి పార్టీ వారు. దాని ఉద్దేశం నాకు ఏమి అర్థమైందంటే, నేను రైతు బిడ్డనే అధ్యక్షా, మా నాయన కూడా రైతే. మన తూము మనం తీసుకునే హక్కు మన చేతులోంచి ఈ కేంద్ర ప్రభుత్వం గుంజుకునే ప్రయత్నం చేస్తుంది. తైబంధి నిర్ణయించుకునే అధికారం మనకు లేకుండా చేసే కుట్రలో భాగమే జిఆర్ఎంబి, కెఆర్ఎంబి అని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మన రాష్ట్ర క్లైమేటికల్ కండీషన్, పంటల యొక్క షెడ్యూల్ మీకు తెలియంది కాదు. మీరు వ్యవసాయ మంత్రిగా చాలా గొప్పగా పని చేశారు. మన రాష్ట్రంలోనే ఒకే సీజన్‌లో ఏ, ఏ పంటలు వేయాలనేది నిజామాబాద్‌కి, నర్సంపేటకి తేడా ఉంటుంది. ఖమ్మం జిల్లాకి, మహబూబ్‌నగర్ జిల్లాకి చాలా తేడా ఉంటుంది. మన కాలం ప్రకారం మనం మన ప్రాజెక్టులకు నీరు విడుదల చేసుకుంటాం. గేసుకొండ దగ్గర ఎస్ఆర్ఎస్‌పి కాలవ దగ్గర జిఆర్ఎంబి వారు ప్రత్యేకంగా డివిజన్ పెడుతారంటా. డివిజన్ పెట్టి షట్టర్ పెడుతారంటా. మన ఎస్ఆర్ఎస్‌పి కాలువలో వాళ్లు షటర్ పెట్టి, అక్కడ కాపలా ఉంటారంటా. సూర్యపేట దిక్కు ఎన్ని నీళ్లు పోతున్నాయో లోట పెట్టుకొని కొలుచుకొని రోజు లెక్కలు చూసుకుంటారంటా వాళ్లు. అది రోజు కేంద్రానికి పోవాలంటా, వారు ఒప్పుకోవాలి. ఇదేంటి అధ్యక్షా?

3.30 ని. ఎన్ని నీళ్ళు క్రిందకు పోతున్నాయో, ఆయన అక్కడ ఉండి ఒక లోటా పెట్టుకుని కొలుసుకుని రోజూ లెక్కలు చూసుకుంటాడట. ఆ లెక్క రోజూ కేంద్రానికి పోవాలట. వాళ్ళు ఒప్పుకోవాలట. ఇదేంటి అధ్యక్షా. తెలంగాణ రాష్ట్ర నీటి అవసరాలు ఏంటో, ఏ నీళ్ళను ఎటు తీసుకుపోవాలోతెలంగాణ ప్రజలకు తెలుసు. నేను ఈ విషయంలో కేంద్రప్రభుత్వ వైఖరిని తప్పుబడుతున్నాను.

ఎల్.ఐ.సి అమ్మకం విషయంలో కొత్త సమస్య వచ్చింది అధ్యక్షా. ఇంకా ఇది ప్రజలకు తెలవలేదు., ఈ సభ ద్వారా ప్రజలకు తెలవాలి కాబట్టి, మీరు నాకు మాట్లాడటానికి కొంచెం సమయం ఇవ్వాలని దండం పెట్టి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎల్.ఐ.సి ప్రీమియం –రోజూవారీ ఉపాధి హామీ చేసుకునే కూలీల నుంచి మొదలుపెడితే, ఎకరం, రెండు ఎకరాలు ఉండే సన్న, చిన్నకారు రైతుల వరకు, దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు ముందు కోరుకునేది ఇన్స్యూరెన్సు అధ్యక్షా. వారు కట్టేటువంటి ప్రీమియంలో, ప్రీమియానికి కూడా జి.ఎస్.టి కట్టాలట. ఎల్.ఐ.సి ప్రీమియానికి జి.ఎస్.టి కట్టాలట అధ్యక్షా. దాన్ని బట్టి చూస్తే ఇది ఎక్కడదాకా పోతదో ఒక్కసారి అర్థం చేసుకోవాలి. దానితోపాటుగా ఈరోజు విభజన చట్టంలో ఇచ్చిన హామీలు. వరంగల్ జిల్లా ములుగు ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీ పెడతాము అన్నారు. ఈరోజు ఎక్కడ ఉన్నది ఆ గిరిజన యూనివర్సిటీ? ఆ యూనివర్సిటీని మంజూరు చేసే బాధ్యత కేంద్రానిదే కదా? కేంద్రంలో వరుసగా రెండు సార్లు ఒకే పార్టీ అధికారంలోకి వచ్చింది కదా? ఒకే నాయకుడు ప్రధానమంత్రిగా ఉన్నారు కదా? మరి ఎందుకు ఆ యూనివర్సిటీని మంజూరు చేయలేదు. ఈ రాష్ట్ర గిరిజనుల పట్ల మీకు ఉన్న దృక్పథం ఏంటి? దృష్టిఏంటి., మీ ఆలోచన ఏంటి? ఎనిమిదేళ్ళుగా గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుచేయకుంటే, గిరిజనులు,

అందులోని మేధావి వర్గం నష్టపోయేదానికి బాధ్యులు ఎవరు? భూసేకరణ పూర్తి చేసి 350 ఎకరాల భూమిని తెలంగాణ ప్రభుత్వం అప్పజెప్పినా కూడా ఇప్పటివరకు అక్కడ ఒక తట్టెడు మట్టి తియ్యలేదు అధ్యక్షా. గిరిజన యూనివర్సిటీ లేదు.

బయ్యారం ఉక్కు-తెలంగాణ హక్కు అని ఆనాడు తెలంగాణ ఉద్యమ సందర్భంగా టి.ఆర్.ఎస్ పార్టీ తరపున బయ్యారం పోరాటం చేశాము అధ్యక్షా. ఆ పోరాట ఫలితంగానే విభజన చట్టంలో బయ్యారం స్టీల్ ప్లాంట్ ఎస్టాబ్లిష్‌చేయాలని మన హక్కులో భాగంగా చట్టంలో పెట్టారు. ఇప్పటివరకు కూడా ఆ ప్లాంట్ లేదు. ఏర్పాటు చేయాలనే ఆలోచన లేదు. చేస్తారో, చెయ్యరో చెప్పరు. ఎలాంటి ఆలోచన లేకుండా తాత్సార ధోరణితో ఉన్నారు. దానితోపాటూ ఈరోజు తెలంగాణ రాష్ట్రానికి రావలసినటువంటి అనేక నిధుల విషయంలో, హక్కుల విషయంలో, నవోదయ విద్యాలయాల విషయంలో, కేంద్రీయ విద్యాలయ విషయంలో, మనకు రావలసిన మెడికల్ కాలేజీల విషయంలో ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాల అంశాల పట్ల మనల్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కార్పోరేషన్లను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారు. రైతులను పూర్తిగా దోపిడీకి గురిచేసే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణ అగ్రీ ఇండస్ట్రీని పూర్తిగా నాశనం చేసే ప్రయత్నం చేస్తున్నారు. కరెంటును మన చేతుల్లోనుంచి గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల కాలంలో నర్సంపేట నియోజకవర్గం నుంచి దాదాపు 200 మంది ముఖ్యమైన ప్రజాప్రతినిధులతో కలిసి శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వెళ్ళాము అధ్యక్షా. అక్కడ విశాఖపట్నం కేంద్రంగా వెళ్ళేటువంటి డిస్కం సంస్థ, వారి ఆధ్వర్యంలో రైతుల మోటార్లకు బిగించిన మీటర్ల విషయంలో క్షేత్రస్థాయి పర్యటన చేద్దామని వెళ్ళాము. కళ్ళారా చూసిన తరువాత గుండెలు పగిలిపోయినంత పని అయింది. నిజంగా ఆ పరిస్థితి చూస్తే, మన రైతులు తట్టుకుంటారా? రైతులకు పాత దుస్థితే వస్తుందా? ఒకప్పుడు అర్ధరాత్రి ఇంట్లో కాకుండా, కరెంటు మోటర్లతో సంసారం చేసే దుస్థితిలో ఉన్నటువంటి తెలంగాణ రైతన్న, ఈరోజు పొద్దంతా వ్యవసాయం చేసి, రాత్రంతా కుటుంబంతో కలిసి ఉండే స్థితికి ఈరోజు రాగలిగిండు. కానీ ఇప్పుడు మళ్ళీ పాతరోజులే వస్తాయి అనిపిస్తుంది అధ్యక్షా. చాలా భయంకరమైన జుగుప్సాకర పరిస్థితి ఉంది అక్కడ. ప్రతి బోరుకూ మీటరే, ప్రతి బావికీ మీటరే. అది స్మార్ట్ మీటర్ అధ్యక్షా. అడ్వాన్స్‌గా డబ్బులు కడితేనే ఆ మీటరు తిరుగుతుంది. డబ్బులు అయిపోయిన తరువాత మీటరు ఆగిపోతుంది. రైతు కరెంటు కోసం ముందస్తు డబ్బులు కట్టాలా? కేంద్ర ప్రభుత్వం మన హక్కులో భాగంగా మనకు రావలసిన అంశాలను తాత్సారం చేసే పరిస్థితిని మరొక్క సారి ప్రజల దృష్టికి తీసుకువస్తున్నాను. కోచ్ ఫ్యాక్టరీ అధ్యక్షా, కోచ్ ఫ్యాక్టరీని నేను విద్యార్థిగా ఉన్నప్పటినుంచీ చూస్తున్నాను. ఇప్పటివరకు కోచ్ ఫ్యాక్టరీ కల నెరవేరలేదు. కాజీపేటలో 150 ఎకరాలపై చిలుకు భూమిని కేంద్ర ప్రభుత్వంలోని రైల్వే శాఖకు అప్పగించి నోటిఫై చేసి ఏళ్ళు గడుస్తున్నా ఇప్పటివరకు కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వలేదు. మనకు ఇవ్వకపోగా ఇటీవల కాలంలో కేంద్రప్రభుత్వంలోని బి.జె.పి పార్టీ మనల్ని అవమానపరిచే విధంగ మహారాష్ట్రలో ఒకటి, గుజరాత్‌లో ఒక కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నారు. వీటన్నిటినీ ఏమనాలి? మన చట్టంలో పెట్టినటువంటి హక్కులు మనకు రావు., వాటిని మానిటర్ చేసే ప్రయత్నం చేయరు., కొత్త సమస్యలను, ఇబ్బందులను సృష్టిస్తారు. మన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ప్రయత్నం చేస్తారు. ఇవన్నీ మీ ద్వారా ప్రజల దృష్టికి తీసుకువస్తూ, కేంద్రప్రభుత్వం ముమ్మాటికీ నూటికి నూరుపాళ్ళు విఫలం చెందింది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఉద్దేశపూర్వకంగానే అణిచివేసే ప్రయత్నం చేస్తావున్నది. మనలను అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్నది. ఇక్కడ జరిగేటువంటి వ్యవసాయ పండుగ పట్ల దేశ వ్యాప్తంగా చర్చ జరగకుండా ప్రయత్నం చేస్తున్నది. అధ్యక్షా, ఒక మాట మీకు తెలుసు. ఈరోజు కేసీఆర్ గారు కలలుకన్న ఉపాధి హామీ పథకం – ఈ ఉపాధి హామీ పథకాన్ని కూడా వ్యవసాయానికి అనుసంధానం చేస్తూ, ధరణి పోర్టల్‌లో

పేరు ఎక్కిన ప్రతి ఎకరా రైతుకు వంద టోకెన్లు ఉచితంగా ఇవ్వాలి. ఇష్టం ఉన్నటువంటి కూలీని, ఊర్లో వాళ్ళని పిలుచుకుని రైతు పనిచేయించుకుని, సాయంత్రం టోకెన్ ఇష్యూ చేసే అధికారం రైతుకే ఇవ్వాలనేది కేసీఆర్‌గారి సంకల్పం అధ్యక్షా. ఈరోజు దాన్ని కూడా నిర్వీర్యం చేసి ఉపాధిహామీ పథకంపై పై కూడా దెబ్బతీసే ప్రయత్నం..... కేంద్రప్రభుత్వం నేరుగా నిర్ణయాలు చేయదు. వాళ్ళు ఏమి చేస్తారంటే., ఎదురుగా ఉన్న వ్యక్తికి నమస్కారం పెడుతూ క్రింద కాళ్ళమీద కొట్టే ప్రయత్నం చేస్తారు. నేను మీద నమస్కారం పెట్టాను,. క్రింద కొట్టే ప్రయత్నం చేయలేదని కాళ్ళ క్రింద పూర్తిగా గుంటలు త్రవ్వే ప్రయత్నం చేస్తున్న కేంద్రప్రభుత్వ విధానాలను పూర్తిగా ఎండగట్టాలి. అడుగడుగునా కేంద్రప్రభుత్వ వైఫల్యాలు ఉన్నాయి. ఆ వైఫల్యాలను ఎదురించడానికి తప్పకుండా కేసీఆర్ వెంట తెలంగాణ ప్రజలు నడవాలని ఈ సందర్భంగా ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ ఇంత సమయం ఇచ్చిన మీకు ప్రత్యేక కృతజ్ఞతలు అధ్యక్షా., థాంక్యూ.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా. ఆంధ్రప్రదేశ్ రీ-ఆర్గనైజేషన్ బిల్లుకు సంబంధించి, ఆ బిల్లు ద్వారా తెలంగాణ రాష్ట్రానికి వచ్చినటువంటి హామీలు, సమకూరిన ప్రయోజనాలు వీటన్నిటిపైనా చర్చించుకోడానికి ఈరోజు లఘు చర్చ తీసుకుని..., ఇది మేమే కాంగ్రెస్ శాసన సభా పక్షం నుంచి అడిగాము. ఎందుకంటే అధ్యక్షా, కొన్ని దశాబ్దాల కల ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. ఈ దశాబ్దాల కలని నిజం చేసినటువంటి ఆనాటి యు.పి.ఎ ఛైర్‌పర్సన్, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీగారికి ముందుగా మీద్వారా నేను వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రం ఏర్పడాలని, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి సమాజం దోపిడీకి గురి కాకుండా, ఆత్మగౌరవంతో బ్రతికే విధంగా ఈ సమాజం, ఈ రాష్ట్రం ఏర్పడాలని అనాధిగా పోరాటం చేస్తూ వస్తున్నటువంటి తెలంగాణ సమాజం ఇది. ఇప్పుడు ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిందని ఉత్సవాలు కూడా జరుపుకుంటున్నాము. అలాగే ఈ తెలంగాణ ప్రాంతానికి కూడా ఆ నాటి నిజాం రాజ్యం నుంచి స్వాతంత్ర్యం వచ్చి 74 సం.లు పూర్తి చేసుకుని 75వ సం.లో అడుగుపెడుతున్నటువంటి ఈ సమయంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఆవిర్భవించినటువంటి ఈ రాష్ట్రం తరఫు నుంచి కూడా 75 సం.ల ఉత్సవాలను కూడా పెద్ద ఎత్తున మనం జరుపుకోబోతున్నాము. ఈ ప్రక్రియ జరిగేటప్పుడు, ఒక్కసారి మన ఇన్ని సంవత్సరాల పోరాటంలో మన ఆశయం ఏంటి? మన ఆలోచనలు ఏంటి? మన లక్ష్యాలు ఏంటి? మనం తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో వాటిని సాధించామా? లేదా? ఒకవేళ సాధించకపోతే ఏ దిశలో మనం అడుగులు ముందుకు వేయాలి అనే దానిపైన కూడా చర్చ జరిగి ఆ దిశలో తెలంగాణకు మేలు జరిగాలనేటువంటి ఆలోచనతో దీనికి సంబంధించినటువంటి అంశాన్ని చర్చకు తీసుకోవాలని మేము కోరాము.

3.40 మ. అధ్యక్షా, ఈ ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ ఉద్యమం అనేది ఆనాటి ఖమ్మం జిల్లాలో 1969లో, పాల్వంచలో మొదలైనటువంటి ఆ ఉద్యమం మధ్యలో కొంత ఆలస్యమయినప్పటికీ, మలి దశ తెలంగాణ ఉద్యమం ద్వారా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజానీకం, ముఖ్యంగా యువత, అనేకమంది బహుజనులు, బలహీన వర్గాలు ఈ రాష్ట్రం రావాలని, సొంత రాష్ట్రంలో తలెత్తుకు బతికే పరిస్థితి రావాలని మలి దశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ క్రమంలో అనేకమంది విద్యార్థులు వారి చదువుని త్యాగం చేశారు. అనేకమంది యువకులు అగ్నికి ఆహుతి అయినారు. అనేకమంది యువకులు ఉరికొయ్యలను ఉయ్యాలలాగా భావించి, ఊగి, వారి జీవితాలను తెలంగాణ కోసం అర్పించారు. వీరందరి ఆలోచనలని, బాధల్ని అర్థం చేసుకున్న శ్రీమతి సోనియా గాంధీగారు ఈ ప్రాంతానికి మాటిచ్చారు- తప్పనిసరిగా తెలంగాణ రాష్ట్రం ఇస్తామని, అందుకు సంబంధించిన ప్రక్రియను మొదలుపెడతామని చెప్పి, ఆ

ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, వాస్తవ రూపం దాల్చిన విషయం మనందరికీ తెలిసిన విషయమే.

ఈ ప్రక్రియలో, ఈ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్నటువంటి టిఆర్ఎస్ పార్టీ ఉద్యమం చేసినప్పటికీ, వారితోపాటు ఈ తెలంగాణలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఈ తెలంగాణ రాష్ట్రం రావాలని, కావాలని, ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో మంత్రులుగా ఉన్నటువంటి వాళ్లు, శాసన సభ్యులుగా ఉన్నటువంటి వాళ్లు, పార్లమెంటు సభ్యులుగా ఉన్నటువంటి వాళ్లు కూడా ముందుకు వచ్చి, పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మనం గుమనంలోకి తీసుకోవాలని నేను మీ ద్వారా గుర్తు చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- భట్టిగారు ఇది ఉద్యమం గురించి కాదు కదా, రీ–ఆర్గనైజేషన్ గురించి మాట్లాడండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, దాని గురించి మాట్లాడుకునేముందు మనందరం ఈ రాష్ట్రం రావాలని, అభివృద్ధి చెందాలని కోరుకున్నాము. ఈ ప్రక్రియలో చాలామంది పోరాటాలతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందనే భావనలో ఉన్నారు. చట్ట సభలో ముఖ్యమైన స్థానంలో, సభాపతి స్థానంలో కూర్చున్న మీకు ఇది తెలియనటువంటి అంశం కాదు. ఇది చట్ట రూపేణా జరిగి, పార్లమెంటులో బిల్లుగా మారి, ఒక చట్టంగా మారితే తప్ప, ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడదు. ఆ చట్టంగా మారే క్రమంలో అనేక అంశాలు రాష్ట్రానికి ప్రయోజనకరంగా ఉండే విధంగా యుపిఏ ప్రభుత్వం అందులో పొందుపరిచారు. ఆ నాటి A.P. Re-organisation Bill కి సంబంధించి పార్లమెంటులో బిల్లు పాస్ అయ్యే ముందు, ఆనాటి ఉమ్మడి శాసన సభలో, ఆ బిల్లుని ఇక్కడ ప్రవేశ పెట్టాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు చాలా ఉద్విగ్న పరిస్థితి. భావోద్వేగాలతో కూడినటువంటి పరిస్థితి ఇదే శాసన సభలో ఏర్పడింది. అక్కడ ఆనాడు ఉన్నటువంటి ప్రభుత్వం కాని, ప్రతిపక్షం కాని, సభలో ఉన్నటువంటి గందరగోళ పరిస్థితులు కాని అసలు ఆ బిల్లు ఈ శాసన సభలో ప్రవేశపెట్టడానికి అవకాశం ఉంటుందా, లేదా అనేటటువంటి ఆందోళన చెందుతున్న సందర్భం.

అధ్యక్షా, ఆనాడు నేను డెప్యూటీ స్పీకర్‌గా ఆ స్థానంలో కూర్చుని ఉంటే, మిత్రులు శ్రీధర్ బాబుగారు ఆనాడు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగా ఉన్నారు. మన ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం చట్ట రూపంగా మారి, రాష్ట్రం ఏర్పడాలంటే ఈ బిల్లు ఈ సభలో జరగాలి, ఎల్.ఏ. మంత్రిగా మీరు ఈ బిల్లుని సభలో ప్రవేశపెట్టండి అన్నప్పుడు, శ్రీధర్‌బాబు గారు బిల్లుని ప్రవేశపెట్టారు. అనంతరం చట్టపరమైన తంతుని నేను ఉప సభాపతిగా, అక్కడ, సభాపతి స్థానంలో కూర్చుని ఆ ప్రక్రియని పూర్తి చేసి, మేము ఢిల్లీకి పంపించాము. అక్కడికి వెళ్లిన తరువాత భారత పార్లమెంటులో బిల్లుని ప్రవేశపెట్టేటప్పుడు రాష్ట్రం ఏర్పడడానికి ఈ బిల్లులో కొన్ని ఇబ్బందికరమైన తెలంగాణ ప్రాంతానికి కూడా ఉన్నాయి, వాటిని సరిచేయాలని అని చెప్పి, బిల్లుని ప్రవేశపెట్టే ముందరే, ఖమ్మం జిల్లాకు చెందిన శాసన సభ్యుడిగా నేను, నాతో పాటు మరికొందరు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన శాసన సభ్యులు అందరం కలిసి, తెలంగాణ ప్రాంతంలో, ఖమ్మం జిల్లాకు చెందిన ఏడు మండలాలు ఆ బిల్లులో పెట్టి, అవి అటు పోతా ఉన్నాయి, పోలవరం ప్రాజెక్టు కట్టుకోవడం కోసం 7 మండలాలు అవసరం లేకపోయినా, మాకు కావాలని వాళ్లు తీసుకుంటూ ఉన్నారు, అక్కడ దాదాపు 2 లక్షల మంది అమాయకులైన గిరిజనులకు చెందిన సారవంతమైన భూములు ఉన్నాయి, అవి మునిగిపోకుండా, వాళ్లకు పోకుండా ఉండాలని, కాపాడాలని ఖమ్మం జిల్లాకు చెందిన నాయకులుగా మేమందరం ఆనాటి యుపిఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీగారిని కలిసి వివరించాము అధ్యక్షా.

వాళ్లు పోలవరం కట్టుకుంటే మాకేం ఇబ్బంది లేదు కాని, అవసరం లేనటువంటి 7 మండలాల్ని తీసుకుంటున్నారు. నిన్న ముఖ్యమంత్రిగారు చెప్పి ఉన్నారు. సీలేరు ప్రాజెక్టు వంటి వాటిని కూడా తీసుకునే ప్రక్రియ జరుగుతున్నది, మేడం వాస్తవంగా ఇదీ పరిస్థితి అని మ్యాప్ ద్వారా వారికి వివరిస్తే, వారు కూడా అర్థం చేసుకుని, వెంటనే ఆనాడు ఆ బిల్లుకి రూపకల్పన చేస్తున్న జయరాం రమేష్‌గారితో, దిగ్విజయ్

సింగ్‌గారితో మాట్లాడారు. మన రాష్ట్రానికి మొట్టమొదటి చీఫ్ సెక్రటరీగా వచ్చిన రాజీవ్ శర్మగారు అప్పుడు హోం ఎఫైర్స్‌లో అడిషనల్ సెక్రటరీగా ఉన్నారు. వారు బిల్లు తయారు చేస్తుంటే, మమ్మల్ని వారి దగ్గరకు పంపించారు అధ్యక్షా. వీళ్లు చెప్పిన అంశాల మీద అర్జెంటుగా మీటింగ్ ఏర్పాటుచేసి, చర్చించి, పరిగణనలోకి తీసుకోండని చెబితే, మేము వారికి వివరించిన తరువాత దాన్ని పూర్తిగా విశ్వసించి 7 మండలాల్ని ఆ బిల్లులో లేకుండా, ఆ రెండు లక్షల ఎకరాలు అందులో పోకుండా, సెపరేట్‌గా మళ్లీ ఎమెండ్‌మెంట్ ఇచ్చి, ఆ బిల్లులో వాటిని తొలగించి, ఆ బిల్లుని పార్లమెంటులో ప్రవేశపెట్టి, ఆ 7 మండలాలు లేకుండా, అవి తెలంగాణలో ఉండేటట్లుగా బిల్లు పాస్ చేయించుకున్న వాస్తవ పరిస్థితిని తప్పనిసరిగా తమరి ద్వారా సభకి మరియు రాష్ట్రానికి తెలవాలని నేను చెప్పదలచుకున్నాను.

బిల్లు పాసయింది, బిల్లు పాసయిన తరువాత సాధారణ ఎన్నికలు వచ్చినయి. ప్రభుత్వాలు మారిపోయినయి. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఈ దేశంలో ఏర్పడింది. నరేంద్ర మోదీగారు ప్రధాన మంత్రి అయ్యారు. వారు మనల్ని అడక్కుండానే, ఈ రాష్ట్రంతో సంప్రదించకుండానే ఆర్డినెన్సు రూపేణా ఈ 7 మండలాల్ని ఆంధ్ర ప్రాంతానికి దఖలు చేస్తూ, వారు ఆర్డినెన్సుని ఇష్యూ చేసినటువంటి పరిస్థితి చాలా బాధాకరమైన అంశం అధ్యక్షా. ఎందుకనంటే ఆ 7 మండలాల్లో ఉన్నటువంటి అమాయకులైన గిరిజనులు, దాదాపు 2 లక్షల ఎకరాలు, తెలంగాణ ప్రాంతానికి సంబంధించి ఒక నది, ఆ నదిపైన ఉండే హైడల్ పవర్ ప్రాజెక్టులు అన్నీ కూడా మనల్ని అడక్కుండానే వారికి దఖలు పరిచారు. తెలంగాణ ప్రాంతం అంటే, తెలంగాణ ప్రజలు అంటే ఏ మాత్రం ప్రేమ లేనటువంటి ప్రధాన మంత్రిగారు ఆర్డినెన్సు రూపేణా వారికి దఖలు పరిచారు. నేను ఎందుకు చెబుతా ఉన్నానంటే వాళ్లు ఆర్డినెన్సు రూపేణా ఇవ్వడమే కాదు, అవకాశం దొరికిన ప్రతి సందర్భంలో ప్రధాన మంత్రిగారు బిల్లు పెట్టారు, తలుపులేశారు, బిల్లు పాస్ చేశారు, తల్లిని చంపారు, బిడ్డను బతికించారు అంటూ ప్రతి సందర్భంలో ఈ తెలంగాణ రీ-ఆర్గనైజేషన్ బిల్లుకు సంబంధించి, అవకాశం దొరికిన ప్రతి సందర్భంలో కూడా ఆనాడు జరిగిన ప్రక్రియని తప్పుపడుతూ వచ్చారు. అంటే ఆ బిల్లు రాకుండా ఉంటే బాగుండేదేమో, రాష్ట్రం ఏర్పడకుండా ఉంటే బాగుండేదేమో అనేటటువంటి ఆలోచన వచ్చే విధంగా వారు మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. ప్రతి సందర్భంలో కూడా తెలంగాణ రాష్ట్రం కావాలని కోరుకున్నవాళ్లందరి మనసుల్ని గాయపరుస్తుందని చెప్పడానికి నాకెటువంటి సందేహం లేదు అధ్యక్షా.

ఆనాడు మేము ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకి సంబంధించి, మహారాష్ట్రకి చెందిన కేవలం 3 వేల ఎకరాలు మాత్రమే ముంపుకి గురవుతున్నాయి,ఆ ప్రాజెక్టు కట్టడం ఈ రాష్ట్రానికి అవసరం అని కోరినప్పటికీ, ఆ 3 వేల ఎకరాలు ఈ రాష్ట్రానికి ఇవ్వరు. పక్క రాష్ట్రం రెండు లక్షల ఎకరాలు కావాలి, 7 మండలాలు కావాలి అంటే, మనల్ని అడక్కుండానే, ఆర్డినెన్సు ద్వారా వాళ్లకి అప్పనంగా అప్పచెబుతారు. అధ్యక్షా, ఇదెక్కడి న్యాయము? నిజంగా మీకు తెలంగాణ మీద ఏ మాత్రం ప్రేమ, గిరిజనుల మీద అభిమానం ఉంటే, అక్కడ మునిగిపోయేది వాళ్లు, కొత్తగా వాళ్లు ఎన్నో ఆశలతో, లక్ష్యాలతో రాష్ట్రాన్ని తెచ్చుకున్నారు అని కనీసం ఒక మాటయినా మాట్లాడితే బాగుండేది.

3.50 మ. అవి ఏమీ ఇవ్వకపోవటమే కాకుండా ఆ తర్వాత విషయం తెలిసి ఇదేసభ నుంచి ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపించాము. ఏడు మండలాలకు ఈ రకంగా ఆర్డినెన్స్ చేసి ఇవ్వడం కరెక్ట్ కాదు. మమ్మల్ని అడగండి. మా రాష్ట్రానికి ఈ రకంగా చేయడం ఇష్టం లేదని ఏకగ్రీవంగా సభలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు తీర్మానం చేసి పంపిస్తే కూడా ఏమి పట్టించుకోలేదు. మొన్న గోదావరిలో వరదలు వచ్చినప్పుడు భద్రాచలం అంతా మునిగిపోయింది. పోడెం వీరయ్యగారు, సీతక్కగారు ఆపైన ఉన్న మిగతా శాసనసభ నియోజకవర్గాల్లో ఉన్న ప్రాంత ప్రజానీకమందరూ కూడా మునిగిపోయిన ఆ భూములను, ఇండ్లను చూస్తూ ఉండిపోయారు. అక్కడకు వచ్చిన మంత్రిగారు కూడా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. అయ్యా

ఈ బాధలేమిటి అని అంటే కింద కడుతున్న పోలవరం ఎత్తు పెంచడం వల్ల మునిగిపోతున్నాయి, దీని గురించి ఆలోచన చేయండన్నారు. మేము చెబుతున్నాము. మీరు నిర్ణయం చేసేటప్పుడు మా ప్రాంత ప్రజలను , గిరిజలను కూడా ఆలోచనలో పెట్టుకోండి. పర్మిషన్లు లేని విధంగా మీరు ఎత్తు పెంచితే ఈ ప్రాంతమంతా మునిగిపోతున్నది. అంటే తెలంగాణ వాళ్లు అమాయకులు గిరిజనులే కదా, నోరు లేనటువంటివాళ్లు కదా, అడగరు కదా అని చెప్పి ఇష్టం వచ్చినట్లుగా చేస్తే ఇది ఈ రాష్ట్రానికి నష్టం చేసే ప్రక్రియ అవుతుంది. ఇది సరైనది కాదు. తప్పనిసరిగా ఈ సభ కేంద్ర ప్రభుత్వానికి దీనికి సంబంధించిన బాధను వ్యక్తపరచాల్సిందిగా మీ ద్వారా నేను కోరుతున్నాను. ఈ రాష్ట్రాన్ని ఇచ్చేటప్పుడు...

మిస్టర్ స్పీకర్ :- భట్టిగారూ, త్వరగా కంప్లీట్ చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- ఈ రాష్ట్ర అవతరణకు సంబంధించిన అంశంపైన మాట్లాడుతున్నాము. ఈ సభకు వచ్చిందే దాని కోసం , మనం మాట్లాడుకుందాము. భవిష్యత్తులో కూడా మనం సరైన నిర్ణయాలు తీసుకోకపోతే ఈ రాష్ట్రానికి ఇంకా ప్రమాదం పొంచి ఉంది. రీఆర్గనైజేషన్ బిల్లు చేసేటప్పుడు తెలంగాణ ప్రాంత ప్రజలు పాపం అమాయకులు, బలహీనవర్గాల వాళ్లు, శ్రీకృష్ణకమిషన్ రిపోర్టు ప్రకారం 93శాతం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు ఉన్న రాష్ట్రం, వాళ్లు వెలుగుల్లో ఉండాలి, అభివృద్ధి చెందాలి, వాళ్లకు ఇంకా ఆదాయం సమకూర్చే కార్యక్రమాలు ఇవ్వాలని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం యుపిఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీగారు ఆలోచన చేసి ఈ బిల్లులోనే అనేకం పొందుపరిచారు. ఎనిమిది సంవత్సరాలు అవుతున్నది, ఏమవుతున్నది దేశమంతా, ప్రపంచమంతా తిరుగుతున్నారు, ప్రపంచంతో పోటీ పడుతున్నామని చెబుతున్నారు. ఈ బిల్లులో చట్టప్రకారం వెనుకబడిన రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ప్రాంతానికి ఇచ్చిన ఈ హక్కులను కూడా తెలంగాణకు ఇవ్వకపోతే ఎలా? రాష్ట్రం తెచ్చుకున్నదే దాని కోసం కదా. రెండు జీవ నదులు అటుఇటు ప్రవహిస్తుంటే మధ్యలో ఉన్న దక్కన్ పీఠభూమి మనది. ఆ నదుల్లో నీళ్లు ఈ ప్రాంతానికి పారాలని పంటపొలాలకు మళ్లాలని ఆశించి పెద్దఎత్తున ఈ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాము. అటు అక్కడున్న రాష్ట్రానికి పోలవరం ఒక జాతీయ ప్రాజెక్టుగా ఇస్తే తెలంగాణ ప్రాంతంలో ఇక్కడ ఉండే ఒక పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టుకు కూడా ఒక జాతీయ ప్రాజెక్టుగా ఇవ్వాలని ఆనాడు పార్లమెంటులో చర్చ జరిగిన సందర్భంలో చెప్పారు. ఆనాటి ప్రధానమంత్రిగారికి కూడా చెప్పారు. తప్పనిసరిగా ఒక జాతీయ ప్రాజెక్టుకు కావల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం నుంచి ఇద్దామని చెప్పారు. ఒక జాతీయ ప్రాజెక్టు అంటే నాకు తెలిసి ఈ రోజు ఒక్కొక్క పెద్దపెద్ద ప్రాజెక్టు చూస్తుంటే లక్ష నుంచి లక్షన్నర కోట్ల దాక ప్రాజెక్టులకు ఖర్చు అవుతున్నాయి . అందులో 90శాతం నిధులు కేంద్రప్రభుత్వమే ఇస్తున్నది. 90శాతం అంటే దాదాపు లక్ష కోట్లు ఈ రాష్ట్రానికి ఇరిగేషన్ మీద కేంద్రప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు రాకుండా కోల్పోయాము. ఇది మనమందరం అడగాల్సిన అంశం. తెలంగాణ ఈ దేశంలో ఉన్న అంతర్భాగం అన్న ఆలోచన కూడా కేంద్రప్రభుత్వానికి ఉండాలి. నిధులు ఇవ్వాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- అధ్యక్షా, సబ్జెక్ట్ చాలా ముఖ్యమైనది. ఆ విషయం అందరికి కూడా తెలుసు. భట్టిగారికి మీ ద్వారా నా విజ్ఞప్తి ఏమంటే కొంత సమయాన్ని కూడా చూసుకోమని చెప్పండి. ఇప్పటికే సుమారు 20నిమిషాలు అయింది. వారు రీఆర్గనైజేషన్ యాక్ట్‌లో .....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, నేను మెల్లగా మంచిగా చెబుతున్నాను. వారు మాట్లాడుతుంటే మేము డిస్టర్బ్ చేశామా? సుమారు 15నుంచి 20 నిమిషాలు మాట్లాడిన తర్వాత రీఆర్గనైజేషన్ యాక్ట్‌లో ఉన్న మొదటి అంశం గురించి ఇప్పుడు మాట్లాడుతున్నారు. దయచేసి ....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

చాలా అంశాలు ఉన్నాయనే మేము కూడా చెబుతున్నాము. అవి మాట్లాడకుండా మీ సోదే మాట్లాడి,

మీ ఉద్యమం గురించి మాట్లాడుతున్నారు. చెప్పమంటారా మీ ఉద్యమం ఏమిటో? కాంగ్రెస్ ఏమి ఉద్యమం చేసిందో చెప్పాలా నేను? ఏమి మాట్లాడుతున్నారు మీరు? తెలంగాణ ఉద్యమం కాంగ్రెస్ పార్టీ చేసిందా? మేము అప్పటినుంచి ఊరుకుని కూర్చున్నాము. వాళ్లు ఉద్యమం ఏమి చేశారు. ఇదే భట్టిగారు.. అభివృద్ధి చెందిన తెలంగాణ రాష్ట్రం తీసుకుందాము ఇప్పుడు ఉద్యమం వద్దు అన్న మనిషివారు. వారు మాకు ఉద్యమం గురించి చెబుతున్నారు. మేము కూర్చొని 20నిమిషాల నుంచి వింటున్నాము. నేను మెల్లగా వారికి రిక్వెస్ట్ చేస్తున్నాను. టైమ్‌కూడా ఉంది, చాలా సబ్జెక్ట్‌లు ఉన్నాయి. ఆ సబ్జెక్ట్‌లన్నీ టచ్ చేయండి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. కానీ సబ్జెక్ట్ వారీగా వెళ్లండి కానీ మీరు ఉపోద్ఘాతము, స్పీచ్ ఇస్తూ 20నిమిషాలు వట్టిగనే మాట్లాడుతున్నారు. Please be confine to the points which are in AP Reorganization Act. అన్ని పాయింట్లు మాట్లాడండి. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ఇదెక్కడి అన్యాయం. మన రాష్ట్రానికి రావాల్సిన ప్రయోజనాల గురించి మాట్లాడుతుంటే వాళ్లకు ఏ మాత్రం చీమకుట్టినట్లుగా కూడా లేదు. ఎనిమిది సంవత్సరాలవుతుంది.

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఆగండి. తెలంగాణ ఇచ్చినవాళ్లము మేము. The Government of India...

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- అధ్యక్షా, నేను వారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. దయచేసి మమ్మల్ని ప్రొవోక్ చేయవద్దు. కాంగ్రెస్‌పార్టీ గురించి మాట్లాడమంటే మేము చాలా మాట్లాడుతాము. వాళ్లు మాట ఇచ్చింది ఎప్పుడు? 2004 ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకొని తెలంగాణ ఇస్తామని మాట ఇచ్చారు. 2004లో మాట ఇచ్చినప్పుడు ఇక్కడ, కేంద్రంలో కూడా వాళ్ల ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2009లో ప్రకటన చేశారు. 5సంవత్సరాలు సాగదీశారు. ప్రకటన చేసి మళ్లీ వాపసు తీసుకుని వేల మంది పిల్లలు చనిపోయిన తర్వాత 2014లో రాష్ట్రాన్ని ఇచ్చారు. 2004లో మాట ఇచ్చి వేల మంది పిల్లల ఉసురు పోసుకొని, వేల మందిని చంపిన తర్వాత 2014లో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. వాళ్లకు తప్పనిసరి పరిస్థితుల్లో ఇవ్వాల్సివచ్చింది. మేము ఇవన్నీ మాట్లాడదలచుకోలేదు. మేము కూడా సంయమనంతో ఉందామనకుంటే వారు అదేపనిగా 20నిమిషాల నుంచి అసలు విషయం ప్రక్కన పెట్టి , నేడు రాష్ట్రానికి కావాల్సింది ఏమిటో మాట్లాడకుండా వేరే విషయాలు మాట్లాడుకుంటూ పోతే మేము చూస్తూ కూర్చుంటామా? ఎవరికి తెలియదు, రాష్ట్రప్రజలందరికి తెలుసు. 2004లో ఒప్పుకొని పది సంవత్సరాలు ఏమి చేశారు, ఎవరెవరు ఆపితే మీరు ఆగిపోయారు, ఇవన్నీ తెలుసు. వేలమంది పిల్లలు చనిపోయిన తర్వాత ఇక తెలంగాణ ఇవ్వకపోతే మాకు నూకలు చెల్లవు అనే తప్పనిపరిస్థితుల్లో 2014లో తెలంగాణ ఇచ్చారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, శాసనసభ వ్యహారాల శాఖమంత్రిగారు.....

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

4.00 సా. ఇప్పుడు మీ ప్రయోజనాల కంటే రాష్ట్రప్రయోజనాలే ముఖ్యం. (సభ్యులు శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి గారిని ఉద్దేశించి) వినండి. సార్, వారు ఏమంటున్నారు, 2004లో మాట ఇచ్చారు 2014 సంవత్సరం వరకు ఇవ్వలేదంటున్నారు. నన్ను చెప్పనివ్వండి సార్. ఇదే చెప్పాలి.

(అంతరాయం)

సార్, నేను అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ వాడను, డీవియేట్ కాను, సభా మర్యాదలు పాటిస్తాను, సబ్జెక్ట్ మాట్లాడుతాను. నేను చెప్పేది వారికి తెలియాలి.

మిస్టర్ స్పీకర్ :- భట్టి గారూ, మీరు 20 నిమిషాలు సబ్జెక్ట్ వదిలిపెట్టి మాట్లాడారు. దానికి సమాధానం మంత్రిగారు ఇచ్చారు. మళ్లా దానికి క్లారిఫికేషనేంది? Kindly stick on to the subject, then only I will allow. సబ్జెక్టుకు లోబడి ఎన్ని అంశాలు మాట్లాడినా, టైం ఇస్తాను. అది కాకుండా మళ్లీ వాదోపవాదాలు చేసుకుంటే కష్టం. Please stick on to subject.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- ఇంత కంట్రోల్ అయితే ఎట్లా సార్? మీరంటే మాకు గౌరవముంది. మమ్మల్ని మాట్లాడనీయండి సార్. గొంతు నొక్కనూకండి. I am not blaming anybody. నేను ఏమంటున్నానంటే, ఒక బిల్లు పాస్ కావాలంటే సభలో మీకు మెజారిటీ ఉండాలి, భాగస్వామ్య పార్టీలన్నింటిన్నీ ఒప్పించాలి, ఆ ఒప్పించే క్రమంలో 2004 నుంచి 2014 వరకు ఉన్నటువంటి అందరిని ఒప్పించే కార్యక్రమం తీసుకొని ఆరోగ్యం సహకరించకపోయినా సభ.....(మైక్ కట్ చేయబడింది)

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- ఇది వద్దు సార్, ఎందుకంటే వారు పార్టీలను ఒప్పించే విషయం గురించి మాట్లాడితే మేము బాగా మాట్లాడతాం. మా నాయకుడు కేసీఆర్ గారు ఈ దేశంలో ఉన్న 39 పార్టీలను ఒక్కొక్క ఇంటికి చెప్పులు అరిగేలా తిరిగి ఒప్పించారు సార్. వాళ్లు ఎవరిని ఒప్పించారు? There was a compulsion. తెలంగాణ ఇవ్వని అనిశ్చితి పరిస్థితి వచ్చింది కాబట్టి, ఈ రాష్ట్రంలో ఆ రాజకీయ పరిస్థితి వచ్చింది కాబట్టే వారు ఇచ్చారు. మేము కాదనడం లేదు. అంతేగాని 20 నిమిషాలు ఇదే పనిగా ఇవన్నీ మాట్లాడాలా సార్? బ్రిటీష్ వారు మనకు భారతదేశాన్ని ఇచ్చారు, అంత మాత్రాన బ్రిటీష్ వాళ్లు మనకు దేవుళ్లవుతరా? గాంధీ గారు వేస్ట్, బ్రిటీషోళ్లే దేవుళ్లు అని అనాలా సార్? అట్లా అంటలేము. ఎందుకు, మంచిగా సబ్జెక్ట్ మీద కన్‌ఫైన్ అయి, సబ్జెక్ట్‌లో ప్రతీ అంశం మాట్లాడండి మాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- మంత్రి గారి ఆవేదనను నేను అర్థం చేసుకున్నాను. వారు చెప్పించే మాట్లాడుతున్నాను, నేను వేరేదేది మాట్లాడను. నిజమే, తెలంగాణ ఉద్యమంలో కొన్ని వేల మంది చనిపోయారు. వాళ్లు మాత్రం 400 మందినే గుర్తించారు, వారికి పెన్షన్స్ ఇస్తున్నారు. వేల మంది చనిపోతే, వాళ్లందరికీ ఇవ్వండి. తెలంగాణ ప్రాంతంలో ట్రైబల్ పాపులేషన్ ఎక్కువగా ఉంది కాబట్టి ఒక ట్రైబల్ యూనివర్శిటి పెట్టాలనే ఆలోచనతో దీంట్లో 13 షెడ్యూల్‌లో పొందుపరిచారు. ఈ ట్రైబల్ యూనివర్శిటీ ఏమైంది? ఇది మన హక్కు కదా. భారత్ పార్లమెంట్ చట్టంగా చేసి హక్కుగా ఇచ్చిన దాన్ని కూడా మనం పొందలేకపోతే ఎట్లా? It is not a begging.

మిస్టర్ స్పీకర్ :- ఎవరు ఇవ్వలేదు? ఇయ్యని వారు ఎవరు, అది చెప్పండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- ఏమైంది యూనివర్శిటీ? ఇవ్వాలి కదా. ఖిలాజికు సంబంధించిన హామీ విషయానికి వస్తే, మాది ఉమ్మడి ఖమ్మం జిల్లా సార్. బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ పెట్టాలని ఎప్పటి నుంచో ఆ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ. ఉద్యమం చేసే సమయంలో అందరూ తెలంగాణ వస్తే, వచ్చేస్తుందని అనుకున్నారు పాపం. ఏమైంది అధ్యక్షా ఇది. ఇక్కడికి ప్రధాన మంత్రి గారు ఎన్నిసార్లు వచ్చారు. ఎన్నిసార్లు వచ్చారు కేంద్ర మంత్రులు.

(అంతరాయం)

మంత్రిగారూ, ఒక్క నిమిషం. పార్లమెంట్ ప్రవాస్ యోజన అని..

(అంతరాయం)

అరె అన్నా, దండం పెడతా ఉండవే (సభ్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు గారిని ఉద్దేశించి) రాష్ట్రానికి సంబంధించిన సమస్య ఇది. ఈ మధ్య పార్లమెంట్ ప్రవాస్ యోజన అనే ఒక కొత్త కార్యక్రమం పెట్టుకొని కేంద్ర మంత్రులందరూ దేశంలో ఉన్న పార్లమెంట్ నియోజక వర్గాలన్నీ తిరుగుతున్నారు, మన దగ్గరకీ కూడా వచ్చారండి. ఆ వచ్చిన వాళ్లు వచ్చేటప్పుడు ఆ చట్టం తీసుకొని, చట్టంతో పాటు ఇందులో పొందుపరిచినవి ఇక్కడికి తీసుకువచ్చి 8 ఏళ్ల క్రితం ఏదో చట్టంలో పెట్టారు. మేము వస్తున్నాం, ఇక్కడ రెవ్యూ చేస్తున్నాం కాబట్టి ఇక్కడ ఇచ్చి పోతే బాగుంటుంది కదా అని ఒక ఫౌండేషన్ స్టోన్ వేసి, దానికి ఒక బడ్జెట్ కేటాయింపు చేసి పోతే బాగుండేది కదా. ఏమైంది అధ్యక్షా ఇది? సీరియస్ ఇష్యూ అధ్యక్షా. పెద్ద కొండలు అక్కడ మనకు అందుబాటులో ఉన్నాయి, రా మెటీరియల్. పెద్ద బడ్జెట్ ఉంది.

మిస్టర్ స్పీకర్ :- భట్టి గారూ, రీఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారంగా, కేంద్రం నుండి మనకు ఏమేమి రావలసి ఉంది,

ఏమేమి ఇవ్వలేదు, ఆ విషయాల గురించి చెప్పండి మీరు. ఉపోద్ఘాతం ఎందుకండీ? తమరు ఈ స్థానంలో కూర్చున్నారు, తమరికి తెలుసు. మాటిమాటికి నాతో చెప్పించుకునే అవసరం రావద్దు తమరికి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- కేంద్రం నుండి మంత్రులు, నాయకులు వస్తున్నారు, మాట్లాడి పోతున్నారు. ఎందుకు రావడం లేదు అధ్యక్షా? తెలంగాణ కొత్త రాష్ట్రం ఇచ్చాం, భారత్ పార్లమెంట్ ప్రకారం ఈ చట్టంలో ఉన్న అన్నింటిని అమలు చేయాలి. గిరీషం గారిలాగా మీరు ఏంది సార్..... (సభ్యులు ఎర్రబెల్లి దయాకర్ గారిని ఉద్దేశించి)

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు(పాలకుర్తి) :- మీకు సపోర్ట్‌గానే. ఒక్కటి సార్, విభజన చట్టంలో ఈ కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్శిటీ అదేవిధంగా బయ్యారం మొదలైనవి మా వరంగల్ పూర్వపు జిల్లా మరియు ప్రస్తుత మహబూబాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలని ఆరోజు కేసీఆర్ గారు పట్టుబట్టి విభజన చట్టంలో పెట్టించారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. మహబూబాబాద్ ఎంపి గాని, వరంగల్ ఎంపి గాని మా పార్లమెంట్ సభ్యులు రోజు ఢిల్లీలో ధర్నాలు చేస్తున్నారు. బిజెపి, వాళ్లకంటే సిగ్గు లేదు, అది పక్కకు పెట్టండి, వాళ్లకు విభజన చట్టంలో ఇవ్వలేదు. వాళ్లు ఉత్తగనే పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుకుంటూ తిరుగుతున్నారు. కోచ్ ఫ్యాక్టరీకి స్థలం కూడా అలాట్ చేశారు. సుప్రీంకోర్టు నుంచి అనుమతి తీసుకొని ఎండోమెంట్ ల్యాండ్‌కు రాష్ట్రప్రభుత్వం డబ్బులు కట్టి తీసుకొని కోచ్ ఫ్యాక్టరీకి అలాట్ చేశాం. అలాట్ చేసిన దాన్ని తీసుకొని పోయి గుజరాత్‌తోపాటు వేరే రాష్ట్రాలకు అలాట్ చేశారు. అక్కడ జాగ కూడా లేదు. ఆ ఇష్యూ పార్లమెంట్ సభ్యులు గాని, వీళ్లెవరూ కూడా పట్టించుకోలేదు. గిరిజన యూనివర్శిటీకి ఐదేండ్ల క్రిందట మేము ల్యాండ్ అలాట్ చేశాం. ల్యాండ్ అలాట్ చేయకపోయినా ఆంధ్రప్రదేశ్‌కు డబ్బులిచ్చారు, కిరాయి దాంట్లో నడిపిస్తున్నారు. మరి ఎన్నడైనా కాంగ్రెస్ ఎంపిలు ధర్నా చేశారా? చేతగాని బిజెపి ఎంపిలు పిచ్చిలేసినట్లుగా మాట్లాడుతారు. ఈ విషయమై ఏనాడైనా ఢిల్లీలో ధర్నానో లేక రాస్తారోకో చేసి అక్కడికి వెళ్లి పార్లమెంట్‌లో మాట్లాడిన సంఘటనలు ఉన్నాయా? కాంగ్రెస్ ఎంపిలు ఇంతమంది ఉన్నారు, బిజెపి ఎంపిలున్నారు, కిషన్ రెడ్డి గారు ఉన్నారు గాని ఎన్నడైనా మాట్లాడారా? అదే వేరే రాష్ట్రాలకు అలాట్ చేశారు. కోచ్ ఫ్యాక్టరీ అలాట్ చేశారు, గిరిజన యూనివర్శిటీని కూడా వేరే రాష్ట్రానికి అలాట్ చేశారు. చట్టం ఉన్నది సార్, హక్కు ఇది. మీ ఎంపిలు కూడా ఉన్నారు ఒక్కరోజైనా మాట్లాడారా?

4.10 సా. అధ్యక్షా, కోచ్ ఫ్యాక్టరీ అనేది చాలా సీరియస్ సబ్జెక్ట్, ఎట్టి పరిస్థితులలో మనం దీనిని పొందాల్సిందే, కేంద్రంతో తాడోపేడో తేల్చుకుని చట్టంలో పొందుపరచినవి అన్ని కూడా మనం ఈ రాష్ట్రానికి సంబంధించి పొందాల్సిందే. దీనికోసం ఎక్కడా రాజీపడవద్దని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కోచ్ ఫ్యాక్టరీతోపాటు "NTPC shall establish a 4000 MW power facility in the successor State of Telangana after establishing necessary coal linkages." అని చట్టంలో ఉంది. ఇది ఏమైంది? వచ్చిందా, ఇదీ రాలేదు. ఒక పక్కన నిన్న పవర్ బిల్లు పెట్టారు కదా, అందుకే అడుగుతున్నాను. ఇది మనకు హక్కు ద్వారా రావాల్సింది కదా, ఎందుకు రావడం లేదు, వాళ్లు ఏం చేస్తున్నారు. ఇదీ పాయే .....

మిస్టర్ స్పీకర్:- భట్టిగారు ఒక్క నిమిషం, తమరు రాష్ట్ర ప్రభుత్వాన్ని క్వశ్చన్ చేస్తున్నారా, కేంద్ర ప్రభుత్వాన్ని క్వశ్చన్ చేస్తున్నారా? సభ ద్వారా ఎవరిని ప్రశ్నిస్తున్నారు? విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అంటున్నారా? లేకపోతే రాష్ట్రాన్ని నిందిస్తున్నారా?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ఇవ్వాల్సింది కేంద్రమే కదా,

మిస్టర్ స్పీకర్ :- ఆ మాట అనండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, కేంద్రమే కదా ఇవ్వాల్సింది, ఇవ్వాల్సిన వాళ్లకు ఆ మాత్రం అర్థం అవుతుంది కదా, నేను చెప్పేది కూడా అదే, మీరు కూడా పొందాలి కదా, మీరు కూడా పోయి రావాలి కదా, మీరు కూడా పోరాటం చేయాలి కదా.....

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, వారు కేంద్రాన్నే అడుగుతున్నారు, కేంద్రం వాళ్లు ఇక్కడ లేరు కనుక మా దిక్కు చూస్తున్నారు సార్, తమరు అపోహపడవద్దు, పాపం వారు కేంద్రాన్నే అడుగుతున్నారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ఇదెక్కడి అన్యాయం సార్, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసేటప్పుడు, దానిలో పొందు పరచి వరాలుగా ఇచ్చాము. ఇప్పుడు పైన వారు, ఇక్కడ మీరు ఉన్నారు, మీరిద్దరు కొట్లాడి తీసుకురావాలి కదా, దానికి మా సహాయం కావాలంటే అంతో ఇంతో మేము కూడా కొట్లాడుతాము. కొట్లాడాలి కదా? NHAI shall take necessary steps to improve road connectivity in the backward regions of the successor State of Telangana. నాకు తెలిసి ఇదీ రాలేదు. ఆర్ అండ్ బి మంత్రిగారు.. "The Indian Railways shall within six months from the appointed day, examine the feasibility of establishing a Rail Coach Factory in the successor State of Telangana and improve rail connectivity in the State and take expeditious decision the thereon." Rail connectivity చేయడానికి కావాల్సిన లైన్లను కూడా వేయమని చెప్పారు. ఇవీ కూడా లేవు. అలాగే మరొకటి "Central Government shall take measures to establish rapid rail and road connectivity from the new capital of the successor State of Andhra Pradesh to Hyderabad and other important cities of Telangana" ఎనిమిది సంవత్సరాలైనా పెట్టలేదు, శూన్యం.

ఇవి కాకుండా ఇంతకు ముందు కేంద్ర ప్రభుత్వం ITIR ఇచ్చింది. దేశంలో హైద్రాబాదు నగరంలో ఐటీ సెక్టారు అభివృద్ధి చెందుతోంది, దానికి కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తే కొన్ని లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటుందని ఇచ్చారు. దానిని వారు ఇవ్వకపోగా ఉన్న దానిని కూడా కోత విధించారు. ఇదేనా మీకు తెలంగాణపై ఉన్న ప్రేమ? ఇవన్నీ చేయకపోగా ఉన్నవి తొలగించి మళ్లీ మిడతల దండులాగా తెలంగాణపై దాడి చేస్తూ ఇక్కడ మేమే అధికారంలోకి వస్తాము, ఎవ్వరూ లేరు మేమే దీనిని కుళిస్తాము అంటే, ఇదేనా మీకు తెలంగాణపై ఉన్న ప్రేమ అధ్యక్షా? సార్ కేంద్ర ప్రభుత్వాన్నే కాదు, రాష్ట్రా ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నాం, మేము ITIR మరియు ఇతరత్రాలు చట్టంలో పొందుపరచి ఇచ్చాము. మీరు ఏం చేస్తున్నారు? మీరు ఎందుకు పోరాటం చేయడం లేదు? చేయాలి కదా, కేంద్రంపై మీరు కూడా పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రానికి హక్కులుగా వచ్చిన వాటిని మనం సాధించాలని చెప్పి, అవసరమైతే ఇక్కడున్న స్టేక్ హోల్డర్స్‌ను కలుపుకుని పోరాటం చేసి తీసుకురావాలి కదా? తీసుకురావడంలో మీరు కూడా విఫలమయ్యారు. వాళ్లు ఇవ్వలేదు మీరు కూడా కావాలని పోరాటం చేయలేదు.

మిస్టర్ స్పీకర్ :- భట్టిగారు దయచేసి ముగించండి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, వారు చెప్పిన దానిపై గౌరవ మంత్రిగారు సవివరంగా చెబుతారు, కానీ భట్టిగారు సభను మిస్‌లీడ్ చేయవద్దు, మీరు కోరలేదనే మాట అనవద్దు, మిగతా విషయాలు వివరంగా చెబుతారు.

మిస్టర్ స్పీకర్ :- భట్టిగారు మీరు దీనిని కొనసాగిస్తూ పోతున్నారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, కొనసాగించడమేంటి సార్, రాష్ట్ర ప్రయోజనాలే కదా. ముఖ్యంగా మాకు ఎక్కువ నష్టం జరిగింది. అటు ఏడు మండలాలు పాయే, బయ్యారం పాయే.

మిస్టర్ స్పీకర్ :- రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడండి కానీ రాజకీయ ప్రయోజనాల గురించి కాదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ఈ అంశాలన్నింటిని రాష్ట్రప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుని విభజన చట్టంలో పొందుపరచిన ప్రతి అంశాన్ని సాధించడానికి రాష్ట్రప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ డిక్లేర్ చేసి కేంద్ర ప్రభుత్వం దగ్గరికి పోయి, మీ పార్లమెంటు సభ్యులతో మాట్లాడించండి, మా పార్లమెంటు సభ్యులు పదే పదే వీటన్నింటి గురించి సభలో

అడుగుతున్నారు. మీ సభ్యులతో కూడా అడిగించండి, ఈ రాష్ట్రం నుంచి ఇతర రాజకీయ పార్టీలకు సంబంధించిన సభ్యులు ఉంటే వారితో కూడా అడిగించండి. కేంద్రం నుంచి వచ్చే మంత్రులను ఒక మూవ్‌మెంట్‌లాగా ఇక్కడ కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికి అయ్యా, అమ్మా ఇదిగో మాకు ఇవి ఇచ్చారు హక్కులుగా వాటిని ఇవ్వాలని వారిని (కేంద్రాన్ని) అడిగే ప్రక్రియ అయినా చేస్తే రాబోయే సంవత్సర కాలంలో ఏమైనా అవకాశం ఉంటుంది. సంవత్సరం తరువాత మీరు అడిగేది లేదు వాళ్లు చేసేది లేదు. ఆతరువాత మేమే వస్తాము. తప్పనిసరిగా చట్టంలో పొందుపరచిన అంశాలన్నింటికి బడ్జెట్ కేటాయింపులు చేసి వాటిని ఇక్కడ అమలు చేస్తామని తమరి ద్వారా సభకి రాష్ట్రానికి తెలియజేస్తున్నాను.

సభాపతిగారూ.. మీరు కూడా వ్యవసాయం చేశారు. తమరికి వ్యవసాయం అంటే చాలా ఇష్టం – ఇరిగేషన్ ప్రాజెక్టుపై మీరు ప్రత్యేకమైన దృష్టి సారించి ఒక జాతీయ ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రానికి వచ్చేటట్లుగా మనమందరం గట్టిగా ప్రయత్నం చేయాలి. ఇవి చేయకపోగా ఇక్కడ ఉన్న వాటిలో కొన్ని అమ్మకానికి పెడదామని చెబుతున్నారు కేంద్ర ప్రభుత్వ సంస్థలకు సంబంధించి. మనం ఫెడరల్ స్పిరిట్‌ను, రాష్ట్రప్రయోజనాలను, ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూనే ఎంతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ప్రయోజనాల కోసం, హక్కుల కోసం గట్టిగా పోరాడుదామని చెబుతూ, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ యం. రఘునందన్ రావు:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం – 2014 పై జరుగుతున్న లఘు చర్చలో మాట్లాడే అవకాశం కల్పించిన తమరికి ధన్యవాదాలు. ముందుగా తమరికి ఒక విజ్ఞప్తి. నలుగురు సభ్యులున్న కాంగ్రెస్ పార్టీ సభ్యులకు 45 నిమిషాలు మాట్లాడే అవకాశం ఇచ్చారు. దయచేసి నాకు ఒక పదిహేను నిమిషాలైనా ఇవ్వాల్సిందిగా సవినయంగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను. I don't want to blame anybody Sir,

మిస్టర్ స్పీకర్ :- డీవియేట్ కాకుండా మాట్లాడండి.

శ్రీ యం. రఘునందన్ రావు :- అధ్యక్షా, నూటికి నూరు శాతం ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్తీకరణ చట్టం 2014 గురించే మాట్లాడుతాను. నేను గౌరవ సభ్యులు భట్టిగారి లాగా రాజకీయ ఆరోపణలు చేయదలచుకోలేదు.

(శ్రీ మల్లు భట్టి విక్రమార్కగారు మైక్ లేకుండా మాట్లాడుతూ.. తన పేరు తీసుకున్నందుకు అభ్యంతరం వ్యక్తం చేశారు)

(శ్రీ మల్లు భట్టి విక్రమార్కగారిని ఉద్దేశించి) తరువాత తమరికి మాట్లాడే అవకాశం ఇస్తారు, మీ పేరు నేను కావాలనే వాడాను సార్. తరువాత తమరికి అవకాశం ఇస్తారు మీరు మాట్లాడవచ్చు, అది తప్పు కాదు వారికి అవకాశం ఇవ్వడానికే నేను స్కోప్ ఇచ్చాను. 1200 మంది విద్యార్థులు అమరులయ్యే వరకు తెలంగాణ రాష్ట్రం ఇవ్వనటువంటి కాంగ్రెసు పార్టీ ఈరోజు భారతీయ జనతాపార్టీని ఈ సభ ద్వారా బదనాం చేయాలను అనుకుంటుంది కాబట్టే ఆ పక్ష నాయకుడి పేరును ప్రస్తావించాల్సి వచ్చింది. యస్, కరీంనగర్ సభలో 2004వ సంవత్సరంలో చెప్పినట్టు యుపిఏ కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో పెట్టిన మాటని వెంటనే అమలుపర్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. వారు చెప్పిన ఐటీఐఆ ప్రాజెక్టుని 2009లో ప్రకటించింది తెలంగాణ రాష్ట్రంపై ప్రేమ కొద్దో, తెలంగాణ రాష్ట్రంలో యువకుల కోసం ప్రకటించలేదు. కాంగ్రెసు పార్టీ రెండవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత 2009లో తెలంగాణపై చేసిన ప్రకటనని వెనుకకి తీసుకుంటున్న సందర్భంలో ఈ ప్రాంత నిరుద్యోగ యువకుల నుంచి ప్రజ్వరిల్లుతున్న కోపాగ్నికి దహనం కాకుండా ఉండడానికి ITIR ప్రాజెక్టు ఇస్తామని, తరువాత నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉన్న పార్టీగా యుపిఏ–2 ఆరోజు ఇవ్వలేకపోయారు.

4.20 సా. వాస్తవానికి నేను సబ్జెక్టుకు సంబంధించి మాత్రమే మాట్లాడదామని అనుకుంటూ భట్టి గారికి మళ్లీ మీరు అవకాశమివ్వాలనే వారి పేరు ప్రస్తావించాను. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం,2014,షెడ్యూల్ XIIIలో

shall examine అని రాశారు. శాసన సభాపతి గారి ద్వారా కాంగ్రెస్ పెద్దలకు, రాష్ట్రప్రభుత్వ పెద్దలకు చేసే విజ్ఞప్తి ఏమిటంటే ,ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించి ఇందాక గౌరవ మంత్రివర్యులు కూడా మాట్లాడారు. SAIL shall examine within six months from the appointed day, the feasibility of establishing an integrated steel plant in Khammam District of the successor State of Telangana. ఈ విషయం గౌరవ మంత్రి గారి దృష్టిలో కూడా ఉన్నది. SAIL within six months లోపల కాంగ్రెస్, టీఆర్ఎస్ మరియు ఇతర అన్ని పార్టీలకు సంబంధించిన గౌరవ పార్లమెంటు సభ్యులతోబాటు ఎక్స్‌పర్ట్ కమిటీ మెంబర్స్‌ను కూడా వేసి తెలంగాణ రాష్ట్రానికి పంపించి సెయిల్ ఆధ్వర్యంలో ఖమ్మంలో ఈ స్టీల్ ప్లాంటు పెట్టడానికి ఫీజిబిలిటీ ఉందా లేదా అనేది గౌరవ పార్లమెంటు సభ్యులు, ఎక్స్‌పర్ట్ కమిటీ సభ్యులతో ఒక నివేదికను ఇవ్వాలని భారత ప్రభుత్వం అడిగింది. తమరు అనుమతిస్తే మళ్లీ వచ్చే సెషన్‌లో ఆ నివేదికలో ఏం ఇచ్చారనేది చెబుతాను. ఈరోజు ఈ సభలో ఎమ్మెల్యేగా ఉన్నటువంటి మా మిత్రుడు గతంలో పార్లమెంటు సభ్యులుగా ఉన్నందున వారికి బాగా తెలుసని నేను భావిస్తున్నాను. ఆరోజు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులుగా ఉన్న గౌరవ టీఆర్ఎస్ పార్లమెంటు సభ్యులు ఆరోజు ఖమ్మంలో, బయ్యారంలో స్టీల్ ప్లాంటు పెట్టాలా వద్దా అనేది తేల్చడానికి ఈ సెయిల్ వేసిన కమిటీలో వారు కూడా సభ్యులుగా ఉన్నారని నా దగ్గర ఉన్న రిపోర్టు చూపిస్తున్నది. ఇది వారి దృష్టిలో కూడా ఉన్నదని నేను అనుకుంటున్నాను.

నిజంగా కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం బిల్లులో తెలంగాణ రాష్ట్రానికి కూడా ఒక జాతీయ ప్రాజెక్టు ఇవ్వాలి, తెలంగాణ ప్రాంతం వెనుకబడింది, ఇక్కడ కష్టాలు తీరాలని వారికి ఉంటే ఆరోజు పోలవరానికి జాతీయ హోదా రాసినటువంటి అదే చేతులతో తెలంగాణ రాష్ట్రంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదాను ఇచ్చి ఉంటే మరింత బాగుండేదని నేను ఈ సందర్భంగా వారి దృష్టికి తీసుకొస్తున్నాను.

In the 10th point, it was mentioned that the Indian Railway shall examine, within six months from the appointed day, the feasibility of establishing the Railway Coach Factory. ఆ జిల్లాకు సంబంధించిన గౌరవ మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. వారు చెప్పినట్లుగా ఎండోమెంట్స్‌కు సంబంధించిన స్థలాలను వారు కష్టపడి హైకోర్టులో పెండింగులో ఉన్న కేసులను కూడా వారితో విత్‌డ్రా చేయించి తరువాత వారు కేటాయించారని చెప్పారు. అప్పటికి ఒక టెన్యూర్ పూర్తియినట్లు నాకు యాదికున్నది. ఆ తరువాత గౌరవ ఐ.టి మరియు మునిసిపల్ శాఖామాత్యులు మీరు అక్కడ కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వడం లేదు కాబట్టి మేం భాగ్యనగరం పక్కనే ఒక కొత్త కోచ్ ఫ్యాక్టరీని లేటెస్ట్ టెక్నాలజీతో పెడతామని అన్నారు, అది దాదాపు పూర్తి కావస్తున్నది, రేపో, మాపో రైల్ డబ్బాలు కూడా వస్తాయని మంత్రిగారు చెప్పినందున వరంగల్‌లో ఇంకొక కోచ్ ఫ్యాక్టరీ అవసరం లేదేమోనని భావించి ఉంటారని నేను అనుకుంటున్నాను. ఆల్‌రెడీ తెలంగాణలో ఒక కోచ్ ఫ్యాక్టరీ.....

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, రఘునందన్‌రావు గారు పూర్తి వివరాలను తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు నన్ను ఆదేశిస్తే నేను ఎండోమెంట్స్ వారితో మాట్లాడి, నాకంటే ముందు కడియం శ్రీహరి గారు మంత్రిగా ఉన్నప్పుడు కూడా అలాట్ చేసిన దానికి ఇంకా ఎక్కువ ల్యాండు కావాలని అడిగితే మేం ఎక్కువ ల్యాండును సమకూర్చినట్లుగా సమాచారాన్ని కేంద్రానికి పంపించిన తరువాత మా పార్లమెంటు సభ్యులు కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు గురించి అడిగితే ఇప్పుడు ఇవ్వలేం, మీకు డబ్బాలు కడిగే ఫ్యాక్టరీనే ఇస్తామని అన్నారు, అది వేస్టు. ఆతరువాత ల్యాండు అలాట్ చెయ్యని రాష్ట్రాలకు అలాట్ చేశారు. కేటీఆర్ గారి మీద తప్పులు మోపడం సరైనది కాదు. హైదరాబాదు నగరానికి ప్రైవేటు ఇన్వెస్టార్లు వచ్చారు, మాకు వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని కేసీఆర్ గారు రాశారు, శాసనసభ నుంచి తీర్మానం కూడా చేసి పంపించినప్పటికీ

కేంద్ర ప్రభుత్వం కావాలని దానిని పక్కకు పెట్టడం జరిగిందనేది రఘునందన్‌రావు గారు అర్థం చేసుకోవాలి.

ఇక బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ గురించి కూడా రఘునందన్‌రావు గారికి అవగాహన ఉండాలి. బిజెపి ఎంపీ కిషన్‌రెడ్డి గారు మరియు వారి ఇతర సభ్యులు బయ్యారంలో ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ధర్నా చేశారు. మరి ఇప్పుడు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని బిజెపి ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదనేది చెప్పాలి. అదే విధంగా గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు గురించి ఎంత ల్యాండు కావాలంటే అంత ల్యాండు ఇచ్చి కూడా అయిదు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ మన తెలంగాణకు ఇవ్వకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ల్యాండు సమీకరించకపోయినా వారికి గిరిజన యూనివర్సిటీని ఇచ్చి ప్రైవేటు భవనంలో నడిపిస్తున్నారు. ఎందుకు తెలంగాణ రాష్ట్రం మీద ఇంత కక్ష సాధిస్తున్నారని బిజెపి ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు అనేది చట్టంలో మనకు వచ్చిన హక్కు. ఇవన్నీ వదిలేసి కాంగ్రెస్ పార్టీ అదెందుకు ఇవ్వలేదు, ఇదెందుకు ఇవ్వలేదని మాట్లాడుతున్నారు గానీ చట్టంలో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చినవే బిజెపి ప్రభుత్వం ఇవ్వడం లేదు.

శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ :- అధ్యక్షా, వరంగల్‌కు కోచ్ ఫ్యాక్టరీ రావాలన్నది ఇప్పటి డిమాండు కాదు. గడచిన 40 సంవత్సరాల నుంచి వరంగల్ జిల్లా ప్రజలందరూ కోరుకుంటున్నారు. ఒకసందర్భంలో వచ్చినట్లే వచ్చి పంజాబ్ రాష్ట్రంలో అల్లర్లు జరుగుతున్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజీవ్‌గాంధీ గారు అక్కడికి తీసుకెళ్లారు. ఆ తరువాత ఆ పోరాటం నిరంతరంగా కొనసాగుతున్నది. మొన్నటికి మొన్న అప్పుడున్న మా మాజీ పార్లమెంటు సభ్యులు వినోద్ కుమార్‌గారు కూడా ఈ అంశాలపైన ఆనాటి ఉద్యమనేత నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి అనేక అంశాలను పొందుపర్చిన దాంట్లో ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ రావాలని అడిగారు. ఈ అంశం విభజన చట్టంలో కూడా ఉన్నది. వరంగల్‌కు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీని మహారాష్ట్రలోని లాతూర్‌కి తీసుకెళ్లారు. మన రాష్ట్రానికి వచ్చినట్లే వచ్చి ఇతర రాష్ట్రాలకు పోతున్నాయి కాబట్టి ఇది ప్రజల డిమాండు, ఒకప్పుడు కాంగ్రెస్ మోసగించింది, ఇప్పుడు బిజెపి మోసగించింది. కాబట్టి ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలను క్షమించరు. ఎట్టి పరిస్థితులలో కచ్చితంగా విభజన చట్టంలో ఉన్న మూడు అంశాలపైన మా ఉద్యమనేత ఇప్పుడున్న మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో ఇక్కడి ప్రజలు పోరాడి సాధిస్తారు.

శ్రీ ఎమ్. రఘునందన్ రావు:-. అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టులలో రోడ్లలో కేంద్ర ప్రభుత్వం ఏమైనా చేసిందా, ఇంటర్ కనెక్టివిటీ ఏమైనా పెంచిందా అని వారు అడిగారు. రష్యన్ రైల్వేస్, భారత రైల్వేల సంయుక్త భాగస్వామ్యంతో హైదరాబాదు, నాగపూర్ మధ్య సెమీ హైస్పీడు రైలు కోసం డిపిఆర్ పూర్తయింది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు గారు కలలు గన్నటువంటి తూప్రాన్ మనోహరాబాదు, గజ్వేల్ నుంచి సిద్ధిపేట వరకు రైల్వేలైను పూర్తయింది. మొన్న మా మంత్రి గారు అక్కడికి వెళ్లి ఆ టెర్మినల్‌కు సంబంధించిన భూసేకరణ విషయంలో కొంత భాగం రాష్ట్రప్రభుత్వం చేయాల్సింది పెండింగు ఉంటే అది కూడా పూర్తి చేస్తామన్నారు.

ఇంకొక విషయం నేను సభ దృష్టికి తీసుకొచ్చేదేమంటే.. గౌరవనీయులు లాలూ ప్రసాద్ యాదవ్ గారు కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు సహచర మంత్రిగా గౌరవనీయులు కేసీఆర్ గారు ఉద్యమ నాయకుడు ఈ రైల్వేలైను గురించి అడిగితే 2005 రైల్వే బడ్జెట్‌లో 300 కోట్ల రూపాయలు దీనికి కేటాయించామని చెప్పి నరేంద్రమోదీ గారు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత 2016లో గజ్వేల్‌లో మిషన్ భగీరథ కార్యక్రమానికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని ప్రధానమంత్రి గారి దృష్టికి తీసుకెళితే వెంటనే పనులు ప్రారంభించడం జరిగింది. మనోహరాబాద్ నుంచి మొదలుకుంటే రైల్వేలైను గజ్వేల్ నుంచి సిద్ధిపేట వరకు చేరింది. It is a fact, born by record also. అక్కన్నపేట నుంచి మెదక్ వరకు రైల్వేలైను అనేది గౌరవనీయులు కే.శే.పూర్వ మెదక్ జిల్లా నుంచి సీనియర్ పార్లమెంటేరియన్

అయిన బాగారెడ్డి గారు కన్న కల, వారు ఏడు సార్లు శాసనసభ్యుడిగా, రెండు సార్లు పార్లమెంటు సభ్యునిగా ఉన్నప్పటికీ పూర్తి కాలేదు. నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో ప్రస్తుతం అక్కన్నపేట నుంచి మెదక్ రెల్వేలైను కూడా పూర్తయింది. ఈ రకంగా చెప్పుకుంటూపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత 2014 నుంచి ఈరోజు వరకు 1,110 కోట్ల రూపాయలను కొత్త రైల్వే లైను పనుల కోసం బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. 31వేల 281 కోట్ల రూపాయల విలువైన రైల్వే ప్రాజెక్టు పనులకు ఇప్పటికే డిపిఆర్‌లకు ఆమోదమొంది. బీబీనగర్ నుంచి గుంటూరు మధ్య రెండవ రైల్వే లైను నిర్మాణానికి తుది సర్వే పూర్తయింది. రెండు సంవత్సరాల క్రితం దీనికి 2వేల 480 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్‌లో కేటాయించింది.

4.30 సా. అధ్యక్షా, ఈ ఏడేండ్లలో రాష్ట్రంలో 2,465 కిలోమీటర్ల రాష్ట్ర రహదారులని జాతీయ రహదారులుగా మార్చడం జరిగింది. ఈ ఏడేళ్లలో రూ.31,614కోట్లని జాతీయ రహదారుల విస్తరణ కోసం ఇవ్వడం జరిగింది. పూర్వ మెదక్ జిల్లా కాల్వకల్ వద్ద, పూర్వ మెదక్ జిల్లా పటాన్ చెరువు–బిహెచ్ఈఎల్ మధ్యన ఉన్నటువంటి ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని హైవేల విస్తరణ కోసం మొన్ననే కేంద్ర మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నితిన్ గడ్కరీ గారు వచ్చినప్పుడు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని వాటికి కూడా నిధులు కేటాయించడం జరిగింది. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన క్రింద మూడవ దశ కింద 1,730కోట్లతో 2,396 రహదారులను మంజూరు చేయడం జరిగింది. ఇది కేవలం నాకన్న ముందు మాట్లాడినటువంటి గౌరవ పెద్దలు ఏమి ఇవ్వలేదు, రైల్వే కనెక్టివిటీ, రోడ్ల కనెక్టివిటీ ఇవ్వలేదనే పదం వాడారు. కాబట్టి, తమరి ద్వారా సభ దృష్టికి, తెలంగాణ సమాజం దృష్టికి తేవాలనుకునే ఉద్దేశ్యంతో మాత్రమే చెబుతున్నాను.

గౌరవ మంత్రివర్యులు ప్రస్తావించినటువంటి రెండు అంశాలు ఒకటి బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, రెండు వారు అడుగుతున్నటువంటి కోచ్ ఫ్యాక్టరీ.. ఈ రెండింటికి సంబంధించి బిల్లులోనే feasibility అనే పదాన్ని పెట్టారు. ఆ feasibility కోసం సెయిల్ అనేటువంటి సంస్థని అపాయింట్ చేశారు. అది అందరి దృష్టిలో ఉంది. గౌరవ మంత్రివర్యుల దృష్టిలో కూడా ఉంది. వరంగల్ జిల్లాకు సంబంధించినటువంటి మంత్రి వర్యుల దృష్టిలో కూడా ఉంది. నూతనంగా శాసనసభకు వచ్చాను కాబట్టి నా విజ్ఞప్తి ఏమిటంటే, I may be right. If I am wrong, kindly correct me also. నేను ఏమంటున్నానంటే, ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం–2014లో ఏమైనా ఇబ్బందులు కనబడితే, చట్టంలో హామీలు కాదు అధ్యక్షా. చట్టంలో పెట్టినటువంటి అంశాలు ఒకవేళ నెరవేర్చబడకపోతే నన్ను విమర్శించి, లేదంటే కేంద్రాన్ని విమర్శించి నాకన్న ముందు మాట్లాడినటువంటి పెద్దలకు సంబంధించినటువంటి అనేకమంది పార్లమెంట్ సభ్యులకు కూడా పార్లమెంట్‌లో వేదిక ఉంటుంది. Definitely if there is something to be corrected in Andhra Pradesh Reorganisation Act, 2014, I welcome it Sir. I feel personally that Parliament is the right platform. కాదూ, మనందరం కూడా మన రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం మీద మాట్లాడాలని అనుకుంటే ఖచ్చితంగా అఖిలపక్షం వేయమని అడగండి సార్. దయచేసి అందరితోపాటు మేము కూడా వస్తాం. ఇందాకనే మంత్రి గారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. గతంలో శ్రీ జి. కిషన్ రెడ్డి గారు బయ్యారంలో స్టీల్ ప్లాంట్ పెట్టాలని నిరాహార దీక్ష చేశారని అడిగారన్నారు. ప్రస్తుతం అదృష్టం కొద్దీ వారు కేంద్రంలో మంత్రివర్యులుగా ఉన్నారు కాబట్టి, అందరం పోదాం. కేంద్ర ప్రభుత్వం నుండి Andhra Pradesh Re-organisation Act -2014 లో రావాల్సినటువంటి ప్రతి అక్షరం feasibility, possibility, shall, may లు వద్దు సార్. కావాలని చట్టంలో పెట్టి ఈరోజు వరకు ఏమైనా అమలు జరగకపోతే, నాకున్న అంచనా మేరకు

ఒక ట్రైబల్ యూనివర్సిటీ అంశం మినహా మిగతా అన్నింటి విషయంలో వారు shall, feasibility, if possible అనే పదాలు జోడించి ఆ చట్టాన్ని మరికొంత హామీల వైపు డైవర్ట్ చేశారు తప్ప, వారు త్రికరణ శుద్ధితో పెట్టిన ప్రతి అంశాన్ని మేము చేశాం. ఐటిఐఆర్ విషయంలో కూడా వారు నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా చేయలేకపోయారు. నా విజ్ఞప్తి ఏమిటంటే, పార్లమెంట్‌లో టిఆర్ఎస్ పార్టీ సభ్యులున్నారు, కాంగ్రెస్ పార్టీ సభ్యులున్నారు, మానుండి కూడా నలుగురు సభ్యులున్నారు. నేను తమరిద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా చేస్తున్నటువంటి సవినయమైనటువంటి అప్పీల్, kinldly organise an All Party Meeting. అఖిల పక్షాన్ని తీసుకొని ఢిల్లీకి పోదాం. ఎనిమిది సంవత్సరాల్లో ఈమధ్య చెడిందని మమ్మల్ని కొంతమంది ఆరోపిస్తున్నారు. చెడిందో, చెడలేదో భగవంతునికి తెలుసు. కానీ, రాష్ట్రానికి రావలసినవి ఏమైనా ఉంటే నిజాయితీగా భారత పార్లమెంట్ నుండి, భారత ప్రభుత్వం నుండి తెచ్చి ఇస్తాం. కానీ, ఏదో తల్లిని చంపి బిడ్డను తీశారు. నరేంద్ర మోడీ గారు 'You have not followed the procedure' అని చెప్పారు, తెలంగాణ ఇవ్వకూడదని ఎక్కడా కూడా చెప్పలేదు. తెలంగాణకి భారతీయ జనతా పార్టీ ఆరోజు భేషరతుగా మద్దతు తెలిపింది. కాబట్టే, ఆరోజు బిల్లు పాస్ అయింది తప్ప, క్రెడిట్ ఏదో మేమే తీసుకుంటాం. ఏం తీసుకుంటారు? 1200 మందిని చంపినాక క్రెడిట్ మీకు ఎట్లా వస్తుంది? కాబట్టి, రాజకీయపరంగా అసెంబ్లీ అనే ఈ వేదికని రాజకీయ విమర్శల కోసం వాడుకోవద్దని తమరి ద్వారా గౌరవ సభ్యులకి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, ఏపి రిఆర్గనైజేషన్ యాక్ట్ అమలులో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం మీద ఈరోజు సభలో చర్చ జరుగుతోంది. దీనిమీద గౌరవనీయులు భట్టి విక్రమార్క గారు, జాఫర్ హుస్సేన్ గారు, పెద్ది సుదర్శన్ రెడ్డి గారు, రఘునందన్ రావు గారు మాట్లాడటం జరిగింది.

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ గురించి భట్టి గారు కూడా కొంత స్పృశించారు, కొంత చెప్పే ప్రయత్నం చేశారు. 2001లో కెసిఆర్ గారు టిఆర్ఎస్ పార్టీని తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పాటు చేసిన రోజుల్లో, అప్పటికే అనేకమంది తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాన్ని ప్రారంభించడం, మధ్యలో వదిలి వేయడం వల్ల ప్రజల్లో ఒక అపనమ్మకం అనేది ఏర్పడింది. వాస్తవంగా ఉద్యమం కూడా ఎప్పుడు ప్రారంభించారంటే, ఆరోజు బషీర్‌బాగ్‌లో పెంచిన కరెంట్ బిల్లులు దించాలని రైతులంతా ఆందోళన చేయడానికి వస్తే ఆనాడు బషీర్‌బాగ్ చౌరస్తాలో అప్పటి ప్రభుత్వం కాల్పులు జరిపితే నలుగురు రైతులు అక్కడికక్కడే మరణించారు. ఆ బాధలోంచి ఇంకా తెలంగాణ ఎంతకాలం బాధపడాలి, తెలంగాణ వ్యవసాయమే విద్యుత్ మీద ఆధారపడిందని ఆ కాల్పులు జరిపిన వార్త తెలిసిన మరు నిమిషంలో అప్పటి ముఖ్యమంత్రి గారికి వారు బహిరంగా లేఖ వ్రాశారు. ఇది దుర్మార్గం, ఇది అన్యాయం, దీనిని పూర్తిగా ఖండిస్తున్నాం అని చెప్పి లేఖ వ్రాయడం జరిగింది. అక్కడినుండి తెలంగాణ ఉద్యమానికి బీజం పడింది.

వాస్తవానికి వారు ఉద్యమం ప్రారంభించిన నాడు చాలామంది చాలా రకాలుగా అపహాస్యం చేశారు. టిఆర్ఎస్ పార్టీ ప్రారంభించిన నాడు పిడికిలి మంది లేరు, మీరెట్ల తెలంగాణ సాధిస్తారని మాట్లాడారు. కొంతమంది ఇది పుబ్బలో పుట్టి మఖలో కలిసిపోతుంది అని మాట్లాడారు. కొంతమంది నీటి బుడగ లాంటిదని, పాలపొంగు లాంటిదని, ఈ బక్కపలచని వాడితో తెలంగాణ సాధ్యమవుతుందా అని అవహేళన చేశారు. కానీ, ముఖ్యమంత్రి గారు ఎంతో పట్టుదలతో, వారు ఎన్నో అవమానాలను ఎదుర్కొంటూ, కొన్ని సందర్భాల్లో వారిమీద దాడి కూడా జరిగింది. మహబూబ్‌నగర్‌లో పర్యటిస్తుంటే రాళ్లతో కొడితే వారికి దెబ్బ కూడా తాకింది. ఎన్ని దాడులు జరిగినా, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత అణచివేయాలని చూసినా ఇదే సభలో వై.ఎస్. రాజశేఖర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ కావాలంటే .. ఇదేమన్న సిగరెట్టా, బీడా అని మాట్లాడారు. వంద కోట్ల మంది ఒప్పుకుంటే తెలంగాణ అని మాట్లాడారు.

అనేక రకాల అవమానాలు, అపహాస్యాలు. తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వం ఏమి చేసుకుంటావో చేసుకో అని మాట్లాడారు. కానీ, అయినా మేము పోరాటం చేస్తూ, చేస్తూ, ప్రయత్నం చేస్తూ పోయాం.

ఆరోజు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ శాసనసభ్యులు ఈ సభలో ఉన్నారు. మనకు ఏమి జరిగిందో తెలుసు. నేను ఆ వివరాల్లోకి పోను. కానీ, వాటన్నింటిని కూడా ఎదుర్కొంటూ ముందుకు పోయాం. 610 జి.ఓ. మీద ఏ రకంగా పోరాటం చేశాం. ఆ విషయాలు కూడా మీ అందరికీ తెలుసు. చిట్ట చివరికీ ఆనాడు ముఖ్యమంత్రి గారు ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని చావు నోట్లోకి పోతే ఢిల్లీ నుండి ప్రకటన వచ్చింది. తెలంగాణ ప్రకటన ఏ సందర్భంలో వచ్చింది, ఎప్పుడు వచ్చింది, ప్రేమ కొద్ది ఇచ్చారా? కమిట్‌మెంట్ కొద్ది ఇచ్చారా? యావత్ తెలంగాణ ప్రజల్ని ఒక్క తాటి మీదకు తీసుకొని వచ్చి, మొత్తం తెలంగాణ అగ్ని గుండంగా మారే పరిస్థితుల్లో, కెసిఆర్ గారికి ఇక ఏమైనా జరిగితే తెలంగాణ మొత్తం భస్మం అయిపోతుందని ఢిల్లీ మొత్తం గజగజ వణికే పరిస్థితుల్లో ఆరోజు తెలంగాణ ప్రకటన వచ్చింది.

ఇది మనందరికి కూడా తెలుసు. కాబట్టి, కేసీఆర్ గారి యొక్క పోరాటం వల్ల, ఆయన పట్టుదల వల్ల, ఆయన నిరంతర కృషివల్ల తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగింది. ఇచ్చినట్లే ఇచ్చి, వెనకకు పోతే ఏమైందీ? ఇదే శాసనసభలో తెలంగాణ శాసనసభ్యులు రాజీనామా చేయాలని నినదించారు. ఆనాడు సీమాంధ్ర శాసనసభ్యులందరు రాజీనామా చేస్తే, ఇచ్చిన తెలంగాణను కాంగ్రెస్ పార్టీ వెనకకు తీసుకుంది. కానీ, తెలంగాణ శాసనసభ్యులందరు మీరు కూడా రాజీనామా చేయాలని తెలంగాణ ప్రజలు అంటే ఎవరు చేశారు అధ్యక్షా? ఒక్క టిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు మేమంతా రాజీనామా చేసి ఆరోజు ప్రజల్లోకి వెళ్లాం. ఇదే కాంగ్రెస్ పార్టీ నాయకులను రాజీనామా చేయమంటే వెనక్కి పోయారు. బిజెపి పార్టీకి ఉన్నదే ఇద్దరు ఎమ్మెల్యేలు. అందులో ఒకాయన రాజీనామా చేస్తే, ఇంకోయన కిషన్ రెడ్డి గారు రాజీనామ చేయకుండా వెనకకు వెళ్లారు. ఆ రాజీనామా చేసిన శ్రీ లక్ష్మీ నారాయణ గారిని కేసీఆర్ గారే స్వయానా భుజాన వేసుకొని స్వయంగా వెళ్లి తిరిగి ఆయనను గెలిపించుకున్న విషయం కూడా మీకు బాగా తెలుసు అధ్యక్షా.

అంటే అధ్యక్షా, త్యాగాలు, పోరాటాలు, ఉద్యమాలు ఏ సందర్భంలో తెలంగాణ సాధించుకున్నామో అందరికీ తెలుసు. ఒకనాడు మిలియన్ మార్చ్‌కి జరిగితే, అక్కడికి వెళ్లాలనుకుంటే ఇదే శాసనసభలో మమ్మల్ని సస్పెండ్ చేసి నాంపల్లి దగ్గర నుండి మమ్మల్ని పోలీసులు పట్టుకుపోతుంటే తప్పించుకొని పోయి బోట్ ద్వారా ఆరోజు ట్యాంక్‌బండ్‌కు ఎక్కి మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేసిన రోజులు కూడా ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలి. ఆ పోరాటాల్లో ఎవరున్నారు, ఎవరు పని చేశారు. ఈరోజు మాట్లాడుతున్నటువంటి పార్టీలు ఆరోజు ఎక్కడ ఉన్నాయో తెలంగాణ ప్రజలు మరచిపోలేదని మీకు సభ ద్వారా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, సకల జనుల సమ్మె జరిగి కరెక్ట్‌గా ఈరోజుకి 11 సంవత్సరాలు. సెప్టెంబర్ 13, 2001న ఆరోజు కేసీఆర్ గారు సకల జనుల సమ్మెకు పిలుపునిచ్చారు. ఇవన్నీ కూడా ప్రజలకు గుర్తున్నాయి. ఆనాడు సకల జనుల సమ్మెలో ఎవరు పాల్గొన్నారు? ఏ రాజకీయ పార్టీ ఉంది?

శ్రీ భట్టి విక్రమార్క మల్లు (మైకు లేకుండా) :- ఇక చాలూ.....

శ్రీ టి. హరీష్‌రావు :- మరి వారెందుకు మాట్లాడారు, వారు మాట్లాడకపోతే నేను మాట్లాడకపోయి ఉండేవాడిని. తెలంగాణ ఇతి వృత్తాంతం అంతా చెబితే, నేను కొద్దిగంత చెప్పాల్సి వస్తుంది.

4.40 సా. అధ్యక్షా, సకల జనుల సమ్మె జరిగి సరిగ్గా ఈరోజుకు 11 సంవత్సరాలు. సెప్టెంబరు 13వ తేది, 2011సం.న, సకల జనుల సమ్మెకు ఆరోజు కేసీఆర్‌గారు పిలుపునిచ్చారు. కరెక్టుగా ఈరోజుకు 11 సం.లు నిండి 12వ సం.లోకి పోతున్నాము. ఇవన్నీ కూడా ప్రజలకు గుర్తు ఉన్నాయి. ఆనాడు సకల జనుల సమ్మెలో ఎవరు పాల్గొన్నారు? ఏ రాజకీయ పార్టీ ఉంది?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- ఇది షార్ట్ డిస్కషన్‌కి సంబంధించింది కాదు కదా?

శ్రీ టి.హరీష్ రావు :- మరి మీరెందుకు మాట్లాడారు. మీరు మాట్లాడకపోతే, నేను మాట్లాడకపోయేవాడిని. మీరు తెలంగాణ ఇతివృత్తాంతం అంతా చెపితే, నేను కొద్దిగంత చెప్పవలసి వస్తుంది. మీరు చెప్పకపోతే, నేను చెప్పకపోవుకదా భట్టి అన్నా. నువ్వు 20 నిమిషాలు చెప్పావు. నువ్వు చెప్తే ఒప్పు, నేను చెప్తే తప్పా? అధ్యక్షా, సరే., మా భట్టిగారు వద్దు అంటున్నారు, తక్కువ చేస్తాలెండి. ప్రజలకు తెలుసు అధ్యక్షా. ఈరోజు నేను చెప్పినా, చెప్పకపోయినా తెలంగాణ తెచ్చింది కేసీఆర్ గారే. కేసీఆర్‌గారి పోరాటం వల్లనే ఈరోజు తెలంగాణ రాష్ట్రం వచ్చింది. దానిని ఎవరూ కూడా కాదు అనలేరు. అధ్యక్షా, రాష్ట్రం ఏర్పడిన తరువాత, ప్రభుత్వం కూడా ఇక్కడ ఏర్పడక ముందే, ఏడు మండలాలను లోయర్ సీలేరు ప్రాజెక్టు ఎలా గుంజుకుందో నిన్ననే ముఖ్యమంత్రిగారు సభలో చెప్పారు. భట్టి గారు చెప్పిన దాంతో నేను కూడా ఏకీభవిస్తాను. ఈరోజు ఆ ఏడు మండలాల ప్రజలు పాపం చాలా ఇబ్బంది పడుతున్నారు. మమ్మలని తెలంగాణలో కలపండి అని వారు అనేక సందర్భాలలో ధర్నాలు, దీక్షలు చేస్తున్నటువంటి పరిస్థితి. ఆరోజు అక్కడ ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్రంలో ఉండేటువంటి బి.జె.పితో పొత్తులో ఉండి తమ రాజకీయ లబ్ది కోసం, తెలంగాణ ప్రజల గొంతుకోసే విధంగా లోయర్‌సీలేరు ప్రాజెక్టును, ఏడు మండలాలను తీసుకుపోయి ఆంధ్రప్రదేశ్‌లో కలపడం జరిగింది. లోయర్ సీలేరు ప్రాజెక్టు పోవడం వల్ల సంవత్సరానికి రూ.1000 కోట్లు తెలంగాణ నష్టపోతుంది. హైడల్ ప్రాజెక్టులలోకెల్లా అత్యుత్తమమైనటువంటి ప్రాజెక్టు లోయర్ సీలేరు ప్రాజెక్టు. సంవత్సరంలోని 300 రోజులు అక్కడ హైడల్ పవర్ ఉత్పత్తి అవుతుంది. ఆరోజుల్లో 10,20 పైసలకే ఒక యూనిట్ కరెంటు తయారయ్యేది. ఈరోజు మనం ఓపెన్ మార్కెట్లో 11,12 రూపాయలకు కరెంటును కొనుక్కుంటున్నాము. దాన్ని కాలిక్యులేట్ చేస్తే తెలంగాణపై కేంద్రప్రభుత్వం యొక్క వ్యతిరేకత, నిరంకుశ వైఖరి వల్ల ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏటా రూ.1000 కోట్లు నష్టపోతూ, ఏడు మండలాలను కూడా కోల్పోయినటువంటి పరిస్థితి అధ్యక్షా. అంతే కాదు, తల్లిని చంపి, బిడ్డను బ్రతికించారని పార్లమెంటులో, బయట బహిరంగ సభల్లో స్వయంగా ప్రధాన మంత్రిగారు పదే పదే మాట్లాడటం తెలంగాణ ప్రజల హృదయాలను తీవ్రంగా గాయపరచింది అధ్యక్షా. ఇది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానపరచడమే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను తప్పుపట్టేటువంటి ప్రయత్నం. ఈరోజు ఒక ప్రధానమంత్రిగారే కాదు, అనేక మంది కేంద్ర మంత్రులు పదే పదే మాట్లాడుతున్నారు. అధ్యక్షా, గతంలో మూడు రాష్ట్రాలు ఏర్పడినపుడు ఏమి జరిగిందో అందరికీ తెలుసు. కానీ ఇదేదో తప్పుడు ప్రక్రియ జరిగిందని, తొందరపాటులో చేసిందనే అర్థం వచ్చే విధంగా స్వయంగా ప్రధానమంత్రిగారు, కేంద్రమంత్రులు మాట్లాడటం అనేటువంటిది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను తప్పుబట్టడం, తెలంగాణ ఉద్యమాన్ని, ఉద్యమకారులను అవమానపరిచే విధంగా ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అధ్యక్షా, కొన్ని విషయాలలో అయితే కాంగ్రెస్ పార్టీకి, బి.జె.పి పార్టీకి ఇద్దరికీ ధన్యవాదాలు. కాంగ్రెస్ పార్టీ చేసే తప్పిదాలను బి.జె.పి పార్టీ చెప్పే ప్రయత్నం చేసింది, బి.జె.పి పార్టీ తప్పిదాలను కాంగ్రెస్‌పార్టీ ఎత్తిచూపే ప్రయత్నం చేసింది. మొత్తంగా రెండు పార్టీలు దొందు, దొందే అనే విషయం ఈ చర్చ ద్వారా తెలంగాణ ప్రజలకయితే అర్థం అయింది అధ్యక్షా. వారన్నట్టు ఆరోజు నిజంగా పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాల్సిందే అని చట్టంలో

పెట్టినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం, అంబేడ్కర్ ప్రాణహిత, చేవెళ్ళకు కూడా జాతీయ ప్రాజెక్టు ఇవ్వాలని చట్టంలో పెట్టి ఉంటే ఈరోజు జాతీయ ప్రాజెక్టు వచ్చి ఉండేది అధ్యక్షా. కాంగ్రెసు పార్టీ వారు పెట్టలేదు. వారు పెట్టలేదు కానీ బి.జె.పి పార్టీని నేను అడుగుతున్నాను, ఆ చట్టంలో పెట్టకపోతే మీకేమన్నా జాతీయ ప్రాజెక్టు ఇవ్వడానికి అడ్డం ఉందా? మిమ్మలని ఎవరైనా వద్దు అన్నారా? కర్ణాటకలోని అప్పర్ భద్రకు జాతీయ ప్రాజెక్టు ఇస్తారు, ఉత్తర్‌ప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్ ప్రాంతంలో కెన్‌బెత్వా ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టు ఇస్తారు, మరి కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడానికి మీకు ఏమి అడ్డం వచ్చిందని నేను ఈరోజు బి.జె.పి నాయకులను ప్రశ్నిస్తున్నాను. పోలవరం పెట్టిన వాళ్ళు అంబేడ్కర్ ఎందుకు పెట్టలేదని మీరు ఈరోజు కాంగ్రెస్ పార్టీని వారిని అడిగారు. సరే, వాళ్ళు పెట్టలేదు, తప్పే చేశారు. మరి మీరు ఇవ్వడానికి ఏమి అభ్యంతరం. మీరు ఎందుకు ఇవ్వడం లేదు అని ఈరోజు నేను బి.జె.పి పార్టీని కూడా పశ్నిస్తున్నాను.

అధ్యక్షా, తెలంగాణ ఉద్యమం జరిగిందే నీళ్ళ కోసం. నీళ్ళ కోసం జరిగినటువంటి ఈ తెలంగాణ ఉద్యమంలో అత్యంత ముఖ్యమైనది కృష్ణా నదీజలాల పంపకం. ఈ కృష్ణా నదీజలాల పంపకం విషయంలో బి.జె.పి ప్రభుత్వం చాలా దారుణంగా ఈరోజు తెలంగాణ ప్రజలకు నష్టం చేస్తున్నది. తీవ్రమైన జాప్యం చేస్తున్నది. మా ముఖ్యమంత్రిగారు ఎంత పట్టుదలతో ఉన్నారో, ఎంత సీరియస్‌గా ప్రయత్నం చేశారో అనడానికి నేను ఒకటిరెండు ఉదాహరణలు చెపుతాను అధ్యక్షా. రాష్ట్రం ఏర్పడ్డది 02 జూన్, 2014 సం.లో., 02, జూన్, 2014న తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అధ్యక్షా, 14, జూలై 2014 అంటే రాష్ట్రం ఏర్పడిన ఒక్క నెలలోపే కృష్ణా నదీజలాలలో మా వాటా తేల్చండి అని కేంద్రప్రభుత్వం దగ్గర తెలంగాణ రాష్ట్రంగా మనం ఒక పిటీషన్ పెట్టడం జరిగింది. అధ్యక్షా, అంతరాష్ట్ర నదీజలాల వివాదాల చట్టం సెక్షన్-3 ప్రకారం ఏదైనా రాష్ట్రం నదీజలాలలో మాకు అన్యాయం జరిగింది అంటే, సంవత్సరంలోగా దానిని పరిష్కరించాలి. లేదా ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలి. అదే విషయాన్ని చెపుతూ స్వయంగా ముఖ్యమంత్రిగారే అప్పటి జలవనరుల శాఖ మంత్రి ఉమాభారతిగారి దగ్గరకు 14 జూలై 2014 నాడు వెళ్ళి కృష్ణా నదీజలాలలో మా పరివాహక ప్రాంతం ఎక్కువ, కృష్ణా నదీజలాలలో మా వాటా మాకు కావాలి అని ముఖ్యమంత్రిగారే స్వయంగా ఆరోజు అక్కడకు వెళ్ళి చెప్పడం జరిగింది అధ్యక్షా. దురదృష్టం ఏంటంటే ఆరోజు నుంచీ ఈరోజు వరకు కూడా వారు నిర్ణయం తీసుకోవడం లేదు. సంవత్సరం ఎదురు చూశాము అధ్యక్షా. ఆ సంవత్సర కాలంలో అనేక ఉత్తరాలు 02, ఆగస్టు 2014న ఒక లేఖ, 22, జూలై 2015న ఒక లేఖ రాసిన తరువాత కూడా వారు నిర్ణయం తీసుకోలేదు. వారు నిర్ణయం తీసుకోకపోతే, ఒక సంవత్సరం అయిన తరువాత అంటే కరెక్టుగా 12 నెలల 26 రోజులు నిండగానే 10 ఆగస్టు, 2015న సుప్రీంకోర్టులో కేసు వేశాము. కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం లేదు. ట్రిబ్యునల్ ఇవ్వడం లేదు. నీళ్ళలో మావాటా చెప్పడం లేదని 12 నెలల 26రోజులు కాగానే ఆగస్టు, 2015న సుప్రీంకోర్టులో కేసు వేశాము. సుప్రీంకోర్టులో కూడా కేంద్రప్రభుత్వం తమ కౌంటరు వేయకుండా, కేంద్రప్రభుత్వం తన నిర్ణయం చెప్పకుండా, పదే పదే వాయిదాలు అడుగుతూ, అక్కడ కూడా తత్సారం చేసే ప్రయత్నం చేసింది. సుప్రీంకోర్టులో కేంద్రప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఆలస్యం జరుగుతూ వచ్చింది. ఈ మధ్య కాలంలో రెండవసారి కేంద్రంలో షెకావత్‌గారు కేంద్ర జలవనరుల శాఖా మంత్రిగా వచ్చారు. జలవనరుల శాఖ మంత్రిగా షెకావత్‌గారు వచ్చినపుడు, గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక అపెక్స్ కమిటీ మీటింగుకు హాజరు కావడానికి వెళ్ళినపుడు షెకావత్‌గారికి విషయం అంతా చెప్పారు. మాకు ఇట్లా అన్యాయం జరిగింది, ఆరోజు ఉమాభారతిగారు ఉన్నపుడు సంవత్సరంలోగా నిర్ణయం తీసుకోలేదు. మేము సుప్రీంకోర్టులో కేసు వేశాము. సుప్రీంకోర్టులో మీరు అఫిడవిట్ వేయడం లేదు. కౌంటర్లు వేయడం లేదు. ఇది అన్యాయం అని షెకావత్‌గారికి వివరిస్తే, షెకావత్‌గారు మీరు కేసు విత్‌డ్రా చేసుకుని మళ్ళీ నాముందు

పిటీషను వేయండి నేను తప్పకుండా నిర్ణయం తీసుకుంటా అని చెప్పారు. ఒక బాధ్యతాయుతమైనటువంటి కేంద్రమంత్రి మాటలు నమ్మి, షెకావత్‌గారిమీద గౌరవంతో సుప్రీంకోర్టులో రాష్ట్రప్రభుత్వం కేసు విత్‌డ్రా చేసుకుంది. 07.10.2021న మనం కేసు విత్‌డ్రా చేసుకుని తిరిగి నేటి నీటిపారుదల మంత్రి షెకావత్‌గారి దగ్గర మనం సెక్షను -3 క్రింద కృష్ణానదీజలాలలో మా వాటా తేల్చండి అని పిటీషను వేశాము. అధ్యక్షా 07.10.2021న మనం పిటీషను వేస్తే ఈరోజుకి 11 నెలలు అయినా కూడా మళ్ళీ నిర్ణయం తీసుకోలేదు. 11 నెలలు అయింది అధ్యక్షా. ఆనాడు సంవత్సరం ఎదురు చూస్తే ఉమాభారతిగారు పట్టించుకోలేదు. సుప్రీంకోర్టులో కేసు వేస్తే కౌంటరు వేయలేదు. మీరు కేసు విత్‌డ్రా చేయండి మేము తప్పకుండా మీకు న్యాయం చేస్తామంటే నమ్మి కేసు విత్‌డ్రా చేసి ఈరోజు 11 నెలలు అయినా కూడా తిరిగి నిర్ణయం తీసుకోవడం లేదు. ఈ 11 నెలల కాలంలో 04.02.2022న ఒక లెటరు రాశాము, 07.04.2022 ఒక లెటరు రాశాము, 06.06.2022 ఒక లెటరు రాశాము, 19.07.2022 ఒక లెటరు రాశాము. నాలుగుసార్లు రిమైండర్లు రాశాము. మూడుసార్లు ముఖ్యమంత్రిగారు స్వయంగా ఢిల్లీకి వెళ్ళి ఆయనకు గుర్తు చేసి వచ్చారు. మా చీఫ్ ఇంజనీర్లు, మా ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారులందరూ ఢిల్లీలోనే ఉండి నిరంతరం ఈ విషయాన్ని గుర్తు చేస్తూనే ఉన్నారు. 11 నెలలు అయినా, ఈరోజుకూ కృష్ణా నదీ జలాలలో తెలంగాణ వాటా తేల్చడం లేదు. ఇదెక్కడన్నా ఉంటుందా అధ్యక్షా. ఇంత దుర్మార్గమా? ఎనిమిదేళ్ళు అయినా కూడా నదీజలాలలో వాటా తేల్చడం లేదు. అంతర్‌రాష్ట్రనదీజలాల చట్టం, ఈ దేశంలోని కానిస్టిట్యూషన్ ఏమి చెపుతుందంటే, సంవత్సరంలోగా తేల్చాలి, తేల్చలేకపోతే ట్రిబ్యునల్ వేయాలి అని చెప్పారు. మీరు తేల్చరు, ట్రిబ్యునల్ వేయరు., కోర్టుకు పోతే విత్‌డ్రా చేయమంటారు., విత్‌డ్రా చేసి నమ్మి మీ దగ్గర పిటిషన్ ఫైల్‌చేస్తే 11 నెలలు అయినా నిర్ణయం తీసుకోకుండా ఉన్నారంటే, ఇది తెలంగాణ మీద వివక్ష కాదా? తెలంగాణ మీద కుట్ర కాదా? తెలంగాణ ప్రజలను చిన్న చూపు చూడటం కాదా? నదీ జలాలలో తెలంగాణా వాటాను ఈరోజు కాలరాయడం కాదా అని నేను అడుగుతున్నాను. రోజుకొక కేంద్రమంత్రి వచ్చి నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారు. దీని సంగతేందో చెప్పండి? దీనిమీద తేల్చి మాట్లాడండి? ఈరోజు బి.జె.పి రాష్ట్రనాయకత్వం, కేంద్ర నాయకత్వం పూట పూటకు మాట్లాడుడు కాదు కదా? దీని విషయంలో న్యాయబద్ధంగా, హక్కుగా మాకు రావలసిన వాటా తేలుస్తలేరు. కనీసం ఎంతలేదు అన్నా ఒక 550 టి.ఎం.సిలు ఈరోజు కృష్ణానదిలో మాకు వచ్చేటువంటి అవకాశం ఉంటుంది. దీనివల్ల మేము నష్టపోతున్నాము. ఈరోజు ఆ నీళ్ళు వచ్చి ఉంటే, ఎస్.ఎల్.బి.సికి 40 టి.ఎం.సిలు, కల్వకుర్తికి 40 టి.ఎం.సిలు, నెట్టంపాడుకి 25 టి.ఎం.సిలు, పాలమూరు-రంగారెడ్డికి 90 టి.ఎం.సిలు, డిండి ప్రాజెక్టులకు 30 టి.ఎం.సిలు, వీటన్నిటికి నికర జలాలను కేటాయించుకునే వాళ్ళం కదా!

4.50 సా. అధ్యక్షా, నికర జలాలు ఉంటే, త్వరితగతిన అనుమతులు వచ్చేవి కదా? ఇవ్వాళ ఈ కోర్టు స్టేలు, ఇవన్నీ మనకు లేకుండా, త్వరితగతిన ప్రాజెక్టులు పూర్తయి ఉండేవి కదా? కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, కేంద్రంలో ఉండే బీజేపి యొక్క నిర్లక్ష్యం వల్ల ఈ రాష్ట్రం నష్టపోవడం లేదా? దీనికి ఇచ్చే సమాధానం ఏమిటని నేను అడుగుతున్నాను. జాతీయ ప్రాజెక్టు గురించి నేను ఇప్పుడే చెప్పాను. ఎందుకివ్వడం లేదు? అప్పర్ భద్రాకి ఇస్తరెట్ల, తెలంగాణకు ఇయ్యరెట్ల? బుందేల్‌ఖండ్‌లో కెన్‌బెత్వాకి ఇస్తరెట్ల, తెలంగాణకి ఇవ్వరెట్ల? అనేకసార్లు మా ఎంపీలు ఢిల్లీలో అడిగారు అధ్యక్షా. అప్పుడున్నటువంటి కేంద్ర మంత్రి గడ్కరీగారు ఏమన్నారంటే మాకు జాతీయ ప్రాజెక్టులు ఇచ్చే ఉద్దేశం లేదు, మేము కొత్తగా ఒక్క జాతీయ ప్రాజెక్టు కూడా ఇవ్వదలచుకోలేదు అని పార్లమెంటులో అప్పటి కేంద్ర మంత్రి గడ్కరీగారు చెప్పినారు. మరి తదనంతరమేమో కర్నాటకలో అప్పర్ భద్రకి ఇచ్చారు, బుందేల్‌ఖండ్‌లో కెన్‌బెత్వాకి ఇచ్చారు. మరి తెలంగాణకు ఎందుకివ్వరని చెప్పి, నేను అడుగుతా ఉన్నాను.

విభజన చట్టంలో పెట్టలేదని మీరంటున్నారు. చట్టంలో పెట్టకపోతే ఇవ్వడానికేమన్నా అడ్డం ఉందా? ఎందుకివ్వరు

అని చెప్పి నేను అడుగుతా ఉన్నాను అధ్యక్షా. గోదావరి మీద ప్రాజెక్టు. అక్కడ సర్‌ప్లస్ వాటర్ ఉంది. కావలసినన్ని నీళ్లున్నాయి. గోదావరి ప్రాజెక్టులకి కూడా ఇవ్వాళ కేటాయింపులు ఇవ్వడం లేదు. వాటికి కూడా క్లియరెన్సులిస్తలేరు. జోక్ ఏందంటే అధ్యక్షా, గోదావరి ప్రాజెక్టులో నీళ్లెక్కువున్నయి, నీటిని మేము కావేరికి కలుపుతం, కర్నాటకాకి తీసుకుపోతం, తమిళనాడుకి తీసుకుపోతం అంటరు. మరి నీళ్లెక్కువుంటే బేసిన్‌లో ఉన్న తెలంగాణ ప్రాజెక్టులకి క్లియరెన్సులు ఇవ్వాల్నా, వద్దా? ఇమేమో పెండింగ్‌లో పెడతారు, మొన్న బడ్జెట్ సమావేశాల్లో గోదావరి కావేరీ అనుసంధానం చేస్తామని, Linking of the Rivers క్రింద చెప్పడం అనేది పెద్ద జోక్ కాదా? నీళ్లు ఎక్కువగా ఉన్నప్పుడు ఆ రాష్ట్రఅవసరాలను, ఆ బేసిన్‌లో ఉండే ప్రజల అవసరాలను తీర్చిన తరువాత కదా నువ్వు పక్క రాష్ట్రాలకు తీసుకుపోవాల్సింది? అది చెయ్యరట. గోదావరిలో తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులివ్వరట, కాని దీనిని తీసుకుపోయి కావేరికి కలుపుతామని చెబుతున్నారు. ఇది ఎక్కడి న్యాయమని చెప్పి నేను ఈ రోజు అడుగుతా ఉన్నాను.

ఈ రకంగా చెప్పుకుంటూ పోతే కృష్ణా నదీ జలాల వాటా పంచడంలో కేంద్ర ప్రభుత్వం దారుణంగా ఫెయిలైపోయింది, ఈ రాష్ట్రప్రజలకు అన్యాయం చేస్తా ఉంది. 9వ షెడ్యూలు, 10వ షెడ్యూలులో ఉండేటటువంటి సంస్థల విభజన. అప్పటి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సుప్రీం కోర్టుకి పోతే, సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పింది. దాని హెడ్ క్వార్టర్స్ ఎక్కడ ఉంటే, అక్కడనే ఉంటది, దాన్ని బేస్ చేసుకుని మీరు ఈ విభజన ప్రక్రియను పూర్తి చేసుకోండని చెప్పింది. సుప్రీం కోర్టు యొక్క నిబంధనను, సుప్రీం కోర్టు యొక్క తీర్పును తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆమోదించింది, దాని ప్రకారంగా చెయ్యండని చెప్పి అనేక మార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయాం. ఉక్కు, కేంద్ర హోం శాఖ కూడా అవును, కరెక్టే ఇది సుప్రీం కోర్టు తీర్పు ప్రకారమే జరగాలని వారు కూడా చెప్పిను. కాని అమలు మాత్రం చెయ్యరు. ఆంధ్ర ప్రదేశ్‌ని అడగరు. విభజన ప్రక్రియను పూర్తి చెయ్యరు. ఇది పూర్తిగా తాత్సారం చేసే వైఖరి. ఒక నిర్లక్ష్యమైన వైఖరి ఈ రోజు మనకు కనబడుతున్నది.

అధ్యక్షా, నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్తు రంగంలో మనకు రూ.17,828 కోట్లు ఇవ్వాలి. దీని గురించి అనేక సార్లు మన అధికారులు, విద్యుత్తు శాఖ మంత్రిగారు, స్వయంగా ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు. మనకు A.P. Re-organisation Actలో భాగంగా, హక్కుగా ఈ రాష్ట్రానికి రావలసిన రూ.17,828 కోట్ల మీదేమో నిర్ణయం తీసుకోరు. విభజన చట్టానికి సంబంధం లేని విషయంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఫిర్యాదు చేస్తే మాత్రం 30 రోజుల్లో ఆంధ్ర ప్రదేశ్‌కి డబ్బులు కట్టాలని చెప్పి ఏకపక్షంగా తీర్పునిస్తారు. తెలంగాణ వాదన వినరు, తెలంగాణ ప్రభుత్వంతో చర్చించరు. విభజన చట్టంతో సంబంధం లేని అంశం మీద మీరు 30 రోజుల్లో డబ్బు కట్టాలని తీర్పునివ్వడం అంటే ఇది పూర్తిగా తెలంగాణ ప్రభుత్వం మీద, తెలంగాణ ప్రజల మీద కేంద్రంలో ఉండే బీజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరి, కక్ష సాధింపు ధోరణి అని మనం చెప్పుకోక తప్పదు అధ్యక్షా.

సిఎస్ఎస్ నిధుల విషయానికి వస్తే, రాష్ట్రానికి సంబంధించిన రూ.495 కోట్లు కేంద్ర ప్రభుత్వ తప్పిదం వల్ల తెలంగాణ డబ్బులు ఆంధ్రాకి ఇచ్చిను. అవి మావి మాకివ్వండంటే, గది తేల్చడానికి ఏడేళ్లు కావాలా? ఈ సంవత్సరం ఇచ్చే సిఎస్ఎస్ నిధుల్లో ఆంధ్ర ప్రదేశ్‌కి ఆపి, తెలంగాణకు ఇచ్చి, ఇష్యూ సెటిల్ చెయ్యరాదా అధ్యక్షా? ఎన్ని ఉత్తరాలు రాయాలి, ఎన్నిసార్లు వీళ్లకు గుర్తు చెయ్యాలి? నేను జీఎస్టీ మీటింగుల్లో కూడా రెండు,మూడు సార్లు గుర్తు చేశాను. స్వయంగా ముఖ్యమంత్రిగారు లేఖ రాశారు. మంచిదంటరు, చెయ్యరు. ఇది కేంద్ర ప్రభుత్వం యొక్క ధోరణి అధ్యక్షా!

అదే రకంగా ఉమ్మడి సంస్థలు. మన అసెంబ్లీ కాని, సెక్రటేరియట్‌గాని, హైకోర్టుగాని, ఈ ఉమ్మడి సంస్థలు రెండు రాష్ట్రాలకు గాను పని చేస్తున్నాయి. మొన్నటి దాకా వాళ్లు అసెంబ్లీ ఇక్కడనే నడుపుకున్నరు. ఖర్చు మాత్రం తెలంగాణను పెట్టమన్నారు, తరువాత ఇద్దరినీ సమానంగా భరించుకోమని

చెప్పారు. ఆ రకంగా మనం ఖర్చు పెట్టాము. మనకు ఈ ఖర్చులో ఆంధ్ర ప్రదేశ్ నుంచి రూ.405 కోట్లు రావాలి. ఈ డబ్బు ఇప్పియ్యండి, ఇది చట్ట ప్రకారంగానే మేము ఖర్చు పెట్టాము, మెయిన్‌టెయిన్ చేసినము, కాని ఆంధ్ర ప్రదేశ్ వాటా రావడం లేదు. ఆ రూ.405 కోట్లు ఇప్పించడంటే దీని గురించి కూడా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోదు.

ట్రైబల్ యూనివర్శిటీ. రఘునందన్‌గారు ఏమీ లేదు, ఒక్క ట్రైబల్ యూనివర్శిటీ తప్ప అన్నీ చేశాం అన్నారు. ఏమేం చేయలేదో ఆయన సరిగా వింటే మంచిది అధ్యక్షా. కృష్ణా జలాల వాటా పంచడంలో ఇబ్బంది లేదు, సిఎస్ఎస్ నిధులు మనవి మనకి ఇవ్వడంలో ఇబ్బంది లేదు, ఉమ్మడి రాష్ట్రంలో చేసిన ఖర్చు మనది మనకి ఇవ్వడంలో ఇబ్బంది లేదు, అంటే ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో వారు ఇవ్వాళ ఆలోచించవలసిన అవసరం ఉంది. గిరిజన విశ్వవిద్యాలయం కోసం మన తెలంగాణ ప్రభుత్వం ములుగు జిల్లాలో 335 ఎకరాల ల్యాండ్ ఇచ్చాము అధ్యక్షా. అదే విధంగా సెంట్రల్ యూనివర్శిటీ వాళ్లు DPR తయారుచేసి, రూ.849 కోట్ల ఖర్చుతో ఆ డిపిఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి సబ్మిట్ చేయడం జరిగింది. భూమి ఇచ్చినం, డిపిఆర్ ఇచ్చినం. ఎనిమిదేండ్లయినా దానిని ఏర్పాటు చేయడానికి ఇబ్బందేంటి అధ్యక్షా? డబ్బులివ్వడానికి ఏమి ఇబ్బంది ఉంది అధ్యక్షా? అంటే తెలంగాణ ప్రజల మీద కేంద్ర ప్రభుత్వానికి ఒక కక్ష సాధింపు ధోరణి. తెలంగాణలో బాగా అభివృద్ధి జరుగుతోంది. తెలంగాణ వేగంగా ముందుకు పోతున్నది.దాన్ని చూసి ఓర్వలేక పోతా ఉన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీయాలని, మన ఆర్థిక మూలాలను దెబ్బ తీయాలని, తెలంగాణ ప్రభుత్వాన్ని బలహీన పరచాలని ఒక పథకం ప్రకారంగా ఇవన్నీ చేస్తున్నారని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ అధ్యక్షా. దీన్ని ఇవ్వడానికి ఏమి ఇబ్బంది ఉంది అధ్యక్షా? పిల్లర్స్ ఫ్యాక్టరీ కాదు, స్టీల్ ఫ్యాక్టరీ పెడతామన్నరు. మీకు ఇష్టమున్నది పెట్టమని అడిగినాము. అనేక మార్లు రాష్ట్ర ప్రభుత్వం నుండి విజ్ఞప్తి చేసినా కూడా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ పెట్టకుండా, మా నిరుద్యోగ యువతకి అన్యాయం చేసిన్రు. అక్కడ ఫ్యాక్టరీ వస్తే చాలామంది గిరిజన యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఎంతో ఆశతో ఎదురు చూసినటువంటి నిరుద్యోగ యువత ఆశల మీద నీళ్లు చల్లింది ఇవ్వాళ కేంద్రంలో ఉండే బీజేపి ప్రభుత్వం.

ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ గురించి ఇప్పుడే చీఫ్ విప్ వినయ్ భాస్కర్‌గారు చాలా వివరంగా చెప్పారు అధ్యక్షా. రాష్ట్రప్రభుత్వం 150 ఎకరాల భూమి సేకరించి, డబ్బు ఖర్చుతో ఆ భూమిని కొనుగోలు చేసి, రెల్వే డిపార్టుమెంటుకి ఆ భూమిని అప్పగించాము. కోచ్ ఫ్యాక్టరీ అవసరమే లేదన్నారు. ఇయ్యనే ఇయ్యం అన్నరు. కాని, మహరాష్ట్రలోని లాతూర్‌లో ఒక కోచ్ ఫ్యాక్టరీ పెట్టిన్రు. ప్రధాన మంత్రిగారి సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఒక కోచ్ ఫ్యాక్టరీ పెట్టిన్రు. ఇదెక్కడి న్యాయం అధ్యక్షా? దీనికి బీజేపి సభ్యులు రఘునందన్‌గారు ఎందుకు మాట్లాడరు? లాతూరుకి కోచ్ ఫ్యాక్టరీ పోతదెట్ల? వరంగల్‌కి రాదెట్ల? గుజరాత్‌కి కోచ్ ఫ్యాక్టరీ పోతదెట్ల, వరంగల్‌కి రాదెట్ల? విభజన చట్టంలో హక్కుగా, rightగా తెలంగాణకు రావలసిన కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వకుండా అటు మహారాష్ట్రకు, ఇటు గుజరాత్‌కు కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వడం అంటే ఇది తెలంగాణ ప్రజలను మోసం చెయ్యడం కాదా? ఇది తెలంగాణ మీద వివక్ష చూపడం కాదా? ఇది తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చెయ్యడం కాదా? ఎందుకు తెలంగాణ బీజేపి నాయకులు దీని మీద మాట్లాడరు అని నేను అడుగుతా ఉన్నా. చీటికిమాటికి నోరు పారేసి, మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని ప్రయత్నం చేస్తున్నారుగాని, దీని మీద ఎందుకు రెవ్యూ చెయ్యరు? వారానికి ఇద్దరు కేంద్ర మంత్రులు వస్తున్నారు. ఎందుకు దీని మీద మాట్లాడరు అని నేను ఈరోజు అడుగుతా ఉన్నాను అధ్యక్షా.

వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇస్తామని చెప్పారు అధ్యక్షా. మూడు సంవత్సరాల నుండి వాటిని ఆపేసిన్రు. ప్రతి జీఎస్టీ మీటింగ్‌లో నేను రెయిజ్ చేస్తున్నాను. ప్రతిసారి కేంద్ర మంత్రిగారిని కలిసినప్పుడు లెటర్ ఇచ్చి, దయచేసి తొందరగా ఇవ్వండని చెబుతున్నాను. గత మూడు సంవత్సరాల నుండి

వెనుకబడిన జిల్లాల అభివృద్ధి నిధులు రూ.1350 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు. ఇది కూడా A.P. Reorganisation Actలో భాగం. ప్రతి సంవత్సరం రూ.450 కోట్ల చొప్పున గత మూడేళ్లుగా రావలసిన రూ.1350 కోట్లు మనకు ఇవ్వలేదు అధ్యక్షా. ఈ డబ్బు వచ్చి ఉంటే రాష్ట్ర ప్రగతికి, ప్రజల సంక్షేమానికి మనం ఖర్చు పెట్టుకొని ఉండేవాళ్లం కద అధ్యక్షా?

5.00 సా. అయితే ఈ రోజు మీరు ఒక్క విషయం గమనించాల్సిన అవసరం ఉన్నది. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం తీరు ఏ విధంగా ఉందంటే వాళ్లు హక్కుగా రావలసినవి ఇవ్వడం లేదు. పైగా ఉన్నవి కూడా రద్దు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఉన్నవి రద్దు చేస్తారు, కొత్తవి ఇవ్వరు, హక్కుగా రావలసినవి అంతకంటే ఇవ్వనటువంటి పరిస్థితి ఏర్పడింది. ఐటిఐఆర్‌ను, నిమ్జ్‌ను రద్దు చేశారు. గ్లోబల్ ఆయుష్ సెంటర్ హైదరాబాద్‌కు ఇస్తామన్నారు కానీ దాన్ని గుజరాత్‌కు తరలించారు. ఇండియాలోనే కాదు ప్రపంచానికే మనం ఫార్మా రంగంలో ఒక హబ్‌గా ఉన్నాము. గౌరవమంత్రి కేటీఆర్‌గారు అనేకమార్లు కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి ప్రతిపాదనలు ఇస్తే వారు ఎంత కుట్రగా పక్షపాతంగా ప్రవర్తిస్తున్నారనడానికి ఇది ఒక ఉదాహరణ. బల్క్‌డ్రగ్ పరిశ్రమ పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, హిమాచల్‌ప్రదేశ్‌కు, గుజరాత్‌కు కేటాయించారు తప్ప తెలంగాణకు ఇవ్వకుండా మొండిచెయ్యి చూపించి, తెలంగాణకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం బిజేపిప్రభుత్వం. డిఫెన్స్‌కు కూడా మనం హబ్‌గా ఉన్నాము. జియాగ్రఫికల్ గా కానీ, సైంటిఫిక్‌గా కానీ రక్షణ దృష్ట్యా హైదరాబాద్‌లోనే డిఫెన్స్ కంపెనీలు కానీ, డిఫెన్స్‌కు సంబంధించిన ముఖ్యమైన సెంటర్లు ఉన్నాయి. ఈ మధ్య డిఫెన్స్ కారిడార్‌ను ఒకటి ఇవ్వాల్సి వస్తే దాన్ని తెలంగాణ నుంచి ఉత్తరప్రదేశ్‌కు తీసుకొనిపోయారు. ఈ విధంగా ఎన్నో తెలంగాణకు రావల్సినటువంటివి రద్దు చేసి ఇతర రాష్ట్రాలకు తీసుకొనిపోయి తెలంగాణకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు.

గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో ప్రయత్నం చేసి హైదరాబాదులో ఆర్బిట్రేషన్ సెంటర్ పెట్టారు. దానికి ప్రధానమంత్రి గారు, కేంద్రప్రభుత్వం సంతోషించాలి. ఒక ఆర్బిట్రేషన్ సెంటర్ మన దేశంలో వస్తే అది హైదరాబాద్‌లో వస్తే ఏమిటి, ఎక్కడ వస్తే ఏముంది. మన దేశంలో వస్తే దానికి సపోర్ట్ చేయాలి, హర్షించాలి, కానీ వాళ్ల నీతి ఏవిధంగా ఉందంటే దీనికి పోటీగా కేంద్రప్రభుత్వం నిధులిచ్చి గిఫ్ట్‌సిటీ గుజరాత్‌లో అహ్మదాబాద్‌లో ఒక ఆర్బిట్రేషన్ సెంటర్ పెట్టారు. తెలంగాణ పెట్టిన సెంటర్‌కు పోటీగా మరో సెంటర్ తెచ్చారు తప్ప ఒక్క నయా పైసా సహాయం చేయకుండా వాళ్ల నీతి ఏమిటో, బుద్ధి ఏమిటో, వాళ్ల గుణమేమిటో అర్థమవుతున్నది. ఈ విధంగా చెప్పుకుంటూపోతే చాలా విషయాలు ఉన్నాయి.

గిరిజన విశ్వవిద్యాలయం జాడలేదు, బయ్యారం ఉక్కుపరిశ్రమ రాదు, ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అడ్రస్ లేదు, జాతీయ హోదా మాట అయితే దేవుడెరుగు. ఇలా అనేక అన్యాయాలు చేసుకుంటూ పోతున్నారు. దేశంలో కొత్తగా ఏడు ఐఐఎంలు కేటాయిస్తే తెలంగాణకు కేటాయించి సున్నా. ఏడు ఐఐటిలు ఏర్పాటు చేస్తే తెలంగాణకు ఇచ్చింది సున్నా. ఐఐఎస్ఇఆర్‌లు దేశంలో రెండు నెలకొల్పితే తెలంగాణకు ఇచ్చింది సున్నా. ట్రిబుల్ ఐటిలు దేశ వ్యాప్తంగా 16 కేటాయిస్తే తెలంగాణకు ఇచ్చింది సున్నా. ఎన్ఐడిలు దేశంలో నాలుగు ఏర్పాటు చేస్తే తెలంగాణకు ఇచ్చింది సున్నా. వివిధ రాష్ట్రాల్లో మొత్తం 157 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు కేంద్రప్రభుత్వం ఇస్తే తెలంగాణకు ఇచ్చింది సున్నా. నవోదయ పాఠశాలలు దేశవ్యాప్తంగా 84 ఏర్పాటు చేశారు. చట్టం ప్రకారం జిల్లాకు ఒక నవోదయ విద్యాలయం పెట్టాలి. 33జిల్లాలు చేసుకున్నాము మాకు జిల్లాకు ఒక నవోదయ విద్యాలయం ఇవ్వాలని స్వయంగా ముఖ్యమంత్రిగారు, విద్యాశాఖ మంత్రిగారు పలుమార్లు విజ్ఞప్తి చేసినా దేశంలో 84 నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేశారు కానీ తెలంగాణకు మాత్రం సున్నా. వీటన్నింటిని తెప్పించడానికి ఈ రాష్ట్రబిజేపీ ఎంపిలు

కానీ, రాష్ట్రంలో ఉండే బిజేపీ నాయకులు చేస్తున్నా కృషిఏమైనా ఉందా అంటే అది పెద్ద గుండు సున్నా. వీళ్లు ఏమి చేయరు, పైగా చేస్తున్న ఈ ప్రభుత్వం యొక్క కృషిని కాళ్లల్లో కట్టెలు పెట్టి అడ్డుకునే ప్రయత్నం మాత్రం చేస్తున్నారు. వాళ్లు చేయకపోయినా గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో ముందు చూపుతో జాగ్రత్తగా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకొనిపోతున్నారు. తెలంగాణకు ఐటిఐఆర్‌ను రద్దు చేశారు. రఘునందన్‌రావుగారు మాట్లాడుతూ మీరు ఎందుకిచ్చారు, తెలంగాణ వెనుకకు తీసుకుంటే ఇచ్చారు, ఇచ్చింది కానీ ఏమి చేయలేదన్నారు. సరే వాళ్లు ఏమి చేయలేదు, మీరెందుకు రద్దు చేశారు. వాళ్లకంటే ప్రేమ లేదన్నారు. మీ ప్రేమ ఎక్కడకు పోయింది. అంటే దీన్ని బట్టి దొందు దొందే కదా. ఐటిఐఆర్‌ను రద్దు చేస్తే గత ఎనిమిది సంవత్సరాల్లో ఐటి రంగంలో 15శాతం వృద్ధిని సాధించాము. ఉత్పత్తిని మూడున్నర రెట్లు పెంచగలిగాము. ఈ దేశంలో కొత్తగా వస్తున్న ప్రతి మూడు ఐ.టి. ఉద్యోగాల్లో ఒకటి హైదరాబాద్‌లోనే దక్కేలా చేయడం ఇది ముఖ్యమంత్రిగారు, , మా ఐ.టి. మంత్రి కృషిఅని నేను గర్వంగా చెబుతున్నాను. పారిశ్రామిక కారిడార్‌లో మాకు మొండిచెయ్యి చూపించారు. ఇండస్ట్రీయల్ కారిడార్‌లో కూడా తెలంగాణకు మొండిచెయ్యి చూపించారు అయినా తెలంగాణ ప్రభుత్వం యొక్క బెస్ట్ ఇండస్ట్రీయల్ పాలసీ వల్ల 20వేల కొత్త పరిశ్రమలు వచ్చాయి. 16లక్షలమందికి ఉద్యోగాలు కల్పించగలిగాము. బల్క్‌డ్రగ్ పార్కును పక్కన ఉన్న రాష్ట్రాలకు ఇచ్చారు కానీ తెలంగాణకు ఇవ్వకుండా వారు అన్యాయం చేస్తే కూడా ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన అతిపెద్ద ఫార్మాసిటీని మన రాష్ట్రంలో ఏర్పాటు చేసుకుంటున్నాము.

మిషన్‌కాకతీయ విషయంలో ఐదువేల కోట్ల రూపాయలు ఇవ్వమని నీతి ఆయోగ్ చెప్పినా వారు ఒక్క రూపాయి ఇవ్వలేదు. వారు ఇవ్వకపోయినా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి నాయకత్వంలో వేలాది చెరువులను బాగుచేసుకున్నాము. వాటి ఫలితాలు నేడు తెలంగాణ ప్రజలకు అందుతున్నాయి. ఈ రాష్ట్రంలో 4.06 మీటర్ల భూగర్భజలాలు పెరిగాయని కేంద్రప్రభుత్వమే చెబుతున్నది. 4.06 మీటర్ల భూగర్భజలాలు పెరగడమంటే 406టిఎమ్‌సిలు అదనంగా మనం భూగర్భజలాలు పెంచుకున్నాము. ముఖ్యమంత్రిగారి ముందు చూపుతో చెరువులు బాగు చేయడం, చెక్‌డ్యామ్‌లు నిర్మించడం వల్ల 4.06 మీటర్ల భూగర్భజలాలు పెరిగి దాని ఫలాలు నేడు ప్రజలకు అందుతున్నాయి. కేంద్రప్రభుత్వం రూపాయి ఇవ్వలేదు. కానీ వారు చేపట్టిన అమృత్ సరోవర్ అనే కార్యక్రమానికి మిషన్ కాకతీయనే ప్రేరణ కావడం అనేది తెలంగాణ ప్రజలకు గర్వకారణం. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయను నేడు దేశం మొత్తం అమలు చేయడానికి వారు అమృత్ సరోవర్ అనే కార్యక్రమాన్ని తీసుకున్నారు. దానికి మేము సంతోషపడుతున్నాము. మేము ఈర్ష్య పడము. అది మాకు గర్వకారణం. యావత్ మా తెలంగాణ ప్రజలకు గర్వకారణం. ఈ రాష్ట్రంలో చేపట్టిన ఈ కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలబడి మిగతా రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారంటే అది మా ప్రభుత్వానికి మా ప్రజలందరికి గౌరవాన్ని ఇనుమడింపచేసినట్లు అవుతుంది.

మెడికల్ కాలేజీల విషయంలో ప్రతిపాదనలే పంపలేదని మాట్లాడితే చాలా సార్లు చూపించాము. నాకంటే ముందు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రులు అనేకమార్లు చేసిన లెటర్లు , ఉత్తరప్రత్యుత్తరాలు, విజ్ఞాపనలు ట్విట్టర్‌లో పెట్టాము, మీడియా సమావేశాల్లో చూపించాము, ప్రజల ముందు పెట్టాము. దేశంలో 157 మెడికల్ కాలేజీలు ఇస్తే తెలంగాణకు ఒక కాలేజీ ఇవ్వలేదు. అయినా మేము వెనుకకు పోలేదు. దేశానికే ఆదర్శంగా గౌరవ ముఖ్యమంత్రిగారు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ చొప్పున 33మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసుకుని ముందుకుపోతున్నాము. 70ఏళ్లసమైక్య రాష్ట్రంలో 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఇస్తే ఏడేళ్ల కేసీఆర్‌గారి ప్రభుత్వంలో 5ను 33కి తీసుకెళ్లిన ఘనత ఈ ప్రభుత్వానిదని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

మా ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వమంటే వాళ్లకు చేతులు రావు. కానీ వాళ్లు జాతీయ హోదా ఇవ్వకపోయినా

నిధులు రానివ్వకుండా అడ్డంపడినా నేడు ప్రపంచంలోనే అతిపెద్దదైన ఎత్తిపోతలపథకం కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసుకుని ఈ రాష్ట్రప్రజల ఆకాంక్షను నెరవేర్చాము. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేశాము. కోటి ఎకరాల మాగాణిలా తెలంగాణను మార్చాము. పసిడి పంటలు పండే తెలంగాణగా రాష్ట్రం ఈ రోజు మారింది. చివరకు ఎక్కడికి వచ్చిందంటే పండిన పంట కొనమంటే మేము కొనలేము అని చేతులెత్తేస్తే చేతగాని ప్రభుత్వం యొక్క తీరు బయటపడింది. అది ఆ ప్రభుత్వం సాధించిన విజయం! మిషన్ భగీరథకు నీతిఆయోగ్ 19వేల కోట్ల రూపాయలు ఇవ్వమంటే ఒక్కపైసా కూడా ఇవ్వలేదు. కేంద్రం ఒక్క పైసా ఇవ్వకపోయినా చెప్పిన సమయంలోనే గౌరవ ముఖ్యమంత్రిగారు మిషన్ భగీరథను పూర్తి చేసి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన శుద్ధి చేసిన త్రాగునీటిని అందించిన తొట్టతొలి రాష్ట్రం ఈ భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం. అంత అద్భుతంగా నీళ్లు అందించగలిగాము. చివరకు మా ముఖ్యమంత్రిగారి గొప్పతనమేమంటే కేంద్రప్రభుత్వం నయాపైసా ఇవ్వకపోయినా ప్రధానమంత్రి గారిని పిలిచి దాన్ని ప్రారంభింపచేసిన పెద్దమనస్సు గౌరవ ముఖ్యమంత్రి గారిది. ఒక్కరూపాయి కాంట్రిబ్యూషన్ లేకపోయినా గౌరవప్రదంగా మంచి కార్యక్రమం దేశంలోనే ప్రథమంగా తెలంగాణ రాష్ట్రంలోనే జరుగుతున్నదని వారిని పిలిచి గౌరవించిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని చెబుతున్నాను.

5.10 సా. మా పథకాన్ని కాపీ కొట్టి హర్ ఘర్ జల్ పథకాన్ని దేశం మొత్తం ప్రారంభించారు. ఇది కూడా తెలంగాణ ప్రజలకు గర్వకారణం. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన రైతుబంధు పథకాన్ని మీరు ఇవ్వాళ దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్నారు అదీ మాకు గౌరవం. రైతుబంధు పథకాన్ని పిఎం కిసాన్ యోజన పేరు మీద దేశమంతా అమలు చేస్తున్నారు. అది కూడా ఇవ్వాళ మా తెలంగాణ ప్రజల గౌరవాన్ని పెంచింది. Of course, మా దయాకర్న అన్నట్లు, ముఖ్యమంత్రి గారు ఇచ్చినట్లు రైతుబంధు పథకం క్రింద ఎకరానికి పది వేల రూపాయలు కాకుండా వారు ఆరు వేల రూపాయలు ఇస్తున్నారు. అది కూడా కొద్ది మందికే ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వం ఏ అంశం చూసినా ఏపి రీఆర్గనైజేషన్ యాక్ట్ గాని, తెలంగాణ నుంచి ఎస్సీ వర్గీకరణ విషయంలో గాని, ఎస్టీ, మైనారిటీల రిజర్వేషన్ విషయంలో గాని ఇలా అనేక అంశాలు మనం శాసన సభలో తీర్మానం చేసి పంపాము. ఏదీ పంపినా కూడా కేంద్రం పెండింగ్‌లో పెడుతోంది. ఇవ్వాళ తెలంగాణ ప్రభుత్వం స్పెండింగ్ ప్రభుత్వమైతే, కేంద్ర ప్రభుత్వం పెండింగ్ ప్రభుత్వంగా మారిపోయింది. మీరంతా పెండింగే. మీరు పెండింగ్ పెట్టినా గౌరవ ముఖ్యమంత్రి గారు మాత్రం ఎక్కడా కూడా ఈ రాష్ట్ర ప్రజలకు ఇబ్బంది కాకుండా అనుకున్న కార్యక్రమాలను ముందుకు తీసుకొని పోతున్నారు.

ఈరోజు ఈ చర్చలో మనకు ఒక విషయం మాత్రం స్పష్టంగా అర్థమవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఒక పక్షపాతంతో వ్యవహరిస్తోంది. ఇవ్వాళ 8 సంవత్సరాలు నిండినా కూడా ఈ రాష్ట్రానికి ఏపి రీఆర్గనైజేషన్ యాక్ట్‌లో భాగంగా రావలసిన సంస్థలు గాని, నిధులు గాని, చేయవలసిన కేటాయింపులో కూడా తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు. శాసన సభ్యులు రఘునందన్‌రావు గారు కొన్ని సత్యదూరమైన మాటలు చెప్పే ప్రయత్నం చేశారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గురించి నేను చెప్పాను. వారు ఏమంటున్నారంటే, రైల్వే లైన్లను పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రూ.1,110 కోట్లు ఖర్చు పెట్టిందని చెప్పారు. కాని రాష్ట్రప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టిందో చెప్పాలా అధ్యక్షా. వాళ్లు ఖర్చు పెట్టింది తక్కువ, రాష్ట్రప్రభుత్వం ఖర్చు పెట్టింది ఎక్కువ. దేశంలో ఎక్కడా కూడా రైల్వేలైన్‌కు రూపాయి ఇవ్వరు. రెండు లైన్లు కూడా ఆనాటి యుపిఏ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా కేసీఆర్ గారు ఉండి, కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్‌తోపాటు మెదక్ రైల్వే లైన్‌ని కూడా శాంక్షన్ చేయించారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త లైన్ ఇచ్చింది లేదు, కొత్త రైల్వే లైన్ పనులు ప్రారంభించింది లేదు. మేము 8 ఏళ్లలో రూ.1,110 కోట్లు ఖర్చు పెట్టామని గౌరవ సభ్యులు రఘునందన్ రావు గారు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం భూసేకరణ కోసం రైల్వే లైన్ నిర్మాణంలో మన వాటాగా చెల్లించిన డబ్బు మొత్తం కలిపితే

రూ.1,904 కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు పెట్టింది. మీరు ఇచ్చింది తక్కువ, తెలంగాణ ప్రభుత్వం ఖర్చు పెట్టింది ఎక్కువ. మీరు అర్థం చేసుకోండి. ఏ స్టేట్ కూడా తమ కాంట్రిబ్యూషన్ ఇవ్వదు. ఇక్కడ మేము రాష్ట్రప్రభుత్వం నుంచి కాంట్రిబ్యూషన్ ఇచ్చి రూ.1,904 కోట్లు ఈ రైల్వే లైన్ మీద ఖర్చు పెట్టడం జరిగింది.

ఇక జాతీయ రహదారుల విషయం... మాట్లాడితే వాళ్ల నోటికి మొక్కాలి. ఒక కేంద్ర మంత్రి వస్తాడు తెలంగాణ రాష్ట్రానికి లక్ష కోట్ల రూపాయలు జాతీయ రహదారుల నిర్మాణానికి ఇచ్చామంటాడు. ఇంకొకాయన వస్తాడు 51 వేల కోట్ల రూపాయలు ఇచ్చామంటాడు. ఒకాయన అంటాడు 41 వేల కోట్ల రూపాయలు ఇచ్చామంటాడు. ఇవ్వాళ రఘునందన్‌రావు గారేమో రూ.31,614 కోట్లు ఖర్చు పెట్టామని సభలో చెబుతున్నారు. వాస్తవంగా తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల క్రింద ఇప్పటి వరకు ఖర్చు పెట్టింది రూ.21,676 కోట్లు. లక్ష కోట్లు, 51 వేల కోట్లు, 41 వేల కోట్లు ఖర్చు పెట్టామంటున్నారు, ఇక వాళ్ల నోటికి మొక్కాలి అధ్యక్షా. ఈ రూ.21,676 కోట్లు కూడా వీళ్లు అప్పులు తెచ్చారు. తెలంగాణ రోడ్లను కుదపెట్టి, అప్పు తెచ్చి రేపు తెలంగాణ ప్రజల ముక్కుపిండి టోల్‌గేట్ దగ్గర డబ్బులు వసూలు చేసి అప్పు కడతారు. ఇక వీళ్లు చెబుతారు మేము ఇచ్చామని. ఇదేంది అధ్యక్షా, మన ఆర్ అండ్ బి రోడ్డును జాతీయ రహదారులుగా నోటిఫై అయిన తర్వాత ఈ రోడ్డును వాళ్లకు అప్పగిస్తాం. ఈ రోడ్డును బ్యాంకుల్లో కుదబెట్టి, అప్పు తెచ్చి రోడ్డు వేసిన తర్వాత టోల్‌గేట్ పెట్టి ప్రజల దగ్గర పన్నులు వసూలు చేసి, ఈ పన్నులన్నీ అప్పుకు కడతారు. మేము ఇచ్చాం జాతీయ రహదారుల నిర్మాణం కోసం అని చెబుతారు. వారి నోటికి వచ్చిన లెక్కలు చెబుతారు. వాస్తవమైన లెక్క రూ.21,676 కోట్లు. ఇది జాతీయ రహదారుల విషయంలో వారు చెప్పినటువంటిది.

పిఎంజిఎస్‌వై పథకం క్రింద రోడ్ల నిర్మాణం కొరకు మేము ఇన్ని కోట్ల రూపాయలు ఇచ్చామని అన్నారు. దీంట్లో కూడా అసలు విషయం చెప్పాలి. ఆనాడు యుపిఏ ప్రభుత్వం మొదలు పెట్టింది. అప్పుడు పిఎంజిఎస్‌వై రోడ్డు అంటే వందకు వంద శాతం కేంద్ర ప్రభుత్వమే డబ్బులు ఇస్తూ ఉండేది. ఇప్పుడు వచ్చిన బిజెపి ప్రభుత్వం ఏమి చేసిదంటే, దాంట్లో కూడా 40 శాతం రాష్ట్రాన్ని కట్టమన్నారు. వీళ్లు చెప్పుకునేదేమంటే, మొత్తం రోడ్డు మేమే వేశామని చెబుతారు. మొత్తం మేమే ఇచ్చామని చెప్పి, ఒక తప్పుదోవ పట్టించే ప్రయత్నానికి ఈరోజు వారు పాల్పడుతున్నారు. అధ్యక్షా, ఏది ఏమైనా ఈరోజు ఒక మంచి చర్చ కాంగ్రెస్ పార్టీ కోరితే, మా శాసనసభ వ్యవహారాల మంత్రి గారు, మీరు కలిసి దీన్ని ఈరోజు చర్చకు అనుమతించారు. ఈరోజు ఒక విషయం స్పష్టంగా అర్థమవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా, ఎంత దారుణంగా ఈ రాష్ట్రాన్ని ఇబ్బంది పెడుతోందని చాలా స్పష్టంగా అర్థమవుతున్నది. నేను ఈ సభ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి, ఈ రాష్ట్రానికి వారం వారం వచ్చే కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు వచ్చినప్పుడు రివ్యూ చేయండి. రాష్ట్రానికి హక్కుగా రావలసిన విషయాల మీద రివ్యూ చేసి త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం తరఫున మా పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్‌లో లేవనెత్తుతున్నారు. మా అధికారులు ఆయా శాఖల అధికారులతో మాట్లాడుతున్నారు. మా మంత్రులు వెళ్లి కేంద్ర మంత్రులతో కంటిన్యూయస్‌గా మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి గారు నీతి ఆయోగ్ మీటింగ్‌లో లేవనెత్తినారు. ప్రధానమంత్రి గారిని కలిసినప్పుడు కూడా అనేక సందర్భాలలో ఈ విషయాల మీద ప్రధానమంత్రి గారికి రాత పూర్వకంగా ఇవ్వడమే కాకుండా అనేకసార్లు విజ్ఞప్తులు కూడా చేశారు. ముఖ్యమంత్రి గారు వివిధ కేంద్ర మంత్రులతో కూడా కలిసి.. నాకు తెలిసి గడ్కరి గారిని ఎన్నోసార్లు కలిశారు, షెకావత్ గారిని ఎన్నోసార్లు కలిశారు, అంతకు ముందు ఉమాభారతి గారిని ఎన్నోసార్లు కలిశారు. భేషజాలకు పోకుండా, సీనియర్ అయినా కూడా అనేక సందర్భాల్లో వారే స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోవాలి, రాష్ట్ర హక్కులను కాపాడుకోవాలి, రాష్ట్రానికి హక్కుగా రావలసిన నిధులు రాబట్టాలని చెప్పి, వారు గల్లి గల్లికి, ప్రతి కేంద్ర మంత్రి

ఇంటికి కూడా వెళ్లి విజ్ఞప్తులు చేసినా కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వం అధ్యక్షా. ఏది ఏమైనా ప్రజలు అంతిమంగా న్యాయ నిర్ణేతలు. మంచి, చెడును ప్రజలు విశ్లేషించగలుగుతారు. మాటలు చెబుతున్నది ఎవరు, చేతల్లో పని చేస్తున్నది ఎవరో ప్రజలు గమనిస్తున్నారు.

ఇవ్వాళ బిజెపి ప్రభుత్వం ఈ రాష్ట్రానికి కొత్తగా చేసేదేమి కాదు గాని ఉన్నవి కూడా ఊడబీకే ప్రయత్నం, జరుగుతున్న పనులను కూడా అడ్డుకునే ప్రయత్నం, రాష్ట్రం యొక్క ఆర్థిక స్థితిని దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తున్నది. ప్రధాన మంత్రి గారు పాలమూరుకు వచ్చిన నాడు స్వయంగా చెప్పారు. పదేళ్లలో పాలమూరు ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ పూర్తి చేయలేక పోయింది, మేము అధికారంలోకి వస్తే పాలమూరు ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని స్వయంగా ప్రధాన మంత్రి గారు చెప్పారు. అయ్యా! ప్రాజెక్టు పూర్తి చేయడం కాదు, ఒక్క పైసా ఇచ్చింది లేదు, కనీసం ఆ నీళ్లల్లో హక్కుగా వచ్చే మా వాటానైనా తేల్చమంటే అది కూడా తేల్చనటువంటి దిక్కుమాలిన ప్రభుత్వం ఇవ్వాళ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం. మాటలు కోటలు దాటుతున్నాయి, చేతలు మాత్రం గడప దాటని స్థితి ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వ స్థితి అధ్యక్షా. తమకు ఇష్టముంటే ఒక మాట, ఇష్టం లేకపోతే ఇంకొక పద్ధతి అనే పరిస్థితుల్లో ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఎవరైనా గట్టిగా ప్రశ్నిస్తే ఆ రాష్ట్రాలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయడం. ఆ రాష్ట్రాలను రకరకాలుగా ఇబ్బందుల్లోకి నెట్టి, వాళ్ల ఆర్థిక స్థితిగతులను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. వాస్తవాలు మాట్లాడితే వారి దగ్గర సమాధానం ఉండనటువంటి పరిస్థితి ఉంది. ఏది ఏమైనా తెలంగాణకు పోరాటం కొత్త కాదు అధ్యక్షా.

గౌరవ ముఖ్యమంత్రి గారు అనేకసార్లు అంటూ ఉంటారు. Dare to dream అనేదే మా ముఖ్యమంత్రి గారి యొక్క నినాదం. తెలంగాణ ప్రజలకు గాని, మా టిఆర్ఎస్ ప్రభుత్వానికి గాని కల కనడం తెలుసు, దాన్ని సాకారం చేసుకోవడం కూడా తెలుసు. ఎందుకంటే, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కల కన్నది కేసీఆర్ గారే, దాన్ని ముందుకు నడిపించింది కేసీఆర్ గారే, రాష్ట్రాన్ని సాధించింది కేసీఆర్ గారే, ఈ రాష్ట్రాన్ని ఇవ్వాళ దేశంలోని అనేక రాష్ట్రాలకు అనేక రంగాల్లో ముందుకు నడిపించి ఆదర్శంగా నిలిపింది కూడా కేసీఆర్ గారే. మిషన్ భగీరథ హర్ ఘర్ జల్ పథకానికి ఆదర్శమైంది. రైతుబంధు పిఎం కిసాన్ యోజన పథకానికి ఆదర్శమైంది. మిషన్ కాకతీయ అమృత్ సరోవర్ కార్యక్రమానికి ఆదర్శమైంది. తెలంగాణ ఈ దేశంలోని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవడమనేది తెలంగాణ ప్రజల అదృష్టం, తెలంగాణ యావత్తు ప్రజలకు ఇది ఒక గర్వ కారణం. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరచి ఈ రాష్ట్రానికి హక్కుగా వచ్చే విషయాల మీద దృష్టిసారించి తక్షణమే ఈ రాష్ట్రప్రజల ప్రయోజనాలు కాపాడాలని ఈ సభ ద్వారా, మీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పోడెం వీరయ్య (భద్రాచలం) :- నమస్కారం అధ్యక్షా, తమరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే, పునర్విభజన చట్టం మీద అన్ని విషయాలు కూలకషంగా మాట్లాడటం, మంత్రి గారు కూడా బాగా చెప్పడం, మా ప్రతిపక్ష నాయకుడు భట్టి విక్రమార్క గారు కూడా అడగడం, చాలా చక్కగా, క్లుప్తంగా వివరించిన మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ అవకాశమిచ్చినందుకు తమరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

5.20 సా. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించకపోతే భద్రాచలం ఉనికి ప్రశ్నార్థకమవుతుందని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అంతేకాకుండా అక్కడ నివసించేది మొత్తం గిరిజన ప్రజలే. అక్కడి ఏడు మండలాలు గోదావరిలో మునిగిపోతున్నాయి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు దృష్టి సారించి మా గిరిజన జాతి ప్రజలను పరిరక్షించాల్సిన గురుతర బాధ్యత ఉందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. మా ఐదు గ్రామ పంచాయతీలు మాకు ఇవ్వాలని స్థానిక ప్రజలు విభజించినప్పటి నుంచి అడుగుతున్నారు. భద్రాచలాన్ని ఐల్యాండ్ చేశారు. భద్రాచలం నుండి తురుబాకి వెళ్లాలంటే దాదాపు 12

కిలోమీటర్లు తెలంగాణ నుంచి పోయిన తరువాతనే దుమ్ముగుడెం మండలం వస్తుంది. కాబట్టి దయచేసి ఆ ఐదు గ్రామపంచాయతీలను యుద్ధప్రాతిపదికన కేంద్ర ప్రభుత్వంతో పోరాడి గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకువస్తే భద్రాచలం ప్రజలందరు కూడా ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తారని కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకటవీరయ్య (సత్తుపల్లి):- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా పోలవరం ముంపుపై అధ్యయనం గనుక జరుగకపోతే – బీజేపి రాముడి పేరు చెప్పి రాజకీయాలు చేస్తోంది, రాముడికే ప్రమాదం వచ్చింది. మునిగిపోయే ప్రమాదం ఉంది. కనుక కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు వరద బాధిత ప్రాంతాల్లో భద్రాచలం వచ్చిన సందర్భంగా, అక్కడి ప్రజలకు పునరావాసం కల్పించాలన్నా కల్పించలేని పరిస్థితి ఉంది. కరకట్ట నిర్మించాలన్నా ఆంధ్ర ప్రాంతం కొంత ఇవ్వాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ అంశంపై దృష్టి సారించి పోలవరం ముంపు వల్ల ఏర్పడుతున్న పరిణామాలు, కిన్నెరసాని ప్రాజెక్టుకి, ఆదివాసీలకు ఇబ్బంది జరిగే పరిస్థితి ఉంది. కాబట్టి దానిపై సక్రమమైన అధ్యయనం చేయాలి. తక్షణమే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆ ఐదు గ్రామాలు ఇచ్చి ముంపు ప్రాంతంలో పునరావాసం కల్పించేందుకు మరియు రాములవారిని రక్షించాలన్నా కూడా ఐదు గ్రామాలు అవసరం ఉన్నది. ఇది కేంద్ర ప్రభుత్వ బాధ్యత. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ అంశంపై మాట్లాడారు. మనం ఆంధ్రప్రదేశ్‌తో కొట్లాడే అంశం కాదు. మానవతాదృక్పథంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించి రాములవారిని రక్షించాలి. కేంద్ర ప్రభుత్వం కూడా పెద్దన్న పాత్ర వహించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పించి ఐదు గ్రామాలను ఇప్పించి రాములవారిని రక్షించడానికి బీజేపి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ యం. రఘునందన్ రావు :- అధ్యక్షా, జాతీయ రహదారులకి సంబంధించి ఇప్పటివరకు రూ.31,614/- కోట్లు విడుదల చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. అందులో మంత్రిగారు చెప్పినట్టు రూ.21,676/- ఖర్చు చేస్తే బహుశా మిగతావి ongoing projects పై పెండింగ్ ఉంటాయనేది తమరి ద్వారా సభ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. Ongoing projectsకు రూ.31,614/- విడుదల చేసినట్టు కేంద్ర ఆర్థికశాఖ మంత్రిగారు ఇచ్చిన నివేదికను సభ ద్వారా తమరి ముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నాను.

ఇకపోతే జాతీయ రహదారుల్ని లోన్లు తీసుకుని నిర్మిస్తున్నారు, తరువాత టోల్ చార్జీలు వసూలు చేస్తారు దానివల్ల ప్రజలకు ఇబ్బందులవుతాయని మంత్రిగారు చెబుతున్నారు. ప్రస్తుత ఆర్థిక మంత్రిగారు గతంలో ఇరిగేషన్ మంత్రిగా పనిచేసినారు. వారికి తెలియని విషయం కాదు. మీ ద్వారా సభ దృష్టికి, గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. కాళేశ్వరం కార్పొరేషన్‌కి కేంద్ర ప్రభుత్వం ఆరు కేంద్ర సంస్థల ద్వారా రూ.86,644/– కోట్ల రుణాన్ని మంజూరు చేసింది. ఈ నిధులను ఖర్చు చేసినట్టు మొన్న గౌరవ పార్లమెంటు సభ్యుడు ఒకరు పార్లమెంటులో అడిగిన ప్రశ్నకి సమాధానంగా చెప్పినట్టు నాకు గుర్తుంది. కాళేశ్వరం కార్పొరేషన్ పేరిట కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి కూడా కేంద్ర ప్రభుత్వమే రుణం మంజూరు చేసినట్టు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగారు చెప్పడం జరిగింది. మన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగారు మాట్లాడుతూ, రోడ్ల నిర్మాణానికి అప్పులు ఇచ్చినా, వాటిని టోల్‌గేట్ల ద్వారా వసూలు చేస్తారని అన్నారు, కాళేశ్వరం మేము కట్టినం అని చెప్పినప్పుడు దానికి కూడా కేంద్ర ప్రభుత్వం అప్పు ఇచ్చింది అని చెబుతున్నాను. దానికి బాధపడడం ఎందుకు?

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- అధ్యక్షా, జాతీయ రహదారుల సబ్జెక్ట్ కాబట్టి గౌరవ మంత్రిగారి మరియు తమరి అనుమతితో చెబుతున్నాను. మా మంత్రిగారు చెప్పినదేమంటే, మంజూరు చేసిన ముప్పైవేల కోట్ల రూపాయలు రోడ్డు వేసిన తరువాత మా ప్రజలతోనే టోల్ ట్యాక్స్ రూపంలో తీసుకుంటారు, అది ప్రైవేటు కాంట్రాక్టర్లకు

ఇచ్చారు. మీరు మీకుగా మాకు ప్రయోజనం చేసిన గొప్ప ఏం లేదనే భావనతో మంత్రిగారు చెప్పారు. టోల్ ట్యాక్స్ కట్టే ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం పెద్దగా చేసేదేమి ఉండదు. ఏజెన్సీ లోన్ తీసుకుని నిర్మిస్తుంది. టోల్ చార్జీలు వసూలు చేసి తిరిగి చెల్లిస్తారు. అది మా ఉద్దేశం. దానిని వారు మాకేదో చేశారని చెప్పడం తప్పు అన్న భావన మా గౌరవ మంత్రి హరీష్‌రావుగారు చెప్పారు. రాష్ట్రప్రభుత్వం బ్యాంకు లోన్లు తెచ్చుకుని వడ్డీతోసహా తిరిగి చెల్లిస్తున్నాము. వాళ్ల మంత్రులు, పార్లమెంటు సభ్యులు బ్యాంకు లోన్లు తెచ్చినవి కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చినట్టుగానే చెబుతున్నారు. దయచేసి ఈ విధంగా సభను మిస్‌లీడ్ చేయకూడదు. That is not a grant. గ్రాంట్ ఇస్తే వారిది గొప్పతనం. లోన్లు తీసుకున్న వాటికి మీ గొప్పలు చెప్పడం ఎందుకు?

శ్రీ టి. హరీష్‌రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు వీరయ్యగారు, వెంకట వీరయ్యగారు పోలవరం ముంపుపై తమ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా భద్రాచలం రాములవారి దేవాలయాన్ని కాపాడాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లడం జరిగింది. గతంలో నేను నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అప్పటి కేంద్ర నీటి పారుదల శాఖ మంత్రివర్యులు గడ్కరీ గారి దృష్టికి చాలా సార్లు తీసుకుపోయాము. అంతిమంగా రాములవారి గుడి కూడా మునిగిపోయే ప్రమాదం ఉంది. విశ్లేషణ సరిగ్గా జరగలేదు. దీనిపై ఫ్లడ్ అనాలసిస్, పోలవరం ఎత్తు పెంచే విషయం, సబ్‌మర్జన్స్ విషయంలో పూర్తి స్థాయిలో విశ్లేషణ చేయాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఎన్నిసార్లు చెప్పినా పెడచెవిన పెడితే చివరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో కూడా కేసు వేశాము. ఆ కేసును మంచి అడ్వకేట్లను పెట్టి సీరియస్‌గా కొట్లాడుతున్నాం. చెవిటివాడి ముందు శంఖం ఊదినట్టు ఎన్ని సార్లు చెప్పినా కేంద్రం విననప్పుడు తప్పనిసరి పరిస్థితులలో సుప్రీంకోర్టుకి వెళ్లి కోర్టు ద్వారానైనా రాముల వారి దేవాలయాన్ని, మన ప్రాంతాన్ని కాపాడడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గౌరవ సభ్యులు రఘునందన్‌రావు గారు మాట్లాడుతూ వారు ఒక డిఫరెన్స్‌ను గమనించలేకపోయారు. జాతీయ రహదారులు ఏర్పాటు చేస్తేనేమో తెలంగాణ ప్రజల నుంచి పన్నుల రూపంలో, టోల్ రూపంలో డబ్బులు వసూలు చేస్తారు. కానీ కాళేశ్వరం ప్రాజెక్టులో మాత్రం ఒక్క పైసా ఖర్చు చేయకుండా కాళ్లు అడ్డం పెడితే నీళ్లు పారిచ్చే ప్రభుత్వం టీఆర్‌యస్ ప్రభుత్వం. మీరు కట్టే ప్రాజెక్టులోనేమో రోడ్డు ప్రయాణించే ప్రతి పౌరుడి దగ్గర ముక్కు పిండి టోల్ ట్యాక్స్ వసూలు చేస్తారు. గౌరవ ముఖ్యమంత్రిగారిది ఎంత గొప్ప మనసు అంటే.. రాష్ట్రంలో పూర్తిగా నీటి తీరువాను రద్దు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు. I think, subject to correction నాకు తెలిసినంత వరకు భారతదేశంలో నీటి తీరువా తీసుకోకుండా రైతాంగానికి ఉచితంగా నీళ్లు ఇచ్చే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. రైతాంగానికి 24గంటలు ఉచితంగా కరెంటు ఇచ్చే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. నీటి తీరువా లేదు, ఒక రూపాయి కూడా ప్రజల నుంచి వసూలు చేయము. కానీ అదే కేంద్ర ప్రభుత్వం టోల్ గేట్లు పెట్టి ముక్కు పిండి ప్రజల దగ్గర నుంచి ట్యాక్స్ వసులు చేస్తుందనే విషయం నేను చెప్పాను. బహుశా గౌరవ సభ్యులు దానిని సరిగ్గా అర్థం చేసుకోలేకపోయినట్టున్నారు. కేంద్ర ప్రభుత్వం మేము అప్పు ఇచ్చింది కూడా గొప్ప అని అంటే వారికి మొక్కాలి. పోలవరం ప్రాజెక్టుకి ఇచ్చినట్లుగా గ్రాంటు ఇస్తే మేము ఇచ్చామని చెప్పుకోండి. అప్పర్ భద్రాకి ఇచ్చినట్టు జాతీయ ప్రాజెక్టు ఇస్తే గొప్పగా చెబుతాం. కెన్‌బెత్వాకి ఇచ్చినట్టు మొత్తం ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తే యస్ మేమిచ్చామని చెప్పండి. మీరు ఇచ్చిన అప్పుపై మిత్తితో సహా మేము చెల్లిస్తాము. ఇంకా ఆ అప్పుకి ఎన్ని మెలికలు అంటే మీరు త్రైపాక్షిక అగ్రిమెంట్ చేయండి లేకపోతే ఇవ్వమని అంటారు. తెలంగాణ ఈ ప్రాజెక్టులను అద్భుతంగా పూర్తి చేసుకుని బ్రహ్మాండమైన పంటలు పండిస్తోంది.

5.30 సా. దానిని చూసి ఓర్వలేక అప్పులను కూడా ఆపేటటువంటి దుర్మార్గమైన కుట్ర ఇవ్వాళ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చేస్తున్నది. ఇచ్చిన అప్పులను కూడా మేం ఇచ్చామని అంటే వాళ్లకు మొక్కాలి. కేంద్రం ఏమైనా ఇస్తే గ్రాంటు కింద ఇవ్వమనండి. రఘునందన్‌రావు గారు బిజెపిని ఎండార్స్ చేస్తూ మాట్లాడటం చాలా దుర్మార్గమైనది. వారు కొత్త సభ్యుడు కాబట్టి తొందరపడ్డారని నేను అనుకుంటున్నాను. రాష్ట్రానికి అప్పుగా ఇచ్చిన డబ్బులను కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని చెప్పడమంటే అంత దుర్మార్గం ఇంకొకటి ఉండదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ప్రధానంగా ఖమ్మం జిల్లాకు సంబంధించి కేవలం ఏడు మండలాలే కాకుండా భద్రాచలానికి ఆనుకొని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అయిదు గ్రామాలకు సంబంధించి మనం ఆ పక్కన ఉండే తెలంగాణ ప్రాంతానికి వెళ్లాలంటే కూడా ఈ అయిదు గ్రామాలను దాటుకుంటూ వెళ్లాలి. కాబట్టి ఆ అయిదు గ్రామాలను తెలంగాణలో కలిపితే వారికి కూడా ఎలాంటి ఇబ్బంది ఉండదని మీద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

అట్లాగే పోలవరం ఎత్తు గురించి కూడా గౌరవ మంత్రి అజయ్ కుమార్‌గారు కూడా మొన్న ఫ్లడ్ వచ్చినప్పుడు అదంతా పర్యటించి పోలవరం పర్మిట్‌కంటే ఎత్తు పెంచడం వల్లనే భద్రాచలం పరిసర ప్రాంతాలకు ఇబ్బంది వచ్చిందని వారు స్టేట్‌మెంటు కూడా ఇచ్చారు. కాబట్టి పెంచిన ఎత్తును తగ్గించడమా లేదంటే ఆ ప్రాంతాన్ని ఏ రకంగా రక్షించొచ్చు అనే దాని గురించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లాగే ఇప్పుడు మనం మాట్లాడుకున్న ఈ అంశాలన్నింటికోసం కేంద్రం దగ్గరికి గౌరవ మంత్రి హరీష్‌రావు గారు ఎన్నోసార్లు వెళ్లారు, అలా వెళ్లినప్పుడు ఎన్నిసార్లు రిప్రజెంటేషన్ ఇచ్చారు, ఎన్నిసార్లు కలిశారు, అయినప్పటికీ ఇది సాధ్యం కాకపోతే అంటే పార్లమెంటు చేసిన విభజన చట్టం ద్వారా మన రాష్ట్రానికి రావలసిన హక్కులు రాకపోతే ఈ చట్టాన్ని అమలు చేయడానికి ఉన్నటువంటి గౌరవ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ గారిని కలిసి వీటిని అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వానికి ఏదైనా మార్గదర్శకత్వం చేయాలని వారిని అడిగి చేపించుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏ రకమైన ప్రయత్నం చేస్తుందనే విషయాలను సభకు చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్(ఖమ్మం) :- అధ్యక్షా, భద్రాచలం రాములవారి టెంపుల్ మరియు టెంపుల్ టౌన్‌కు సంబంధించిన సబ్‌మెర్జెన్స్ విషయంపై జిల్లా మంత్రిగా రెండు నిమిషాలు మాట్లాడటానికి నాకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు. ముఖ్యంగా మొన్న వచ్చిన ఫ్లడ్స్ 1986 సంవత్సరంలో వచ్చినవి హయ్యెస్ట్ ఫ్లడ్స్ కంటే ఎక్కువగా ఉన్నాయి. 1986 సంవత్సరంలో 79.3 అడుగుల ఫ్లడ్ వచ్చింది. దాదాపు 30 లక్షల క్యూసెక్కులపైనా ఆరోజు వరద వచ్చింది. ఈసారి కూడా ఆ మేరకు ఫ్లడ్ వచ్చే అవకాశమున్నదని గౌరవ ముఖ్యమంత్రి గారు ముందే ఆలోచించి వారం రోజుల ముందే నన్ను జిల్లా మంత్రిగా, నాతోబాటు జిల్లా అధికారులను అందరినీ అలర్ట్ చేసి సాధ్యమైనంతవరకు ప్రాణనష్టం లేకుండా అంటే ఒక్కప్రాణం కూడా పోకుండా కాపాడటంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఆరోజు వారు తీసుకున్న ముందుచూపు చర్యవల్ల ఒక్కప్రాణం కూడా పోకుండా కాపాడగలిగాము. 1986 సంవత్సరంలో ఫ్లడ్ వచ్చినప్పుడు నాకు 26 సంవత్సరాలు కాబట్టి నాకు దాని గురించి తెలియడమే కాకుండా ప్రత్యక్షంగా చూసిన వాడిని. ఆ తరువాత మరలా అంత ఘోరమైనా ఫ్లడ్ మొన్న వచ్చినా ఒక్క ప్రాణం కూడా పోకుండా ముఖ్యమంత్రి గారి దార్శనికతతో రెండు హెలికాప్టర్లను పెట్టి, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను తీసుకొచ్చి ప్రాణాలను కాపాడగలిగారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇంత పెద్ద ఎవాక్యుయేషన్ ఎప్పుడూ జరగలేదని నేను

అనుకుంటున్నాను. 30వేల మంది ప్రజలను పునరావాసాలకు తరలించి, వారికి మూడు పూటలా భోజనం పెట్టి ఆ తరువాత మరలా వారందరినీ సురక్షితంగా వారి ఇండ్లకు తీసుకెళ్లి తీసుకొచ్చాము.

ఇంత ఫ్లడ్ రావడానికి నాకు అవగాహన ఉన్నంతవరకు సబ్‌మెర్జెన్స్ ఎక్కువ ఉన్నది. గతంలో మేం చూసిన ఫ్లడ్ ఏమిటంటే ఫ్లడ్ రిసీడ్ అయ్యేటప్పుడు ఎంత వేగంగా ఫ్లడ్ వస్తుందో అంత వేగంగా ఫ్లడ్ రిసీడ్ అయ్యేది. అంటే వరద తగ్గు ముఖం పట్టేటప్పుడు కూడా రోజుకు పది అడుగులు తగ్గిన దాఖలాలు కూడా పోలవరం కట్టకముందు ఉన్నాయి. పోలవరం ఇప్పుడు నిర్మాణంలో ఉన్న దశలోనే రోజుకు అడుగు, అర అడుగు కూడా ఫ్లడ్ తగ్గలేదు. అక్కడ రాక్‌ఫిల్ డ్యామ్ ఆల్‌రెడీ నిర్మాణం జరిగిపోయింది. స్పిల్‌వేలోనే దాదాపు 100 టిఎంసి కెపాసిటీకి నీళ్లు నిలబడి ఉంటున్నాయి. దాని తరువాత గేట్ల నుంచి బయటకు వెళ్లాలి. దానివల్ల 25 లక్షల కూసెక్కులో 30 లక్షల క్యూసెక్కులో గతంలో మాదిరిగా వెళ్లిపోకుండా ధవళేశ్వరం దగ్గర వదిలేసిన నీళ్లు ఇప్పుడు ఇక్కడే ఆగుతున్నాయి. దీనికి తోడు అవతల కాఫర్ డ్యామ్ ఉన్నది. పోలవరం డ్యామ్ అనేది మూడు కొండల మధ్య కడుతున్నారు. రెండు కొండల మధ్యలో రాక్‌ఫిల్ డ్యామ్ ఉన్నది. మధ్య కొండ నుంచి చివరి కొండ మధ్యలో కాఫర్ డ్యామ్ ఉన్నది. ఒకవేళ ఆ కాఫర్ డ్యామ్ కూడా ఫిల్ చేసి ఒరిజినల్‌గా రీఆర్గనైజేషన్‌లో తీసుకున్న పోలవరం ప్రాజెక్టు ప్రకారం 36 లక్షల క్యూసెక్కుల సామర్థ్యంతో తీసుకున్న దానిని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దానిని 50 లక్షల క్యూసెక్కులకు పెంచాలనే ప్రయత్నం చేస్తున్నది. గతంలో వంద సంవత్సరాలకు సంబంధించిన ఫ్లడ్ రికార్డును ఇప్పుడు 503 ఫ్లడ్‌కు పెంచారు. ఒకవేళ 50 లక్షల క్యూసెక్కుల సామర్థ్యానికి గనుక పోలవరం ప్రాజెక్టును పెంచితే భద్రాచలం, బూర్గంపహాడ్‌తోబాటు ఏమీ మిగలవు. అందువల్ల పోలవరం అథారిటీని, సిడబ్ల్యూసిని అనేకసార్లు మనం ప్రశ్నించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా అడిగాము. సబ్‌మెర్జెన్స్‌కు సరిగా అధ్యయనం చెయ్యలేదు కాబట్టి దయచేసి మరలా అధ్యయనం చెయ్యాలని సభ ద్వారా కోరుతున్నాను.

రెండవది పోలవరం సామర్థ్యం కూడా 36 లక్షల క్యూసెక్కులకే పరిమితం కావాలి, 50 లక్షల క్యూసెక్కులకు పెంచొద్దని సిడబ్ల్యూసికి, కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశాము. ఈ సభ ద్వారా మా రిక్వెస్టు ఏమిటంటే భద్రాచలం అంటే దక్షిణ అయోధ్య, దేవుడంటే మా అందరికీ దేవుడే కాబట్టి దయచేసి కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ఎప్పుడు చూసినా జై శ్రీరాం అంటారు గానీ మా భద్రాచలం రాములవారు రాముడు కాదా, మేం మునిగిపోవాలా? మా రాములవారు మునిగిపోవాలా, మా గిరిజనులు మునిగిపోవాలా, మా ఏడు మండలాలను ముంచి మా ప్రాంతంలోని గిరిజనులను ముంచి మా సంపదను ముంచి లోయర్ సీలేరు ప్రాజెక్టును తీసుకెళ్లి ఇప్పుడు ఆఖరికి మా ప్రజలను, రాములవారిని కూడా ముంచుతామంటున్నారు. ఇందాక మా ఎమ్మెల్యేగారు పోడెం వీరయ్య గారు మరియు ఇతర సభ్యులు కూడా మాట్లాడారు. మేమంతా వివిధ పార్టీలకు చెందినవారెవరైనా మా ఆవేదనంతా ఒక్కటే. అక్కడున్న అయిదు గ్రామాల ప్రజలు కూడా మేం ఆంధ్రప్రదేశ్‌లో ఉండం, మమ్మల్ని తెలంగాణ రాష్ట్రంలోనే కలపాలని వేడుకుంటున్నారు. నేను ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే దుమ్ముగూడెం, చెర్ల మండలాలకు వెళ్లాలంటే ఆ అయిదు గ్రామాలను దాటుకొని మనం తెలంగాణకు వెళ్లాలి. ఆ అయిదు గ్రామాలేమో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆధీనంలో ఉంటాయి. అక్కడ కరకట్టల నిర్మాణం సరిగా లేదు. కరకట్టల నిర్మాణం సరిగా లేని దగ్గర వాటర్ సీపేజ్ వచ్చి టౌన్‌లోకి వచ్చేస్తున్నాయి. దానికి అర్ధరాత్రి అయినా అపరాత్రి అయినా ఆ ఫ్లడ్ వచ్చినప్పుడు అక్కడి ప్రజల ప్రాణాలను కాపాడటానికి కేసీఆర్ గారు తీసుకున్న నిర్ణయం దృష్ట్యా నిజంగా ఆ సీతారామస్వామి వారు కనబడని దేవుడైతే ఈ కనబడే దేవుడు కేసీఆర్ గారు కావడం వల్లనే

అన్ని వేలు, లక్షల మంది ప్రాణాలు కాపాడగలిగాం. అందువల్ల తప్పనిసరిగా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం రావాలంటే ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన అయిదు గ్రామాలను కేంద్ర ప్రభుత్వం కన్సిడర్ చేసి తెలంగాణ రాష్ట్రానికి వెనక్కి ఇవ్వాల్సిన అవసరమున్నది. అలాగే పోలవరం సబ్‌మెర్జెన్స్‌పై కూడా సరైన అధ్యయనం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER:- The reply by the Minister to short discussion is over. The Statistics for the third meeting of the Eighth Session from 06.09.2022 to 13.09.2022.

STATISTICS

Number of days for which the Assembly sat	3 days
Number of Hours for which the Assembly worked	11 Hours
Number of Speeches made by the Members	28
Number of Government Resolutions adopted	2
Number of Bills introduced	8
Number of Bills Passed	8
Number of Short Discussions discussed	3

MR. SPEAKER:- Now, with the consent of the House, I adjourn the House ***sine die.***

(The House then adjourned ***sine die*** at 5.40 P.M.)

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of
Business in the Telangana Legislative Assembly and Printed
at Assembly Press, Public Gardens, Hyderabad."